సంపుటము XVII
నెం. 2

9 సెప్టెంబరు, 1991
సోమవారం,
(శక సం. 1913,
భాద్ర. – 18).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

3 JUL 1991

		పేజీ నెం.
1.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.	.. 129
2.	నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు.	.. 161
3.	సభా కార్యక్రమము.	.. 174
4.	రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయము:	
	– ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు II కె జర్మనీ క్రిప్‌ఫర్న్‌కు బెండర్లు కేటాయించుటలోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గు గనుల కంపెనీ 60 కోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.	.. 189

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1992

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ డి. శ్రీపాదరావు
ఉపసభాపతి	:	శ్రీ ఏ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి
	:	శ్రీ డి. నరసయ్య
	:	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
	:	శ్రీ డి. చినమల్లయ్య
కార్యదర్శి	:	శ్రీ ఏ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి
	:	శ్రీ ఏ. పద్మనాభన్.
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
	:	శ్రీ బి.వి. రామారావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ కె. శౌరిరెడ్డి
	:	శ్రీ ఏ. సత్యనారాయణమూర్తి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
	:	శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ బి. శ్రీనివాసులు
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రారావు
	:	శ్రీ ఏ. వెంకట్రావు
	:	శ్రీ ఎస్. స్కెలాస్
	:	శ్రీ వై. వెంకటేశ్వరరావు
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ ఎమ్.వెచ్. కేశవరావు

నోమవారము, 9 సెప్టెంబరు, 1991

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

రోడ్లపై నిర్మాణ సామగ్రిని వేయుట

121–

*3994– సర్వశ్రీ టి పురుషోత్తమరావు (వరంగల్లు), సి వర్ధన్‌రెడ్డి (ఖమ్మం), కె· చంద్రశేఖరరావు (సిద్దిపేట) – పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ కింది విషయములు తెలిపెదరా·

(అ) ఎం·సి·హెచ్· చట్టప్రకారం రోడ్ల ప్రక్కన నిర్మాణ సామగ్రిని, బొగ్గు కుప్పలను వేయుట నేరమను విషయం వాస్తవమేనా;

(ఆ) అపరాధులపై కేసులను పెట్టే బాధ్యతగల పురపాలక సంస్థ ఉద్యోగులు యజమానులతో కుమ్మక్కై డబ్బు కోసం ఆ విధంగా వేయటానికి అనుమతిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) రోడ్లపై నిర్మాణ సామగ్రిని వేసినందుకు, బొగ్గుకుప్పలు పోసినందుకు 1990–91 సం·లో ఎం·సి·హెచ్· సిబ్బంది ఎన్నికేసులను నమోదు చేసినారు?

పురపాలక శాఖమంత్రి (శ్రీ ఎం· నరసింహారెడ్డి):–

(అ) అవునండీ·

(ఆ) లేదండీ·

(ఇ) 463 కేసులు·

శ్రీ టి· పురుషోత్తమరావు:– అధ్యక్షా, (అ)కు సమాధానం అవుననన్నారు· (ఆ)కి ఒక్క ఉద్యోస్తుడు కూడా ఆ విధంగా లేరన్నారు· వస్తే, చర్యలు ఏమిటి? ఎందరి మీద చర్యలు తీసుకున్నారు? 463 కేసులు పెట్టామన్నారు ఏ ఏ ప్రాంతాలలో మీరు ఫైన్ వసూలుచేసిన ఎక్కువ మొత్తం ఎంత? తక్కువ మొత్తం ఎంత? మొత్తం వచ్చిన డబ్బు ఎంత?

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– అధ్యక్షా, ఈ పని నిర్వహణను 413 సెక్షన్ హెచ్.ఎం.సి. యాక్ట్ ప్రకారం "No person other than the Commisioner or Officer shall retain, (without permission of the Commissioner) unlawful, material, deposit any building material in any stage in the street..ఇది పర్మిషన్ లేకుండా బిల్డింగ్ మెటీరియల్ డిపాజిట్ చేస్తే శిక్షార్హుడౌతాడు. 7 రోజుల ముందు నోటీస్ యిచ్చి, సమాధానం వచ్చినా రాకున్నా కమీషనర్‌కు శిక్షించే అధికారం ఉంటుంది. బిల్డింగ్ మెటీరియల్ డ్వెవర్ట్ చేయడానికి 596 సెక్షన్ క్రింద whoever violates or controvenes any provision of this section, is liable to a fine uptc Rs. 100/- under Section 'U'. ఇటువంటి 463 కేసులు ప్రాసిక్యూషన్‌కు లాంచ్ చేసారు 17,225 రూపాయలు ఫైన్ కలెక్ట్ చేశారు. ఆ సర్కిల్స్ వివరాలు కూడా చెబుతాను:

సర్కిల్ యెం.	1 –	25 కేసులు.
సర్కిల్ నెం.	3 –	4 కేసులు
సర్కిల్ నెం.	4 –	91 కేసులు
సర్కిల్ నెం.	5 –	101 కేసులు
సర్కిల్ నెం.	6 –	54 కేసులు
సర్కిల్ నెం.	7 –	188 కేసులు

అసలు under Section 'U' a fine of Rs. 100/- is imposed..... ఇది ఎన్నడో చేసిన యాక్ట్. 100 రూపాయలు ఈ రోజు పరిస్థితులలో చాలా తక్కువ. కనుక యాక్ట్ ఎమెండ్ చేసి ఫైన్ ఎక్కువ చేయడానికి ఆస్కారం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. చంద్రశేఖర్ (వికారాబాదు):– అధ్యక్షా, మంత్రిగారు చెప్పినదాన్నిబట్టి ఏకొద్దిమందికో కొద్దిగా ఫైన్ వేసినట్లు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలో చూస్తే ఇటీవల నాకు సన్నిహితుడు, మిత్రుడు స్కూటర్ యాక్సిడెంట్‌లో చనిపోవడం జరిగింది. క్రమశిక్షణ లేని పరిస్థితి ప్రస్తుతం రోడ్లమీద నెలకొని ఉంది. దానిమీద కఠినమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– అధ్యక్షా, నేను కూడా చూస్తున్నాను. ఈ బిల్డింగ్ మెటీరియల్ రోడ్లమీద వేయడం, రోడ్లు చాలా ఇరుకుగా చేయడం ఇబ్బందికరంగా ఉంది. తప్పనిసరిగా కఠినచర్యలు తీసుకుంటాము.

శ్రీ టి. పురుషోత్తమరావు:– మంత్రిగారు సమాధానం యిస్తూ, ఏదైనా పర్మిషన్ లేకుండా మెటీరియల్ వేస్తే తమరుష్టికి రాగానే మెటీరియల్ డ్వెవర్ట్ చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని స్థలాల్లో మెటీరియల్ డ్వెవర్ట్ చేశారు? మెటీరియల్ డ్వెవర్డ్ చేసిన దాని విలువ ఎంత? డ్వెవర్డ్ చేసిన మెటీరియల్ వాపసు యిస్తారా? అక్షన్ చేసి తీసుకుంటారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– మెటీరియల్ డ్వెవర్ట్ చేయడం జరగలేదు. ఈ ప్రొవిజన్‌ను షెడ్యూల్ 'యు' క్రింద ఫైన్ చేయడం జరుగుతున్నది. ముందుముందు మెటీరియల్ కూడా కాంసిఫికేట్ చేసే ఆలోచన చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

నాగార్జునసాగర్‌లో అధిక ఉద్యోగులు

122–

*2605– సర్వశ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం), సిహెచ్· విఠల్‌రెడ్డి (నర్సాపూర్), వి· నారాయణరావు (మునుగోడు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వల క్రింద ఎటువంటి పనిలేకుండా 549 మంది ఉద్యోగులు అధికంగా వున్న విషయం వాస్తవమేనా; అయినచో, సాలీనా వారిపై ఎంత సొమ్ము వ్యయం చేస్తున్నారు;

(ఆ) తెలుగుగంగ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయడానికి, అధికంగావున్న ఉద్యోగులను ఆ ప్రాజెక్టుకు బదిలీ చేయడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ముఖ్యమంత్రిగారి తరఫున ఆరోగ్య వైద్యశాఖ మంత్రి (శ్రీ కె· రోశయ్య):–

(అ) డ్యాము యూనిట్‌తోపాటు కుడి, ఎడమ కాలువల క్రింద వివిధ వర్గాలలో 450 మంది సిబ్బంది అధికంగా ఉన్నారు· ఈ 450 మందిలో 147 మంది IIవ, IIIవ జోన్‌లలోని తుఫాను అత్యవసర పునర్‌నిర్మాణ ప్రాజెక్టుకు తరువాత బదిలీ చేయడమైనది మిగిలిన 303 మంది ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పని చేస్తున్నారు· వారిపై ఏడాదికి రమారమి రు· 70 లక్షల ఖర్చు అవుతుంది·

(ఆ) లేదండీ·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, నేను ఇంతకుముందు చెప్పిన సమాధానమే కాకుండా, ఇంకా వివరణ యివ్వవలసిన అవసరం ఉంది· ఈ నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ప్రభుత్వ సిబ్బంది అంతమందివున్నారన్నదానికి సూటి సమాధానం యిది· ఇది కాకుండా కనస్ట్రక్షన్ కార్పొరేషన్ నుండి ట్రాన్స్‌ఫర్ అయిన వారు 560 మంది వున్నారు· అలాగే, వర్క్‌చార్జ్‌డ్ ఎస్టాబ్లిష్‌మెంట్ క్రింద 258 మంది కూడా పనిచేస్తున్నారు· ఈ 258 మంది నేను పైన చెప్పిన ఫిగరు కాకుండా అదనంగా వున్నవారు-total expenditure incurred on all these categories put together, surplus establishment సర్‌ప్లస్ ఎస్టాబ్లిష్‌మెంట్ 70 లక్షలు అవుతుంది· కనస్ట్రక్షన్ కార్పొరేషన్ నుండి బదిలీ అయిన 560 మంది ఉద్యోగులకు 167 లక్షలు అవుతుంది· వర్క్‌చార్జ్‌డ్ ఎస్టాబ్లిష్‌మెంట్ మీద సంవత్సరానికి 72 లక్షలు అవుతుంది· ఈ మూడు క్యాటగిరీలు కలిపితే రెండు కోట్ల 65 లక్షల రూపాయలు ప్రతి సంవత్సరానికి అదనంగా ఖర్చు అవుతున్నది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– మంత్రిగారు నేను అడగక ముందే ఇతర భాగాలు చెప్పారు· సంతోషం· దాదాపు 2 కోట్ల 70 లక్షల రూపాయలు ప్రతిసంవత్సరం జీతభత్యాలు యిస్తూ పనిలేకుండా వుండే పరిస్థితి ఉందని చెబుతున్నారు· గతంలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఎల్·డి·సిలు·, చప్రాసీలు అటువంటి పోస్టులు తప్ప మైపోస్టులు వాళ్ల ఇతర ప్రాజెక్టులకు మన రాష్ట్రంలో అవసరం అయితే తరలింపు చేసే అవకాశం లేకపోతే, ఏ ప్రాజెక్టు ఎంప్లాయీస్ టోన్‌షిప్ పెట్టుకొని ఉంటే, ఇప్పుడు శ్రీరాంపాగర్ ప్రాజెక్టు ఉంది

ఆపని పూర్తి అయిన తరువాత అక్కడవాళ్లను ఎక్కడకు పంపాలనే సమస్య వస్తుంది· రేపు ఇక్కడ వున్నవాళ్లను ఎక్కడకు పంపాలనే క్వశ్చన్ వస్తుంది· గోదావరి బ్యారేజ్ కడితే అక్కడ వున్న వాళ్లను ఎక్కడికి పంపాలనే క్వశ్చన్ వస్తుంది· కోట్లాది రూపాయలు ప్రభుత్వధనం దుర్వినియోగం అవుతుంది· దుర్వినియోగం అంటే వేరే రకంగా కాదు· పని లేదు· అందు వలన వేరేచోటకు ట్రాన్స్‌ఫర్ చేయడానికి కనీసం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను, లేకపోతే అసిస్టెంట్ ఇంజనీర్లను పని ఉన్నవారిని ట్రాన్స్‌ఫర్ చేయాలి· ఇప్పుడు తెలుగుగంగ ప్రాజెక్టుకు పనిచేయడానికి స్టాఫ్ కావాలి· యాక్చుయల్‌గా వర్క్‌ఫోర్స్ అవుతుంది· Why cannot we do it? What is the hurdle?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, గౌరవనీయులైన నాగేశ్వరరావుగారికి తెలుసు· 6 పాయింట్ ఫార్ములా క్రింద మనం తెలుగుగంగలో వున్న వాళ్లను రమారమి 142 మందిని ఇక్కడకు ట్రాన్స్‌ఫర్ చేయవలసి వచ్చింది· అందువలన సర్‌ప్లస్ గురించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుంది· ప్రాజెక్టునాన్ని పనిచేయకుండా అనవసరంగా ఖర్చుపెట్టవలసినందుకు ఉద్యోగులు కూడా సంతోషంగా లేరు· పనిచేయకుండా జీతాలు తీసుకోవడం సవ్యంగా లేదు· వేరేచోటకు పంపించమని వారు కోరుతున్నారు· ఇందులో ఉన్న డెలికసీ ఈ 6 పాయింట్ ఫార్ములా అడ్డువస్తుంది· కొన్ని క్యాటగరీస్ వున్న ఉద్యోగుల సంఘాలతో మాట్లాడి మనం మారోచోట సర్దుబాటు చేసేదానికి ప్రభుత్వం తప్పనిసరిగా ఆలోచిస్తుందని తెలియజేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ నాగార్జునసాగర్‌లో ఎ·యి·లు కానీ, ఇతర క్యాడర్స్‌కు చెందినవారుకానీ సుమారు వెయ్యిమంది వరకు పనిచేస్తున్నారు· వెయ్యిమందికి ఏమీ పని కల్పిస్తున్నారు? జవాబు చెబుతారా? వారు వృధాగా వున్నారు· తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణంలో అతిజాప్యం జరుగుతున్నది· దానికి సంబంధించిన సిబ్బంది లేక దీని నిర్మాణంలో ఆలస్యం జరుగుతున్నది· ప్రస్తుతం తెలుగుగంగ ప్రాజెక్టులో ఎన్ని ఖాళీలు వున్నాయి? దానిని రయచేసి మంత్రిగారు చెబుతారా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, నేను యిందాక మనవి చేశాను, మరొకసారి క్లారిఫై చేస్తున్నాను· సిక్స్ పాయింటు ఫార్ములా క్రింద తెలుగుగంగలో పనిచేస్తున్నటువంటి వారే, బయట ప్రాంతాల వారు ఇక్కడ పని చేస్తున్నారని అక్కడ ఒక రకమైనటువంటి వాదన వినిపించినప్పుడు అక్కడ పని వున్నా కూడా – బికాస్ ఆఫ్ సిక్స్ పాయింటు ఫార్ములా – 142 మందిని యివతలకు తీసుకురావలసి వచ్చింది· వీరు యిప్పుడు పని చేస్తే జీతము ఇస్తున్నామనే మాట నేను చెప్పలేదు· వీరికి పని చూపించలేకపోతున్నాం· అయినప్పటికీ కూడా యీ సిక్స్ పాయింటు ఫార్ములా వల్ల ఉత్పన్నం అయినటువంటి సమస్యల రీత్యా వీరిని మరొక జోన్‌కు పంపించడానికి యిబ్బంది లేకుండా వుంది· వీరి విషయములో కావాలంటే తీకప్ కూడ యిస్తాను· వీరిలో జోన్–1కి సంబంధించిన వారు 113 మంది వున్నారు, జోన్–2కు సంబంధించిన వారు 207 మంది వున్నారు· అలాగే వర్క్ చార్జ్‌డ్ వారిలో కూడా ఈ రెండు జోన్స్‌కు సంబంధించిన్న వారు వున్నారు· వీరిని సర్దుబాటు చేయడానికి మేము ప్రయత్నములో గౌరవనీయులైనటువంటి ప్రతిపక్ష సభ్యులను, నాయకులను కూడ కోరేది – ఉద్యోగ సంఘాల వారితో ప్రభుత్వం చర్చ చేస్తుంది, మీ గుడ్ ఆఫీసెస్‌నుకూడ

ఉపయోగించి, యింత స్కాఫ్‌ను సర్‌ప్లస్‌గా పెట్టుకొని సంవత్సరానికి 2 కోట్ల 65 లక్షల రూపాయలు వారిస్తున్న మనము పనిలేసుకోకుండా వెచ్చిస్తున్నాము గాబట్టి యీ సమస్యను సార్వత్రిక చేయడానికి వారు కలిసివస్తే తప్ప, – మీ సహకారము కూడ కలిసివస్తే దీనిని త్వరగా చేయడానికి వీలు అవుతుందని మనవి చేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి – అధ్యక్షా, నాకు సమాధానం రాలేదు· తెలుగుగంగ ప్రాజెక్టులో వెకన్సీస్ ఎన్ని వున్నవి? ఎంత మంది వున్నారు?

శ్రీ కె· రోశయ్య:– అది సెపరేట్ ప్రశ్న వేస్తే చెబుతాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, గౌరవనీయ అప్పటి ముఖ్య మంత్రి చెన్నారెడ్డిగారు అధికారులతో, అనధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది· బహుశ: గౌరవ మంత్రి రోశయ్యగారు ఆ రోజు వుండి ఉంటారు – శాసన సభలో యిటువంటి ప్రశ్న వచ్చినప్పుడు, ఎంత మంది వుద్యోగస్తులు వున్నారు, ఎన్ని డబ్బులు ఖర్చు అవుతున్నాయనేది ప్రధానమ్మెనటువంటి అంశంగా – ఎన్ని డబ్బులు ఖర్చు అవుతున్నా యనేది మీ అందరికి తెలుసు· నాగార్జునసాగర్‌లో గాని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో గాని వారికి ప్లాన్డ్ బడ్జెటు యిస్తే – అక్కడ ప్రాజక్టు కొరకు వుపయోగించేది – కేవలం ఎస్టాబ్లిష్మెమెంటుకే మోర్ దాన్ 30 పర్సంటు యూజ్ అవుతుంది· కనస్ట్రక్షన్ కార్పొరేషనును యిందులో కలపకండి· ఈ ఎంప్లాయీస్ శ్రమను సక్రమంగా వుపయోగించు కోడానికి రాయలసీమకు పంపితే, రాయలసీమ వారు తన్ని పంపిస్తున్నారు· వారిని రాయలసీమ వారు-They are not going to accept these employees there. సిక్స్ పాయింటు ఫార్ములా అని పది సార్లు అంటున్నారు· సిక్స్ పాయింటు ఫార్ములా అనేది ఎవరి బాగు కోసము అయితే ప్రెసిడెన్షియల్ ఆర్డరు వచ్చిందో అది వారికి భిన్నంగా ఉపయోగపడుతుంది యిప్పుడు· అంతేగాకుండా ఆ సిక్స్ పాయింటు ఫార్ములాను చీల్చి చండడానికి ఎన్నో సవరణలు తెచ్చారు, అర్థంలేకుండా వుంది· సిక్స్ పాయింటు ఫార్ములాను పునరాలోచన చేసే అధికారం ఏడ్నైనా వుందా? అది ఏదో మీరు సక్రమంగా చెప్పకుండా ఏదో చేస్తామంటే అయ్యే పని కాదు· మీరు ఏ విధమ్మెనటువంటి చర్యలు తీసుకోబోతున్నారు? సిక్స్ పాయింటు ఫార్ములాను ఫర్దర్ అమెండు చేస్తారా? దానిని తీసివేస్తారా? ఈ డబ్బును ఏ విధంగా సేవ్ చేస్తారు?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, తమకు కూడ తెలుసు, గౌరవనీయ విద్యాసాగర రావుగారికి తెలుసు· సిక్స్ పాయింటు ఫార్ములా ఓవర్‌న్నైట్‌గా యీ రాష్ట్రప్రభుత్వం ప్రమల్గేట్ చేసింది కాదు· ఒక తీవ్రమ్మెనటువంటి ఉద్యమం తరువాత సిక్స్ పాయింటు ఫార్ములా అనేది ప్రెసిడెన్షియల్ ఆర్డరు క్రింద వచ్చినటువంటిది· సిక్స్‌పాయింటు ఫార్ములాను మేము రద్దు చేస్తామని అనకపోయినప్పటికి కూడ ఎక్కడో లేలగా ఏదో మార్పు చేస్తారట అనే ఒక మాట వస్తే మరొకవ్వెపు నుండి ఆందోళన వస్తుంది· ఇది చాలా డెలికేట్ ప్రశ్న· నేను కూడ గౌరవనీయ సభ్యులతో వ్యక్తిగతంగా ఏకీభవిస్తున్నాను· కాని ప్రభుత్వ ప్రతినిధిగా ప్రభుత్వములో ఒక మంత్రిగా దీనిని నేను మారుస్తాను అనిగాని, యిది తొలిగిస్తాననిగాని చెప్పే పరిస్థితి లేదు· వారు కూడ కలిసివస్తే, దయచేసి అందరం కలిసి, రాష్ట్ర ప్రభుత్వ

నిధులను ప్రతి రూపాయ జాగ్రత్తగా ఖర్చు పెట్టుకునే దానికి – వారు చెప్పారు – ఉద్యోగుల సంక్షేమం కొరకు పెట్టాము యిది అనే మాట····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– సామావేశము ఎప్పుడు పెడుతారో చెప్పండి····

శ్రీ కె· రోశయ్య:– ఉద్యోగుల సంక్షేమం కొరకు సిక్స్ పాయింటు ఫార్ములా వచ్చిందనే మాట వాస్తవం· కనుక ఉద్యోగస్థులను కూడ ఒప్పించడానికి అందరం ప్రయత్నం చేద్దాము· వారు అంగీకరిస్తే నాకు అభ్యంతరం లేదు· తప్పనిసరిగా మన శాసన సభ సమావేశాలు ముగిసే లోపు నేను మీ అందరితో కూర్చుని, మీతోపాటుగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులను కూడ పిలుస్తాను, అందరం కలిసి చర్చిద్దాము· నాకేమి అభ్యంతరం లేదు·

శ్రీ యం· ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, సిక్స్ పాయింటు ఫార్ములాకు ఎలాంటి అభ్యంతరం లేని విధంగాను మరియు వున్నటువంటి సిబ్బందిని ప్రభుత్వ కార్యకలాపాలకు ఉపయోగించుకోడానికి, ప్రివేటు కాంట్రాక్టర్ల రింగ్‌ను బద్ధలు చేయడానికి వీలైనటువంటి ఒక పరిష్కారం ఎ·పి· కనస్ట్రక్షను కార్పొరేషను పునరుద్ధరణ· దాని విషయంలో పున: పరిశీలన చేస్తారా?

శ్రీ కె· రోశయ్య:– ఎ·పి· కనస్ట్రక్షన్ కార్పొరేషను ఒకప్పుడు వుంది· రద్దు అయింది· పునరుద్ధరణ చేయాలంటే దానిని సెపరేట్ యాంగిల్‌లో పరిశీలన చేయవలసిన అవసరం వుంది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నకిరేకల్):– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం ప్రకారము 1200 మంది ఉద్యోగులు అదనంగా వున్నారు· అయినాప్రతి సంవత్సరము యీ కాలువ రెండు సార్లు ఆ కాలువ రెండు సార్లు తెగుతున్నది· ఇప్పుడు కుడి కాలువ వారం, 15 రోజుల నుండి ఒక గండి పడి, రెండవ గండి పడి పది లక్షల ఎకరాలకు గాను లక్షన్నర ఎకరాలలో నాట్లు పడి మిగతావి మొత్తం ఎండి పోతూ వుంటే యీ అదనపు వుద్యోగులు అంతా ఏమి చేస్తున్నారు? అసలు మంత్రిగారికి దీని మీద శ్రద్ధ ఎందుకు లేదు? అక్కడ కాలువలు తెగిపోయిన పరిస్థితి వున్నది, యిప్పటికి తెగిపోతున్నవి· రైతులు పంటలు నష్టపోతుంటే లెక్క లేకుండా ఎందుకు వుంటున్నారని మంత్రిగారిని అడుగుతున్నాను· ఇంత మంది ఎక్కువ వున్న పరిస్థితి ఎప్పటిలాగానే వుంది·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఈ ప్రశ్నకు వారి ఉప ప్రశ్నకు దగ్గర సంబంధం లేకపోయినా కూడ అది కూడ పరిశీలించదగిందే· కుడి కాలువ క్రింద గాని ఎడమ కాలువ క్రింద గాని నీరు సక్రమంగా చివరి వరకు వేరే దానికి ప్రయత్నం జరుగుతుంది· ఆ ప్రయత్నములో భాగంగా వీరిని ఏమైనా, ఏ మేరకు వుపయోగించుకోవచ్చో పరిశీలన చేయుమని చెబుతాను·

ఉలవపాడు, ఐ·సి·డి·ఎస్· ప్రాజెక్టులోని అంగన్‌వాడి పనివారి జీతముల నుండి కోతలు

123–

*5034– సర్వశ్రీ బి· వెంకటేశ్వరరావు (మద్దిర), పి· రామయ్య (నిడుమోలు), ఎన్· రాఘవరెడ్డి, డి· రాజగోపాల్ (అచంట):– స్త్రీ, శిశుసంక్షేమ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లా, ఉలవపాడు ప్రాజెక్టు (ఐ·సి·డి·ఎస్·) లోని అంగన్‌వాడి పనివారికి చెల్లింపు వలసిన జీతము, టి·ఎ· మొత్తాల నుండి, ప్రాజెక్టు అధికారి (సి·డి·పి·ఓ·) 10 శాతాన్ని అక్రమంగా కోసి వేస్తున్న విషయం వాస్తవమేనా,

(ఆ) ఆ విషయంలో ప్రభుత్వం ఏదైనా విచారణ జరిపిసెనా:

(ఇ) అయినచో, ప్రకాశం జిల్లాలోను, రాష్ట్రంలోని వేరేచోట్ల అట్టి అక్రమ కోతలను నివారించుటకై తీసుకున్న చర్యలెవ్వి?

స్త్రీ, శిశు సంక్షేమ శాఖామంత్రి (డా· జి· కుమారలమ్మ):–

(అ) లేదండీ·

(ఆ) జిల్లా ఏకీకృత శిశు అభివృద్ధి విభాగానికి చెందిన పోగ్రాం అధికారి ఈ వార్తను పత్రికలలో చదివి, ఆవిషయమై 18–4–91న స్వయంగా విచారణ జరిపి ఆరోపణలో నిజం లేదని కనుగొన్నారు·

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ధర్మం నాలుగు పాదాలగాకుండా మూడు పాదాల బాగా నడుస్తున్నది, యీ విషయం చెప్పడానికి బాధపడుతున్నాను· అధికారులు పత్రికలలో చదివి విచారించాలని మంత్రిగారు చెబుతున్నారు· ఇంకొక చోటనుండి కూడ యిలాంటి వార్త ఒకటి వచ్చింది – బెక్కలి నుండి – అది చదివారా? విశాఖ జిల్లాలో ఆరు మాసాలనుండి అంగనవాడి కార్యకర్తలకు జీతాలు రాకపోతే వారి జీతభత్యాల విషయంలో యీ శాసనసభలో గౌరవ సభ్యులు రాజగోపాల్‌గారు మంత్రిణిగారికి వ్రాసి యిస్తే మొన్న వారు ఒక ఆర్డరు వేశారు· అవి వస్తాయోలేదో తెలియదు· అసలు యిచ్చేది 225 రూపాయలు పదవ శ తరగతి పాసు అయిన వారికి· ప్రభుత్వము నిర్ణయించిన కనీస వేతనాల కంటే కూడ అన్యాయంగా వుంది యీ పరిస్థితి· అందుకని, నేను చెప్పేది – బెక్కలి నుండి కూడ యిలాంటి ఒక వార్త వచ్చింది· అది కావాలంటే మంత్రిణిగారికి పంపిస్తాను· అక్కడ కూడ యిదే విధంగా విచారణ జరిపించారా? 127 కేంద్రాలలో యీ రకమైనటువంటి అన్యాయం జరిగింది; వారికి డబ్బు యివ్వకుండా యిచ్చే దానిలో పది పర్సంటు కట్ చేసుకుంటున్నారు అనే విషయం కూడ మీ దృష్టికి వచ్చిందా? మొన్ననే విశాఖ జిల్లాకు సంబంధించి మీరు ఆర్డరు వేశారు, ఆరు నెలల నుండి జీతాలు రాకపోతే· రాష్ట్రములో యింకా జీతాలు యివ్వకుండా వున్నటువంటి కేంద్రాలు ఎన్ని వున్నవి? దయచేసి మంత్రిగారు వివరిస్తారా?

డా. జి కుతూహలమ్మ:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన మొదటి ప్రశ్నకు – రెండవ వార్త నా దృష్టికి రాలేదు. నా దృష్టికి వచ్చిన వెంటనే దాని మీద కూడ తప్పకుండా చర్య తీసుకుంటానని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా రెండవ ప్రశ్న – మళ్లీ వుద్యోగస్తులకు ఆర్డరు వేస్తారా అని అడిగారు. తప్పకుండా ప్రభుత్వపరంగా చర్య తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:– రాష్ట్రములో అంగన్‌వాడి పని తీరుతెన్నులు గూర్చి గత ఆరు, పది మాసాలుగా వారికి జీతాలు లేని విషయం గూర్చి మెమోరాండము యిచ్చినాను. దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారు? రాష్ట్రము మొత్తముమీద అంగన్‌వాడీలను ప్రభుత్వమే నడుపుతూ ఉంటే తిరుపతిలో రాయలసీమ సేవా సంస్థ అని ఒకటి నడుపుతున్నది. ఆ సంస్థను మీరు అనుమతించారా? తిరుపతిలో ప్రభుత్వం నడుపుతుందా? అది ప్రయివేటు వ్యక్తుల సంస్థ.

మిస్టర్ స్పీకర్:– డిమాండు మీద 10 నిముషాలు మాట్లాడినట్లు మాట్లాడితే ఎట్లాగండి? సప్లిమెంటరీ వేయండి. డిమాండు కాదు యిది.

డాక్టర్ జి. కుతూహలమ్మ:– గౌరవనీయు సభ్యులు తక్కువ జీతము అని అన్నారు. దానిని జీతము అనరు, గౌరవ వేతనం అంటారు. రెగ్యులరు శాలరీ కాదు. ఎక్కువ శాలరీ ఉండాలని వారికి ఎక్కువ జీతము యివ్వాలని వారు అభ్యర్థన చేసిన మాట నిజమే. దానిని పరిశీలిస్తాను. రాయలసీమ సేవా సంస్థ ప్రయివేటు సంస్థ కాదు, అది స్వచ్ఛంద సంస్థ. త్వరగా తీసుకోవాలనే – నిబంధనలగురించి ఆలోచనలో ఉంది. అది రాయలసీమ సేవా సంస్థకు యిచ్చాము. అది వ్యక్తిగత సంస్థ కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.పి. కొండారెడ్డి (మార్కాపూర్):– ఐ.సి.డి.సి. రాష్ట్రములో అన్ని కేంద్రములలో ఉన్నప్పటికి చాలా చోట్ల ప్రోగ్రాము ఆఫీసర్సు పోస్టులు చాలా చోట్ల రద్దు అవుతున్నాయి. ప్రోగ్రాము ఆఫీసర్సు పోస్టులు తొందరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటారా?

మిస్టర్ స్పీకర్:– దానికి సమాధానం మంత్రిగారూ – తప్పకుండా చూస్తాను అని చెప్పండి....

డాక్టర్ జి. కుతూహలమ్మ:– తప్పకుండా చర్యలు తీసుకుంటాను.

శ్రీ పి. రామయ్య:– మొదట ప్రశ్నకు సమాధానం మంత్రిగారు 'లేదండి' అని చెప్పారు. ఎందుకు లేదండి? బోలెడంత ఉంది. విచారణ జరిపారా అంటే, జరిపాము, లేడండి అని సమాధానం యిచ్చారు మంత్రిగారు. మీరు ఎవరిని విచారించారు? ఏమీ స్టేటుమెంటు చేశారు? బాధితులను అడిగారా? ఎట్లాగు చేశారు విచారణ? లేదండి అంటే ఎట్లాగండి? సుమారు 6, 9 నెలల నుంచి వారికి జీతాలు లేవు. 300 రూపాయలు జీతము యిస్తున్నారు.

డాక్టర్ జి. కుతూహలమ్మ:– బాధితులు అయినవారి ముందే విచారణ జరపడం జరిగింది. అందరూ జీతాల పంపిణీ విషయంలో టి.ఏ., డి.ఎ., విషయంలో ఏమి

అన్యాయం జరగలేదు· పొరపాటు జరిగింది· తొందరపాటు జరిగింది· మీది ఏది లేదని వాళ్లు అంతా స్వహస్తాలతో రిటన్ స్టేటుమెంటు యిచ్చినారు· ఆ స్టేటుమెంటు నా దగ్గర ఉంది· బాధితులను విచారిస్తే ఏమీ లేదని తెలపడం జరిగిందని మీ ద్వారా తెలియచేయడం జరుగుతున్నది·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– విచారణ జరిపామంటున్నారు· ఆరు నెలల నుంచి జీతాలు అందడం లేదు వారికి· ఆరు నెలల నుంచి వారికి జీతాలు అందడం లేదని వారు కంప్లెయింటు చేసిన మాట వాస్తవమేనా? వారికి జీతాలు 220 రూపాయలు మాత్రమే· వారి వేతనాలు చాలా దారుణంగా వున్నాయి· ప్రభుత్వము కనీస వేతన చట్టము క్రింద చేసినటు వంటి ఎమోంటు కూడా వారికి ముట్టడం లేదు· రాష్ట్రములో కనీస వేతన చట్టము క్రింద వారి జీతాలు ఎట్లాగు ఉన్నాయో తమరికి తెలుసు· పశ్చిమ బెంగాల్‌లో నెలకు 600 రూపాయలు పే చేస్తూ ఉంది· జీతాలు పెంచే ఆలోచన ప్రభుత్వము దగ్గర ఉందా? ఆరు నెలల నుంచి వారికి జీతాలు పే చేయని మాట వాస్తవమేనా?

డాక్టర్ డి· కుతూహలమ్మ:– అది అనరోరియం· అది జీతం కాదు· జీతాలు పెంచే ఆలోచన ఉందని మనవి చేస్తున్నాను· ఆరు నెలల జీతాల సంగతి – పరిశీలిస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఆరునెలల నుంచి జీతాలు యివ్వని మాట వాస్తవమా అని సభ్యులు అడుగుతున్నారు·

(శ్రీ డి· రాజగోపాల్ లేచారు)

She will let you know. I am not going to lose time. You need not come to his rescue. Please resume your seat.మీ దగ్గర ఇన్ఫర్మేషను లేకుండా ఉంటే తరువాత సప్లయి చేస్తాను అని చెప్పండి·

డాక్టర్ డి· కుతూహలమ్మ:– ఆరు నెలల నుంచి జీతాలు యివ్వని మాట వాస్తవమే? వారములోగా ఫైనల్‌గా చేసి చెబుతాను·

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నియామకములపై నటరాజన్ కమీషన్

124–

*4793– శ్రీ ఎం· రత్నబోసు (గన్నవరం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నియామకములను గూర్చి నటరాజన్ కమీషన్ నివేదిక ప్రభుత్వానికి అందినదా;

(ఆ) అయినచో, ఆ కమీషన్ కనుగొన్న విషయాలేవి; దానిపై తీసికొన్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున, ప్రాథమిక మరియు మాధ్యమిక విద్యాశాఖ మంత్రి (శ్రీ పి·వి· రంగారావు):– (అ) శ్రీ నటరాజన్ విచారణాధికారి నివేదిక అందింది·

(ఆ) విచారణాధికారి నియామకాన్ని సవాలుచేస్తూ దాఖలు అయిన ఒక రిట్ పిటిషనుసరించి విచారణాధికారి నివేదికపై తదుపరి చర్యను తేసుకోరాదంటూ తాత్కాలిక ఉత్తరువులు అందాయి· ఈ తాత్కాలిక ఉత్తరువులను ఎత్తివేయాలని ప్రభుత్వం కౌంటరు అఫిడవిట్ దాఖలు చేసినందువల్ల న్యాయమూర్తి 1వ పార్టు విషయంలో అంటే మార్కుల కుంభకోణం గురించి తదుపరి చర్యను తీసుకోవచ్చునని తాత్కాలిక ఉత్తరువులను సవరించారు· అయితే, నియామకాలకు సంబంధించి వైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఆదేశాలు అమలులో వుంటాయి·

శ్రీ యం· రత్నబోసు:– నియామకంలో అవకతవకలు జరిగినవా? రిపోర్టు కాని సబ్‌మిట్ చేస్తారా?

శ్రీ పి·వి· రంగారావు:– నియామకాలలో అవకతవకలు జరిగినవా అనే సంగతి వైకోర్టు పరిశీలనలో ఉంది·

శ్రీ యం· రత్నబోసు:– కమీషను రిపోర్టు కావాలండి·

శ్రీ పి·వి· రంగారావు:– రిపోర్టు వచ్చిన తరువాత కోర్టుకు వెళ్ళారు·

శ్రీ డి· శివరామరాజు:– రిపోర్టులో అవకతవకలు జరిగినాయా – సభ ముందు రిపోర్టు పెట్టమనండి· నటరాజన్‌గారి రిపోర్టులో వారు జరిగినట్లు యిచ్చిన అవకతవకలు గురించి రిపోర్టు సభ ముందు ఉంచుతారా?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్· జనార్ధన్‌రెడ్డి):– కమీషను రిపోర్టు యివ్వబడింది· వైకోర్టులో వారు దానిమీద దాఖలు చేశారు· కాబట్టి దానిని బహిరంగం చేయవద్దని ఉంది· ప్రభుత్వము సైడ్ వేకేట్ చేయాలని కోరినప్పుడు There are two parts -- one is about the appointments and the other is about the valuation and marks to his son. రెండో పార్టు మాత్రము రిటేక్ చేశారు· వైస్‌ఛాన్సలరు కుమారునికి పక్షపాతం చూపించినట్లుగా రిపోర్టులో చెప్పబడింది· దానిని గవర్నింగ్ బాడీకి సబ్‌మిట్ చేసి వారితో సంప్రదించి ఆమోదించవలసి ఉంది· వారు ఆమోదించి ప్రభుత్వానికి పంపారు· ప్రభుత్వం కూడా ఆమోదించి దీనిమీద చర్యలు తేసుకోవలసి ఉంది· రిపోర్టు కోర్టులో ఉంది కాబట్టి సభలో అట్టే అవకాశం లేదు·

ఆలంపూర్‌లో లాంచీలద్వారా వైద్య సదుపాయాలు

125–

*1517–సర్వశ్రీ నిపాష్· విద్యాసాగరరావు, బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), ఆర్· రవీంద్రానాథ్‌రెడ్డి (ఆలంపూర్), పి· జయపాల్ (పర్కాల్):–వైద్య, ఆరోగ్యశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) ఆలంపూర్ నియోజకవర్గంలో కృష్ణ, తుంగభద్ర నదుల ఒడ్డునగలట్టి గ్రామాలకు, ఆ గ్రామాలను రోడ్డుద్వారా చేరే వీలులేనందున, వైద్య సదుపాయములు కల్పించిన లాంచీలద్వారా,వైద్య సౌకర్యాలను కల్పించు ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) లేనిచో, అందుకు గల కారణాలెమ్మి?

శ్రీ కె· రోశయ్య:– (అ) లేదండి·

(ఆ) ఆలంపూర్ నియోజకవర్గంలో కృష్ణా, తుంగభద్రా నదుల ఒడ్డునవున్న గ్రామాలకు, దగ్గరలోనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వైద్య సౌకర్యాలను అందచేయుచున్నవి· అయినప్పటికి, యిరిగేషన్‌శాఖ వారితో సంప్రదించి, లాంచీద్వారా వైద్యసదుపాయము కలుగచేయు విషయము ఆలోచించెదము·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– నేను ఈ ప్రశ్న ఒక సంవత్సరం క్రిందట వేసినాను· సంవత్సరము తరువాత గౌరవనీయులైన రోశయ్యగారు ఇరిగేషను శాఖకు వారు ఇన్‌చార్జిగా ఉంటారో, పోతారో, మేము ఉంటామో, ఎవరు ఉంటార్రో తెలియదు·

మిస్టర్ స్పీకర్:– మీరు వెనుక బెంచీల వారికి అవకాశం యిచ్చిన వారవుతారు· యిదే ప్రిసిడెంట్ వారు మొదలు పెడతారు· దయచేసి తమరు సప్లిమెంటరీ చేయండి· ఎవరెవరు ఉంటారో, పోతారో అనేది తరువాత సంగతి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ప్రాథమిక హెల్త్ సెంటర్లు విషయంలో – వర్షా కాలంలో కంటేజియస్ డిసీజెస్ అప్పుడే వస్తూ ఉంటాయి· సరియైన వైద్యసదుపాయం లేక వందలాదిమంది వసివాడే ఉంటారు· వారికి మందులు సప్లయి చేయడానికి లాంచీల ద్వారా వైద్యసదుపాయాలు కల్పించుతారా? ఎందుకంటే కోస్తా, కొల్లేరు ప్రాంతాలలోకూడా ఈ లాంచీల సదుపాయం చాలా అవసరం· రాష్ట్రప్రభుత్వము లాంచీలద్వారా వైద్యసదుపాయం కలిగించితే సమస్యలు పరిష్కారం అవుతాయి·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఇది ఒక కొత్తపద్ధతిలో వైద్య సౌకర్యాలు అంద 9·00
జేసేటటువంటి విషయం· ఇంతవరకు మనరాష్ట్రంలో లాంచీలద్వారా వైద్య సౌకర్యాలు ఉ· మధ్యలో ఉన్నటువంటివారికి అందించే ప్రయత్నం జరుగలేదు· ఒక కొత్త ఆలోచన వచ్చింది· ఇప్పుడు రెండువైపులా – మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాయిమరీ హెల్త్ సెంటర్లు 6, అలాగే కర్నూలు జిల్లాలో 8 ఉన్నాయి· ప్రస్తుతం రెండుపక్కలా ఉన్నటువంటి పేషెంట్లను వారి నీడ్స్ సెర్వ్ చేస్తున్నాయి· అదికాకుండా మధ్యలో ఉన్నటువంటి ప్రాంతాలకు యాక్సెస బిలిటీ లేదు కనుక లాంచీలద్వారా సీజనల్‌గా చేయాలి, ఎంత అవుతుంది, ఏమిటి అని పరిశీలన చేస్తాము· కొత్తపద్ధతి కనుక కొంత టైం పడుతుంది·

మండల వ్యవస్థపై నిపుణుల కమిటీ

126–

*2541–సర్వశ్రీ పి· అశోకగజపతిరాజు (విజయనగరం), డి· రాజగోపాల్, బి వెంకటేశ్వరరావు, ఎన్· రాఘవరెడ్డి, పి· రామయ్య, ఎన్· చంద్రబాబునాయుడు (కుప్పం), చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు), జి ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు),

టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), కె.ఆర్ సురేశ్‌రెడ్డి (బాలకొండ), ఎ. మాధవరెడ్డి (బోన్గిర్), బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి), వై రామకృష్ణుడు (తుని) :– పంచాయతీ రాజ్యశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో మండల వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించి పటిష్టం చేయడానికై చర్యలను సూచించుటకు ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని నియమించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు కమిటీ విచారణాంశము లెవ్వి;

(ఇ) సదరు కమిటీ చేసిన సిఫారసులెవ్వి, ప్రభుత్వం ఆమోదించిన సిఫారసులెవ్వి?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ జలగం ప్రసాదరావు):–

(అ) రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణం పరిధి, ఎన్నికలవిధానం, ఆర్థిక వనరులు మున్నగువాటిపై అధ్యయనం చేసి, సిఫారసులు చేయడానికై ప్రభుత్వం నిపుణుల సంఘాన్ని ఏర్పాటుచేసింది. సంఘం కాలపరిమితి ముగిసిన తరువాత దాని నిర్మాణ వ్యవస్థను మార్పుచేయడం జరిగింది. నివేదికను సమర్పించడానికై కొత్త సంఘానికి 31.3.92వరకు గడువును ఇవ్వడమయింది. ప్రభుత్వం ప్రత్యేకంగా మరో నిపుణుల సంఘాన్నికూడ ఏర్పాటుచేసి, జిల్లాస్థాయికి కంటే తక్కువస్థాయిలో ఉన్న రెవెన్యూ వ్యవస్థ పునర్‌వ్యవస్థీకరణ పనిని ఆ కొత్త సంఘానికి అప్పగించింది. ఈ సంఘపు కాలపరిమితిని 7.5.1991నుండి మరో 4 మాసాలపాటు పొడిగించడం జరిగింది.

(ఆ) రెండు నిపుణుల సంఘాల విచారణాంశాల ప్రతులను సభాసమక్షంలో వుంచడమవుతుంది.

(ఇ) రెండు సంఘాల నివేదికలు అందవలసివున్నాయి.

శాసనసభా సమక్షంలో ఉంచిన ప్రశ్న నెం. 2541 (బి) ఖండానికి సమాధానం

6–6–1991 తేదీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (మండలము III) శాఖ ఎం.ఎస్.నెం. 385 జి.ఓ.లో పంచాయతీరాజ్ సంస్థలపై ఏర్పాటు చేసిన నిపుణుల సంఘం పరిశీలనాంశాలు:

I. <u>నిర్మాణ స్వరూపం, ఏర్పాటు విధానం:</u>

(ఎ) పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు విధానాలను పరిశీలించడం.

(బి) పంచాయతీరాజ్ వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించి, ఈ సంస్థలు తమ ముమ్మందు పాత్రను నిర్వర్తించడానికి వీలుగా లోపాలను తొలగించడానికై తగు చర్యలను సూచించడం.

+

(సి) గ్రామ పంచాయతీలు, మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజాపరిషత్తుల ప్రస్తుత నిర్మాణ స్వరూపం, వాటి మధ్య సంబంధాలు అభివృద్ధి రంగంలో సామరస్య

పూర్వకపు పనితీరుకు సహాయకారిగా వున్నాయా? లేదా వాటిమధ్య సంబంధాలు తిరిగి రూపొందించడం అవసరమని భావించడమయిందా? లేదా పంచాయతీరాజ్ సంస్థల వ్యవస్థా స్వరూపాన్ని మార్చడం వలన ఈ లక్ష్యాన్ని సాధించడానికి వీలవుతుందా?

II· అధికారాలు, విధులు:–

(ఎ) పంచాయతీరాజ్ సంస్థలకు సర్పేన కార్యాత్మక స్వేచ్ఛ వుండేట్టు చూడడానికి తగు చర్యలను సూచించడం·

(బి) పంచాయతీరాజ్ వ్యవస్థలో జిల్లా కలెక్టరు, జిల్లా పాలనావ్యవస్థ పాత్రను పరిశీలించడం·

(సి) జిల్లా ప్రజాపరిషత్తులకు అప్పగించిన అధికారాలు అవసరమైన మేరకు వున్నాయా? అభివృద్ధిపనుల మెరుగుదలకుగాను అధికారాలను దిగువ సంస్థలకు మరి కొంత సంక్రమింప జేయవలసిన అవసరముందా?

(డి) పరిపాలనా వికేంద్రీకరణకు సంబంధించి ప్రభుత్వపు ప్రస్తుత విధానాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా ప్రజాపరిషత్తులకు ఏవేని ఇతర సర్వీసులను లేదా విషయాలను అప్పగించడానికి వీలవుతుందా?

(ఇ) పంచాయతీరాజ్ సంస్థలు సమర్థవంతంగా పనిచేయడానికై ముఖ్యంగా ఈ సంస్థల స్వరూపం, నిర్మాణం మున్నగు విషయాలకుగాను సంబంధిత చట్టాల నిబంధనలకు, నియమావళికి ఏవేని సవరణలు అవసరమా?

(ఎఫ్) జిల్లాస్థాయిలో మినిస్టీరియలు సర్వీసులకోసం జిల్లా ఎంపిక సంఘాల నిర్మాణ స్వరూపాన్ని పరిశీలించి సిఫారసులు చేయడం:

(జి) జిల్లా ఎంపిక సంఘపు పరిధి క్రిందకు వచ్చే వివిధ క్యాటగిరీల పదవులకు ఎంపిక కార్యవిధానాలను సూచించడం·

III· ఎన్నికల విధానం:

(ఎ) ఎం·ఎల్·ఏలు, ఎం·పి·లతో సహా ఒక పంచాయతీరాజ్ సంస్థకు ఎన్నికయిన అధికారేతర సభ్యులు ఇతర పంచాయతీరాజ్ సంస్థల్లో పదవీరీత్యా సభ్యులుగా వుండాలా అనే విషయాన్ని ప్రత్యేకంగా దృష్టిలో వుంచుకొని పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల విధానాన్ని పరిశీలించి పంచాయతీరాజ్ సంస్థల నిర్వహణపై దాని ప్రభావాన్ని మదింపుజేయడం·

(బి) ఇపుడు లోపాలు ఏవైనా ఉన్నట్లయితే, వాటిని తొలగించడం కోసం, గ్రామ పంచాయతీ, మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజాపరిషత్తుల స్థాయిలో ఈ సంస్థల ఎన్నికల విధానం లేదా పద్ధతిలో ఏవేని మార్పులు అవసరమా?

(సి) 1989, ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల సంస్కరణల చట్టంలోని వివిధ నిబంధనలను ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకొని సదరు చట్టాన్ని అమలుపరచడంలో సాధ్యా సాధ్యతలను పరిశీలించడం, సూచనలు చేయడం·

IV. పాలనా నిర్వహణ సమన్వయీకరణ:–

(ఎ) మూడు స్థాయిలలోని పంచాయతీరాజ్ సంస్థల అధికారాలు, కర్తవ్యాలను సమీక్షించడం, ఈ సంస్థలకు అప్పగించవలసిన అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, అమలుకు సంబంధించి సిఫారసులు చేయడం.

(బి) పంచాయతీరాజ్ సంస్థలు, అధికార పరిపాలక యంత్రాంగం, గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏవేని ఇతర సంస్థలు, గ్రామీణాభివృద్ధిలో పాల్గొనే సహకార, స్వచ్ఛంద సంస్థల మధ్య వుండాల్సిన సంబంధాలగురించి సిఫారసులు చేయడం.

(సి) పంచాయతీరాజ్ సంస్థలమీద ప్రస్తుతమున్న పర్యవేక్షణ తగువిధంగా ఉన్నదా, ఆ పర్యవేక్షణ ఇంకా ఎక్కువ సమర్థవంతంగా ఉండేటట్లు చేయడానికి మార్గాలు సూచించడం.

(డి) ప్రస్తుతమున్న శిక్షణా సంస్థలు/వివిధ ఉద్యోగుల కిచ్చే శిక్షణ తగువిధంగా ఉన్నదా, ఆ ఉద్యోగులు మరింత సమర్థవంతంగా పనిచేయగలిగేటట్లు చూడడానికి తగిన చర్యలు సూచించడం.

V. ఆర్థిక అధికారాలు:–

(ఎ) పంచాయతీరాజ్ ఆర్థిక సహాయ సంస్థను ఏర్పాటు చేయడంతోపాటు అవసర మయినన్ని ఆర్థిక వనరులు స్వతంత్రంగా కలిగి ఉండేటట్లు చూడడానికి చర్యలు సూచించడం

(బి) చట్టాల క్రింద ప్రస్తుతమున్న అధికారాలు తగువిధంగా ఉన్నాయా? ఆర్థిక వనరులను సమీకరించడంలో వాటిని పూర్తిగా ఉపయోగించడం జరుగుతున్నదా.

(సి) ప్రస్తుతమున్న వనరులను, రాబడిని తగువిధంగా రాబట్టి, ఉపయోగించడం జరుగుతున్నదా? అయితే, కేటాయించిన కర్తవ్యాలను నెరవేర్చడానికి అవి సరిపోతున్నాయా? సరిపోయినట్లయితే ఆర్థిక వనరులు, యంత్రాంగం, ప్రజల ప్రమేయం మొదలైన విషయాలలో ఎలాంటి మార్పులుచేయాలి?

(డి) షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, మహిళా, శిశు సంక్షేమం కోసం ప్రస్తుతం కేటాయించిన నిధులు సరిపోతున్నాయా? ఏవైనా మార్పులు చేయడం అవసరమా?

(ఇ) పన్నులు, లెవీలు మొదలైన వాటిద్వారా మరికొన్ని వనరులను సమీకరించ డానికి మరికొన్ని అధికారాలను అప్పగించవచ్చునా?

VI. జిల్లా ప్రణాళిక అభివృద్ధి సమీక్షా మండలులు:–

జిల్లాప్రణాళిక, అభివృద్ధిసమీక్షామండలి ప్రస్తుతం వుండాలా? దాన్ని కొనసాగించడం అవసరమా? అనే విషయాన్ని పరిశీలించడం.

VII. ఏవేని ఇతర అంశాలు:–

అవసరమని భావించే లేదా ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్దేశించే అనుషంగిక, సహాయ, అనుబంధ అంశాలపై సిఫారసులు చేయడం.

VIII. గ్రామపంచాయతీలలో సభ్యులు, సర్పంచ్ పదవులకు వెనుకబడిన తరగతుల వారికి సీట్ల రిజర్వేషను కల్పించడం:-

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ పంచాయతీలలో సభ్యులు, సర్పంచ్‌లు పదవులకు వెనుక బడిన తరగతుల వారికి సీట్ల రిజర్వేషను కల్పించే విషయాన్ని, ఆ రిజర్వేషన్ ఏ శాతం మేరకు ఉండాలి అన్న అంశాన్ని అధ్యయనం చేసి ప్రభుత్వానికి నిర్దిష్టమైన సిఫారసులు చేయడం.

(11-2-1991 తేదీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (ఎన్నికలు – 3) శాఖ ఎం.ఎస్.నెం. 73 జి.ఓ.లో సవరణను జారీచేయడమయింది)

జిల్లా స్థాయికి దిగువగా రెవిన్యూ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడానికి 7-2-1991 తేదీగల రెవిన్యూ (మండలాలు – 1) శాఖ ఎం.ఎస్.నెం. 92 జి.ఓ.లో నియమించిన నిపుణుల సంఘం పరిశీలనాంశాలు:

(ఎ) జిల్లా స్థాయికి దిగువగా అంటే డివిజనులు, మండల స్థాయిలో సాధ్యమైనంత మేరకైన రీతిలో రెవెన్యూ వ్యవస్థకు పునర్ వ్యవస్థీకరించడానికి సంబంధించి ఈ విషయాన్ని పరిశీలించి, ప్రభుత్వానికి సలహాలివ్వడం.

(బి) ఈ పునర్ వ్యవస్థీకరణ, సంబంధించి, గ్రామం నుండి జిల్లావరకు ఎన్ని స్థాయిలు ఉండాలన్న విషయాన్ని, పరిపాలన సౌలభ్యానికి, సమర్థవంతమైన పనితీరుకు ఏ వ్యవస్థ అనుగుణంగా ఉంటుందన్న విషయాన్ని కూడా పరిశీలించడం.

(సి) విస్తీర్ణం, జనాభా, సరిఅయినట్టి ఏదేని ఇతర పరిమితుల విషయంలో ఈ స్థాయిలో అత్యంత అనువైన పరిమాణానికి సంబంధించి ప్రభుత్వానికి సలహాలివ్వడం.

(డి) ప్రతిపాదిత స్థాయిల మధ్య పని విభజనకు పని భారాన్ని పరిష్కరించడానికై అనువైన సిబ్బంది విధానానికి సంబంధించి ఈ విషయాన్ని పరిశీలించి, సలహాలివ్వడం.

(ఇ) వీటికి సంబంధించిన ఏదేని ఇతర విషయం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్త

పంచాయతీరాజ్ సంస్థలు–పంచాయతీరాజ్ సంస్థలపై నిపుణుల సంఘాన్ని ఏర్పాటుచేయడం–ఉత్తర్వులు–జారీచేయడమైంది.

పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి (మండలాలు–11)శాఖ

జి.ఓ.ఎం.ఎస్.నెం. 385 తేదీ: 6-6-1990

ఉత్తర్వు:

రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల ప్రజాస్వామిక నిర్మాణ స్వరూపాన్ని విస్తృత పరచాలనే ఉద్దేశంతో ఇటీవలి సంవత్సరాల్లో వాటి స్వరూపంలోను, నిర్మాణంలోను గణనీయమైన మార్పులను ప్రవేశపెట్టడం జరిగింది. గ్రామీణాభివృద్ధి సత్వర, సమగ్ర సాధన కృషిలో పంచాయతీరాజ్ సంస్థలకు తగిన స్థానాన్ని కల్పించి, సత్వరమైన, సమర్థవంత మైన పరిపాలనకు అనుగుణంగా ఆ సంస్థలకు అవసరమైన మేరకు అధికారాలు, వదులు, ఆర్థిక వనరులను వికేంద్రీకరించడానికి వీలుగా పంచాయతీరాజ్ సంస్థలను పటిష్టపరచడానికై ప్రభుత్వం ఆసక్తితో ఉంది.

2. ఆ ప్రకారంగా, జిల్లాలలో జిల్లా ఎంపిక సంఘాలను ఏర్పాటుచేసి జిల్లా ఎంపిక సంఘాల పరిధిలోపల వున్న పదవులను భర్తీ చేసేందుకు అవలంబించవలసిన ఎంపిక కార్య విధానాలను నిర్ణయించడంలోపాటు రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణ స్వరూపం, అధికారాలు, ఎన్నికల విధానం, ఆర్థిక వనరులు మున్నగు విషయాలను అధ్యయనం చేసి, సిఫారసులు చేయడానికి, నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

3. ప్రతిపాదిత పంచాయతీరాజ్ సంస్థల వ్యవస్థా స్వరూపం, శాసనసభ నియోజక వర్గాల పరిధితో సమానంగా వుండదగు కొత్త తాలూకాలు, రెవెన్యూ యూనిట్లకోసం ఉద్దేశించినట్టి వ్యవస్థా స్వరూపానికి తగ్గట్టుగా వుండాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

4. అందుచేత, నిపుణుల సంఘం, కొత్త రెవెన్యూ తాలూకాల పరిధిని సర్వేయరు గుర్తుగా తీసుకుంటూ పంచాయతీరాజ్ సంస్థల పునర్ వ్యవస్థీకరణపై సిఫారసులను రూపొందిస్తుంది

5. సంఘం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రంగంలో ఇదివరకటి అనుభవాన్ని, ఇతర రాష్ట్రాల అనుభవాన్నికూడ పరిగణనలోకి తీసుకుంటూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోగల పంచాయతీరాజ్ సంస్థలలో నెలకొనివున్న ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసి, సిఫారసులను చేసేటప్పుడు ఈ అనుభవాన్ని కూడ దృష్టిలో వుంచుకుంటుంది.

6. నిపుణుల సంఘపు పరిశీలనాంశాలు ఈ ఉత్తరువుకు గల అనుబంధంలో తెలియ జేయడమయింది:–

7. సంఘంలో ఈ క్రింది అయిదు మంది సభ్యులు ఉండాలి:–

1. శ్రీ బి.సి.ఆర్ విఠల్, ఐ.ఏ.ఎస్.(రిట్మైర్డ్)	ఛైర్మను
2. శ్రీ ఎం. నరసింహారెడ్డి, ఎం.ఎల్.ఏ., వరంగల్లు జిల్లా	సభ్యుడు
3. డా. (శ్రీమతి) జి కుతూహలమ్మ, ఎం.ఎల్.ఏ., చిత్తూరు జిల్లా.	సభ్యురాలు
4. శ్రీ దొణంరాజు సత్యనారాయణ, ఎం.పి., విశాఖపట్టణం జిల్లా.	సభ్యుడు
5. శ్రీ డి.ఎమ్.గిరిగ్లాని, ఐ.ఎ.ఎస్. (రిట్మైర్డ్)	సభ్యుడు

8. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి నిపుణుల సంఘానికి పదవీ రీత్యా సభ్యుడుగా ఉంటారు.

9. మొమ్మిది నెలల కాలలోపల ప్రభుత్వానికి నివేదికను సమర్పించవలసిందిగా సంఘాన్ని కోరడమయింది.

+

10. టి.ఏ., డి.ఏ. లను డ్రా చేసుకోవడానికై సంఘాన్ని మొదటి తరగతి సంఘంగా పరిగణించాలి. అధికారేతర సభ్యులు డి.ఏ. బిల్లులుపై కొందరు సంతకం చేసే అధికారిగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి ఉండాలి.

11 ఈ ఖాతాపై ఖర్చును "3451–సవిూపాలయ ఆర్థిక సర్వేసులు – 090 – సవిూపాలయం–05–పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ –010– వేతనాలు 0 31 ప్రయాణ భత్యాలు, ""అనే ఖాతాపద్దుకు వ్యాయాలి·

12· ఈ ఉత్తర్వులు 5–6–1990 తేదీగల యు·ఓ నం 749/ఎఎఫ్ఎస్(ఆర్)/90 ద్వారా ఆర్థికప్రణాళిక (ఆర్థిక, ప్రణాళిక) శాఖ సమ్మతితో జారీచేయడమైతున్నది·

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉత్తర్వు క్రింద, వారి పేరిట)

Sri P. Ashok Gajapathi Raju:- The question is about the Expert Committee Report. Two Committees have already given. I fear that the Government is not going according to the election manifesto as far as the Panchayat Raj Department is concerned. Is the Mandal system going to continue or not in our State has become very doubtful. Will it continue? Will the Zilla Abhivruidhi Sameeksha Mandals continue? What are the finances the State Government propose to devolve on the rural local bodies? This is very important. Will they stick to their own manifesto which they have given to the people before the elections?

శ్రీ జలగం ప్రసాదరావు:– మా మేనిఫెస్టో మేము కాదనడం లేదు· మా మానిఫెస్టోకు మేము స్టిక్‌ఆన్ అయివుంటాము· ఇంకా బీ·పి·ఆర్ వితల్ రిపోర్టు అందవలసి ఉంది అందిన తరువాత తప్పకుండా ఆలోచించి సభ్యులముందు పెట్టినతరువాత మేము యాక్షను తీసుకుంటాము·

Sri P. Ashoka Gajapathi Raju:- As per his answer, till 1992 no action will be taken. After the term of local bodies, will the Government be managing them? Will they not be conducting elections?

Mr. Speaker:- Let the report come.

Sri P. Ashoka Gajapathi Raju:- Please get us proper answer.

శ్రీ జలగం ప్రసాదరావు:– కమిటీ రిపోర్టు రావలసి ఉంది· వచ్చిన వెంటనే దానిమీద చర్య తీసుకొనడం జరుగుతుంది·

శ్రీ డి· రాజగోపాల్:– మంత్రిగారు కమిటీ రిపోర్టు వస్తుందని చెబుతున్నారు· ఈ మండల వ్యవస్థ 5 6 మాసాలలో వారి పదవీకాలం ముగిసేటట్లుగా ఉంది· మీరు డైరక్టుగా రిపోర్టు వచ్చేలోపు ఎన్నికలు జరుపుతారా? మేము పేపర్లలో చూసాము· మీ ఎమ్·ఎల్ ఏస్

ద్వారా అభివృద్ధి కమిటీలు పెట్టి మండల వ్యవస్థ రద్దు చేయాలనే ప్రతిపాదన ఉన్నట్లు మాకు తెలిసింది· అది ఎంతవరకు వాస్తవం?

శ్రీ జలగం ప్రసాదరావు: · ఇప్పటివరకు వాటిని ఎండప్ చేయాలనే ఆలోచన లేదు· ఎన్నికలు జరుపుతారా అనే క్వశ్చన్ ఈ క్వశ్చన్‌లో లేదు కనుక దానికి ఆన్సరు చెప్పలేదు·

Sri P. Ashoka Gajapathi Raju:- The question deals with the whole thing.

Mr. Speaker:- Not the electiions - whether they will continue or not is the main thing.

Sri P. Ashoka Gajapathi Raju:- Please see the question.

Mr. Speaker:- I have seen the question.

Sri P. Ashoka Gajapathi Raju:- The information placed on the Table of the House by the Minister gives the terms and conditioins. Does it not include elections? Ministers always mislead the House.

Sri Jalagam Prasada Rao:- No question of misleading.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు మాముందు పెట్టినటువంటి దానిలో ఏ నివేదిక లేదు· విచారణీయాంశాలు మాత్రమే హౌసుముందు పెట్టారు పంచాయతీ రాజ్ సంస్థల నిర్మాణం పరిధి, ఎన్నికల విధానం, ఆర్థిక వనరులు మున్నగువాటిని అధ్యయనం చేసి సిఫారసులు చేయడానికై ప్రభుత్వం నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు· ఎప్పుడు ఏర్పాటు చేసింది? సంఘం కాలపరిమితి ముగిసిన తరువాత దాని నిర్మాణ వ్యవస్థను మార్పుచేయడం జరిగిందని అన్నారు· ఏ రకమైనటువంటి మార్పు చేశారు? అది మాముందు పెట్టలేదు· అదేవిధంగా మళ్లీ ఒక కొత్త సంఘాన్ని వేసామని అన్నారు దానికి 31-3-1992 వరకు గడువు పెట్టామని అన్నారు· మళ్లీ ప్రభుత్వం ప్రత్యేకంగా ఇంకొక నిపుణుల సంఘాన్ని వేసిందని అన్నారు· నాకు అర్థం కాని విషయం ఏమిటంటే – మొదటి కమిటీ ఏమీ సిఫారసు చేసిందో దానిలో లేదు· రెండవ సంఘం ఏమీ చేసిందో మాకు ఏమీ తెలియదు· విచారణీయాంశాలు మాత్రమే మాముందుపెట్టారు· అసలు ఇన్ని సంఘాలు వేయవలసిన అవసరం ఎందుకు కలిగింది? అంతేగాకుండా ఆందోళనకరమైన వార్తలు ఏమిటంటే – వాటిని ఒక జి·ఓ· ద్వారా రద్దుచేసి తాలూకా మండలాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ఉన్నట్లు తెలుస్తున్నది· ఈ మూడింటికీ మంత్రిగారు సమాధానం చెప్పాలి· ఈ మండలాల వ్యవస్థను రద్దుచేసే ఆలోచన ఉందా?

శ్రీ జలగం ప్రసాదరావు:+ ఇప్పుడు మాకు ఆ ఆలోచన లేదు· బి·పి·ఆర్·విఠల్ చైర్మన్‌గా, శ్రీ ఎమ్· నరసింహారెడ్డిగారిని, శ్రీమతి కుతూహలమ్మగారిని, శ్రీ దోణంరాజు సత్యవారాయణగారిని మెంబర్స్‌గా వేసారు· వీరిలో ఇద్దరు మినిస్టర్స్ అయినారు·

అందువల్ల రెండవ కమిటీ వేయడం జరిగింది· రెండవ కమిటీలో శ్రీ బి·వి·ఆర్· విఠల్‌గారిని, రెవిన్యూశాఖ కార్యదర్శిని, భూమిశిస్తు శాఖ కమీషనరును, శ్రీ జె·ఎమ్· గిర్‌గ్లాని, ఐ·ఎ·ఎస్· (రిట్నైర్డు) – ఈ నలుగురితో కమిటీ వేసారు· ఇద్దరు సభ్యులు డ్రాప్ కావడం వల్ల మళ్లీ కమిటీ వేయడం జరిగింది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, అసలు ఈ ప్రశ్న పదేపదే ఎందుకు వస్తున్నదంటే – ఈ మంత్రిగారు మొన్న ఆ శాఖకు సంబంధించిన డిమాండుమీద సమాధానం ఇస్తూ మేము అట్లాగ రద్దుచేసేది లేదు, సకాలంలో ఎన్నికలు జరుపుతామని చెప్పారు· తరువాత మరొక మంత్రి శ్రీ పేర్ని కృష్ణమూర్తిగారు మండలాలు మారిస్తే తప్పు ఏమిటని అడుగుతున్నారు· దానివల్ల మాకు అనుమానం రావడానికి అస్కారం ఏర్పడుతున్నది· అసలు ఒక మంత్రి అటు అంటే మరొక మంత్రి ఇది అంటే అసలు ఏది నిజం అనేది తర్కంలో పడుతున్నాము· రెండవ కమిటీని వేసారు· మంత్రులు అయ్యారు కనుక మళ్లీ కమిటీ వేయవలసి వచ్చిందని అంటున్నారు· ఆ ఇద్దరి మంత్రుల బదులు మరొక ఇద్దరిని పూరిస్తే అయిపోయేది· దానికి రెండవ కమిటీవేసి 1992 వరకు ట్రెంపెడితే మళ్లీ ఒక అనుమానం వస్తున్నది· 1992 లోపల ఎన్నికలు జరగాలి· 1992 మార్చివరకు ట్రెము పెట్టి ఇది పరిష్కారం కాకపోతే ఆ కమిటీ నివేదిక ఇప్పుడే ఇచ్చింది· పరిశీలన చేస్తున్నామనే పేరుమీద ఏమైనా ఎన్నికలు ఎగగొడతారా?

శ్రీ జలగం ప్రసాదరావు: అధ్యక్షా, నేను, నా బడ్జెటు డిమాండు సందర్భంగా చెప్పాను· 10 లక్షల రూపాయలు ఎన్నికల వ్యయంకోసం 10 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని శ్రీ రాఘవరెడ్డిగారికి మనవిచేయడం జరిగింది· వారుచప్పినటువంటి అంశాలు మొత్తం బడ్జెటు సందర్భంగా తీసుకొనడం జరిగింది· ఎన్నికలకోసం చిత్తశుద్ధితో ఉన్నాము కనుక ఎన్నికల వ్యయంకోసం బడ్జెటులో కొంత అమౌంటును పొందుపరచడం జరిగిందని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్·టి·రామారావు (హిందూపూర్):– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం· ఇక్కడ మాకు ఏమీ తెలియదని అంటున్నారు· అక్కడ ఫార్టీ మీటింగులో డిస్కషను అంటున్నారు· కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ మీటింగులో Discussion on the present Mandal system and Constitution of constituency development committees. ఒకప్రక్క అక్కడ డిస్కస్ చేస్తున్నారు· కేవలం ఇది ప్రజలను మభ్యపెట్టే విధంగా ఉంది కనుక దానిని ఉంచుతారా, తీసివేస్తారా అనేది డైరెక్టుగా చెప్పమనండి·

శ్రీ జలగం ప్రసాదరావు. అధ్యక్షా, పార్టీ మీటింగ్సులో ఏవో మాట్లాడుకుంటూ ఉంటాము దానికి అసెంబ్లీకి సంబంధం ఏమి ఉంది?

శ్రీ ఎన్·టి రామారావు:– అంటే మీకు అనుమానం ఉందన్నమాట·

శ్రీ జలగం ప్రసాదరావు:– అనుమానం కాదు పార్టీ మీటింగులో ఎన్నో విషయాలు మాట్లాడుకోవచ్చు· దానిని అసెంబ్లీలోకి తీసుకొని రావలసిన అవసరం లేదు·

శ్రీ ఎన్·టి రామారావు:– అధ్యక్షా, దానిని తీయాలా ఉంచాలా అనే అనుమానం ఉంది కనుక డిస్కషన్‌కు పెట్టారు· మేము తీయము అని చెప్పమనండి·

శ్రీ జలగం ప్రసాదరావు:– పార్టీ మీటింగులో డిస్కషన్స్ వేరు డెసిషన్స్ ఇనే అసంబ్లీ వేరు· ఏ ఏ పార్టీ మీటింగులలో వారు వారు డిస్కషన్స్ చేస్తారు·

శ్రీ ఎన్·టి· రామారావు:– ఇది పార్టీ మ్యాటర్ కాదు· ప్రజలకు సంబంధించిన మ్యాటర్· గ్రామీణ వ్యవస్థ అభివృద్ధికి సంబందించిన మ్యాటర్·

మిస్టర్ స్పీకర్· నిపుణుల కమిటీని వేసినాము· కమిటీ రిపోర్ట్ రాగానే చెబుతామని అన్నారు కదా· పార్టీలో అన్నమాటలు అవసరం లేదుకదా·

శ్రీ జలగం ప్రసాదరావు:– మా పార్టీ మ్యానిఫెస్టో ఉంది తప్పకుండా గ్రామీణ వ్యవస్థను చక్కదిద్దుతామని మేము మ్యానిఫెస్టో ఇచ్చాము·

శ్రీ ఎన్·టి రామారావు:– తీసివేస్తామని చప్పమనండి అడ్డెనా· What is that? Whether they are going to retain them or not?అవి జాగ్రత్తగాఉంచాలనే ఉద్దేశముందా, లేదా?

శ్రీ జలగం ప్రసాదరావు:– మాకు ఎలాంటి చెడు ఉద్దేశమూ లేదు·

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీరు కొన్ని కమిటీలను కానిస్టిట్యూట్ చేశారు· ఆ కమిటీలకు ఫస్ట్‌క్లాస్, టి·ఎ·డి·ఏ·లు పెట్టారు· ఇది చాలా ముఖ్యమైన విషయం· ఈ కమిటీలకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు· ఇంత ఖర్చు చేస్తున్న ప్పుడు, మాకు శాసనసభలో ఏమి సమాధానమిస్తారు? ఆ రిపోర్టు వచ్చేవరకు మేము ఊరుకుంటాము· అంతవరకు ఏమీ చేసేది లేదని అంటున్నారు· 12వ తేదీన కమిటీ రిపోర్టు రాకపోతే సి·ఎల్·పి· మీటింగులో ఏమి చేస్తారు? మీకు రిపోర్టు అవసరము లేదా? Definitely, you are going to take decision.

శ్రీ జలగం ప్రసాదరావు:– వారు చెప్పింది వాస్తవము కాదు· Only discussions will take place.

Sri Ch. Vidyasagara Rao:– Sir, a lot of mess is going on. Let us discuss here itself, basing on this.

మిస్టర్ స్పీకర్:– పార్టీ గురించి ఇక్కడ అవసరం లేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఇది ప్రజల సమస్య· When you are going to commence the duscussions? ఇక్కడ అజెండా ఇచ్చారు· మంత్రిగారి హృదయంలో ఏముందో చెప్పమనండి·

Mr. Speaker:- It is a simple question. You must get simple answer. పంచాయతీరాజ్ డిమాండు అయిపోలేదు కదా·

శ్రీ పి· నాగేశ్వరరావు:– వారి డిమాండు పాసయి పోయింది·

Mr. Speaker:- He can give reply in other form also.

శ్రీ జలగం ప్రసాదరావు:– మీద్వారా వారికి తెలియజేస్తాను· సంఘ నివేదిక అందిన తరువాత పరిశీలన చేయబడుతుంది·

శ్రీ సిహెచ్· రామచంద్రరావు:– గతములో సమితులను రద్దుచేసి, తెలుగుదేశం ప్రభుత్వము మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు· అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు ప్రభుత్వము దగ్గరగా ఉండాలనే ఉద్దేశముతో అనాడు పెట్టడం జరిగింది· అయితే కొత్తగా మండలాలకు సంబంధించి నటరాజన్ కమిటీని వేశారు· అధికార వికేంద్రీకరణ చేస్తారా? లేక కేంద్రీకృతము చేస్తారా? కేంద్రీకృతం చేయడానికేనా ఈ నిపుణుల కమిటీని వేసింది? లేక పోతే ఇంకేమైనా అధికార వికేంద్రీకరణ చేస్తారా? అయితే, ఈ జెడ్·పి·పి·ల ఛైర్మన్లు, మండల ఛైర్మన్ల అధికారాలను తీసివేశారు· అటువంటప్పుడు అధికార వికేంద్రీకరణ ఏవిధంగా చేస్తారని మేము నమ్మాలి? క్లారిఫికేషన్ ఇమ్మని కోరుతున్నాను?

శ్రీ జలగం ప్రసాదరావు:– ఇది నటరాజన్ కమిషన్ కాదు· బి·పి·ఆర్·విఠల్ కమీషన్· ఇందాక నటరాజన్ కమీషన్ అని అన్నారు· సంఘ నివేదిక అందిన తరువాత దీనిమీద చర్యలు తీసుకొంటాము·

శ్రీ ఎన్·టి· రామారావు:– ఇది కేవలం పార్టీ సమస్య కాదు· ప్రజల సమస్య ముఖ్యంగా· ఎంతోమంది పెద్దలు ఆలోచన చేశారు? అధికార వికేంద్రీకరణ ఈనాడు చేయాలని; తెలుగుదేశం ప్రభుత్వము అనాడు తీసుకొంది· అందరూ అనాడు ఆమోదించారు· ఈనాడు ఎంతో పటిష్టంగా పనిచేసే ఈ డెవలెప్‌మెంట్ ఇనిస్టిట్యూషన్‌పై ఈనాడు ఎన్నో అనుమానాలు వస్తున్నాయి· ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధుల అధికారాలను తొలగించి, అక్కడున్న అధికారులకు దారాదత్తం చేసి, కేవలం ప్రభుత్వ వ్యవస్థగా మార్చడానికి ప్రయత్నాలు జరిగాయి· కనుక ఈనాడు ప్రజలలో అనుమానాలు వచ్చాయి· ఇది పీపుల్స్ ప్రాబ్లెం I want a definite answer. మండలాలను వుంచుతారా, తీసివేస్తారా?

మిష్టర్ స్పీకర్:– మనం ఆవిధంగా అనుమానము పడడం బాగా లేదు· వారు మాట్లాడాక కూడా మీరు మాట్లాడవచ్చు· కమీషన్ రిపోర్టు వచ్చిన తరువాత చూస్తామని అన్నారు కదా·

శ్రీ జలగం ప్రసాదరావు:– మా పార్టీ అధ్యక్షులు క్లియర్‌గా మ్యానిఫెస్టో ఇచ్చారు· దాన్ని తప్పకుండా ఫాలో అవుతాము· పంచాయితీరాజ్ వ్యవస్థను పటిష్టంగా చేయడానికి చూస్తాముతప్ప, దాన్ని ఎక్కడా ఛిన్నాభిన్నం చేయడం గానీ, పాడుచేయడం గానీ మా ప్రభుత్వము చేయదని మనవి చేస్తున్నాను·

శ్రీ పి. రామయ్య:– మంత్రిగారు చెప్పింది ఎట్లా వుందంటే, అసలు ప్రభుత్వములోనే,– మంత్రులలోనే తికమక వుంది. ఆ తికమకను ప్రజలమీద రుద్దడానికి ప్రయత్నిస్తున్నారు. ఇపుడు రెండు కమిటీలను వేశామని అన్నారు. ఆ కమిటీలు ఎప్పుడు రిపోర్టును ఇస్తాయి? ఈ ఆరు నెలలు అయిపోయిన తరువాత, వాళ్ళు ఇవ్వలేదనే ఉద్దేశముతో, ఒక ఆర్డినెన్సుద్వారా మండలాలను రద్దు చేస్తామనే ఆలోచన మీకుందా?

శ్రీ జలగం ప్రసాదరావు:– ఇప్పటివరకు అటువంటి ఆలోచన ఏమీ లేదు.

శ్రీ పి. రామయ్య:– ప్రజలలో అనుమానాలున్నాయి. ప్రజలలో గందరగోళము వస్తున్నది. ఇప్పుడు లేదని అన్నారు. ఎల్లుండి వుంటుందని అంటారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇది మీ పార్టీ సమస్య కాదు. రాష్ట్రప్రజల యొక్క సమస్య. మండలాలను అట్లే వుంచుతున్నారా? లేక మార్చి వేరే విధంగా ఏమయినా చేస్తున్నారా? ఇప్పుడు జిల్లా పంచాయితీలో త్రీ టయిర్ స్ట్రక్చర్‌వుంటే, నాలుగవ స్ట్రక్చర్‌ను కూడా మీరు చేయాలని చేస్తున్నారు: కాన్‌స్టిట్యూయెన్సీలో, కాన్‌స్టిట్యూయెన్సీ డెవలప్‌మెంటు కమిటీని వేయాలని మీరు ఆలోచన చేస్తున్నారు. ఇది ఏది వాస్తవమో క్లియర్‌గా చెప్పాలి. ఇప్పుడే ఒక మంత్రిగారు రాజమండ్రిలో మాట్లాడుతూ మండలాలను మార్చుతామని అయన అన్నారు. నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మండలాలను మార్చే ప్రసక్తిలేదని అయన అన్నారు. రేపు లెజిస్లేచర్ పార్టీ మీటింగులో ఇవన్నీ చర్చ చేస్తున్నారు. ఏది వాస్తవము? ఒకరినొకరు కాంట్రడిక్టింగా స్టేటుమెంట్స్ ఇస్తున్నారు. ఒక కన్‌సిస్టెన్సీ లేదు. ఒక పద్ధతి అంటూ లేదు. మొత్తంమీద ప్రజలనందరినీ కన్‌ఫ్యూజన్‌లో పెడుతున్నారు. మీరు క్లియర్‌గా చెప్పండి.

శ్రీ జలగం ప్రసాదరావు:– కాన్‌స్టిట్యూఎన్సీ డెవలెప్‌మెంట్ కమిటీని వేయాలని ఆలోచిస్తున్నారని అన్నారు. It is in no way concerned with the Gram Panchayath Act.గ్రామపంచాయితీ యాక్ట్‌కి అది సంబంధము లేదు. చంద్రబాబు నాయుడుగారు ఇప్పుడే చెప్పమని అంటే – మండల్ వ్యవస్థ ఏవిధంగా వుండాలనేది కమిటీ పరిశీలనతో ఉంది. అది వచ్చిన తరువాత నేను చెబుతాను.

Mr. Speaker:– Let them ask.

శ్రీ టి. రాజేశ్వరరావు:– గతంలో తెలుగుదేశం ప్రభుత్వము నిపుణుల కమీటీని వేసి, దీనిమీద సమగ్రంగా విచారణ జరిపి వేరే రాష్ట్రాలలో వున్న పరిస్థితిని చర్చించి, ఈ మండల వ్యవస్థను ఏర్పాటు చేసింది. దానిమీద ఇపుడు మరల వేరే సంస్థాన్ని వేశారు. ఈవిధంగా లక్షలు ఖర్చు చేస్తున్నారు. లక్షలు ఖర్చుచేసి, నిపుణుల సంగముతో చర్చించి ఈ అంశాన్ని అసెంబ్లీలో చర్చకు పెడతారు. అసెంబ్లీలో వున్న ప్రతిపక్ష నాయకులతో చర్చిస్తారా? కొన్ని గ్రామాలకు మండలాలలో కొన్ని ఇబ్బందులున్నాయి. మండల కేంద్రాలు కొన్ని గ్రామాలకు దూరంగా వున్నాయి. వాటిని మార్చమని మేము పిటిషన్ ఇస్తే, ప్రతిసారీ, సెటప్ మార్చుతున్నాముకాబట్టి, మార్చినప్పుడు మరల ఆలోచన చేస్తామని అంటారు. ఇప్పుడు కూడా మరి అదే విషయం ఆలోచిస్తారా?

శ్రీ జలగం ప్రసాదరావు:– వారు లక్షలు రూపాయలు అన్నది వాస్తవం· రిపోర్టు వచ్చిన తరువాత మీముందు ఉంచి, మీతో చర్చించి దానిమీద నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది· రెండు గ్రామాలకు ఇబ్బందులు ఉన్నాయని చెప్పి పిటిషన్ పెట్టుకుంటే దానిని వెంటనే పరిశీలించి చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఇర్రెలవెంట్‌గా డిస్కస్ చేస్తున్నాము· పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్· ఇందులో చాలా స్పష్టముగా ఉంది· అనవసరంగా మమ్ములను తప్పుదారి పట్టిస్తున్నారు· రెండు సంఘాలు ఉన్నాయి· ఒక సంఘం కాలపరిమితి అయిపోయి రెండు రోజులు అయింది కూడా· 7వ తారీఖుతో అయిపోయింది· ఈవేళ 9వ తారీఖు· రెండు సంఘాల నివేదిక అందవలసిన అవసరం ఉంది అంటే are you extending it or..

శ్రీ జలగం ప్రసాదరరావు:– 4 మంత్స్ ఎక్స్‌టెండ్ చేశామని చెప్పాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అయిపోయింది· మీరు ఆన్సరే మాడండి· ఈ సంఘము కాలపరిమితిని 7-5-91 నుండి 4 మాసాలపాటు పొడిగించడం జరిగింది· మొన్న 7వ తారీఖుతో 4 మాసాలు అయిపోయింది· 4 మంత్స్ అయిపోయింది· టు డేస్ ఎక్స్‌ట్రా అయింది·

Mr. Speaker:- They said that they have extended it to four months.

Sri P. Nageswara Rao:- Upto what date they have extended?

Sri N. Janardhana Reddy:- The term has been extended upto February, 1992.

శ్రీ పి· నాగేశ్వరరావు:– అది చెప్పాలి కదండి· It must be corrected.

Mr. Speaker:- You cannot question like that. He said he has extended. I also said it. You take your seat.

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఇప్పుడు మండల వ్యవస్థను ఉంచుతారా లేదా అనేది చర్చనీయాంశము అయింది· మీ సి·ఎల్·పి· మీటింగులో పెట్టుకున్నారు· ప్రజలు ఆలోచిస్తున్నారు· ప్రజలు అడుగుతున్నారు· వారు మమ్ములను అడుగుతున్నారు· వారిని అడుగుతున్నారు· అపోజిషన్ పార్టీల వారిని అడుగుతున్నారు· ఈ మండల వ్యవస్థ ఉంటుందా, ఊడుతుందా అని· మీరు 12వ తారీఖున చర్చ చేస్తున్నారు, ఈవేళ 9వ తారీఖు· ఆ తారీఖున ఈ సమస్య పరిష్కారం అవుతుంది· ఒక సమస్య పరిష్కారం అయిపోతుంది· ఈ సభా సంఘము వ్యవహారం కాకుడా····

శ్రీ జలగం ప్రసాదరావు:– మీద్వారా వారికి తెలియజేస్తున్నాను· అలాంటి ఆలోచన ఇప్పుడు లేదు· సి·ఎల్·పి· డిస్కషన్‌కి దీనికి సంబంధము అంటే we discuss so many things in our party meeting. They do not come here.

Mr. Speaker:- They want the exact answer.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఏమి డిస్కస్ చేస్తారు?

శ్రీ జలగం ప్రసాదరావు:– ఏమి డిస్కస్ చేస్తామో కూర్చోకుండా ఎట్లా చెపుతాము.

మిస్టర్ స్పీకర్:– ఫోర్‌మంత్స్ ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు కదా – ఎక్స్‌టెన్షన్ డేటు మీరు చెప్పి ఆలోగా.....

శ్రీ జలగం ప్రసాదరావు:– రిపోర్టు రావడంతో సభముందు ఉంచి చర్య తీసుకుంటాము.

(Interruptions)

Mr. Speaker:- I am not going to give you because you are taking chances.

(ఇంటరప్షన్స్)

నో నో అని స్టాల్ చేస్తే లాభం లేదు.

శ్రీ ఎస్.టి. రామారావు:– ముందే చెప్పాము. ఇది కేవలం పార్టీ సమస్య కాదు. ప్రజల సమస్య. ఇప్పుడు మంత్రిగారు సభలోనే చెప్పారు. వారు ప్రస్తుతానికి అని ఒక మాట వాడారు. You can refer to the Proceedings also. ప్రస్తుతానికి అంటే రేపటి సంగతి మీకు తెలియదా? రేపు తీసేస్తారా, ఉంచుతారా? You have to take into consideration the people's interest also. Let the Hon'ble Leader of the House reply to it. Are you going to retain them or not? We want a definite reply.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– గౌరవమంత్రిగారు చెప్పారు. కమిటీ వేశాము. ఫిబ్రవరి దాకా వారు రిపోర్టు ఇవ్వాలి. తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. మీరు ఏమి చేయబోతున్నారో చెప్పండి అంటే కమిటీ ఎందుకు అధ్యక్షా, మీరు ఏమి చేయబోతున్నారు. ఏమి చేస్తారు ప్రస్తుతానికి అంటే ప్రస్తుతానికి లేదు. కమిటీ రిపోర్టు ఏమి వస్తుందో మాకు ఏమి తెలుసు. అది వచ్చిన తరువాత దానిని పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. దాని గురించి ఇప్పుడు నిలదీసి చెప్పమంటే చెప్పేదానికి ఏమీలేదని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– రిపోర్టు రానిదే ఏమి చేస్తారు?

శ్రీ సి. వర్సిరెడ్డి:– ఈ టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో మొట్టమొదట ఉంది. 'To examine the method of constitution of the Panchayath Raj Institutions.' అన్నారు. అంటే దీనిని ఛేంజ్ చేసేటటువంటి అవకాశం ఉన్నట్లుగా కనపడుతోంది. ఆలోచన ఆ విధంగా ఉన్నట్లు కనపడుతోంది.

మిస్టర్ స్పీకర్:– దీనికి టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ మీద తీసుకునేది అనేది రిపోర్టు రానిదే చెప్పలేరు·

శ్రీ సి· నర్శిరెడ్డి:– ముఖ్యమంత్రిగారు రిపోర్టు వచ్చిన తరువాత సమగ్రంగా ఆలోచిస్తామన్నారు· కాని టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఫిక్స్ చేసేటప్పుడే వారి ఉద్దేశం బయట పడుతోంది· దీనిలో మొట్టమొదట ఏమి ఉంది అంటే అందులో ఛేంజ్ తేవాలనే ఉద్దేశం ఉంది· ఉన్నట్లుగా కనపడుతోంది·

శ్రీ జలగం ప్రసాదరావు:– అది కాదండి· అలాంటి ఉద్దేశం లేదు· ఎందుకంటే మొత్తం విచారణ జరిపి దీనిలో ఇంకా ఏడ్ చేసుకోవచ్చు తప్ప, అది తీసివేయాలని ఎక్కడ ఉంది?

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, let them tell what decision they are going to take.

Mr. Speaker:- With regard to the terms of reference it will come up after the meeting is over.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, they have not specifically answered the question.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– వారు సరిగా చెప్పారు, వారు సరిగా ఆన్సర్ ఇచ్చారు· What is stated in the terms of reference will come up after the meeting is over.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– సర్ మీరు మా రెస్క్యూకి రావాలి·

Mr. Deputy Speaker:- I cannot compel the Minister....

(Interruptions)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మీరు కంపెల్ చేయవద్దు· ఎస్·టీ· స్టూడెంటు ఇంజనీరింగు పాసయ్యి మీ దగ్గరకు వస్తే మీరు ఏమి సమాధానం ఇస్తారు? I want a solution. What certificate you will give? ఎస్·సి· అని ఇస్తారా? బీ·సి· అని ఇస్తారా? ఎస్·టీ· అని ఇస్తారా? ఇదెక్కడి అన్యాయం· ఇంత అన్యాయం ఉంటుందా?

Mr. Deputy Speaker:- You have highlighted the issue.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– హైలేట్ కాదు సర్· సొల్యూషన్·

Mr. Deputy Speaker:- The Government have noted down.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- నేను వాస్తవాలను పరిశీలించి ఇప్పిస్తాను అని చెప్ప మనండి· రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ హరిజనులకు, గిరిజనులకు సరిగా అమలు జరగడం లేదు· దానికొక చట్టం లేదు· మీరు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు· అన్యాయం జరుగుతుంటే మంత్రిగారు మూస్తా కూర్చుంటే ఎట్లా? Here, Rule of reservation is flouted.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆల్ ఆఫ్ ఎ సడెన్ ఒక్క నిముషంలో సీరియస్ అయ్యేదేమీ లేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- నేను అనడం లేదు· ఫేవరబుల్ అస్యూరెన్స్ కావాలి· కేవలం పరిశీలిస్తాను అని చెప్పించండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోటీసు ఇస్తే పరిశీలించేవాడిని· ఆన్సర్‌కోసం కంపెల్ చేసేవాడిని· నోటీసు లేకుండా జీరో అవర్ మెన్షన్ చేసి ఆన్సర్ చెప్పలేదు అంటే నేను వారిది కంపెల్ చేయలేను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- It is a serious matter. Sir. Let the Minister reply.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏమమ్మా? మినిస్టరుగారూ లేచి చెప్పండి దయచేసి· మీరు కూడా కో ఆపరేట్ చేయకపోతే ఎట్లా? నాకు చెప్పడం కాదు· అందరికీ చెప్పండి· I want co-operation from all.

శ్రీమతి ఎం· లక్ష్మీదేవి:- గౌరవసభ్యులు సూచించిన మేరకు పరిశీలిస్తాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దీనికోసం 10 నిముషాలు వేస్ట్ కదమ్మా·

శ్రీ సి· నర్సిరెడ్డి:- లా అండ్ కోర్టుకు సంబంధించి ఉంది· అదృష్టవశాత్తూ మంత్రిగారు హౌసులో ఉన్నారు· నారాయణపేట డివిజన్ హెడ్ క్వార్టర్· నా కాన్‌స్టిట్యూయన్సీలో ఒక పట్టణం· మునిసిపల్ టౌన్ ఉంది· ఆ జిల్లాలో మొత్తం డివిజన్ హెడ్‌క్వార్టర్సులో సబ్‌కోర్టు ఉంది కానీ నారాయణపేటలో సబ్‌కోర్టు ఈనాటికీ స్థాపించబడలేదు· అక్కడుండే ప్రజానీకం కోర్టుకు పోవాలంటే మహబూబ్‌నగర్ అంటే చాలా దూర ప్రాంతం వచ్చి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు· ప్రతి డివిజన్ హెడ్‌క్వార్టరులో ఒక సబ్‌కోర్టు స్థాపించాలని ఒక పాలసీ నిర్ణయం గతంలో తీసుకున్నారు· దానిని పాటించి నారాయణపేటలో ఒక సబ్ కోర్టు స్థాపించాలని మినిస్టర్‌గారిని కోరుతున్నాను· దీనిలో ఏమన్నా చెబితే బాగుంటుంది·

కోర్టులు, న్యాయశాఖామంత్రి (శ్రీ డి·కె· సమరసింహారెడ్డి):- ఈ కొత్త కోర్టుల వ్యవహారం గురించి ఇదివరకే ఒక కమిటీ వేయడం జరిగింది· కోర్టుల కాన్‌స్టిట్యూషన్ విషయం తమకు బాగా తెలుసు· వర్క్‌లోడుని బట్టి, అక్కడున్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని శాంక్షన్ చేయడం జరుగుతుంది· కమిటీ ఏవయితే మనకు రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగిందో ఆ రిపోర్టులో వీరు మెన్షన్ చేసిన నారాయణపేట

కోర్టువిషయం ఉన్నదో లేదో చూసి దానిని ఏవిధంగా కన్సిడర్ చేశారూ అన్నది పరిశీలన చేస్తాము·

Md. Virasat Rasool khan (Charminar):- Mr. Speaker, Sir, I want to bring to your notice one point and I request the Hon. Minister for Medical and Health to solve this problem. One Girl Miss Alia Begum, aged 18 years has been admitted in Osmania Hospital. She was suffering from head-ache and vomittings. From 18th August to 29th, she was in General Ward and nobody looked after her. Some House Surgeons and Doctors gave 6 types of medicines and on 21st August, 1991, her condition was worsened. Immediately she was shifted to Emergency ward and Senior Doctors came and attended. She lost her eye sight because of administering of 7 medicines during the 3 days. The Doctors are saying 'we are helpless'. You take the girl to your House'. Hundreds of people from Dabeer Pura are there and I request through you, Sir, the Minister for Medical and Health to immediately visit the Osmania Hospital and take necessary action. She lost her eye sight, Sir.

Sri K. Rosaiah:- I will find out what has happened. Today, there is discussion on the Medical Demand. After the House is over, I will certainly go to Osmania Hospital and I will find out what has happened.

శ్రీ ఎం· ఓంకార్:- ఇది హోంశాఖామంత్రిగారికి సంబంధించిన విషయం· వారు హౌసులో లేరు· కనీసం లా మినిస్టరుగారు నోట్ చేసుకుని తెలపాలి· విషయం చాలా చిన్నదే కానీ చెప్పవలసిన పరిస్థితి ఏర్పడింది· మిస్టర్ తారాసింగ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అతను 1964 బ్యాచ్· 5 నెలల్లో రిటైర్ కాబోతున్నాడు· ఆయనకు రావలసిన డెప్యూటీ సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీసు కానీ, ఏ·సి·పి· కానీ ప్రమోషన్ రాకుండా ఆపి పెట్టారు· ఆయనకన్నా జూనియర్స్ అనేకమంది అనేక అభ్యంతరాలూ, ఆరోపణలూ ఉన్నవాళ్లకు ప్రమోషన్స్ వచ్చాయి· ఈయనపైన ఎలాంటి ఆరోపణలూ లేవు· 5 నెలల్లో రిటైర్ కాబోతున్నాడు· 1970 బ్యాచ్‌వాళ్లకు కూడా ప్రమోషన్స్ వచ్చాయి· నోట్ కూడా పంపిస్తున్నాను·

(ఉపసభాపతికి అందజేశారు)·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంది· ఎందుకంటే ఒక ఇండివిడ్యువల్ అఫీషియల్ యొక్క ప్రమోషన్ గురించి ఇక్కడ మెన్షన్ చేయడం అంత భావ్యంగా ఉండదు· అది పద్ధతి కాదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను· ఎనీ వే వారు లేవనెత్తారు· దె హావ్ రికార్డెడ్· వుయ్ విల్ బ్రింగ్ ఇట్ టు ఫ్రెండవుట్·

శ్రీ ఎం. ఓంకార్:- మామూలుగా అయితే లేవనెత్తక పోదును. కొన్ని సంవత్సరాల క్రితం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో 5 మహిళలతో రిక్రూట్ కాబోతున్నాడు. న్యాయం చేయండి. దయాదాక్షిణ్యాలు అక్కరలేదు. పెరిట్ మీదనే న్యాయం చేయండి.

శ్రీ డి. శ్యామసుందర శివాజి (నోంపేట):- అధ్యక్షా ఇది విద్యాశాఖామాత్యులకు సంబంధించిన విషయం. ఈ మధ్యనే మూడురోజుల క్రితం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నాము. 1973వ సంవత్సరమునకు ముందు రిక్రూట్ అయిన వేలమంది ఉపాధ్యాయులకు కేవలం రు. 100ల పెన్షన్ చెల్లిస్తున్నారు. కేంద్రప్రభుత్వం రు. 375లుగా పెన్షన్ నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆ కేంద్రప్రభుత్వ ఆదేశాలను 1986వ సంవత్సరం నుంచే చాలా రాష్ట్రాలు అమలుచేస్తున్నాయి. కావున ఈ ధరల పెరుగుదల దృష్ట్యా ఆ ఇచ్చే రు. 100లు పెన్షన్ సరిపోయే పరిస్థితి లేదు కాబట్టి ఇది అత్యవసర పరిగణనలోకి తీసుకుని మనంకూడా రు. 375ల కనీస పెన్షన్ అవకాశం 1989వ సంవత్సరం నుంచి అయినా అమలు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. నరసయ్య:- ప్రస్తుతం ముఖ్యమంత్రి సభలో లేరు కాబట్టి హోమ్‌మంత్రి అయినా దీనిగురించి ఆలోచించమని మనవి చేస్తున్నాను. జనార్ధనరెడ్డిగారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ బూటకపు ఎన్-కౌంటర్ పేరుతో జరుగుతున్న ఈ హత్యలకు నిరసనగా 6వ తారీఖునాడు 25 వేలమంది ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. అదే సందర్భంగా మరో లక్షమంది సమర్పించిన వినతి పత్రాలు, సంతకాలు సేకరించిన విజ్ఞాపన పత్రాలు సభకు అందజేస్తున్నాను. ముఖ్యంగా నా నియోజకవర్గం కానిపల్లిలో ఎన్-కౌంటర్ ఎంత బూటకం అయినా దానిని మా జిల్లాలోవున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు, అలాగే రాష్ట్రం మొత్తంమీద అన్ని రాజకీయ పార్టీ ఖండించిన విషయం వారికి తెలిసే వుంటుంది. ఆ పిటిషన్‌ను తమకు పంపిస్తున్నాను.

(ఉప సభాపతికి అందజేశారు).

శ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, గౌరవనీయ ప్రతిపక్షనాయకులు శ్రీ ఎన్.టి. రామారావు ఒక పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ ఈ గౌరవ సభ్యులను పాపులు అన్నారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చిన్నారెడ్డిగారు ఆ ప్రివిలెజ్ మోషన్ ఇష్యూ గదా మీరు ఇప్పుడు మాట్లాడేది. Please wait. There need not be any cross talk or discussion. I never allow any discussion across the table here. Mr. Chinna Reddy has raised an issue and I will give reply to him.

శ్రీ జి. చిన్నారెడ్డి:- నేను మొదటి 3వ తారీఖు నాడు ప్రివిలేజ్‌మోషన్ ఇచ్చాను. తమరు ఆ రోజు అడ్మిట్ చేస్తానని చెప్పినారు. కానీ ఇంతవరకు దానిపైన ఎలాంటి చర్య తీసుకోలేదు. దానితరువాత అదే ప్రతిపక్ష నాయకులు 4వ తారీఖునాడు ప్రెస్‌వాళ్ళతో

మాట్లాడుతూ నేను ఈ సభలోవుండే అందరు సభ్యులను పాపులు అనలేదు· కొంతమందే పాపులు వున్నారనీ అన్నాను అని చెప్పాను· ఈనాడు సభలోవుండే కొంతమంది పాపులు ఎవరో పేర్లతో సహా చెప్పాలని నేను కోరుతున్నాను·

(అంతరాయం)

ఇది సభాగౌరవాన్ని భంగపరిచే విధంగా సభలో వుండే సభ్యులను అగౌరవపరిచే విధంగా వున్నది కాబట్టి తమరు మా రక్షణకు రావాలి· తమరు వారితో క్షమాపణ చెప్పించాలి· ఈనాడు కొంతమంది పాపులు ఈ సభలో వున్నారని చెబుతున్నారు· వారు మొదట ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను సపోర్ట్ చేసుకుంటున్నారు· నేను 3వ తారీఖున మరల 6వ తారీఖున ప్రివిలైజ్ మోషన్ ఇచ్చాను· ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు· దీనిని అడ్మిట్ చేయాలి· దీనిపైన చర్చకు అవకాశం యివ్వాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చిన్నారెడ్డిగారు వెయిట్ చేయండి· నేను చెబుతాను·

(అంతరాయం)

Mr. Deputy Speaker:– It is being examined by the Office. It is under process here. Please don't raise it. There is some procedure here. Under whatever procedure necessary, we will do the needful. చిన్నారెడ్డిగారు మీరు మొదట ఒక క్లియర్ నోటీసు ఇచ్చారు· దరిమిలా మరల దానిని రీ ఇన్‌స్టేట్ చేస్తూ ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చారని ఇంకొక నోటీసు ఇచ్చారు· మీరు ఇచ్చిన నోటీసును అడ్మిట్ చేస్తానని నేను ఎలాంటి ఎస్యూరెన్స్ ఇవ్వలేదు·

శ్రీ జి· చిన్నారెడ్డి:– తమరు మొదటిరోజు చెప్పారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో, నో· నేను చెప్పలేదు· దానిని రూల్స్ ప్రకారంగా చర్చకు తీసుకుంటాను అని చెప్పాను· అడ్మిట్ చేస్తాను లేకపోతే కమిటీకి రెఫర్ చేస్తాను అన్నాను· అడ్మిట్ చేస్తానంటే దానికి ఒక ప్రొసీజర్ వున్నది· వారి కామెంట్స్ కోసం ముందు నోటీసు పంపడం జరిగింది· కామెంట్స్ వచ్చిన తరువాత ఎగ్జామిన్ చేసి రూల్స్ ప్రకారం స్టెప్స్ తీసుకోవడం జరుగుతుంది· అంతే కానీ ఫలానా యాక్షన్ తీసుకుంటామని, ఈ విధంగా తీసుకుంటామని చెప్పలేదు· Whatever steps have to be taken according to the rules, they will be taken. Necessary action under the rules would be taken. That is being taken now. Therefore you need not raise this matter now. You need not give second notice also. It is being examined and in due course. Necessary action will be taken under the rules. Please leave it there.

శ్రీ జి· చిన్నారెడ్డి:– అది కాదండీ· ఇది నా ఒక్కనికి సంబంధించిన విషయం కాదు· ఇది సభను అగౌరవ పరిచేవిధంగా, సభ్యులను అవమానపరిచే విధంగా వున్నది· తమరు తప్పకుండా దీనిని అడ్మిట్ చేయాలి· దీనిపైన చర్చకు అవకాశం ఇవ్వాలి·

(అంతరాయం)

శ్రీ కె· రోశయ్య:– ఇప్పుడు ఈ ప్రివిలైజ్ మోషన్‌కు సంబంధించినంత వరకు నేను సిగ్నిటరీని కాకపోయినా కూడా హౌస్‌లో ఒక ప్రివిలైజ్‌మోషన్ వచ్చిన తరువాత బయట

గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు శ్రీ రామారావుగారు ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి కరెక్ట్ చేస్తారనుకున్నాము. కానీ అధ్యక్ష, ఒరిజినల్ దానికన్నాకూడా కరెక్షన్ మరీ దారుణంగా వున్నది. వారుచెప్పిన మాట ఏమిటంటే నేను అందరిని అనలేదు. కాంగ్రెస్ పార్టీలో అధికారంలో వున్న పాపులట. అధికారంలో వున్న పాపులు ఎవరో ఆయన ఈ సభలోకి వచ్చి మాట్లాడి వుంటే పాపులు ఎవరో, పుణ్యాత్ములు ఎవరో తెలిసేది. ఆయన పుణ్యాత్వం ఏమిటో, ఆయన చరిత్ర ఏమిటో అందరికి తెలుసు. నోరువిప్పితే సభను అగౌరవపరచడం పనికిరాదు. ఈ సభలో మాట్లాడే దమ్ము

(అంతరాయం)

లేక, శక్తి లేక బయటకు వెళ్లి కూర్చొని పాపులు అంటారా అండీ? ఎవరు పాపులు? ఇప్పుడు మీత్సులు లక్ష్మీనారాయణగారు అన్నట్లు *** ప్రమాణం చేయమని సవాలు చేస్తున్నాను. తెల్లబట్టలు వేసుకుంటే పాపులు కారు. కాషాయ బట్టలు వేసుకున్న వాళ్లంతా పుణ్యాత్ములు అనుకుంటే న్యాయం కాదు. మన పరిస్థితిని బట్టి వుంటుంది. పాపులు అనేమాట ఆయన వాడకూడదు. ఆయన సభలోకి వచ్చి విచారం వెలిబుచ్చి ఆ మాటలు ఉపసంహరించుకుంటే గౌరవప్రదంగా ఉంటుంది. లేకపోతే దీనిని తమరు ప్రివిలైజ్ కమిటీకి రెఫర్ చేయాలి. విచారణ చేయాలని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులందరు వారి స్థానములనుంచి లేచి ఆవేశముగా మాట్లాడుటకు ప్రయత్నించారు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరందరు కూర్చోండి. నేను మీ లీడర్‌కు సమయం ఇస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు(పింతలపూడి):- తమరు పర్మిషన్ ఇచ్చారు కానీ మైక్ ఇవ్వరేమిటండీ. Tell those fellows to take care of the mike. Tell that mike control fellow that if he has to sit safer there, you better control them....ask him to behave himself....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-అందరు ఒకేసారి లేస్తే ఎవరికి ఇవ్వమంటారు మైక్.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్ష, ముందుగా రోశయ్యగారు అన్న మాటలు రికార్డులనుంచి తొలగించాలని మనవి చేస్తున్నాను. రామారావుగారి క్యారెక్టర్‌ను అపహాస్యం చేసేవిధంగా మాట్లాడారు కాబట్టి అది తొలగించవలసిందిగా కోరుతున్నాను. వారు నోటీసు ఇచ్చారు. తమరు దానిని పరిశీలిస్తున్నారు. పరిశీలనలో వున్నదని తమరు రూలింగ్ ఇచ్చారు. అయినాకూడా రోశయ్యగారు ఒక బాధ్యత కలిగిన మంత్రి ప్రతిపక్ష నాయకులు సభలో లేనప్పుడు ఆయన మాట్లాడిన మాటలు రామారావు యొక్క క్యారెక్టర్ అపహాస్యం చేసే విధంగా వున్నది కాబట్టి అది తొలగించాల్సిందిగా మనవి చేస్తున్నాను.

+

*** Expunged as ordered by the Chair.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– రోశయ్యగారికి చాలా బాధ కలిగింది· సహజంగానే ఒకరిని చూపి అని·····

(అంతరాయం)

శ్రీ జి· చిన్నారెడ్డి:– అధ్యక్షా, నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– నాది కూడా ప్రివిలేజ్ మోషన్ వున్నది కాబట్టి నాకు మాట్లాడే హక్కు వున్నది· రోశయ్యగారు అన్నారు కాబట్టి మా స్థానం కూడా మేము ఆలోచించాలి·

శ్రీ జి· చిన్నారెడ్డి:– అధ్యక్షా···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వీర్లపల్లి చిన్నారెడ్డిగారు, మీరు ఏది చెప్పినా రికార్డులలోకి వెళ్లదు, కూర్చోండి· Please resume your seat. You are in Treasury Benches.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీరు రామారావుగారు అన్నదాంతో చాలా స్పందించారు· స్పందించారు· దానిగురించి నేను అనడం లేదు· శాసనసభ్యులందరి గౌరవం కాపాడుకోవాలని గౌరవనీయులు రోశయ్యగారికి మనవి చేస్తున్నాను· గత శాసనసభలో ఇటువంటి అంశం లేవనెత్తినప్పుడు స్పీకర్‌గారు ఆదేశించారు· గవర్నర్‌గారు మనందరినీ బ్రోకర్లు అన్నారని· It was clearly stated - "Earlier they use to elect their Leaders. Subsequently they started electing their advocates - now the people are electing the brokers" మీరు జడ్జి అయిన తరువాత కాంగ్రెసు సభ్యులకు మద్దతు యిచ్చారు· బ్రోకర్ అన్న తరువాత పాపులు అని వస్తుంది· ఇప్పుడు మనస్థానం ఎక్కడ వున్నదో, రామారావుగారు అన్నది రెండవది· గవర్నరుగారి సెక్రటేరియట్‌కి పంపుతామన్నారు· Sir, we have requested the President of India to recall the *** also. We have gone on records.

(Interruptions)

Mr. Deputy Speaker:- That is not relevant here. Not relevant here. The Question of "Recalling the *** does not go into the records.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అసలు మీ రికార్డ్‌లో వుంది· దయచేసి మీరు దాని మీద కూడా It pertains to the privilege of the Assembly Sir. It is relevant. This is a privilege of the Legislature. Unless

---

*** Expunged as ordered by the Chair.

it is contradicted by him, I request you to see Sir, everything was in your record కాబట్టి దానిమీద కూడా examine చేయాలి. It is in records.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నరు స్పీచ్ ఇపుడు మనముందు లేదు· దీనికి సంబంధించినవి రికార్డ్‌నుండి తొలగిస్తున్నాను·

Sri Ch. Vidyasagara Rao:- Sir, it was already on record. The Hon'ble Speaker has assured to look into the matter. Sir, when such things come you have to come to our rescue. Sir, you have to react.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పుడు మనముందున్న సబ్జెక్ట్ అది కాదు·

శ్రీ సివోచ్· విద్యాసాగరరావు:– ఇటువంటి సమయం, సందర్భం వచ్చినప్పుడు మీరు రియాక్ట్ కావాలి·

శ్రీ సి· నర్సిరెడ్డి:– ఇపుడు విద్యాసాగరరావుగారు చెప్పినట్లుగా గవర్నరుగారు సభ్యులను గురించి మాట్లాడలేదు· ఒకవేళ గవర్నరుగారు నిజంగా సభ్యుల గురించి మాట్లాడితే ఆలోచించాలి· అది మనకు సంబంధించిన విషయం కానే కాదు· అనవసరంగా దీనిని వర్చనీయాంశం చేయడం భావ్యం కాదు·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, మీరు మా పార్టీ అధ్యక్షులవారు చేసిన ప్రెస్ కాన్ఫరెన్స్‌మీద ప్రివిలేజ్ మోషన్ యిచ్చారు· పరిశీలనతో వుందన్నారు· పరిశీలనలో వున్న దానికి గౌరవమంత్రి రోశయ్యగారు లేచి పేరు ప్రస్తావించి ఆరోపణ చేస్తూ అన్‌పార్లమెంటరీ మాటలు వాడడం జరిగింది· మీరు ఈ స్థానంలో కూర్చొని ఈ సెషన్‌లో అనేకసార్లు సమర సింహారెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తి, రూల్ 281 కోట్ చేసినప్పుడు మీరు ఇమీడియట్‌గా ఎక్స్‌పంజ్ చేశారు· అదేవిధంగా when once the matter was seized of the House, through some Motion, the Congress-I, party kept quiet... and now the Minister is getting up and again using unparliamentary words like "సిగ్గు" and others, is definitely discriminatory and that too when the Member is not in the House and without giving notice, he has no permission to say. On the contrary is my friend Mr. Vidyasagar Rao has said, గవర్నరుగారు బోకరు అన్నప్పుడు మీరు స్పందించారా? వీళ్ళు బోకరు కాబట్టి స్పందించలేదు· ఈనాడు స్పందించుతున్నారు· వీళ్ళకు సిగ్గు ఎక్కడ వుందని అడుగుతున్నాను· మీరు రూలింగ్ ఇవ్వండి· I have raised a Point of Order Sir. For which there was many a precedence in this House or yourself as Deputy Speaker, give a Ruling to expunge. I request you to

give a ruling Sir. Now the same question has occurred. So I appeal you to give a ruling on this Sir.

Mr. Deputy Speaker:- Because it is a part of the assurance which is for discussion here, I will give a ruling on this.

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, సభాగౌరవం కించపరుస్తూ ఎవరు బయట మాట్లాడినా దానికి కాగ్నిజేషన్ చేయవలసిన హక్కు ఉంటుంది· వారు పరిశీలన చేస్తున్నానన్న విషయాన్ని ఫర్దర్‌గా అప్లికేషన్ లేకుండా మీరు డైరెక్షన్ ఇస్తే మంచిది· వాళ్లు ఆగడానికి సిద్ధంగా లేరు· మేము ఎవరు చెప్పినా, మీరు చెప్పినా పినరలుముకోలేదు· సిన్న డా·రాజశేఖర రెడ్డిగారు కుహనా రాజకీయాలు అన్నారు· అననివ్వండి· తప్పులేదు· నేను తప్పుచేసినా, మీరు తప్పుచేసినా, ఎవరు తప్పుచేసినా అడిగేహక్కు ఇక్కడ అందరికీ ఉంది· సిన్న కుహనా రాజకీయవేత్తలు అన్నారు· మీరు జడ్జిమెంట్ చెప్పాలి· మీ డైరెక్షన్ ప్రకారం పోవడం మంచిదని నా అభిప్రాయం· ఇక తరువాత అంశానికి పోదాము·

శ్రీ జి· చిన్నారెడ్డి:– నేను మొట్టమొదట ఒక నోటీసు యివ్వడం జరిగింది· దానిని పరిశీలించుతాము అన్నారు· 6వ తేదీన ఇంకొక నోటీసు యిచ్చాను·

Mr. Deputy Speaker:- No - I did not permit you. I do not allow repetition. You have already raised your point. I have not permitted you. Please resume your seat.

శ్రీ జి· చిన్నారెడ్డి:– ఎంతకాలం తీసుకుంటారు? ఈమాత్రం మాట్లాడకపోతే బాగుండదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చిన్నారెడ్డిగారూ, మీకు మైక్ పిత్‌డ్రా చేస్తాను·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను యిచ్చేదాకా మీరు ఆగితే కదా? ముందు మీరు కూర్చోండి· మీరు కూర్చుంటే నేను చెబుతాను· మీరు మధ్యలో లేస్తే ఎట్లా? దయచేసి కూర్చోండి· వీరప్పగారూ నేను మిమ్మలను పర్మిట్‌చేయడంలేదు· దయచేసి కూర్చోండి· చిన్నారెడ్డిగారు మొదట ఒక నోటీసు యిచ్చారు· తరువాత అదే యిస్యూ రేట్సింగ్ చేస్తూ యిచ్చారు· మళ్లీ యాక్షన్ తీసుకోమని ఇంకో నోటీస్ యిచ్చారు· మొదటి నోటీసు కామెంట్స్‌కు పంపించడం జరిగింది· రిప్లై రావాలి· రెండవ నోటీసుకు రూల్స్ ప్రకారం వర్య తీసుకుంటాము· దానిమీద ఇంతలేటు ఎందుకు చేశారు· ఇప్పుడే యాక్షన్ తీసుకోవాలని రోశయ్యగారు మాట్లాడుతూ, వారి పర్సనల్ విషయంకూడా తీసుకోవడం జరిగింది· ఇన్‌కం టాక్స్‌గురించి పర్సనల్ విషయం ప్రస్తావించడం జరిగింది· అది ఈ విషయంలో అప్రస్తుతం అని నా అభిప్రాయం· అనవసరంగా ఒకరినొకరు ప్రొవోక్ చేసుకోవడం· పర్సనల్ ఎలిగేషన్స్ మంచిది కాదు· ఎన్·టి· రామారావుగారి ఇన్‌కంటాక్స్ గురించి రోశయ్యగారు చేసిన

ప్రస్తావనను రికార్డునుంచి తొలగిస్తున్నాను. Before I go to the next item, నాగేశ్వరరావుగారు ఏదో పిటిషను అన్నారు, యివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, పశ్చిమగోదావరి జిల్లాలో.....

పంచదార, వాణిజ్యం శాఖమంత్రి(శ్రీ మహమ్మద్ జానీ):- అధ్యక్షా, మాకు కూడ అవకాశం యివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఛైర్మన్‌ను ధిక్కరించకండి.

శ్రీ మహమ్మద్ జానీ:- వారు నోటికి వచ్చినట్లు మాట్లాడుతూవుంటే యీ సభ గౌరవం ఏమి అవుతుంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది పరిశీలనలో వుండగా.....

శ్రీ పి. నాగేశ్వరరావు:- మంత్రులే దెబ్బలాడితే ఎట్లా? సభ్యుల కంటే మంత్రులే ఎక్కువ దెబ్బలాడుతున్నారు.

శ్రీ మహమ్మద్ జానీ:- మేమంతా పాపాత్ములం, వారు పుణ్యాత్ములా?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది పరిశీలనతో ఉంది. రూల్స్ ప్రకారము ప్రివిలేజ్ యిస్యూమీద యాక్షను తీసుకోబడుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మంత్రులు పరిపాలించే వారు. సంయమనం పాటించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జానీగారు, దయచేసి కూర్చోండి. కోఆపరేట్ చేయాలి.

శ్రీ మహమ్మద్ జానీ:- ఈ సభలో నేనుకూడా మెంబరునే.

Mr. Deputy Speaker:- That is why, notice is under consideration and action is being proposed according to the Rules.

Sri P. Nageswar Rao:- What is this interruption by Ministers?

శ్రీ పి. కృష్ణమూర్తి:- అధ్యక్షా,.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కృష్ణమూర్తిగారు, దయచేసి కూర్చోండి. కోఆపరేట్ చేయండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఒక పిటిషను ఇస్తాను - పశ్చిమగోదావరికి సంబంధించి - అటవీ బంజర్లకు చెట్టా పట్టాలు యివ్వాలని-బీడి తోటలు నొక్కేటీలకు

యిచ్చేవారు గతములో – ఏదో ఆదాయం వస్తుంది, పేదవారికి పనికూడ దొరుకుతుంది· అయినా సరే, రాజయండ్రి ఆర్·యం·గారు రెఫ్యూజ్ చేశారని విన్నాను· ఈ పేద ప్రజలకు, జీడితోటలు, అటవీ బంజర్లకు చెట్టుపట్టాలు యివ్వాలని అందోళన చేసే వారిమీద కేసులు పెట్టారు· అవి అన్ని ఎత్తివేయాలని పశ్చిమగోదావరిలో ధర్నాలు కూడ జరుగుతున్నాయి· వండ్రి రాజేశ్వరరావుగారు వారందరు వున్నారు – కాబట్టి దీనిని పిటిషన్‌గా స్వీకరించమని విజ్ఞప్తి చేస్తున్నాను·

(ఉపసభాపతికి పిటిషను ఇవ్వడం జరిగింది)

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్ష్, ఇదొక పిటిషను· ఐ·ఎన్·టి·యు·సి·, ఎన్·బి·యు·సి·, ఆల్ ఇండియా బ్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఎ·సి·యం·కె·వి·, బి·యం·ఎస్·, ఎస్·టి·టి·యు·సి·, ఎ·ఐ·సి·టి·యు, ఐ·ఎఫ్·టి·యు·సి· యీ కార్మిక సంఘాల వారందరు కనీస వేతనం 1250 రూపాయలకు పెంచాలని, యితర మినిమం సౌకర్యాలు పెంచాలని, 60 వేలమంది ప్రజలు యీ రోజు రాజధాని నగరములో పెద్ద ప్రదర్శనను నిర్వహిస్తున్నారు· అన్ని సంఘాలవారు వున్నారు· పెద్ద ఎత్తున చేస్తున్నారు· కాబట్టి మీకు పంపిస్తున్నాను· కార్మికమంత్రి గారికి యివ్వవలసివుంది· ఈరోజు మీ వద్దకు వచ్చి చర్చించడానికి డెలిగేషన్‌గా వారు వస్తున్నారు· ఇది మీకు పంపిస్తున్నాను·

(ఉప సభాపతికి పిటిషను ఇవ్వడం జరిగింది)·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్ష్, మొన్న 6వ తేదీనాడు ఛాదర్‌ఘాట్ దగ్గర ఒక బస్సు డ్రైవరు సిగ్నలు పడేవరకు ఒక మూరెడు ముందుకు బస్సును తీసుకువెళ్ళాడు ఆ గీత కన్న అనే కారణం చేత అక్కడవున్న కానిస్టేబులు ఆ బస్సు డ్రైవరునుపట్టుకొని దెబ్బలు కొట్టాడు· ఇదెక్కడి అన్యాయం అని కండక్టరు అంటే ఆ కండక్టరును కొట్టాడు· ఇదేమీ అన్యాయం అని అక్కడవున్న నాయకులు మాట్లాడవోతే వారిని కూడ చెత్తగా కొట్టి అరెస్టు చేసి లాకప్‌లో పెట్టారు· ఆ తరువాత నాలుగురోజుల నుండి మిథాని, హయత్‌నగర్, దిల్‌సుక్‌నగర్, ఉప్పల్ డిపోల నుండి బస్సులను ఆపుజేసి వారు కూర్చున్నారు· దానివల్ల మొత్తం సెక్రటేరియట్ ఉద్యోగులకు మీగతా జనానికి రాకపోకలకు చాలా యిబ్బంది అవుతున్నది· ప్రభుత్వం దీనిలో జోక్యం చేసుకొని పరిష్కరించవలసిందిపోయి పట్టుదల చేయకుండా కూర్చున్నది· ఆ కార్మికులు కోరేది – ఆ రెండు రోజులు సెలవు క్రింద ప్రకటించి, కానిస్టేబుల్‌ను సస్పెండు చేస్తే మేము పనులకు వెడతాము అని అంటున్నారు· అందుకని దయచేసి····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది 304 క్రింద అడ్మిట్ అయింది····

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– దయచేసి ట్రాన్స్‌పోర్టు మినిస్టరుగారిని, యీ విజ్ఞప్తిని పరిశీలించి సమస్యను పరిష్కరించమని కోరుతున్నాను·

శ్రీ ఎ· వీరప్ప (నల్గొండ):– దినదినము చేనేత కార్మికుల ఆకలి చావులు వరుసగా జరుగుతున్నాయి· చేనేత కార్మికులు ఏమిపాపం చేసుకున్నారో అనిపిస్తున్నది· వారి ఆకలి చావుల వార్తలు రోజూ వరుసగా పేపర్లలో వస్తున్నాయి· ఇప్పటికి అయిదుగురుపైన ఆకలి

చావులకు గురి అయినారు· ఆ విషయమ్మె ప్రత్యేకించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో ఆని అడుగుతున్నాను· ముఖ్యమంత్రిగారి దృష్టికి అన్ని విషయాలు తీసుకురావడం జరిగింది· కార్మికులకు వర్కు లేకుండా చేయడం జరిగిందని రిప్రజంట్ చేస్తే ఆ విషయములో వారు ఒక మీటింగు ఏర్పాటు చేసి, వారి విషయములో కొత్తగా యిచ్చిన జీ·ఓ·ను పరిశీలించి, అది కాదని పాత పద్ధతిలోనే ఒక జీ·ఓ·ను యిస్యూ చేయాలని చెప్పారు· అది సరివోదు, వారు ఆకలి చావులకు గురి అవుతున్నప్పుడు వారికి తగిన సౌకార్యలు కల్పించాలి· ఇతర రాష్ట్రాలలో వారికి యిండ్లు సదుపాయం కల్గిస్తున్నారు, అప్పులు యిస్తున్నారు· ఒక్కొక్కరికి వేయి రూపాయల చొప్పున అప్పులు యిచ్చి వారికి కాపాడి ఉద్యోగములో వుంచితే ఇక్కడ ఏదో మేము సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ క్రింద యిన్ని కోట్లు పెడుతున్నామని ప్రభుత్వం చెబుతున్నది కాని యిక్కడి కార్మికులను, వారికి వున్న ఉద్యోగాన్ని నిలిపేదానికి లేవప్పుడు వారి ఉపాధికొరకు వేరే సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్లు క్రింద కోట్లు ఖర్చు పెడుతున్నామని చెబితే లాభం ఏమిటి? వీవర్సుకు ఏవిధమ్మైనటువంటి సౌకర్యాలు కల్పించకుండా వారిని ఆకలి చావులకు గురిచేస్తున్న ప్రభుత్వాన్ని నిందించవలసి వుంది· కాబట్టి తప్పకుండా వారికి వెంటనే సౌకర్యాలు కల్పించి, అప్పులు యిచ్చి, ఉపాధి కల్పించి, యిండ్లు కట్టించి వారిని ఆదుకోవాలని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను· వారి ఉపాధి కొరకు ప్రత్యేకంగా తీసుకున్నటువంటి కార్యక్రమాలు ఏమిటో కూడ చెప్పాలని కోరుతున్నాను·

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికింద్రాబాద్):– అధ్యక్షా, వుమెన్ వెల్ఫేరు డిపార్ట్‌మెంటులో ఎవర్నైతే మహిళలు పనిచేస్తున్నారో, వారిని దూరప్రదేశాలకు ట్రాన్స్‌ఫర్ చేయకుండా భార్యాభర్తలు ఒకేచోట పనిచేసే సౌకర్యం కలగజేయవలసిందిగా మహిళా మంత్రిణి కుతూహలమ్మగారికి విజ్ఞప్తి చేస్తున్నాను· ఈ విషయములో మంత్రిగారు ఏ చర్య తీసుకుంటారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను·

డా· జీ· కుతూహలమ్మ:– నోటు చేసుకున్నాను·

శ్రీ ఎ· వీరప్ప:– అధ్యక్షా, మంత్రిగారు నేను అడిగిన దానికి సమాధానం చెప్పలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నమెంటు నోటు చేసుకున్నది·

కౌశి, చేనేత శాఖామంత్రి (శ్రీ డి· ప్రసాదరావు):– అధ్యక్షా, గౌరవసభ్యులు మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చిన అంశాలన్నీ ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తుంది· ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు ఇస్తూ వాస్తవాలను తెప్పించడానికి ప్రయత్నం చేస్తున్నది· అలాగే ముఖ్యమంత్రిగారు ఈ సమస్యలకు సంబంధించి మొన్ననే కొంతమంది గౌరవనీయులైన మంత్రులను పిలిచి కొన్ని విషయాలు మాట్లాడారు· ఇంకా ఎక్కువ పని కల్పించేదానికి, చేనేత కార్మికుల పరిస్థితులు మెరుగుచేయడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకొనడం జరుగుతుందని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను·

డా· టీ· రాజేశ్వరరావు:± అధ్యక్షా, రాష్ట్రంలో ఎరువుల ధరలు పెంచడంవల్ల రైతులు చాలా ఇబ్బందులపాలు అవుతున్నారు· వారు గిట్టుబాటుధర లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు· వాటికితోడు రైతుల దగ్గరనుంచి పాత బకాయిలు శిస్తులు వసూలు

చేస్తున్నారు. వీటన్నింటినీ ప్రభుత్వం దృష్టిలోకి తీసుకొని పరిష్కరించాలని భారతీయ కిసాన్ సంఘం అనే వ్యవసాయదారుల సంస్థతరపున ఒక పిటిషను ఇస్తున్నాను. గౌరవనీయులైన వ్యవసాయ శాఖమంత్రిగారితో దానిని పరిశీలింపజేయాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ పిటిషను ఈ ఫారంలో కాదు ఇచ్చేది. మీకు తెలిసే ఉంటుంది. ఇట్లాగ ఇస్తే పిటిషను కమిటీకి వెళ్లదు.

శ్రీ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మెమోరాండం నేను మీ ఛాంబరుకు తీసుకొని వచ్చి ఇస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అట్లాగే.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము – ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు IIకి ఇర్మనీ క్రిష్ణార్మ్‌కు టెండర్లు కేటాయింపులోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 60 కోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

Sri D.K. Samarasimha Reddy:- Sir, before the Hon. Members speak on the 304, I would like to submit that there is a small typographical mistake in the detailed note I have submitted. The mistake, which was there in the English version, was carried in Telugu translation also. I want the Hon. Members to correct it and read it properly. In the third line of first para it has been typed as '..... while re-issuing the .....' It is only '.....'issuing.....' and not '.....re-issuing.....'. It is a typograhical mistake and at the outset itself I am correcting it.

Mr. Deputy Speaker:- The correction may be noted.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, సింగరేణి కాలరీస్ లిమిటెడ్ దాదాపు 100 సంవత్సరాల చరిత్ర గలిగినటువంటి సంస్థ. ఇది నల్ల బంగారం ఇస్తుందని, ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి ఎంతో మేలు చేస్తుందని అందరం ఆశించాము. మొదటినుంచి ఇది ఒక ఆనవాయితీగా ఉన్నటువంటి పరిస్థితి. కాని ఈ మధ్య పార్లమెంటులో మంత్రి సంగ్మాగారు దక్షిణ భారతదేశంలో సింగరేణి పరిస్థితి చాలా దుస్థితిగా ఉందని చెప్పారు. ఇది మనకందరికీ తలఒంపులు తెచ్చేటటువంటి పరిస్థితి అని నేను ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆ సింగరేణి కాలరీస్ లిమిటెడ్ ఈ పరిస్థితికి రావడానికి కారణాలేమిటి, ఎందుకు ఈ దుస్థితి వచ్చిందని మనం వివరంగా చూస్తే తెలుస్తుంది. జూలై 24, 25 తేదీలలో

రూలు-304 కింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు II కి ఇర్మనే క్యాప్టివ్‌కు బొండరు, కేటాయింపులలోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 60 కోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

ఈనాడు న్యూస్‌పేపర్‌లో వచ్చిన విషయాలమీద ఒకసారి దృష్టిని సాధించాలని కోరుతున్నాను. సింగరేణి గని అవినీతి గని అని, విదేశీ ముడుపులపై మోహమా, విదేశీ టెక్నాలజీపై వ్యామోహమా అని వచ్చింది. ఈ దిగజారిన పరిస్థితిని మీరు ఒకసారి కూలంకషంగా ఆలోచించాలని ఈ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ సందర్భంలో నేను ఒక విషయం మనవి చేస్తాను. 1983లో సింగరేణి కాలరీస్‌లో 123 లక్షల టన్నుల ఉత్పత్తి ఉండేది. 1989లో 186 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించినటువంటి పరిస్థితిని మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను. 1983 నుంచి 1989 వరకు ఈ రాష్ట్రాన్ని ఏ ప్రభుత్వం పాలించిందో ఒకసారి ఆలోచించాలని మాత్రమే మనవిచేస్తున్నాను. 123 లక్షల టన్నుల నుంచి 186 లక్షల టన్నులకు ఆ రోజున ఉత్పత్తి పెంచినటువంటి ఘనత ఆ ప్రభుత్వానికి దక్కిందని మనవిచేస్తున్నాను 1990-91కి వచ్చేటప్పటికి అది 177 లక్షల టన్నులకు తగ్గిందని మనవి చేస్తున్నాను. సబ్సిక్వెంటుగా ఇది 1991-92లో 165, 166 లక్షల టన్నులకు మాత్రమే వస్తుందని అంచనాలు ఉన్నాయని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ ఆగష్టు నెలాఖరు వరకు 74 లక్షల టన్నుల ఉత్పత్తి మాత్రమే జరిగిందని మనవి చేస్తున్నాను. 1983వ సంవత్సరంలో 52 కోట్ల రూపాయల నష్టం ఉంటే అది క్రమక్రమంగా ఈ 6 1/2 సంవత్సరాలలో 16 కోట్ల నష్టానికి తీసుకొని రావడం జరిగింది. 1989-90లో ప్రాఫిట్‌లో ఉందని మనవిచేస్తున్నాను. 1990-91లో లాస్ 165 కోట్లకు వెళ్లింది. ఇది ఆవిధంగా ఎందుకు వెళ్లిందని పరిశీలించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. 1990-92 చూస్తే ఇది ఇంకొక 250 కోట్లు - అంటే 1 1/2 సంవత్సరాల కాంగ్రెసుపాలనలో ఇది 400 కోట్ల లాస్‌కు వెళుతుందని అంచనాలవల్ల తెలుస్తున్నది. ఇది తరువాత పరిణామము కాని ఇది మీరు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. 6 1/2 సంవత్సరాల పాలనలో క్యూములేటివ్ ఎఫెక్టును తగ్గించి కేవలం 16 కోట్ల లాస్‌కు తీసుకొని రావడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఇంటరప్ట్ చేస్తే ఇంటరప్ట్ చేసానని అంటారు. ఎవరు ఘనంగా చేసారని కాదు.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నేను హిస్టరీ చెబుతున్నాను. ఎందుకు జరిగింది. మిసెప్రాప్రియేషను ఎలాగ జరిగిందీ చెప్పాలి. 15 కోట్ల నుంచి రెండు సంవత్సరాల లోపలనే 400 కోట్ల నష్టానికి పెరిగిందని అంటే ఎంత దుర్వినియోగం, అవినీతి కార్యక్రమాలు జరిగాయో మీరు ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఇక్కడ జరిగిన అవినీతి 3 విధాలుగా జరిగిందని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. (1) రామగుండం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు-2 బొండరు విషయంలో కుంభకోణం, (2) కొయ్య డిమ్మలలో కుంభకోణం, (3) అక్కడ ఎలాట్‌మెంటు ఆఫ్ కోల్‌లో కుంభకోణం. ఈ విధంగా 3 రకాల కుంభకోణం జరిగిందని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఓపెన్ కాస్ట్ మైనింగు బొండరు విషయం గురించి మనవిచేస్తాను. ఈ రెండవ ప్రాజెక్టు 1981 నుంచే గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆలోచనలో ఉన్నటువంటిది కాని 1986లో దానిని 261 కోట్లు - ఇప్పటి ధర అయితే, అప్పటి ధరతో అయితే 225 కోట్ల అంచనాలతో ఈ ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసాడు. దీనిని స్వదేశీ సాంకేతిక నైపుణ్యంతో చేయాలని ఆ రోజున ఆ ప్రాజెక్టు చేసారు. దీనికి నైవేలీ లిగ్నయిట్ కార్పొరేషను సహాయం తీసుకోవాలని

అనుకున్నారు. అక్కడికి కూడా ఆఫీసర్సు వెళ్లడం జరిగింది. షావాల్స్ డంపర్ మెథడ్ ఏదైతే ఈ దేశంలో ఉందో అది కోల్ ఇండియాలో ఉంది. మన సింగరేణి కాలరీస్‌లో ఉంది దాని ప్రకారమే చేయాలనేటటువంటి నిర్ణయం తీసుకొనడం జరిగింది. కాని కొంతమంది అధికారులకు ఎందుకో విదేశీ మోజువచ్చింది. వారికి విదేశీ కిక్‌బ్యాక్స్ మోజు వచ్చింది. అందుకే విదేశీ టెక్నాలజీకి పోదామనే ఆలోచన వారికి కలిగింది. విదేశీ టెక్నాలజీతో వారు జర్మనీ కంపెనీని ఎప్రోచ్ అయ్యారు. జర్మనీవారు ఇండియన్ కరెన్సీలో 176 కోట్లు ఈ ప్రాజెక్టుకు ఇస్తామని చెప్పి దానికి ఒక కండిషను పెట్టారు. ఇండో జర్మన్ కొలాబరేట్ ప్రాజెక్టుని – ఏ ప్రాజెక్టుని తీసుకున్నా జర్మనీయొక్క టెక్నాలజీ తీసుకుంటే మేము అసిస్టెన్సును ఇస్తామని ఒక కండిషను పెట్టారు. దానిద్వారా అటువైపు మొగ్గడం జరిగిందని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అప్పటి పరిస్థితులలో చాలామంది చాలా కార్యక్రమాలు చేశారు. మొత్తంమీద జర్మనీ టెక్నాలజీ వాడుకోవాలనే నిర్ణయానికి మేనేజిమెంటు వచ్చింది. 1988 అక్టోబరులో జర్మన్ టెక్నాలజీ ఉపయోగించి వరల్డ్‌వైడ్ టెండర్లు పిలవాలనేటటువంటి కార్యక్రమం వారు తీసుకున్నారు. దానికిగాను రెండు కంపెనీలు గ్రీఫ్స్, ప్లగ్‌నార్ 1989 మే నెలలో కొటేషన్సు వాళ్లకు పంపించడం జరిగింది. దానికి ఒక మోడల్ కమిటీ ఏర్పాటు చేశారు. ప్లానింగు, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ప్లానింగు కమీషను, ప్రాజెక్టు వింగ్స్ ఈ మూడు డైరెక్టరేట్స్ వారితో ఒక కమిటీ ఏర్పాటుచేసి చూడమని చెప్పడం జరిగింది. ఫస్ట్ ఇనిస్టెన్సులో – మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను – స్వదేశీ టెక్నాలజీ బాగుంటుంది. విదేశీ టెక్నాలజీ అక్కరలేదు అని చెప్పారు. విదేశీ టెక్నాలజీ అనే ప్రోగ్రామును ఎప్పుడో రిజెక్టు చేశారు. ఫస్ట్ ఇనిస్టెన్సులో రిజెక్టుచేసిన దాంట్లో కొంతమంది ఆఫీసర్సు ఉన్నారు. శ్రీ యస్.ఎ. వ్యాస్, అప్పటి ప్లానింగు అండ్ ప్రాజెక్టులకు సంబంధించి గురుమూర్తి శాస్త్రి, ఎక్కౌంట్స్ వింగ్ మాసే డైరెక్టరు బాసు, టెక్నికల్ డైరెక్టరు ముగ్గురు ఫస్ట్ ఇనిస్టెన్సులో విదేశీ టెక్నాలజీ అక్కరలేదు, స్వదేశీ టెక్నాలజీ బాగుంటుందని వారు చెప్పడం జరిగింది. కాని అది ఏమైనదో తెలియదు కాని సబ్‌సిక్వెంటుగా విదేశీ టెక్నాలజీ పోవాలనే కార్యక్రమం వారి దృష్టికి వచ్చింది. రిజెక్టు చేసిన దానికే పోయారు. టెండర్లు పిలిచారు. టెండర్లు వచ్చిన తరువాత టెక్నికల్‌గా ప్లగ్‌నార్ కంపెనీని కమిటీ రిజెక్టుచేశారు. అప్పుడే స్టార్టు అయినది కుంభకోణం. ఆ రోజున 427 కోట్ల రూపాయలకు టెండరు వచ్చింది. ఎప్పుడు అయితే ఒక కంపెనీని టెక్నికల్‌గా రిజెక్టు చేసినారో ఇమీడియేట్‌గా సెకండు కంపెనీ రేట్లు పెరిగినాయనీ, ఎస్కలేషన్ కాస్ట్ పెరిగిందని, నిర్మాణంలో చేంజెస్ అని కొత్త క్లాజు ఒకటి ఇన్‌క్లూడు చేసి 475 కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. ఆ టెండరును ఆ విధముగా పెంచడానికి గల కారణాలు ఏమిటి? ఆ కంపెనీ డిక్వేట్ చేసిన టరమ్సుకు వారు తల ఒగ్గడానికి కారణాలు ఏమిటి? దీని విషయంలో ప్రభుత్వము తెలియచేయాలని మీద్వారా కోరుతున్నాను. యీ విషయాలన్నీ తీసుకున్నప్పుడు సెంట్రల్ మైనింగు – మైన్స్ ప్లానింగు అండ్ డిజైన్సు ఇనిస్టిట్యూట్ వారు స్వదేశీ టెక్నాలజీ బాగుంటుందని చెప్పడం జరిగింది. కమిటీ కూడా స్వదేశీ టెక్నాలజీ బాగుంటుంది. విదేశీ టెక్నాలజీ ప్లస్ కాస్ట్ అని చెప్పడం జరిగింది. కాస్ట్ ఎక్కువ పెరుగుతుంది వద్దు అని చెప్పడం జరిగింది. కాని ఒక పద్ధతి ప్రకారం, ఒక ప్లాను ప్రకారం విదేశీ టెక్నాలజీ తీసుకోవాలనే కార్యక్రమం చేశారు. దానికి 475 కోట్ల రూపాయల నుంచి 512కోట్ల రూపాయల వరకు ఖర్చు పెరగడం జరిగింది, అని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. దీంట్లో

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు IIకి జర్మనీ క్రెడిట్‌కు బిండర్లు కేటాయింపులోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రాయలసీమలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 60 కోట్ల-రూపాయల మేరకు నిధులు-దుర్వినియోగం చేయుటను గూర్చి.

నో కుంభకోణాలు జరిగినవి. ఇందులో ఎంతోమంది మేధావులు పాల్గొన్నారు. ఇది లాస్ట్‌గా-991 జనవరి 5వ తేదీన ఒక మీటింగు జరిగింది. ఆ మీటింగులో అందరూ కూడా దీనిని వద్దు ని చెప్పారు. డిఫరెంట్ ఒపీనియన్స్ వచ్చి వద్దు అని చెప్పడం జరిగింది. కాని 25-1-1991వ దీన బోర్డు ఆఫ్ డైరెక్టర్సు మీటింగు జరిగింది. ఆ మీటింగులో ఒప్పుకోవడం జరిగింది. ప్పుడు ఒక విషయం నేను మనవి చేస్తున్నాను. ఆ మీటింగులో ఎంతమంది సభ్యులు ాల్గొన్నారు అనేది మంత్రిగారు తెలియచేస్తారా? నాకు ఉన్న ఇన్ఫర్మేషను ప్రకారం 8మంది భ్యులు ఇంక్లూడింగు ఛైర్మన్, సి.యం.డి.- 8 మంది సమావేశానికి హాజరు అయినారు. ంటర్లు గవర్నమెంటు ఆఫీసర్సు ముగ్గురు హాజరయ్యారు - వారు ఎవరయ్యా అంటే - శ్రీ టి.కె. సింగ్, ఎడిషనల్ సెక్రటరీ టు కోల్, శ్రీ కోశలరామ్, ఫైనాన్షియల్ ఎడ్వైజరు టు కోల్, సెంట్రల్ ప్లానింగు డిజైను ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు, శ్రీ ఆర్.యన్. మిశ్రా ముగ్గురు హాజరయ్యారు. ఫైనాన్సుకు సంబంధించి గురుమూర్తి శాస్త్రిగారు మొత్తం నలుగురు హాజరయ్యారు. వారు అక్కరలేదని రిజెక్టు చేసినారు. అక్కడ మన రాష్ట్రానికి సంబంధించిన కొంత మంది పెద్ద మనుష్యులు కావాలన్నారు. వారు ఏవిధముగా కావాలన్నారు. శ్రీ వి.వి.రెడ్డిగారు, మలకిన్సిటీ బోర్డు ఛైర్మను, శ్రీ వ్యాస్, డైరెక్టరు, ప్రాజెక్టు అండ్ డిజైన్సు, శ్రీ బండార్కర్, సెక్రటరీ, ఎనర్జీ - వీరు ముగ్గురూ విదేశీ టెక్నాలజీ ఒప్పుకున్నట్లుగా మా దగ్గర ఇన్ఫర్మేషను ంది. దీని విషయంలో మంత్రిగారు తమ సమాధానంలో క్లారిఫై చేయాలి. దీనిని ఈక్విల్ యడానికి కేస్టింగ్ ఓటుతో సి.యం.డి, శ్రీ వలియప్పన్‌గారు సమానము చేశారు. 4:4 శారు.

(ఇంటరప్షన్)

రు చెబితే ఉలికి పడితే ఎట్లాగండి? 4:4 అయినదని మాదగ్గర ఇన్ఫర్మేషను. నాలుగు నుకూలం, నాలుగు వ్యతిరేకం చేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 మీద 10 నిముషాలే మాట్లాడాలి. ఇన్నినిముషాలు అయితే ట్లాగు?

శ్రీ యం. రఘుమారెడ్డి:- మంత్రిగారు 9 పేజీల స్టేటుమెంటు ఇచ్చినారు. దీనిమీద వరాలు చెప్పవలసి ఉంటుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను యిచ్చిన స్టేటుమెంటు చాలా పేజీలు ఉందని గౌరవ భ్యులు అంటున్నారు. ఇందులో 304, షార్ట్ నోటీసు క్వశ్చను, కాలింగు ఎటెన్షను, ార్టు క్వశ్చను - యివన్నీ క్లబ్ చేశారు. I am prepared to reply on all the things put together.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- సమాధానం 9 పేజీలు ఉంది. కుంభకోణాలు జరిగినవి. ోధోర్సుకంటే పెద్దగా ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం. రఘుమారెడ్డి:- వలియప్పన్‌గారు కాస్టింగు ఓటుతో నాలుగుకు సమానం చేసినట్లు మాదగ్గర ఇన్ఫర్మేషను ఉంది. ఏజీ ఎ ఛైర్మనుగా 4:4 అయినాక ఒక ఓటు కేస్టింగ్ వేసి 5:4 చేసి ఒప్పుకున్నారు. అంటే ఒక మనిషి రెండు ఓట్లు వేశారు. డైరెక్టరుగాను, ఛైర్మనుగాను ఒకే మనిషి ఓటు చేసినట్లు, నాకు ఇన్ఫర్మేషను వచ్చింది. దీని వివరాలు మంత్రిగారు చెప్పాలి. యింత తతంగం జరిగింది అంటే – దీని వెనుక ఒకరిద్దరు మనుష్యులు ఉన్నారు. శ్రీ నేతురామన్ అనే ల్యాజాన్ ఆఫీసరు, ఆయన ఢిల్లీలో ల్యాజాన్ ఆఫీసరు – ఘనత వహించిన మొదటి వ్యక్తి ఈ ల్యాజాన్ ఆఫీసరుగారు 25వ తేదీ మధ్యన లీవ్‌లో ఉండి జర్మనీ కంపెనీ ఖర్చుతో వెళ్లి వచ్చారు. అక్కడ ఉండే పెద్ద పెద్ద నాయకులు వ్యక్తము చేసిన అభేషా యాలతో – లాలూచీ పడి అక్కడకు పోయి ఒప్పించి తీసుకుని వచ్చారు. 25వ తేదీనాడు మీటింగులో ఒప్పందము కుదిరిందని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. నేతురామన్ ఢిల్లీలో ఉంటారు. బొగ్గు గనులలో బొగ్గు తీసివేసిన తరువాత యిసుక వూడ్చే కార్యక్రమంలో సెంట్రల్ గవర్నమెంటు కోల్ డిపార్టుమెంటు సబ్సిడీ యిస్తుంది. కోల్ డిపార్టుమెంటు నుంచి సింగరేణి కాలరీస్‌కు పంపిస్తారు. ఒక చెక్ 016169 తేదీ 1-1-91తో 47,66,781-00 రూపాయలతో కోల్ ఇండియా ఎక్కౌంట్ నుంచి చెక్ యివ్వడం జరిగింది. యింకో చెక్ నెంబరు 016393 తేదీ 26-3-1991తో 57,24,566-00 రూపాయలకు ఒక చెక్ యివ్వడం జరిగింది ఆ పెద్దమనిషి గ్రేటర్ క్లెలాస్ ఓవర్‌సీస్ బ్యాంచి పర్సనల్ ఎక్కౌంటులో ఈ చెక్స్ వేసుకున్నమాట వాస్తవమేనా? వాస్తవమని మాకున్న ఇన్ఫర్మేషను. వేసుకున్న తరువాత ఆడిట్ జరిగింది. ఆడిట్‌లో ఆ చెక్‌లు రాలేదని, సబ్సిడీ బాపతు రాలేదని తేలిన తరువాత కోల్ ఇండియాకు వ్రాస్తే వారు ఆల్‌రెడీ ల్యాజాన్ ఆఫీసరు పేర చెక్కులు యివ్వడం జరిగిందని వారు వ్రాయడం జరిగింది. వీరు అప్పుడు బ్యాంకుకు వ్రాశారు వీరు బ్యాంకుకు వ్రాశాక, అవును నిజమే, అని వ్రాయడం జరిగింది. గ్రేటరు క్లెలాస్ ఓవర్‌సీస్ బ్రాంచి మేనేజరు వీరు కుమ్మక్కయి 35 లక్షల రూపాయలు డ్రా చేయడం – వీరు ఢిల్లీలో ఫ్లాటు కొనుక్కోవడం జరిగింది. ఆ విషయం మీ దృష్టికి వచ్చిందా? వాళ్లు అందరూ కలిసి 10 లక్షల రూపాయలు ఇంటరెస్ట్ యిస్తాము. ఆ తప్పు జరిగింది, మాఆఫీసర్ను మీద యాక్షను తీసుకుంటామని ఓవర్‌సీస్ మేనేజిమెంటు సింగరేణి కాలరీస్‌కు తెలపడం జరిగింది. ఇంత మిసప్రాప్రియేషన్ జరిగితే, చెక్స్ తన పర్సనల్ ఎకౌంట్సులో 11. వేసుకుంటే – ఇది జనవరి నుండి మార్చి 26వరకు జరిగింది. ఇంతవరకు ఆ ఆఫీసరు మీద ఈ. ఎందుకు చర్య తీసుకోలేదు? ఆ ఆఫీసరుపైన ఎందుకు ప్రేమ పుట్టుకొని వచ్చింది? అంటే ధనార్జన, ధన దాహమేనన్నది స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ ముడుపులు ఇవ్వడం గురించి, కిక్‌బ్యాక్స్ పాత్ర – ఈ బోఫోర్స్‌లో ఎవరెవరు పెద్ద-మనుషులున్నారో వారి పేర్లను చెప్పడం మంచిది కాదని అనుకొంటున్నాను. మిడిల్‌మ్యాన్ ఎవరయితే ఉన్నారో, ఆ మిడిల్‌మ్యాన్‌గా యాక్ట్ చేసినందుకు అతన్ని వదలిపెట్టారు. అతనిమీద ఏమీ యాక్షన్ లేదు. అతను కంటిన్యూ అవుతున్నాడు. అయనకు ఢిల్లీలో పెద్ద గెస్ట్ హౌస్. నెలకు ఆ గెస్ట్ హౌస్‌మీద ఎంత ఖర్చు చేస్తున్నారో, ఎన్ని ఫ్లాయర్ టాక్సీలమీద ఎంత ఖర్చు చేస్తున్నాడో ఎవరూ మాపిన పాపాన పోలేదు. ఆంధ్రప్రదేశ్ గెస్టుహౌస్ రాజభవన్ కంటే ఎక్కువ ఖర్చు చేస్తున్నాడు. గెస్టుహౌస్ మీద వీచ్చలవిడిగా ఖర్చుచేస్తూ ఉంటే, అందరు మూస్తూ పూరికే వున్నారా? ఎందుకు ఎవరూ

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకురావలసిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు IIకై జర్మనీ కన్సల్టెన్సీకు టెండర్లు కేటాయించటలోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రాసుగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 60కోట్ల రూపాయల్ని పేరకు సిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

పట్టించుకోలేదు? మానేజింగు డైరెక్టర్లు, డైరెక్టర్లు ఫయివ్ స్టార్ హోటల్స్‌కు వెళ్లి వూరికే తిరిగి రావడమేనా? అక్కడ ఏమి జరుగుచున్నదో చూచే బాధ్యత లేదా? దీనికి యింకో ఆయన వున్నారు. ఎస్.ఎ. వ్యాసన్ ఈయన కార్పొరేట్ ప్లానింగ్ ఎండ్ ఫయినాన్స్ డైరెక్టరుగా వున్నారు ఆయన దీనికంతటికి ముఖ్య కారకుడు. మొదట నవంబరు 1990లో జరిగిన మీటింగులో ఈ ముగ్గురు విదేజీ టెక్నాలజీ వద్దన్న ముగ్గురిలో ఈయన ఒకరు మొన్న జరిగిన దానిలో ఆయన ఓటు వేశారు ఏమని? విదేశీ టెక్నాలజీ మంచిదని ఓటు వేశారు. సెంట్రల్ గవర్నమెంటు చెప్పిన ఈ ముగ్గురు ఆఫీసర్లు ఇక్కడున్న ఫయినాన్స్ ఆఫీసరు, స్వదేశీ టెక్నాలజీ ఎందుకు వద్దన్నారు? ఈ మహాత్ముడు ఎందుకు మేల్టు పిరాయింపు చేశాడు? కారణం ఈ మహాత్మునికి కూడా ఇందులో ముడుపులు ముడతాయి అన్నమాట. ఇంకా యింకొక ఆయన వున్నారు. వారే కటియార్ ఆయన ఇదివరకు జనరల్ మేనేజరు, కార్పొరేషన్ చీఫ్ ఎండ్ ప్లానింగ్ ప్రాజెక్టుకు వుండేవారు. అప్పుడు ఈ టెండర్లు వచ్చినప్పుడు, ఆయనకు ఒక అసిస్టెంటు డిప్యూటీ ఇంజనీరు (జనరల్) ఆర్.వి. రెడ్డిగారు వుండేవారు. వీరిద్దరూ కలిసి ఎవాల్యుయేషన్ చేసి, ఈ రిపోర్టును సాధించడానికి ప్రయత్నము చేశారు. ఈ ప్రయత్నాలలో యింకొకటి ఏమి చేశారంటే, ప్రాజెక్టు ఎవాల్యుయేషన్ చేయడానికి విదేశీ కంపెనీ సలహా కావలసి వచ్చింది. ఆ కంపెనీయే ఆర్.ఇ.సంస్థ. ఈ ఆర్.ఇ.సంస్థ వారు ఎవాల్యుయేషన్ రిపోర్టు తయారుచేసి, ప్రాజెక్టును ఇంప్లిమెంటు చేయడానికి ఎంత ఖర్చు? విదేశంనుండి 176 కోట్ల రూపాయలు వస్తే, దానిలో 40 శాతం వారికివ్వాలని అగ్రిమెంటులో వుంది. అంటే దాదాపు 70 కోట్ల రూపాయలు కన్సల్టెంట్ చార్జీక్రింద తీసుకొని పోతున్నాడు అన్నమాట ఆ ఎవాల్యుయేషన్ రిపోర్టుకు తోడ్పడిన వ్యక్తులు ఇద్దరున్నారు. కటియార్ అనే ఆయన ఒకరు. అప్పుడు జనరల్ మానేజరు. ఈ రిపోర్టు తయారు చేయడానికి ఆయనకు అసిస్టెంటు ఆర్ వి.రెడ్డి వీరిద్దరూ కలిసి దీన్ని సానుకూలపరచారు. అయితే జరిగింది ఏమిటి? టెక్నికల్ డైరెక్టరుగా వున్నటువంటి బాస్ రిటయిర్ అయినతరువాత ఆయనకు రివార్డు ఇచ్చారు. ఉన్న సిన్సియర్స్‌ను తీసివేసి, అక్కడున్న మానేజింగు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు చేసిన తప్పులను ఈ కమిటీలో వున్న నాయకులకు అనుకూలంగా వుండాలనే ఉద్దేశంగా ఆయనను టెక్నికల్ డైరెక్టరుగా ప్రమోట్ చేశారు. ఇది మీ దృష్టికి తెస్తున్నాను. ఇలాంటి పరిస్థితి ఇక్కడుంది. వారికి రివార్డ్ ఇవ్వడం కూడా జరిగింది. ప్రాజెక్టు కాస్ట్ 261 కోట్లు. మన అప్రాయిజల్ కమిటీ సెంట్రల్ మైనింగ్ ప్లానింగ్ ఇన్‌స్టిట్యూట్ వారు ఏమన్నారంటే, జర్మన్ టెక్నాలజీద్వారా అయితే పర్ టన్ను రు. 71 లాస్ వస్తుందని, స్వదేశీ టెక్నాలజీ ద్వారా అయితే 44 కోట్ల రూపాయలు వస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టు లైఫ్ 20 సంవత్సరాలు. ప్రతి సంవత్సరం 2 మెట్రిక్ టన్నులు దీనినుండి తీసుకుంటాము. 20 సంవత్సరాలలో 40 మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేస్తాము. ఇది జర్మన్ టెక్నాలజీ. స్వదేశీ టెక్నాలజీ అయితే మనము చేసేది 37 మెట్రిక్ టన్నులు మాత్రమే. 3 మెట్రిక్ టన్నులు మాత్రమే తక్కువ ఉత్పత్తి చేస్తాము. వీనికి దానికి తేడా 90 కోట్ల నష్టము జరుగుచున్నది. 284 కోట్ల రూపాయల నుండి వచ్చే నష్టము, 254 కోట్ల రూపాయల నుండి వచ్చే నష్టము ఇవన్నీ కలిపితే దాదాపు 635 కోట్ల రూపాయలు నష్టము వస్తుంది. దానికి మనము 170 కోట్లు కలిపితే ఎంత వస్తుంది;

800 కోట్ల బిల్లర వస్తుంది ఇది నష్టము జరిగిందని మనవి చేస్తున్నాను. దానికి దీనికి జరిగిన నష్టము ఇది ఈ నష్టానికి ఎవరు బాధ్యులు? ఎందుకు జరిగింది? 26 జనవరినాడు అగ్రిమెంటు జరిగింది. ఆ సేతురామన్ ఫిల్లీకివోయి, అక్కడనుండి జర్మనీవోయి, ఈ ముడుపు బాగోతం తీసుకొని వస్తే, దీనిలో ఇక్కడున్నటువంటి అందరికి 60 కోట్ల రూపాయలు ముడుపులు మాట్లాడి వచ్చారు. జర్మనీ కంపెనీ ఇక్కడకు వచ్చినప్పుడు ఆ అగ్రిమెంటు సేతురామన్ చేయాలి కదా? కానీ 25 జనవరినాడు అగ్రిమెంటు జరిగింది. వెంటనే బెలెక్స్‌ద్వారా లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఇస్యూ చేయడం జరిగింది. కేంద్రప్రభుత్వ అనుమతి లేకుండా ఎట్లా ఇస్యూ చేశారు? ప్లానింగ్ కమీషన్‌లో అప్రాయిజల్ కమిటీ వ్యతిరేకించింది. అయినా తొందరపడి, ముడుపుల వ్యామోహంతో, ధనార్జనతో లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఇచ్చారు. జూలై 3-4 తేదీలలో అగ్రిమెంటుకు సంబంధించిన కండిషన్స్‌ను డ్రాఫ్ట్ చేయడానికి జర్మనీవాళ్లు వచ్చారు. కండిషన్స్ ఇక్కడున్నటువంటి మానేజిమెంటుకు తెలియవు. సేతురామన్ డ్రాఫ్ట్ చేయాలి. వచ్చినటువంటి జర్మన్ కంపెనీకి సంబంధించిన ఆర్ ఇ.కన్‌సల్టెంట్స్ జూలై 2-3 తేదీలో కృష్ణా-ఒబెరాయి హోటల్లో వీళ్ళందరూ మకాంవేసి, అగ్రిమెంటు డ్రాఫ్ట్ చేశారు. డ్రాఫ్ట్ చేసింది మన సింగరేణి అథారిటీస్ కాదు. వారి తరపున సేతురామన్ ఆ మధ్యకాలంలో ఆయన ఇక్కడున్న పెద్దలను కలిసి, వారికి కొంత భాగము ముడుపులు ఇచ్చారనే మాట వుంది. ఇందులో 60 కోట్లలో 25 కోట్లు మాకు తెలిసినంతవరకు ***. అదేవిధంగా 35 కోట్లలో ఎం.డి.గారికి, సేతురామన్‌కు,డైరెక్టర్లకు, వలియప్పన్‌కు, ఇంకా చాలామంది ఉన్నతస్థానములో వున్న కాంగ్రెసు మంత్రివర్యులకు ముడుపులున్నాయనే మాట .....

(ఇంటరప్షన్స్)

రోడ్లు, భవనాలు శాఖామంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):- వారు పదే పదే పేరు చెప్పడం, సంప్రదాయం కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- నేను ఎవరి పేరు చెప్పడం లేదు. అయినా, దివాకరరెడ్డిగారికి గుమ్మడికాయల దొంగంటే, భుజాలు తడుముకుంటారెందుకండీ? నాకు అర్థం కావడం లేదు. వారికేమైనా వాటా వుంటే సంతోషించమనండి. మాకేమీ అభ్యంతరం లేదు.

(ఇంటరప్షన్స్)

అధ్యక్ష, యీ రాష్ట్రంలో ప్రభుత్వం తరపునుంచి జరుగుతున్న అవినీతి ఎంతవరకూ వెళ్ళింది! అంటే ఇదివరకు పారణ్యకశిపునకు శ్రీకృష్ణుడు ఎక్కడ ఉన్నాడో చూపమంటే శ్రీకృష్ణుడు ఎందెందు వెదకి చేసిన అందందె కలడని ప్రహ్లాదుడి సమాధానంలాగా యీ అవినీతి మన రాష్ట్రంలో ఎందెందు వెదికి చేసిన అందందే కలదు అన్నట్లు ఉన్నది. ఎందుకంటే యిపుడు ఎక్కడ చూసిన ***, పర్మిట్లు, కాంట్రాక్టులు యివ్వడంలో అర్బన్ లాండు సీలింగు భూముల

*** Expunged as ordered by the Chair.

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకువచ్చిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు IIకి జర్మనీ కంపెనీకు టెండర్లు, కేటాయింపులలోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పరిపాటిలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ ఎంకోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

విషయంలో పర్మిషన్ యిచ్చేటప్పుడు కోట్లాది రూపాయలు కుంభకోణాలు జరుగుతున్నాయి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు ముఖ్యమంత్రిగారిమీద చేస్తున్న ఆరోపణలను రికార్డులనుంచి తొలగిస్తున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అందువల్ల యీ కుంభకోణాలమీద యీ ప్రభుత్వానికి కనక నిజంగా చిత్తశుద్ధి ఉంటే న్యాయవిచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు యీ కుంభకోణాలమీద వెంటనే న్యాయవిచారణ జరిపించాలని అందుకు ఆదేశాలు యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

వాణిజ్యపన్నుల శాఖామంత్రి (శ్రీ కె. బాపిరాజు):- అధ్యక్షా, యిపుడు రఘుమారెడ్డిగారు మాట్లాడినది రికార్డులలోకి వెళ్లినదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారిమీద గాని, యితర సభ్యులమీద గాని ఏమైనా ఎలిగేషన్స్ పర్సనల్‌గా ఎవరైనా చేస్తే అవి ఎసంబ్లీ ప్రొసీడింగ్స్‌లోకి పోవని చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, యీ సింగరేణి కాలరీస్ రాష్ట్రప్రభుత్వం పరిధిలో నడుస్తున్న పబ్లిక్‌రంగ సంస్థ. ఈ ప్రభుత్వ సంస్థలలో ఏమైనా అవినీతిగాని, దుబారా ఖర్చులు గాని జరిగినట్లయితే అందుకు రాష్ట్రప్రభుత్వమే బాధ్యత వహించాలి. అందుకు స్పష్టంగా నేను కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ఈ సింగరేణి కాలరీస్‌లో ఉన్న బొగ్గును వెలికి తీయడానికి రెండు టెండర్లు వచ్చాయి. డా. లూబ్కిక్ కన్సల్టెంట్సు మరియు కృపా కన్సల్టెంట్సు వీరు 424 కోట్ల రూపాయలకు పనిచేయడానికి టెండర్లు వేశారు. దానిమీద కృపా టెండర్ను అంగీకరించి మిగతా కంపెనీ టెండర్లు రిజెక్టు చేసారు. తరువాత యీ కృపా టెండర్లు 427 కోట్ల రూపాయలు మొదట్లో వేసిన టెండర్లను కొద్దిరోజుల తరువాతనే పెంచుతూ 475 కోట్ల రూపాయలు పెంచుతూ మరల టెండర్లు వేశారు. ఆ విధంగా వారు ఎందుకు టెండర్ రేట్లు పెంచారు? దీనికి కారణాలు ఏమిటి; తరువాత కృపా కంపెనీ వారితో సంప్రదింపులు చేసుకొని దీనిని 475 కోట్ల రూపాయలకు పెంచేట్లు చేయడానికి కారణాలు ఏమిటి? దీనికి రాష్ట్రప్రభుత్వం తరఫునుంచి మంత్రిగారు ఖచ్చితంగా సమాధానం చెప్పాలి. రెండవది సింగరేణి కాలరీస్‌నుంచి బొగ్గును వెలపలకు తీయడానికి యిపుడు వారికి ఉన్న సాంకేతిక పరిజ్ఞానం సరిపోతుంది. వేరే జర్మనీ కంపెనీల పరిజ్ఞానం అవసరం లేదు. అంతేకాకుండా భారతదేశంలో ఉన్న పెద్ద కంపెనీ అయిన భారత్ ఎర్త్ రిమూవల్ కంపెనీ సెంట్రల్ గవర్నమెంటు చేతులలో ఉంది. వారి మెషినరీని తెప్పించుకొని యీ సింగరేణి కాలరీస్‌వారు పనిచేయించుకోవచ్చును. దానివల్ల విదేశీమారక ద్రవ్యం కూడా అదా అవుతుంది. కనీసం 220 కోట్ల రూపాయలు పనిచేయడానికి అవసరమగు మెషినరీ భారత్ ఎర్త్ రిమూవల్ కంపెనీవారికి ఉన్నాయి. అందువల్ల విదేశ

పరిజ్ఞానం తెప్పించుకోవలసిన అవసం సింగరేణి కాలరీస్‌వారికి అవసరం లేదు. అంతే కాకుండా ఏమైనా టెండర్లు వచ్చినపుడు సింగరేణి కాలరీస్ మేనేజిమెంటుకు సంబంధించి ఫైనాన్స్ డైరెక్టరు, కోఆపరేషన్ ప్లానింగు డైరెక్టరు, టెక్నికల్ డైరెక్టరు యీ ముగ్గురూ కలిసి ఏమైనా వ్యాఖ్యమ్స్, టెండర్లుకు సంబంధించి పరిష్కరించాలి. ఇపుడు సింగరేణి కాలరీస్‌కు ఉన్న టెక్నికల్ పరిజ్ఞానం ద్వారానే దీనిని బయటకు తీయవచ్చును. అవిధంగా బోర్డు ఆఫ్ డైరెక్టర్సు మీటింగులో ఒక వింగ్‌వారు కమిటీ రికమెండు చేశారు. కాని ఆ రికమెండేషను సింగరేణి కాలరీస్ మేనేజింగు డైరెక్టరు బోర్డు మీటింగు ముందు ఉంచలేదు. అట్లా మీటింగు ముందు పెట్టకుండా మేనేజింగు బాడీవారిని మభ్యపెట్టారు. ఎందుకంటే 25-1-1991 నాడు సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్సు మీటింగు జరిగింది. అందులో నలుగురు డైరెక్టర్సు బోర్డు మీటింగులో యీ టెక్నికల్ పాయింట్సుమీద వ్యతిరేకించారు. ముగ్గురు డైరెక్టర్లు అంగీకరించారు ఆ ముగ్గురిలో ఎం డి·గారు కూడా ఉన్నారు. ఎం·డి·గారు రెండు ఓట్లు వోటింగులో తీసుకొని ఎం·డి·గాను, ఛైర్మనుగాను వోట్లు కాస్టింగు చేసి యీ టెక్నికల్ సబ్జెక్టుమీద ఉన్న రికమెండేషన్స్‌ను ఖాతరు చేయకుండా మీటింగులో జపాన్ పరిజ్ఞానాన్ని వాడుకోవాలని అంశాన్ని పాస్ చేసుకున్నారు. అట్లాగ మేనేజింగు డైరెక్టరుగారు రెండు ఓట్లు వినియోగించడం చట్ట విరుద్ధమే కాకుండా అవినీతికి మూలకారణమైంది. ఎందుకంటే ఢిల్లీలో యీ సింగరేణి కాలరీస్ టెక్నికల్ పాయింట్సును పరిశీలించడానికి ప్లానింగు కమిషన్ ఉంది. అందులో భాగమైన ప్రాజెక్టుల డివిజన్‌వారు ఏమి అన్నారంటే జపాన్‌కు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం సింగరేణి కాలరీస్‌కు సంబంధించి పనికిరాదు. ఇక్కడ సింగరేణి కాలరీస్‌కు ఉన్న మెషినరీతోనూ, భారత ప్రభుత్వంవారి సంస్థ భారత్ ఎర్త్ మూవింగు సంస్థవారి మెషినరీ తోనూ యీ సింగరేణి గనులనుంచి బొగ్గు వెలిపలికి తీయవచ్చునని బోర్డు ఆఫ్ డైరెక్టర్సు పాస్ చేసిన దానిని తిరస్కరించారు. ఇండియాలో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం తోనే యీ బొగ్గును వెలుపలికి తీయవచ్చునని వారు సిఫారసు చేసినా దానిని బోర్డు ఆఫ్ డైరెక్టర్సు ముగ్గురూ తిరస్కరించారు. మంత్రిగారు అసలు యీ సేతురామన్ అనే అధికారిపైన ఏమి యాక్షన్ తీసుకోదలిచారు? ఇపుడు యీ సేతురామన్ అనే ఆయనపేర 11 రెండు చెక్కులు జర్మనీనుంచి వచ్చాయి. చెక్కు ఒక కోటి నాలుగు లక్షల రూపాయలకు ఉ· సంబంధించినది తమ స్వంత ఖాతాలో జమ చేసుకొని ఆయన ఢిల్లీలో ఒక బ్రహ్మాండమైన భవనం తీసుకొన్నారు. ఆ భవనంలోనే యిపుడు నివసిస్తున్నారు. ఆ విధంగా చెక్కులు తీసుకొని తమ స్వంత ఖాతాలో జమ కట్టుకొనినవారి విషయంలో నీతినిజాయితీ లేని ఆఫీసరుపై యీ రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో ఎందుకు వారిని సస్పెండు చేసి చర్యలు తీసుకోవడం లేదు. ఆ సేతురామన్ అనే ఆయనమీద ఆడిట్ రిపోర్టులో కూడా ఏమి వ్యాసారంటే ఆయన ఒక కోటి 4 లక్షల రూపాయలు సింగరేణి కాలరీస్‌కు యివ్వాలని దానిమీద ఇంటరెస్టు 10 లక్షల రూపాయలు కూడా యివ్వాలని వాటిని పే చేయకుండా ఆయన కాజేసారని కూడా వ్యాసారు. మొత్తం యీ గూడు పుఠానీలో రాష్ట్రప్రభుత్వమునకు సంబంధించిన వారుకూడా ఉన్నారనేదానికి సాక్ష్యాధారాలు మాకు దొరుకుతున్నాయి ఆ విషయం ఎవరూ చెప్పనక్కరలేదు. ఇక మూడవది ఏమిటంటే అసలుయీ జర్మనీ సంస్థవారితో

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు IIకై జర్మనీ కన్సల్టెన్సీ కంపెనీకు తెండర్లు కేటాయించుటకోసం, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 6 కోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

యీ పని చేయించకుండా మన సింగరేణి కాలరీస్‌వారే చేస్తే విదేశీమారక ద్రవ్యంరూపంలో భారత ప్రభుత్వం కరెన్సీని మొత్తం 4,775 కోట్ల రూపాయలనుంచి 5,012 కోట్ల రూపాయలు వరకూ యివ్వవలసిఉంటుందని అందువల్ల యిది సింగరేణి కాలరీస్ సంస్థకు లాభదాయకమైన విషయం కాదని కూడా సెంట్రల్ గవర్నమెంటు ప్లానింగు కమీషన్‌లోని ప్రాజెక్టుల డివిజన్‌వారు పట్టుపట్టారు. ఇపుడు విదేశీ మారక ద్రవ్యము పోవడమే కాకుండా 4 కోట్ల రూపాయలు అదనంగా సింగరేణి కాలరీస్ సంస్థకు అదనంగా 144కోట్ల రూపాయలు అంచనాలు పెరుగుతున్నాయి. ఇపుడు యీ కాజేసిన సొమ్ము విషయంలో పరిశీలించడానికి సరైన విచారణా సంఘాన్ని నియమించని పక్షంలో ప్రజలు ఊరుకోరు. ప్రభుత్వం యీ విషయంలో ఏమాత్రం తప్పించుకోవడానికి ప్రయత్నం చేసినా అపహాస్యం పాలు కాకపోరు. ఎందుకంటే యిక్కడ టెక్నికల్‌గా చూస్తే యీ ప్రాజెక్టును సింగరేణివారు వారి పరిజ్ఞానంతో పూర్తిచేస్తే 170 లక్షల రూపాయలు మనకు ఆదా అవుతుంది. రెండవది ఏమిటంటే ఇందులో ఇన్‌వాల్వ్ అయినవారు జెన్‌కో, సేతురామన్ మొదల్నైన మేనేజింగు డైరెక్టర్లు డబ్బు అవినీతిగా తినివేసారు. ఈ సేతురామన్ మరొక 5, 6 గురు కలిసి యీ సింగరేణి కాలరీస్ పనికి సంబంధించిన డబ్బును సమర్థవంతంగా చుట్టివేసారు. వారి నందరినీ కూడా యీ ప్రభుత్వం వెంటనే సస్‌పెండు చేయాలి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనుక ఉంటే వెంటనే దుర్వినియోగం చేస్తున్న ఆఫీసర్లను వారి ఆట కట్టించుటకు వెంటనే సస్‌పెండు చేయాలి. ఈ పని జరగాలంటే ప్రభుత్వంవారు సహృదయంతో దీనిమీద ఒక హౌస్ కమిటీని వేయండి. విచారణ జరిపించండి. దానికి మీకు ఏమీ అభ్యంతరం ఉండకూడదు. మీరు ఆ హౌస్ కమిటీకి అంగీకరించకపోతే మీరు ప్రత్యక్షంగా యిందులో ఇన్‌వాల్వ్ అయి ఉన్నట్లు అనుకుంటారు. ముఖ్యమంత్రిగారు కూడా ఇందులో ఉన్నారని అనుకొంటారు. అపుడు మీ చిత్తశుద్ధి ఏమిటో ప్రజలముందు బయటపడుతుంది. ఇపుడు రాష్ట్రప్రభుత్వం భారతదేశ ప్రజలు కూడా యీ హౌస్ కమిటీని మీరు ఒప్పుకుంటే మీరు చిత్తశుద్ధితో ఉన్నట్లు భావిస్తారు. మీ నిజాయితీ ప్రదర్శించుకోవాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను ఇపుడు మంత్రిగారికి యీ విషయంలో ఏమి చెప్పడానికి స్వేచ్ఛ ఉండదు కాబట్టి ఆ హౌస్ కమిటీని వేయడానికి ముఖ్యమంత్రిగారే చొక్యం చేసుకొని దానిని ప్రకటించాలని కోరుతున్నాను. ఈ విషయాలన్నింటిమీద ప్రభుత్వంతరఫునుంచి నాకు సమాధానం కావాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఉభయ పార్శ్వాలకు సంబంధించిన సభ్యులు మాట్లాడారు. వివరాలు చెప్పారు. అందువల్ల యీ సభ సమయం ఎక్కువ తీసుకోదలచుకోలేదు. ఒకమ్మెపున ప్రభుత్వంవారు ప్రతిదానిలో తమ ఆదాయము కోల్పోవడానికి ప్రయత్నం చేస్తున్నట్లు అనుమానము కలుగుతున్నది. అనవసరమైన ఖర్చులు యీ ప్రభుత్వ సంస్థలవారు చేస్తున్నపుడు తప్పకుండా ప్రతిపక్షాలవారు దానిని నిరిశిస్తారు. ఇపుడు మొదటి విషయం ఏమిటంటే మన భారతదేశంలో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకోకుండా జర్మనీ టెక్నాలజీని ఉపయోగించుకొని అనవసరమైన డబ్బును ఖర్చుపెట్టాలని సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన మేనేజిమెంటులో కొంత మంది డైరెక్టర్లు కూడి

చేస్తున్నారు. కాని న్నెవేలీ బొగ్గు గనులనుండి కోల్ ఇండియావారు బొగ్గును భారతదేశ టెక్నాలజీని ఉపయోగించి మాత్రమే పైకి తీస్తున్నారు. అటువంటి పరిస్థితులలో యీ సింగరేణి కాలరీస్‌వారు యిపుడు యీ కోల్ ఇండియావారు చేసినట్లు చేయకుండా జర్మన్ టెక్నాలజీని ఎందుకు పిలుస్తారు. ఇపుడు వారు యీ బొగ్గును పైకి తీయడానికి ఎక్కువ మొత్తాన్ని టెండర్లమీద కోట్ చేసినపుడు మన సింగరేణి కాలరీస్‌వారు దానిని ఎందుకు ఒప్పుకున్నారు? ఇపుడు మనదేశంలోని టెక్నాలజీని ఉపయోగించి బొగ్గును తీయడంవల్ల దాదాపు టన్నుకు 46 రూపాయలు లాభం వస్తుంది. వారి టెక్నాలజీ ప్రకారం చేస్తే 6.71 రూపాయలు నష్టం వస్తుంది అటువంటి పరిస్థితులలో మనదేశంలోని టెక్నాలజీని, పరిజ్ఞానాన్ని యిక్కడ సింగరేణి కాలరీస్‌వారు ఎందుకు ఉపయోగించుకోవడం లేదు? ఇపుడు సింగరేణి కాలరీస మేనేజిమెంటుకు సంబంధించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్సు మీటింగులో 7గురు డైరెక్టర్సులో 4 గురు డైరెక్టర్సు మన టెక్నాలజీని ఉపయోగించి యీ బొగ్గును పైకి తీయాలని రికమెండు చేస్తే మేనేజింగు డైరెక్టరు రెండు కాస్టింగు వోటుతో సహా ఉపయోగించి మిగతా ముగ్గురు డైరెక్టర్సును కలుపుకొని జర్మనీవారికి యీ పనిని అప్పగించడానికి పూనుకొన్నపుడు ఇందులోని లోటుపాట్లు ఏమిటో ప్రజలు గమనించక మానరు. ఏడ్నెనా యిపుడు ఈవిధంగా కాస్టింగ్ ఓటుతో కోట్ల రూపాయలు నష్టం చేస్తున్న పుడు అక్కడ మేనేజింగు డైరెక్టరుమీద ఎందుకు ప్రభుత్వం చర్య తీసుకోవడంలేదు? వారు కోల్ ఇండియావారి సహాయాన్ని వారి టెక్నాలజీని ఎందుకు ఉపయోగించుకోవడం లేదు. ఇపుడు సమరసింహారెడ్డిగారు బాధ్యతగల మంత్రిగా యీ విషయాలన్నింటిమీద ప్రభుత్వం తరఫునుంచి సమాధానం చెప్పకతప్పదు. ఎందుకంటే యీ వ్యవహారంలో కొన్ని వందల కోట్ల రూపాయలు నష్టము అయినది. ఇపుడు పత్రికలద్వారా, శాసనసభలద్వారా కూడా యీ విషయం వెల్లడి అయినది. కొన్ని కోట్ల రూపాయలు నష్టం వస్తున్నపుడు ఎందుకు యీ జర్మనీవారు యిచ్చిన టెండర్లు అంగీకరించి వారిచేత పనులు చేయిస్తున్నారు? ఇపుడు ఆ టెండర్సును వెంటనే ఉపసంహరించుకొని న్నెవేలీలో బొగ్గును త్రవ్వినా మాదిరిగా యిక్కడ కూడా భారత ప్రభుత్వం వారి టెక్నాలజీని ఉపయోగించుకొని సింగరేణి కాలరీస్‌వారు యీ పనులు చేపట్టాలని కోరుతున్నాను. తరువాత ఎవరైతే అధికారులు యీకోట్ల రూపాయలు నష్టం రావడానికి అవకాశం కల్పిస్తున్నారో వారిని వెంటనే సస్పెండు చేయాలని కోరు తున్నాను. దీనిమీద సమగ్రమైన న్యాయవిచారణ కూడా జరగాలని కోరుతున్నాను. అపుడే యిందులో ఉన్న నిజానిజాలు బయటపడతాయి. అపుడు ప్రభుత్వంలో ఉన్న నాయకులమీద అనుమానాలు దూరం చేయడానికి ఆస్కారం కలుగుతుందని నేను మనవిచేస్తున్నాను. సేతురామన్ అనే డైరెక్టరుకు 60 కోట్ల రూపాయలు ముట్టినట్లు యిక్కడ చెబుతున్నారు. అది నిజమా, అబద్ధమా అనేది నేను యిప్పుడు చెప్పలేను కాని వాస్తవాలు తేల్చినపుడు మాత్రమే యీ ప్రభుత్వంయొక్క నిజాయితీ బయటపడుతుంది. కేంద్రప్రభుత్వంలోని ప్లానింగు కమిషన్‌లో ప్రాజెక్టుల డివిజన్‌వారు ఏమన్నారంటే యీ జర్మనీ టెక్నాలజీని ఉపయోగించడంవల్ల కొన్ని కోట్ల రూపాయలు ప్రాజెక్టుకు నష్టం రావడమే కాకుండా విదేశీమారకద్రవ్యం కూడా ఎక్కువ అవుతుంది అని చెప్పినపుడు ఎందుకు యీ విధంగా

జర్మనీవారి టెండర్లను ఆమోదిస్తున్నారు? ఇపుడు యీ విధంగా చేయడంవల్ల అక్కడఉన్న అధికారులమీద అందరికీ కూడా అనుమానం కలుగుతున్నది. పోతే ఆ నేతురామన్ ఇవన్నీ చేసినందుకు బహుమానంగానే ఏమో ఏక్షన్ తీసుకోబడలేదు. తీసుకోకపోగా బ్యాంకు ఆయన చెపుతాడు 10 లక్షలు ఇస్తే మిసెప్రాప్రియేట్ అయినాయి అంటే ఇక్కడ పెట్టినందుకు తీరా అది పట్టుకుంటే మళ్ళీ ఇక్కడికి వచ్చి సింగరేణి కాలరీస్‌వారు లెటర్ వ్రాస్తే కేంద్ర ప్రభుత్వానికి, అయ్యా, మేరు పంపవలసిన డబ్బులు పంపలేదంటే మేము ఫలానా, ఫలానా చెక్కులద్వారా ఏనాడో పంపాము. చూసుకోండి అంటే అప్పుడు పోయి వెదుక్కోవలసిన పరిస్థితి వచ్చింది ఈ కార్పొరేషన్‌కి. అంటే మనము ఏ కార్పొరేషన్‌ను ఏ విధంగా వ్యవహరిస్తున్నామనేది కనపడుతూ ఉంది. మరి ఇది ఎంతో కీలకమైంది. ఎందుకంటే రాష్ట్రంలోని రైతాంగము అంతా దీనిమీద ఆధారపడి ఉంది. తమరికి తెలుసు. మా రోశయ్యగారు ఎప్పుడూ అంటూ ఉండేది – రాష్ట్రం అంధకారం అయింది అని ఇప్పుడు గాడాంధకారము అయింది. మోటుగా చెప్పాలంటే ఎందుకంటే ఇదివరకు వర్షాకాలంలో రెండు ప్రాజెక్టులు– శ్రీశైలం, నాగార్జునసాగర్ నుండి నీళ్ళు ఉండగా చీకటి కనిపించలేదు. రైతులకు కోత విధించలేదు. కాని ఇప్పుడు మాత్రం కోత విధించబడుతున్నది. దానికి బ్రేము లేదు. సాయంత్రము లైటు లేదు. ప్రొద్దున్న మంచినీళ్ళు లేవు. గ్రామాలలో ఉన్న అవస్థ ఇది. మరి ఇంత ఇబ్బంది పడుతూ ఉంటే బొగ్గుఉత్పత్తి తగ్గుతున్నది ఏమీ, ఎందుకు? ఇప్పుడు ఉన్న మేనేజింగ్ డైరెక్టర్ యొక్క అసమర్థత అక్కడ బయటపడుతూ ఉంది. ఆయనను అక్కడ పెట్టుకోవలసిన అగత్యం ఏమి ఉందనేది నా ప్రశ్న. బొగ్గు ఉత్పత్తి 89కి, 90కి, 90కి, 91కి అసలు తగ్గింది. అంటే దీనిని బట్టి మనము ఏమి అర్థం చేసుకోవాలో చెప్పమని నేను అడుగుతున్నాను. ఇప్పుడు కొద్దో, గొప్పో కాదు 89, 90లలో, 82–83 సంవత్సరములో 123 లక్షలు ఉత్పత్తి అయితే 88–89కి 186 కి పెరిగింది. 123 నుండి 186 అంటే 63 లక్షల టన్నులు పెరిగింది. కాని 90–91కి ఒకే సంవత్సరములో అసలు ఈ 186 నుంచి 177కి తగ్గింది. దానిలో 200 కోట్ల నష్టం వచ్చింది అంటే ఏమీ అయినట్లు? ఇప్పుడు అసలు ఒక దిక్కు డబ్బు లేదని ఒక్కొక్క పైసాకి ఇబ్బంది పడకుండా రైతులమీద ఎరువులకు పెంచకపోతే తప్పదు. మరి ఇది చేయకపోతే తప్పదు. వారిమీద అది చేయకపోతే తప్పదు. లేకపోతే సబ్సిడీ బియ్యం కోత పెడదామా, ఇళ్ళు తగ్గిద్దామా, భూములకు కోత పెడదామా అని ఒకవైపు ఆలోచించుకుంటూ, రెండోవైపున గుమ్మడికాయలు గుమ్మడికాయలే దొర్లిపోతే ఉంటే ఆవగింజలకు అడ్డుపడినట్లుగా ఉంది. ఇటువంటి పని రెండుకు జరుగుతోంది ఇది మరి ప్రభుత్వం దీనిలో లాలూచీ పడిందా? ప్రభుత్వములో ఉన్నటువంటి వారు లాలూచీపడినారని ప్రజలు అనుకుంటూ ఉంటే తప్పేమి ఉందో చెప్పమని నేను మనవి చేస్తూ ఇప్పటికైనా మీరు న్యాయ విచారణకు అంగీకరించండి. మీమీద ఏమీ లేదు అని చెప్పడానికి – సభా కమిటీని నేను కోరదలచుకోలేదు అంటే సభా కమిటీ మీద నాకు విశ్వాసం లేక కాదు. సభా కమిటీ వేస్తే మనము అంతా రాజకీయ వాదులుగా మీరు కమ్ముకోడానికి అవకాశం ఉంది. దానికన్నా సిటింగ్ జడ్జిని వేసి విచారింప చేసి దీనిలో న్యాయాన్యాయాలను పరిశీలిస్తే మంచివెడ్డలు బయటకు వస్తాయి. ఇందులో

ఎవరి పాత్ర ఎంత అనేది వివరంగా ప్రజలకు తెలుస్తుంది. ప్రజలకు ఆ హక్కు ఉందని మీకు గుర్తుచేస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్ష, గౌరవనీయులు సమరసింహారెడ్డిగారు మొన్న ఈ 304 చర్చకు వచ్చినప్పుడు వారు కొన్ని టెక్నికల్ అబ్జక్షన్స్ తీసుకువచ్చినారు. ఆనాడు కూడా మేము జవాబు చూశాము. ఇంత విపులంగా ఈవేళ ఇచ్చినటువంటి జవాబుగా లేకుండా ఉంది. కేవలం 5, 6 లైన్స్ కన్నా ఎక్కువ లేదు. ఆనాడు మేము జవాబు చూశాము 304కి. తరువాత చాలా సమర్థవంతంగా కన్విన్సింగ్ బుల్ ఫీజు తీసుకొని బ్రిహ్మండముగా కేసు వాదించే న్యాయవాదిగా - ఈనాడు నేను పారు ఫీజు తీసుకున్నారని అనడం లేదు ఇందులో. మంత్రిగా బ్రిహ్మండముగా ఆర్గ్యూ చేయడంకోసం 4 పేజీలు ఇందులో జవాబు ఇచ్చారు. ఆ జవాబు ఇచ్చిన దానిలో ఒకటి వారు చాలా స్పష్టం చేశారు.. "The proposal presently is pending with Government of India and no contract has been awarded to the KOS consortium. For awarding the contract, the Government of India's approval as well as the KFW (Finance Bank's) approvals are required."

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇప్పుడు నేను ఏదో బాగా ఫీజు తీసుకొని ఆర్గ్యూ చేసేదానికి అడ్వకేట్ మాదిరిగా అనే పిక్చర్ ఇవ్వడానికి ప్రయత్నం చేశారు. అంటే ఈ సభలో ఇటుగాని అటుగాని వారు ఏ అంశం మాట్లాడినా ఎంతోకొంత ఫీజు ముడితేనే మాట్లాడతారు అన్నది సభ్యునియొక్క అభిప్రాయమా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావుగారు:- నేను మీకు ముడితేనే అనడం లేదు ముట్టి నట్లుగా భావిస్తున్నాను అని చెపుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- నేను, చంద్రబాబునాయుడు అడ్వకేట్స్ కాదు. వారిద్దరు చూసుకుంటారు అంటున్నాను.

శ్రీ ఏన్. చంద్రబాబునాయుడు:- రోశయ్యగారికి, అందరికి ఫీజులు ముడుతున్నాయి కాబట్టి గమ్మున ఉన్నారు మాకు ఏ పీజు లేదు కాబట్టి మేము అరుస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య:- అది అసలు సంగతి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇంతవరకు ముట్టినది జీర్ణం అయిపోయింది ఏమో అయన ఇప్పుడు కావాలని గొడవ పెడుతున్నాడేమో?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇంతటితో ఆపేద్దాము.

(Interruptions)

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకువచ్చిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు IIకి జర్మనీ కన్సీపర్నకు టెండర్లు కేటాయింపుటలోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 60కోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

Mr. Deputy Speaker:- Leave it.

శ్రీ సిపాచ్ విద్యాసాగరరావు:- ఏ ఫీజు లేకున్నా మీరు వింటున్నారు అని అనకముందే మనము ఆపేద్దాము. ఇందులో వారు స్పష్టముగా చెప్పారు.
"The proposal presently is pending with Government of India and no contract has been awarded to the KOS consortium. For awarding the contract, the Government of India's approval as well as the Kfw (Finance Bank's) approvals are required." దీని మీద ఇంత చర్చ జరిగినప్పటికి రెండు అంశాలు స్పష్టముగా చెప్పారు. ఈ కంట్రాక్టు కేన్సిల్ చేయడం లేదనేది రెండు, భారతదేశం యొక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాలా సమర్థవంతంగా ఈ కంట్రాక్టు లేకుండా ఈ వర్క్‌ని ఎగ్జిక్యూట్ చేస్తామన్న అంశం గురించి ఎక్కడా వివరంగా చెప్పలేదు దీనికి వివరణ లేదు. దీనికి తీవ్రమైన అభ్యంతరం చెపుతున్నాను. ఇది కేవలం టెక్నికల్‌గా 304 వచ్చినట్లు కాదు. ఎన్నో రోజులనుంచి, ఎన్నో మాసాలుగా వివిధ పత్రికలలో ధారావాహికంగా చాలా స్పష్టముగా వస్తోంది. ఇందులో కుంభకోణం ఉంది. దాదాపు రు. 60 కోట్లు ఈనాడు అధికారులు, ప్రభుత్వంలో ఉన్నటువంటి వ్యక్తులు దీనికి ఆశపడి రు. 60 కోట్లు జర్మనీ కంపెనీతో కక్కుర్తి పడ్డారు. ఇది కేన్సిల్ చేయాలనేది కూడా స్పష్టముగా వచ్చింది. ఇది ప్రజల తరఫున మేము వివిధ పార్టీలకు చెందినటువంటి నాయకులుగా మేము కోరాము. అధికారులుగాని, ప్రభుత్వం తరఫునగాని వీటిని ఖండిస్తూ ఇంతవరకు ఒక్క స్టేట్‌మెంట్ కూడా రాలేదు. ఇది ఒకటే గౌరవనీయులైన జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా శాసనసభలో చేస్తున్నారు తప్ప ఇంతవరకు ఎలాంటి అంశం రాలేదు. అయినా ఇప్పటికి కూడా మాకు ఇచ్చిన జవాబును బట్టి ఇది రు. 60 కోట్ల కుంభకోణం అని ఏదయితే అంటున్నారో వివిధ పత్రికలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ ఎక్స్‌పర్ట్స్ చాలా స్పష్టముగా చెప్పినారు. దానిని ఏక్సెప్ట్ చూస్తూ మేము ఇదే కంపెనీకి ఇస్తామనేటటువంటిది తప్ప ఎలాంటి జవాబు లేదు. మరి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తే లాభం ఉంటుందని చెప్పడం జరిగింది. ఇక్కడ శాసనసభలో చెప్పడమే కాదు. పేపర్లలో స్పష్టముగా వచ్చింది. ఎంతోమంది చెపుతూ వస్తున్నారు. చెపుతూ వస్తున్నా ఎందుకు లక్ష్యపెట్టడం లేదనేది ప్రథమప్రశ్నగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇంత స్పష్టముగా చెప్పినప్పటికి మన భారతీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటే ఈ ప్రాజెక్టును రు. 260 కోట్లతో మనము పూర్తి చేస్తాము. మరి జర్మనీ కంపెనీతో మనము చేసుకున్నట్లయితే దాదాపు రు. 512 కోట్లు అవుతుందని ఇది చెపుతూ వస్తున్నారు. కాబట్టి ఈనాడు ముఖ్యమంత్రిగారు సాక్షాత్తు ఈ ఆంధ్రదేశానికి ముఖ్యమంత్రి. వీటిని అవగాహన చేసుకొని అధికారుల దగ్గరనుంచి సమాచారం తీసుకొని ఈనాడు జవాబు చెప్పవలసిన అవసరం ఎంతయినా ఉంది కాని చెప్పలేదు. కాబట్టి దీనికి నేను వివరము తెలియజేస్తున్నాను. ఇక్కడ చాలామంది అధికారుల పేర్లు వచ్చాయి. నాకుకూడా చాలా బాధ కలుగుతున్నది ఈ మంత్రివర్యులు కూడా

ప్రభుత్వములో ఈ మంత్రి ఈ విధంగా తిన్నాడని, ఆ మంత్రి ఈ విధంగా తిన్నాడని చెప్పడానికి మేము నిర్దుష్టంగా సిద్ధముగా లేము. ఎందుకంటే ఆధారాలు లేవు. A scandal cannot be in anticipation. మన ప్రభుత్వం డబ్బులు రాలేదు అసలు రు 60కోట్లు తిన్నారు అని ప్రూవ్ చేయడం కష్టం. తిన్నారని చెప్పడం అంత సమంజసం కాకపోవచ్చు కాని వీరు పకడ్‌బందీగా రు. 60 కోట్లు తినడానికి ప్లాన్ వేశారని చెప్పడానికి మాత్రం చాలా స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని మనవి చేస్తున్నాను. అయితే చాలా మంది అధికారుల పేర్లు వచ్చాయి. వ్యాస్‌గారు, కతియార్‌గారు, సేతురామన్‌గారు, ఆర్ వి.రెడ్డిగారు, వలియప్పన్‌గారు, ఆర్.బి.డెయిన్‌గారు కానివ్వండి వీరందరి పేర్లు మెన్షన్ చేయడం జరిగింది. నాకు కూడా బాధగా ఉంది. అధికారులు, ఐ.ఎ ఎస్. చాలా బాధ్యత కలిగిన అధికారులు – మరి వారిమీద ఒక ఆరోపణ చేసినప్పుడు వారి మనస్సుకు కోష్టే కాకుండా భవిష్యత్తులో వారి పని మీద ఇటువంటి ఆరోపణల యొక్క ఎఫెక్ట్ ఉంటుంది. కాని సేతురామన్‌గారు – వారికి ఏదయితే ప్రభుత్వం డబ్బు ఇచ్చిందో ఆ డబ్బును వారు తన ఎకౌంట్‌లో పెట్టుకోవడం, తరువాత ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో తన స్వంత ఎకౌంట్‌లో వేసుకున్న తరువాత సింగరేణి కాలరీస్‌వారు దాని రికవరీ కోసం, కనీసం ఇంటరెస్ట్‌కోసం అడిగితే బ్యాంకు పే చేయడానికి ఒప్పుకోవడం ఇవి అన్నీ చూస్తే బ్యాంకువారితో కుమ్మక్కయినారు. జర్మన్ కంపెనీతో కుమ్మక్కు కావడం, తరువాత ప్రభుత్వంతో కుమ్మక్కు కావడం, అంతేకాకుండా కేవలం రికవరీ అని అడిగారే కాని it is a clear mis-appropriation of the amount. ఏ ఇంటెన్షన్‌తో పెట్టినా కూడా చట్టబద్ధంగా – తన ఎకౌంట్‌లోపెట్టుకోవడమంటే even temporary mis-apropriation. ఏ మీసెప్రాప్రియేషనో చెప్పలేము కాని, it is a clear mis-appropriation అక్కడికి ప్రభుత్వం సేతురామన్ నుంచి కేవలం రికవరీకి అని చెప్పారు రికవరీ చేశాము అంటున్నారు కాని ఎమౌంట్ ఎంత? దీనిని బట్టి చూస్తే సేతురామన్ ఈ కంట్రాక్టర్స్, జర్మన్ కంపెనీతో ఇటు రాష్ట్రప్రభుత్వం మధ్య సంధాతగా, లయిజన్ ఆఫీసరుగా పనిచేస్తున్నాడో అతనిని ప్రధమ పార్టీ చేసూ, సమర్థిస్తూ ప్రభుత్వం ఉన్నదంటే ఖచ్చితముగా ఇది కుంభకోణమనే నిర్ణయమవుతుంది. ఈ ఆఫీసర్స్ అందరూ బాధ్యత వహించవలసిన నైతిక బాధ్యత ఉంది. మరి ప్రభుత్వం ఇదివరకే ఈ ఆఫీసర్స్‌ను తమ తమ పదవులకు సంబంధించినటువంటి, సింగరేణి కోలరీస్‌లోని పదవుల నుంచి తప్పించ వలసిన అవసరం ఉండేదని మనవి చేస్తున్నాను. పోతే, ఈ టెండర్స్‌లో రెండు, మూడు 11.40 అంశాలు మాత్రం చెపుతాను. ఇండిజినస్ టెక్నాలజీని ఎందుకు సమర్థిస్తున్నారోఉ. మంత్రిగారి జవాబులో పేర్కొనలేదు. జర్మనీలోని కంపెనీకి 70 కోట్ల రూపాయలు కేవలం కన్సల్టెన్సీ ఫీజ్ పే చేయాలి. మిగతా ఫిగర్స్ అన్నీ చెప్పారు. మన టెక్నాలజీతో చేస్తే 260కోట్లు అవుతుంది. ఫారెన్ టెక్నాలజీతో చేస్తే 512 కోట్లు అవుతుందని అన్నారు బేసిక్ క్వశ్చన్ ఏమిటంటే పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ క్లియరెన్స్‌లేకుండా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియానుంచి క్లియరెన్స్‌లేకుండానే టెండర్స్ క్లియర్ చేయడం అభ్యంతరకరమని మనవి చేస్తున్నాను ఇక 5-1-91న రిజక్ట్‌చేసిన టెండర్స్‌నే 25-1-91నాడు యాక్సెప్ట్ చేశారంటే

అందుకు కారణాలు ఏమిటి? వీటిని యాక్సెప్ట్ చేసేముందే ఎవరిష్టాన అయితే మనం అభియోగం వేస్తున్నామో, ఏ సేతురామన్‌గారు కొన్ని లక్షల రూపాయలు వారి స్వంత ఎకౌంటులో వేసుకొని దుర్వినియోగం చేశారని అంటున్నామో వారు జర్మనీలోని కంపెనీకి వెళ్ళారు. జర్మనీకి వెళ్ళి ఆ కంపెనీవారితో మాట్లాడారు కాబట్టి తప్పకుండా ఇందులో కిక్‌బ్యాక్స్ ఉన్నాయి. జర్మనీ కంపెనీనుంచి రెండు కోట్ల యాక్సెప్ట్ చేసినట్టు ఆధారాలు ఉన్నాయి. వారు డబ్బుకు లాలూచీపడి ఇక్కడ సింగరేణి కాలరీస్ అధికారులను ఒప్పించి, మెప్పించి టెండర్స్ యాక్సెప్ట్ చేయించారని చెప్పే అవకాశం ఉంది. అంతేకాదు, 5-1-91న రిజెక్ట్ చేసినదానిని 25-1-91న యాక్సెప్ట్ చేశారంటే అందుకు కారణం ఏమిటి? రాఘవరెడ్డిగారు చెప్పారు. ఛైర్మన్‌గా వున్నటువంటి వలీయప్పన్‌గారు – He has to exercise his vote.ఇకపోతే 25వ తారీఖునాడు ఓటింగ్‌లో పాల్గొనే విధంగా, అనుకూలంగా ఓటు వేసేందుకై చట్టవిరుద్ధంగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో ఒకరిని ఇంక్లూడ్ చేశారు 25వ తారీఖు వరకు అంటే ఓటింగ్ జరిగేవరకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో ఒకరిని ప్రమోట్‌చేశారంటే ఖచ్చితంగా టెండర్స్ ఫైనలైజ్‌చేసే ఉద్దేశంతో ఇలా చేశారన్నది స్పష్టం. ఆ డైరెక్టర్ ఎవరు? ఎందుకు అలా వారిని ఇంక్లూడ్ చేయవలసివచ్చిందీ స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ పర్మిషన్‌లేకుండా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్ లేకుండా 1991 జూన్ సెకండ్, థర్డ్‌న ఈ డీల్‌ను ఫైనలైజ్ చేశారు. అన్నింటికంటే ముఖ్యమ్మైంది మొదలు 427కోట్ల రూపాయలకు ఫైనలైజ్‌చేస్తే సెకండ్ ఎడిషన్ ఛేశారు. ఇది నేకెడ్ ఐకి కనబడుతోంది. ఇది ఎంత అసహ్యంగా కనపడుతోంది అంటే it is clearly established that the allotment of tender to Krupp Firm has been revised from Rs.27 crore to Rs. 427 crores and later to Rs.476 crores. 48 కోట్ల డిఫరెన్స్ వస్తోంది. ఇది ఏమిటంటే ఇది క్లరికల్ ఎర్రర్ అన్నారు. కొన్ని కోట్ల రూపాయలు ఎక్కువగా వేసి క్లరికల్ ఎర్రర్‌వల్ల అలా జరిగింది. దానిని కరెక్ట్ చేశామంటే దీనికి అర్థం ఉందా? ఇలాంటి ఇర్రెగ్యులారిటీస్ స్పష్టంగా కనపడుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆ రికార్డ్‌ను సీజ్ చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారి తరపున సమరసింహారెడ్డిగారు చెప్పిన సమాధానంలో ఈ విషయం ఏమీలేదు కాబట్టి దీనిని దాటవేసి అవినీతిద్వారా 60 కోట్ల రూపాయలు ఆశించిన మీరు ఆ డబ్బును సంపాదించుకొనడానికి ఫైనలైజ్ చేయబోతున్నారు. దాని గురించి సమరసింహారెడ్డిగారు ఇప్పుడు ఏమీ చెప్పకపోయినా అసెంబ్లీ సమావేశాలు అయిన తరువాత ఫైనలైజ్ చేయబోతున్నారు. It is clearly the established case. ఇది ఎస్టాబ్లిష్‌డ్ కేస్ కాబట్టి వెంటనే రికార్డ్‌ను సీజ్ చేయించండి, సంబంధిత సింగరేణి అధికారులను పదవులలోంచి తొలగించండి, ప్రజలను రక్షించండి. తక్కువ ఎమవుంట్‌తో, ఇండిజీనెస్ టెక్నాలజీతో ఈ పనులను చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఇక వీటన్నింటిపై జుడీషియల్ ఎంక్వయిరీని వేయాలని మా పార్టీ పరంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఈ విషయాన్ని గురించి సభలో చెప్పినవారి మాటలు విన్న తరువాత ఇందులో కుంభకోణం వుందని అనడంలో ఏమాత్రం అనుమానం లేదు. అయితే ఇప్పుడు సమరసింహారెడ్డిగారు దీనికి జవాబు చెప్పబోతున్నారు. వారికి మాటలు చాకచక్యం ఉంది. మేము కాదనడం లేదు. అయితే వారిపట్ల ప్రజలకు వున్న ఇమేజ్‌ను కాపాడుకోవాలంటే వారు మాటల చాకచక్యాన్ని మాని ఇందులోవున్న అవినీతిని బయటపెడితే వారిపై ప్రజాదరణ పెరుగుతుంది. ఇది వారు తెలుసుకోవాలని వారికి సలహా ఇస్తున్నాను. ఎందుకంటే కుంభకోణం జరిగినట్టు స్పష్టంగా కనపడుతున్నది. సాధారణంగా పిదేసీ సంస్థలకు సంబంధించి ఇలాంటి నిర్ణయాలు తీసుకొనేటప్పుడు బోర్డు మీటింగులో మెజారిటీతోగాని లేక యునానిమస్‌గాగాని నిర్ణయాలు జరగాలి. అట్లాకాకుండా బోర్డులో ఛైర్మన్‌తో కలిపి ఏడుగురు వుంటే నలుగురు వ్యతిరేకంగానూ, ముగ్గురు అనుకూలంగానూ ఓటువేస్తే ఛైర్మన్‌గారు ఛైర్మన్‌గా ఒక ఓటు, మెంబర్‌గా ఒక ఓటు – ఇలా రెండు ఓట్లు వేసి, అనుకూలంగా మూడు ఓట్లుమాత్రం వచ్చిన దానిని ఐదు ఓట్లుగా మార్చి ఇలా చేశారంటే ఇందులో క్లియర్‌గా కుంభకోణం కనపడుతోంది. ఇందులోఎలాంటి అనుమానం లేదు. ప్లానింగ్ కమిషన్ విభాగం లయిన ప్రాజెక్ట్ అప్రాయిజల్ డివిజన్‌వారు జర్మన్ టెక్నాలజీకి అభ్యంతరం తెలిపారు. బోర్డ్‌లో నిర్ణయం జరిగిన తరువాత వారు 23–4–91న వివరంగా రిపోర్ట్ పంపించడం జరిగింది. అయితే ప్రాజెక్ట్ అప్రాయిజల్ డివిజన్‌వారు చెప్పిందికూడా ప్రక్కనపెట్టి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అంగీకారం తీసుకోకముందే జర్మనీ సంస్థకు దీనిని అప్పజెప్పడం ఎంతవరకు న్యాయమో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇది కోట్లాది రూపాయలతో కూడుకొన్న వ్యవహారం. ముఖ్యంగా ఇండిజీనెస్ పద్ధతులద్వారా ఈ పనిచేస్తే మనకు లాభం వస్తుంది. జర్మనీవాళ్లకు అప్పజెపితే నష్టం వస్తుందని అనేక సందర్భాలలో మన టెక్నికల్ పీపుల్ – ఇక్కడి ఫైనాన్స్ డైరెక్టర్ అయితే నేమి, కార్పొరేట్ డైరెక్టర్, టెక్నికల్ డైరెక్టర్ అయితేనేమి – వీరంతా చాలా వివరంగా చెప్పారు. వీరంతా వివరంగా చెప్పినప్పటికీ కోట్ల రూపాయలు జర్మనీ సంస్థకు అప్పజెపుతున్నారంటే ఇందులో కిక్‌బ్యాక్స్ వున్నాయన్న అనుమానం తప్పకుండా వస్తుంది. ఈ అనుమానం సభలోని మనకే కాకుండా బయట ప్రజలకు కూడా వచ్చింది. ఈ విషయమ్మై పత్రికలలో బ్రహ్మాండంగా వచ్చింది. అయినా ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకుండా కూర్చుంది అంటే ప్రభుత్వంపై కూడా అనుమానం రావడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం దానికి బాధ్యత వహించి జరిగిన కుంభకోణంపై విచారణ జరపడానికి ఒక విచారణా కమిషన్‌ను నియమించి విచారణ చేయిస్తుందా లేక కల్లబొల్లి మాటలతో మాటల చాతుర్యంతో దీనిని కప్పిపుచ్చుతుందా అనే అంశం మనముందు ఉంది. అందువల్ల ప్రజలకు ఎలాంటి అనుమానాలు రావడానికి ఆస్కారంలేకుండా ప్రభుత్వం ముందుకు వచ్చి విచారణ జరిపించి తప్పుచేసిన వారికి శిక్ష విధించేట్టు మాడాలని తమద్వారా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. ఓంకార్:– అధ్యక్షా, ఇది చాలా ఆందోళన కలిగిస్తున్న తీవ్రమైన సమస్య. నాబోటి వాడికి ఈ సమస్య తోతుపాతులు అర్థంచేసుకోవడం కూడా చాలా కష్టంగానే ఉంది. భారతదేశానికే కాదు, అభివృద్ధి చెందుతున్న ఏ దేశానికైనా విదేశాలు

సహాయం చేసేటప్పుడు అందులో కమిషన్ ఇన్‌హాల్వ్ అయి వుంటుందన్నది జగమెరిగిన సత్యమే అయింది. ఇకపోతే భారతదేశపు టెక్నాలజీనే ఉపయోగించుకోవాలని చెప్పే ప్రతిపాదనలలో నేనూ ఒకడిని. కాని ఈ సమస్యను మొత్తంగా చూస్తే ఇందులో అనేక కిష్టమైన సమస్యలు ఇమిడివున్నాయి. ఇది ఇప్పుడు మొదలైంది కాదు. 1982లోనే జర్మన్ కన్సార్షియంకి ఇవ్వాలనుకొన్నారు. జర్మన్ కన్సార్షియం తీసుకోవాలని చెప్పిన వారిలో మెసర్స్ ఎన్. ఎల్. సి., మెస్సర్స్ సి. ఎం. పి. డి. ఐ వారుకూడ ఉన్నారు. వారుఇప్పుడే దీన్ని వ్యతిరేకిస్తున్నారు. అప్పుడుఉన్న ఆలోచన ప్రకారంగా హోవెల్‌డంపర్ టెక్నాలజీగాని, గ్రాబ్బింగు ఇండిజినియస్ టెక్నాలజీగా పరిగణించబడుతున్నది దీనివల్ల సర్మైన ఫలితంరాదు అయ్యా, 220 మీటరు లెవ్వుకువోవలసిఉంటుంది గ్రాబ్బింగు ద్వారాగాని, భారతదేశ ప్రెషర్ కన్వేయర్ టెక్నాలజీని ఉపయోగించాలనే దృష్టితో ఇది జర్మనీ కన్సల్టెన్సీ ఉపయోగం లోకి రావడానికి ఆ తరువాత వారికి టెండర్లు పిలవడం, ఆ టెండర్లు పార్టీ – ఎ. పార్టీ – బి. కమ్యూనియల్ ఏస్‌ఫెక్టు – కె ఎస్.ఎస్, కంపెనీవారు టెండర్లు ఓపెన్ చేయడం, ఏక్సెప్టు చేయడం, వారి రేట్లు ఎక్కువగా ఉన్నాయని, నెగోషియేషన్స్ జరపడం, ఆ నెగోషియేషన్స్ యీ రోజుకుకూడా తేలకుండా అట్లాగే ఉన్నది. మొత్తం వ్యవహారం ప్లెనలేజుకాలేదు కాని, సమస్య మాత్రం చాలా సంక్లిష్టంగా ఉన్నది ఇది గ్రావెల్ ప్రెషర్ కన్వేయర్ టెక్నాలజీ ద్వారా పోవడమా? లేక షోవెల్ డంబర్ టెక్నాలజీద్వారా పోవడమా అనేటటువంటి సమస్యలు నిర్ణయించబడాలి. ఈ విషయంలో నాకు ఒక పెద్ద సందేహం ఉన్నది భారత దేశంలో ఉన్నటువంటి మొనాపలీస్, కంపెనీస్‌కు, జర్మనీ కంపెనీస్‌కు మధ్య ఒక పెద్ద వ్యత్యాసం, తగాదా కూడా బయటపడుతున్నది. అట్లాగే జర్మనీ కంపెనీ, కెవోఎస్‌కె, కెఐయమ్ ఇటువంటి కంపెనీలమధ్య తగాదా ఉన్నది అంటే, పెద్ద కంపెనీలయొక్క అంతర్గత ముఠా తగాదాలు ఒకరికొకరు పోటీపడే తత్వం దీనిలో ఇన్‌వాల్వ్ అయి ఉన్నది అని స్పష్టముగా తెలుస్తున్నది. ఇది పెద్ద ఎత్తున జరుగుతున్నా కేంద్రప్రభుత్వం బాధ్యత వహించడం లేదు. ఎందుకు మాట్లాడకుండా ఉన్నది? ఒక్క అధికారులు మాత్రమే ఊహించడం కష్టంగా ఉన్నది. ఏది ఏమైనా తీవ్రమైన విషయం. ఈ సందర్భంలో ఒక అధికారికి మాత్రం అప్పచెప్పడం, ఆఫీసర్స్ బాధ్యత వహించవలసిన అవసరం ఉన్నప్పుడు, బాధ్యత నిర్వహించవలసి ఉంటుంది. ఎం. డి. గా ఉన్న వలియప్పన్‌గారి విషయంలో నేను ఆరోపణ చేయడానికి సిద్ధంగా లేను. వారు అనేక పదవులు నిర్వహించారు. హాసెస్టి, బోనాఫైడ్స్ క్వశ్చన్ చేయడం నాకు ధర్మం కాదు. మీగతా కుంభకోణాలు చాలా ఉన్నాయి. సింగరేణి కాలరీస్‌లో మొదటినుంచి పట్టిన గతి ఏమిటంటే, హాసెస్టి, ఎఫిషియెంటు వారిని పట్టుమని యేడాది, రెండేళ్లు పని చేయనియ్యరు. తరచూ మారుస్తారు. కీంద ఉన్నవారే మోనార్క్స్– వారే రాజులు. ఒక విధంగా కోల్‌మైన్స్ మన చేతులతో మనం పాడుచేసుకుంటున్నాం సంపద అంతా నాశనం చేసుకుంటున్నాం లంచగొండితనం ఎక్కడికక్కడ వృద్ధి చెందుతున్నది. మొత్తంమీద ప్రయోగాలు చేయవలసిన అవసరం ఉన్నది ఆ విషయాలు బయటకు రావలసిన అవసరం ఉన్నది. పత్రికల్లో నిత్యం చూస్తున్నాం కలప కుంభకోణం, బొగ్గు కుంభకోణం – ఏది ఏమైనా, దీన్ని ఒకసారి పరిశీలన చేయడానికి ఒక జుడీషియల్ కమిటీని వేయ

వలసిన అవసరం ఉన్నది అని నేను బలంగా భావిస్తున్నాను. ఒక విన్నపం ఏమిటంటే – ఇది కూడా ఒక 5, 6 మాసాలలో పూర్తి అయ్యేటట్లు ఉండాలి. లేకపోతే బొగ్గు కొరత తీవ్రమై మనకున్న థర్మల్ పవర్ స్టేషన్లు దెబ్బ తింటాయి ఆ తరువాత అనేక రకమైన అబివృద్ధి దెబ్బ తింటుంది. త్వరగా జరగాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వందేబాబునాయుడు:– అధ్యక్షా, ఇది సింగరేణి కాలరీస్‌యొక్క మనుగడకు ప్రమాదం వచ్చేవిధంగా ఇదీ అంతా జరిగింది. ఎందుకంటే, ఇంతకు మునుపు చాలామంది కవర్‌చేయడం జరిగింది. 225 కోట్ల రూపాయలతో 1986లో ఇండిజినస్ టెక్నాలజీతో కంప్లీట్ అయ్యేది. జర్మనీ ఎయిడు వస్తుందనే ఉద్దేశ్యంతో 176 కోట్ల రూపాయల యీ ప్రాజెక్టును టేకప్ చేయడం జరిగింది. ఆ రు. 176 కోట్లు కూడా కన్‌సల్టెన్సీ ఛార్జెస్ అని 70 కోట్లు పోతాయి. 106 కోట్లు మెషినరీ వస్తుంది. ఈ రోజు టెండర్లు అన్ని జర్మనీవారే చేయాలనే ఉద్దేశ్యంతో అక్కడ కంపెనీస్‌కు అక్కడ టెండర్స్ ఇవ్వడం, 420కోట్లు కోట్ చేయడం, వచ్చిన రెండు టెండర్స్‌లో ఒక టెండర్ టెక్నికల్ గ్రౌండుమీద రిజెక్టు చేయడం, ఒక్క టెండరును మార్పులతో 427 నుంచి 475 కోట్లు చేశారని నేను మీద్వారా సభదృష్టికి తెస్తున్నాను. ఈరోజు అది పెరిగి పెరిగి 512 కోట్ల రూపాయలకు చేరుకుంది అదె ఇండిజినీరు ఇండిజినస్ టెక్నాలజీ అయితే, రు. 261 కోట్లతో యీ పని అవుతుందని నేను మీకు తెలియచేస్తున్నాను. అయితే, మంత్రిగారు అంటున్నారు – యీ రోజు జర్మనీ టెక్నాలజీ ఏది అవుతుందని మాట్లాడారో అది వాస్తవం కాదని మీకు తెలియచేస్తున్నాను. ఆ రోజు బోర్డు మీటింగులో (20వ తారీఖున) కూడా – ఇంతకు ముందు మీత్రులు చెప్పారు. ముగ్గురు సపోర్టుచేస్తే, నలుగురు అపోజ్ చేస్తే, ఎండిగా వలియప్పన్ రెండు ఓట్లువేసి, డైరెక్టరుగా ఒక ఓటు, ఛైర్మన్‌గా ఒక ఓటు వేసి బోర్డులో పాను చేశారని నేను చెపుతున్నాను. అయితే, మంత్రిగారు అంటున్నారు, గవర్నమెంటు ఆఫ్ ఇండియా దగ్గర మాకు ఏమీ సంబంధం లేదు అని. నేను అడుగుతున్నాను. గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపకముందే టెలెక్సు ద్వారా యీ కంపెనీకి పంపించి వారిని ఇక్కడికి పిలిపించి, మీరు కూర్చుని కాంట్రాక్టు కూడా ఫైనలైజ్ చేశారు, టరమ్స్ అండ్ కండిషన్స్ కూడా ఫైనలైజ్ చేశారని తెలియచేస్తున్నాను. ఒక సేతురామన్ అని అతను ఢిల్లీలో – సింగరేణి కాలరీస్ ఆఫీసర్స్ ఇంఛార్జి అక్కడ ఉండి, ఎన్ని మిస్‌యూజ్ చేశారో మీత్రులు చెప్పారు. సింగరేణి కాలరీస్‌కు రావలసిన డబ్బును ఎకౌంటు పేయీ చెక్ వస్తే, గ్రేటర్ కైలాస్‌లో ఆయన ఎకౌంటులో వేసి కోటి 6 లక్షల రూపాయలు మిస్‌ఎప్రాప్రియేషన్ చేస్తే ఏక్షన్ తీసుకోలేదు. ఇంతవరకు ఆ సేతురామన్ మీద ఏక్షన్ తీసుకోలేకపోయారు. ఎకౌంట్సు వెరిఫై చేసుకోండి. కోల్‌మైన్స్‌కు ఇచ్చామని కోల్ ఇండియా చెప్పితే, తరువాత క్లెయిమ్‌చేస్తే బ్యాంకు ఒప్పుకున్నది వాస్తవమా? తిరిగి డబ్బులు ఇస్తామని, 10 లక్షలు ఇంటరెస్టు పే చేస్తామని వారు చెప్పారని మీద్వారా సభదృష్టికి తెస్తున్నాను. మంత్రిగారు కొన్ని పాయింట్సు చెప్పారు. అవన్నీ వాస్తవాలు కావని మీకు తెలియచేస్తున్నాను. 23 ఏప్రిల్, 91న ప్లానింగు కమీషన్‌లో ప్రాజెక్టు ఎప్రైజల్ డివిజన్‌క్లియరెన్స్‌గా పాయింట్స్‌ను

అన్నీకూడా పంపించే వేస్ట్ డెసిషన్ క్లియర్ చేయడం జరిగింది. వారు ఏమన్నారంటే, ఐ.ఎం.డి. మీటింగు జరిగింది. వాటిలో ఇండియన్ టెక్నాలజీ కూడా ఉన్నది. రెండు కూడా ఆల్టర్‌నేటివ్స్ ప్రోత్ చేయమంటే, ఇండియన్ టెక్నాలజీని ఏమాత్రం పట్టించుకోకుండా జర్మనీ టెక్నాలజీని మొత్తం పాలో చేశారంటే, ఏవిధంగా చేశారో మీరు ఆలోచించాలి. ఈరోజు ఏ జర్మని టెక్నాలజీ చెప్పుతున్నారో, అది నార్త్‌కోల్ ఫీల్డ్స్‌లో ఉన్నది. ఇది సక్సెస్ ఫుల్‌గా పని చేస్తున్నది. 261 కోట్లతో అవుతుందని కూడా చెప్పడం జరిగింది. జర్మని టెక్నాలజీ ఏమి అయితే మీరు చెప్పుతున్నారో అది కంబర్‌సమ్‌గా ఉన్నదని చెప్పుతున్నారు. దాన్నికూడా పట్టించుకోలేదు. వీరు ఒక ఎగ్రిమెంటు చేసుకున్నారు. ఆ ఎగ్రిమెంటులో గ్యారంటీ పీరియడ్ ఒకసారి ఆలోచించండి? మినిమమ్ సమయం తీసుకుంటాము. దాన్ని మూడు నెలలకు తగ్గించారు. వారు క్లియర్‌గా పాయింట్ అవుట్ చేశారు. యీ మూడు నెలలలో కనీసం ఒక లేయర్ కూడా కోల్ తియ్యలేమని, దీని సామర్థ్యం ఫెనల్మెడ్ చేయాలని చెప్పినాకూడా వీరు పట్టించుకోలేదని తెలియచేస్తున్నాను. అదేవిధంగా రు.512 కోట్ల అది ఎ టు జెడ్ కాంట్రాక్టు. అంటే మొత్తం ఇచ్చారు. ఇదీ చాలా ఎక్కువగా ఉందని ఇంచుమించు అంతా కూడా రివైజ్ చేశారు. ఇది కరెక్టు కాదు అని చెప్పారు. పెర్సెంటేజ్ పాయింట్ ఏమంటే దీనివల్ల ఎంప్లాయ్‌మెంట్ మేన్‌పవర్ పెరుగుతుందని అన్నారు. ఇండియన్ టెక్నాలజీవల్ల 1090 ఉంటే, జర్మన్ టెక్నాలజీవల్ల 1164 ఉంటుందని అన్నారు. ఇండియన్ టెక్నాలజీ ఉపయోగిస్తే రు. 46 మిగులుతుంది టన్నుకి అని అన్నారు. జర్మన్ టెక్నాలజీ ఉపయోగిస్తే రు. 71 టన్నుకు నష్టం వస్తుంది అని చెప్పారని తెలియచేస్తున్నాను. వారు ఫెనల్‌గా క్లియర్‌గా చెప్పారు. ఈరోజు రు. 225.52 కోట్లు అయితే ఈ పని అవుతుంది. ఇది రు. 512 కోట్లకి వస్తుంది అంటే 61.8 శాతం ఎక్సెస్ వస్తుందని చెప్పారు. ఈ రోజున ఈ టెక్నాలజీ ఫెనల్మెడ్ చేస్తే, చాలా నష్టాలు ఉంటాయి. జర్మన్ టెక్నాలజీ వల్ల లాభాలు ఉంటాయని చెప్పడానికి ఒకే ఒకమాట చెప్పారు. రెండు, మూడు సంవత్సరాలు తొందరగా వస్తుంది అని తప్ప వేరే గ్రౌండ్ లేదు. మొత్తం ప్రాజెక్టు లైఫ్ 20 సంవత్సరాలు. సంవత్సరానికి 2 మిలియన్ టన్నుల ప్రొడక్షన్ వస్తుంది. మొత్తంమీద చూస్తే, 4 కోట్ల టన్నుల ప్రొడక్షన్ వస్తుంది. ప్లానింగ్ కమిషన్ చెప్పినదానిద్వారా, ఒక టన్నుకి రు. 71 నష్టం వస్తుంది. ఈ ప్రాజెక్టును ఇంప్లిమెంట్ చేస్తే ఆపరేషన్‌లో రు. 284 కోట్ల నష్టం వస్తుంది. ఈ టెండర్స్ కోట్ చేసినప్పుడు రు. 260 కోట్ల నష్టం వస్తుంది. ఇండియన్ టెక్నాలజీ ఉపయోగిస్తే రు.370 లక్షలకి పేసుకున్నాకూడా రు. 170 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అట్లా ఆలోచిస్తే, ఇండియన్ టెక్నాలజీకి పోతే రు. 706 కోట్లు ఆదాయం పేసుకోవచ్చును. జర్మన్ టెక్నాలజీ అయితే మొత్తం నష్టం వస్తుంది. మంత్రిగారు ఒకటి చెప్పారు. 1994-95 సంవత్సరానికల్లా 26.6 మిలియన్ టన్నుల ప్రొడక్షన్ చేయాలి కనుక జర్మన్ టెక్నాలజీకి పోతున్నట్లు చెప్పారు. 1987-88లో 186 లక్షల టన్నులు ఆరోజు ప్రొడక్షన్‌కి వస్తే, ఈ గవర్నమెంటులో 77 లక్షల టన్నులు గత సంవత్సరం పడిపోయింది. ఈ సంవత్సరం 74 లక్షల టన్నులు కూడా ప్రొడక్షన్ చెయ్యలేకపోయారు. ఈ సంవత్సరం

209 9 సెప్టెంబర్, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయము. ఓసెస్ కాస్ట్ పాత్రకు IIక్ జర్మనీ కంపెనీకు రెండున్న కేటాయింపులోను, కలప కొనుగోలు, దొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి దొగ్గుగనుల కంపెనీ 60కోట్ల రూపాయల్ల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

తరువాత 165 లక్షల టన్నులకి పడిపోతుంది. వీరియొక్క మిస్‌మేనేజిమెంటు, అసమర్థత వల్ల 2 మిలియన్ టన్నుల ప్రొడక్షన్ పడిపోయింది. లాస్ చూడండి. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న ఆరు సంవత్సరాల కాలంలో రు. 16 కోట్లు లాస్ వచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1988-89లో రు. 36 కోట్లు వచ్చింది. 1990-91కి వచ్చేసరికి రు. 165 కోట్ల నష్టం వచ్చింది. ఈ సంవత్సరం రు. 200 కోట్లు నష్టం వస్తుంది. ఈ మూడు సంవత్సరాలలో రు. 400 కోట్లు నష్టం వస్తుంది. ఫారెన్ ఎక్సేంజి ఉంది. డివేల్యుయేషన్ చేసుకున్నాము. ఎందుకు చేసుకున్నాము? ఫారిన్ ఎక్సేంజీ మీట్ కాలేక చేసుకున్నాము. దానివల్లనే 20శాతం డివేల్యుయేషన్‌లో సఫర్ అయినాము. అటువంటిది ఈ రోజు ఏమాత్రం లాభంలేని టెక్నాలజీ కోసం, స్వార్థంకోసం చేసుకుంటే జాతి క్షమించదు. గుర్తించాలి. వుడెన్ బాక్‌వీసెస్ గురించి మంత్రిగారు దీర్ఘంగా చెప్పారు. అవినీతి జరిగిన విషయాల గురించి చెప్పకుండా మిగతావి చెప్పారు. 1986వ సంవత్సరంలో 4 అడుగులు × 4 అంగుళాలు × 3 అంగుళాలతో ఆ రోజున తయారు చేస్తే, కొద్ది మార్పుతో 4 అడుగులు × 4 అంగుళాలు × 4 అంగుళాలు చేసి, డబుల్ చేశారు. రు. 86 లక్షలు మిస్‌ఎప్రాప్రియేషన్ అయింది. ఆ రోజున సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా క్లియర్‌గా పాయింట్ అవుట్ చేశారు. దానిగురించి మాట్లాడకుండా, అందరినీ షీల్డ్ చేయడానికి నానా తంటాలూ పడుతున్నారు. కోల్ డిస్ట్రిబ్యూషన్ గురించి అయన ఒక్కమాట చెప్పలేదు. కమిటీ వేశాము. చూస్తుంది అని అన్నారు. మంత్రిగారి రిప్లయిలో చూస్తే 1988-89వ సంవత్సరంలో 128 లక్షల టన్నులు పవర్ సెక్టారుకు ఇచ్చాము. ఆ సంవత్సరంలో రు. 15 లక్షలు నాన్ పవర్ సెక్టారుకి ఇచ్చాము. నాన్ పవర్ అంటే ఇండస్ట్రీస్, ప్రయివేటువారికి ఇస్తాము. 1989-90వ సంవత్సరంలో 139.49 లక్షల రూపాయలు పవర్‌కు, రు. 16.49 లక్షలు నాన్ పవర్ సెక్టారుకు ఇచ్చాము. 1990-91వ సంవత్సరంలో రు. 124.14 పవర్‌కు, రు.18.01 నాన్ పవర్‌కు ఇచ్చాము. ఈ ప్రభుత్వానికి పవర్ సెక్టారుమీద ఎందుకు ఇంట్రెస్ట్ లేదు? గౌరవమంత్రి రోశయ్యగారు ఉపన్యాసాలు చెప్పారే? ఆ ఉపన్యాసాలు ఏమయినాయో చెబుతాను. ఆ రోజు అంతా అంధకారం అన్నారు. ఈ రోజున గాడాంధకారం. దిక్కుతెలోని పరిస్థితి. రాష్ట్రాన్ని ఏ విధంగా చేసి పెట్టారు? 'ఈనాడు' 24వ తేదీ జూన్ నెల పత్రికలో వచ్చింది. మామూలుగా వస్తే పట్టించుకోకపోదుము. ఎవరయినా సరే రియాక్ట్ అవుతారు. 'ముడుపులు పెన్న మోహమా' విదేశీ టెక్నాలజీ పెన్న వ్యామోహమా? అవినీతి గని అది, సింగరేణి గని' అని వస్తే, దానిని ఖండించే సత్తా కూడా ప్రభుత్వానికి లేకపోతే, అనుమానం రాక ఏమవుతుంది; ఈ రోజున ఎం.డి. గారున్నారు. రు.420 కోట్లు నష్టం వచ్చింది. ప్రొడక్షన్ పడిపోయింది. రాష్ట్రం అంధకారం అవుతుంది. ఒక్కసారయినా ఆయన అదిలాబాద్ వెళ్లాడా? ఒక్కసారయినా కరీంనగర్‌కి వెళ్లాడా? రాష్ట్రంలో గల 80శాతం కోల్ ఎక్కడనుంచి వస్తోందో అక్కడకు విజిట్ చెయ్యకపోతే ఎట్లా? వైదరాబాదులో కూర్చుంటే పట్టించుకోరా; యాక్షన్ తీసుకోరా? ఇది సామాన్య విషయం కాదు. రు. 60 కోట్లు చేతులు మారాయి. దానిలో ముఖ్యమంత్రి గారికి కూడా సంబంధం ఉంది. వారు ఇన్‌వాల్వ్ అయ్యారు. కాకపోతే, ఎప్పుడో యాక్షన్ తీసుకునేవారు. యాక్షన్

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు II కి జర్మనీ క్యాపిటల్‌కు దిండరు, కేటాయింపులలోను. కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 60 కోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

తీసుకోకపోవడానికి కారణం పెద్దఎత్తున భారీగా ముడుపులు ముట్టాయి. జనార్ధనరెడ్డిగారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. మా మిత్రుడు చెప్పారు. ఆయన పేరు గిన్నీస్ రికార్డుకు

(ఇంటరప్షన్స్)

పోతుందని. ఆయన పేరే ధనార్జనరెడ్డి. ధనార్జనే ముఖ్యంగా పెట్టుకుని రాష్ట్రాన్ని లూట్ చేస్తున్నారు. ఈ విధంగా పోతే రాబోయే రోజులలో మొత్తం దివాలా తీస్తుంది. మన గౌరవ సభ్యులే చెప్పారు. అసెంబ్లీనికూడా తాకట్టు పెడతారని అన్నారు. వీలయితే మమ్మల్ని అందరినీ కూడా తాకట్టు పెట్టే పరిస్థితి ఉంది. నీతి, నిజాయితీ ఉంటే సింగరేణి బాగుపడాలంటే, రాష్ట్రం బాగుపడాలంటే,

(ఇంటరప్షన్స్)

సిట్టింగ్ జడ్జిని వేసి జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి. వీటన్నిటికీ సమాధానం చెప్పాలని మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏడుమంది ఎంతో ఉద్వేగంతో, కొందరు ఉత్సాహంతో చాలా విషయాలను, పాపం అన్నిటినీ వాళ్ళు నిజమని చెప్పి నమ్మిన వాటిని ఎంతో నమ్మికతో ఈ సభ ముందు మనవి చేసారు. నిజంగా నోటీసు చూసినప్పుడు నాకుకూడా దీనిలో ఎంత ఉన్నదో ఏమో సంగతి అని I had burnt lot of my night oil. Sir, all the time, while they are on their legs, I never intervened. Let them have patience and hear me. Sir, I have given a note for the convenience of all the Members but only a few have received it. Most of the Members have got the information in the past. For the purpose of the convenience of the entire August House, I wil read a portion of the note and I will give the statement. Sir, this is a subject I can put it forward in a more positive way in the English language only.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారి రిప్లయి అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

Sri D.K. Samarasimha Reddy:- The Singareni Collieries Company Limited has not revised.....

(Interruptions)

Sri D.K. Samarasimha Reddy:- I am reading this for the convenience of the entire House. Mr. Vidyasagar Rao must have read it, but others have not read it.

Sri Ch. Vidyasagara Rao:- Sir, it is sufficient if he answers the points raised by us.

Sri D.K. Samarasimha Reddy:- I am not reading the entire statement, I can assure Mr. Vidyasagar Rao. Let the other Members, let everybody know about it. Why should they be afraid of knowing it. I am not interested in shielding anybody I assure the House that I am going to say what the real facts are.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వేరే చెప్పడానికి సాధ్యం కాదు కదా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అది చదివితే చదవనివ్వండి. అభ్యంతరం పెట్టడం లేదు. కానీ మావైపు నుంచీ కొన్ని అభిప్రాయాలు వెల్లడించాము. వాటిని నివృత్తి చేయడానికి చెబితే వారికి శ్రమ తగ్గుతుంది. లేకపోతే ఎక్కువ శ్రమ పడవలసి వస్తుంది.

Sri D.K. Samarasimha Reddy:- Definitely. Oh, yes. In this note.....

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):- ఆ నోటు చదువుతూ పోయేదానికన్నా క్లారిఫికేషన్స్ అడుగుతాము చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అక్కరలేదు. కూర్చోండి.

Sri D.K. Samarasimha Reddy:- This is a matter under Rule 304 which I am answering. All the seven Members who spoke on the issue have laid more emphasis on only one factor.....

శ్రీ ఎం.బి. చౌహాన్:- సభ్యులు ఆరోపణలు చేసినవీ, డిమాండ్ చేసినవీ వాటికి సమాధానం చెప్పమనండి. ఆ నోటు అంతా ఎందుకు?

(అంతరాయం)

Sri D.K. Samarasimha Reddy:- You control your Member. లెట్ మీ కంప్లీట్.

(అంతరాయం)

అయితే నేను కూర్చుంటాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- తతిమ్మా ఇస్యూస్ చెప్పబోయే ముందు టింబర్ యార్డ్‌లో జరిగేవి అవన్నీకావాలంటే చెబుతాము.

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు IIకి జర్మనీ కన్సోర్షియంకు బిడ్డు కేటాయింపులోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 60 కోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- విషయం కంప్లీట్ చేయలేదు నేను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 1.30 గంటలు తీసుకున్నారు మీరు. రిప్లయి చెప్పడానికి కూడా టైం ఇవ్వకపోతే ఎట్లా?

Sri D.K. Samarasimha Reddy:- Unfortunately, what happened in this particular case, in a coloured vision, the vision gets blurred ఇక్కడ పరిస్థితి అట్లా ఉంది. వారు చెబుతుంటే నేను ఓపికగా విన్నాను. వారు మాట్లాడినంతసేపూ నేను మాట్లాడలేదు. ఎంతసేపూ కూడా Looking at a particular thing with a particular notion makes them look everything with suspicion. Suspicion, however strong it may be, cannot take the place of a proof Added to that, the allegations which they are levelling are very easy to be attributed. Naturally also, it sounds very well to those people who hear them. I am sure, it is very difficult to be refuted also. If they have any reason behind the argument, if they are susceptible to reasoning, I am prepared to convince them that there is no logic behind the argument that has been advanced by all the seven Members before this August House.

The main emphasis that been laid by the Hon. Members has been the comparison between the two technologies - they have left out the Dragline, so I am also leaving it out. The emphasis is only on the crusher conveyor technology and shovel dumper technology. The shovel dumper technology is the indigenous technology and the crusher conveyor technology is the latest German Technology. Out of these two if they just look at the merits and demerits of both the technologies and which preponderates what, they will automatically come to the conclusion that the crusher conveyor technology is the best technology that is available in the country and that is the only technology that is suitable for this. This has been the only technology in the best interest of the super power thermal power stations we have taken up. If we have to achieve the coal production we have been aiming at, it is only under this technology. I will just give a comparative table of both the technologies.....

Sri Ch. Vidyasagar Rao:- What is the authority for that?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఏ అథారిటీతో చెబుతున్నారో వారూ అదే అథారిటీతో చెబుతున్నారు. వారిని మాట్లాడనివ్వండి. You cannot speak in between.

(Interruption)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వాళ్లు చెప్పినదానికన్నా అథారిటీ ఉందా? ఎవరో గుమాస్తాగాడు రాసి ఇచ్చిన కాగితాలు పట్టుకుని ఇక్కడకు వచ్చి ఎలిగేషన్స్ ఆఫ్టర్ ఎలిగేషన్స్ చేస్తుంటే దానికి అథారిటీ ఉందా? What is this? You must have patience to hear me.

(అంతరాయం)

ఎవరో క్రింది గుమాస్తాలు రాసి ఇచ్చినవి పట్టుకుని వచ్చి ఇష్టం వచ్చినట్లు ఇక్కడ ఎలిగేషన్స్ అఫ్టర్ ఎలిగేషన్స్ చేస్తుంటే ఎట్లా? Are we to swallow it simply?

(Interruptions)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మీరు మాత్రం గుమాస్తాలు వ్రాసినవి కాదా చదివేది?

(అంతరాయం)

Sri D.K. Samarasimha Reddy:- Sir, People who are upto their neck deep in corruption -- I am very sorry to hear from them the allegation of corruption today.

(Interruptions)

(Hon. Members for opposition were on their legs.)

I am not talking about Mr. Puvvada Nageswara Rao. It refers only to those who have been talking all the time about corruption. They have been upto their neck deep in corruption. They are known to be embodiments of corruption.

(చప్పట్లు)

శ్రీ కె. విద్యాధరరావు:- గవర్నమెంట్‌ను వారి చేతులలో పెట్టుకొని నెక్ డీప్ ఎలిగేషన్ అని, వేగ్ ఎలిగేషన్ చేస్తున్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయిన్నటికీ మేము కూడా ఒక్కటికూడా ప్రూవ్ చేయకుండా నెక్ డీప్ కరప్షన్ అని చెబుతూవుంటే మిగతా సభ్యులు చప్పట్లు కొట్టడంలో ఎంత హాస్యాస్పదం వున్నదో తమరే ఆలోచించాలి.

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు II కి ఇర్మనే కన్‌ఫర్మ్‌కు బెండర్లు కేటాయింపులలోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 60 కోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

Sri D.K. Samarasimha Reddy:- I have not completed.

Sri K. Vidyadhara Rao:- I am on a point of order. Mr. Samarasimha Reddy should have patience. గుమాస్తాలు వ్రాసినది మేము చదువుతామని అన్నారే. మేము కాదు. వారు గుమాస్తాలు వ్రాసి ఇస్తే అది చదవకుండా ప్లానింగ్ కమీషన్‌లో ప్రాజెక్టు అప్రైజబుల్ రిపోర్టు ఉన్నది. దయచేసి దానిని రెఫర్ చేసి మాకు సమాధానం చెప్పాలి.

Sri D.K. Samarasimha Reddy:- I have gone through all that and this note has been prepared at my dictation.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆయనను ఓపికగా కూర్చోమని చెప్పండి. గుమాస్తాలు వ్రాసినది చదివే అలవాటు మంత్రులకు వున్నది. Whatever he read out is prepared by 'Gumasthalu'. I am talking about a technical report. Let them refer to it. We have referred to two things. In the Board meeting the Managing Director has voted and also exercised his casting vote. What is the necessity for that?

Sri D.K. Samarasimha Reddy:- I will come to that. Have patience.

(Interruption)

What is the point of order in that?

Sri K. Vidyadhara Rao:- Why should he disturb me? I am on my feet.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిప్లయి కంప్లీట్ అయిన తరువాత ఆ పాయింట్స్ దినిలో చెప్పకపోతే మీరు మరల దానిని క్లారిఫై చేసుకోడానికి అడగవచ్చు. ఆయన రిప్లయ్ పూర్తి చేయనియ్యండి.

శ్రీ కె. విద్యాధరరావు:- గుమాస్తాల రిపోర్ట్‌ను రిఫర్ చేయకుండా మేము స్పెసిఫిక్‌గా రెండు విషయాలు అడిగాము. Let them refer.

Mr. Deputy Speaker:- If he does not reply those points, you will have an opportunity.

Sri D.K. Samarasimha Reddy:- What is the point of order?

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారికి అంత ఆవేశం.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎందుకు ఆవేశముగా మాట్లాడుతారు?

Sri K. Vidyadhara Rao:- Let them refer to the appraisal report of the Planning Commission. What was the necessity for the Managing Director to cast his vote as Director and again as the Chairman?

Mr. Deputy Speaker:- He will reply all those points and also give the point of view of the Government. If he does not reply, you have got every right to ask.

Sri D.K. Samarasimha Reddy:- They have put forward their point of view and I have a right to put forward my point of view.

(Interruption)

Sri D.K. Samarasimha Reddy:- At the outset, as I submitted, the main augument that has been put forward revolves round three issues. The first issue is the comparative aspect of both the technologies and which technology is superior and what advantage you derive out of this technology or that technology. Lot of emphasis has been laid on that. I have got a right to put forward my point of view also on that based on the material that is available with me. I will give out the comparative table which I myself dictated. I am sure, if they cooly hear it, reason will prevail-at least with Sri P.Nageshwar Rao, Sri B. Venkateshwar Rao, Sri N. Raghava Reddy and Sri Ch. Vittal Reddy, the elders. Let them cooly hear the comparative table.

The second issue is about Mr. Sethuraman. The third is about the meeting of the Board of Directors. These are the main issues and the other things are not important and I will mention about these three things.

రూలు-374 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు IIక్ జర్మనీ కన్సల్టెన్ట్సుకు చెందిన కేటాయింపులలోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 60 కోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

I will tell you the comparative table. The crusher conveyor technology, due to the difficult geological conditions mentioned by me earlier, was selected in the year 1982 to work on these deposits. The German consultants Dr. Lubric, have selected this technology to work on these deposits after examining the other technology like Shovel dumper technology, dragline technology, etc. This technology was vetted by M/s. N.V.C. and CMPDI in the year 1986 before the project report was approved by the Government of India in the year 1987. In the year when the project report was approved, which Government was there in the State and why did they not object to it? అప్పుడు ఎంత లెక్కలు ముట్టాయనీ చెప్పాలి. I am not trying to make any irresponsible allegation. If all the 39 M.T. of coal is to be extracted in this project, this is the only technology under which you can extract the entire coal deposits, I am submitting. If you take the shovel dumper technology.....

(Sounds of 'Oho, Ohoho' from the Opposition benches)

What is this 'Oho, Ohoho'? Do you know anything about shovel dumper and crusher technologies? What is the point in saying 'Oho, Ohoho'? Try to understand first. This deposit can be worked by shovel dumper technology upto only 120 metres.

Sri K. Vidyadhara Rao:- Sir, point of clarification.

Mr. Deputy Speaker:- Not now. Let him complete.

Sri D.K. Samarasimha Reddy:- I am prepared to give any amount of clarification after I complete, not now.

(Sri Ch. Vidyasagar Rao rose to speak)

Mr. Deputy Speaker:- I will give you after the Minister completes.

శ్రీ కె. విద్యాధరరావు:- మాకు తెలియడం లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తెలియదు కాబట్టి వినమంటున్నాను.

శ్రీ ఎన్. వంద్రబాబునాయుడు:- ఆయన ఒక్కరికే తెలుసు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మాకు తెలియదని చెబుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీమ్ములను అనలేదు- I followed it very well. You need not answer for that.

Sri D.K. Samarasimha Reddy:- Shovel dumper technology can work only upto 120 metres దాని తరువాత డిఫికల్ట్ సిట్యుయేషన్ ఎలా వున్నదంటే This is a steeply dipping coal seams, occurrence of multi-seams and the proposed mining depth is 220 metres. The coal deposits are of limited strike length, anti-saline in nature, anticipated varying direction and deep at the strata. These are the technical difficulties that are there. If you want to work upto a depth of 220 metres and extract the entire coal deposits, which is our national property and want to utilise for the best interest of the country as a whole, you must go upto 220 metres. if you go only upto 110 or 120 feet and leave the rest, it will be a national wastage. The Shovel Dumper technology can go only upto 120 metres. In the crusher technology you can go upto 220 metres. The balance of coal reserves that can be extracted by the underground method which could lead to loss of revenue upto 17 Million tonnes valuing Rs. 650 crores. If you adopt this shovel dumper technology, you will be losing Rs. 650 crores worth of national property. Even assuming that shovel dumper technology will work upto 220 metres - only assuming for a minute with great difficulty, with loss of life and so many things, on conceptual basis - still 8 Million Tonnes will be lost under hallow leads, etc. valuing about Rs. 300 crores. This is the financial aspect. The crusher conveyor technology is based on detailed planning and engineering study made for number of years whereas the shovel dumper technology proposal was rejected at the planning stage in the year 1982 itself, now mooted by CMPDI. The same CMPDI did not agree for shovel dumper technology. That is the reason why the crusher conveyor technology was adopted.

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తేసుకువచ్చిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు IIకి జర్మనీ క్రెడిట్‌ఫర్మ్‌కు టెండర్లు కేటాయించుటలోను, కలప కొనుగోలు,- బొగ్గు మొదలగు వాటి పంపీణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ ఉంకోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి

Coming to the proposal under consideration, the project is to be considered on a turnkey basis with guaranteed coal production of 2 million tonnes per annum and removal of 2 million cubic metres of overburden per annum. A slightly different variant of technology is working satisfactorily at M/s. NLC, which is achieving the targets regularly. Under the shovel dumper technology, there is no guarantee about the achievement of rated coal production and overburden removal with this technology. Even in the existing open cast mines of SCCL and the Coal India Limited, which are operated by the Shovel Dumpers, no mine is reaching a depth of beyond 110 metres. Let them dispute it. Even at this depth and with milder gredients the dumpers were performing atleast - less than 50% efficiency leading to non-achievement of the targets. This is one of the aspects that everybody has to bear in mind. Sir, the Crusher Conveyor Technology is a capital intensive issue of high DM-Rupee ratio and also has the high rate of import duties. On the other hand, the Shovel Dumper Technology is slightly less capital intensive as most of the equipment are indigenous.

(Interruptions)

I am giving out. I am not trying to hide anything in between the two. Then the Government of India and the German Financing Agency, kfw had entered into a loan agreement for obtaining a loan of DM 172.387 million for this Project based on this technology to meet the full foreign exchange requirement. Whereas, under the Shovel Dumper Technology, no loan is available for this. Sir, then the production built up will be based on the project of the first German Technology. It is ready to take up for a detailed engineering study. The production will be 0.5 million tons in 1992-93, 1.0 million tons in 1993-94 and 2.0 million tons in 1994-95. Whereas under the Shovel Dumper Technology the production built-up will be uncertain and slow as a fresh project report backed by a detailed engineering study approved by Government of India after the environmental clearance and there will be about another three years to take place that. This must be examined keeping in view the Super-Thermal Plants which we have taken up. For the last nine years, they never planned for expansion of any type of power. We have planned systematically and we have been doing everything systematically and in the best interests of the State alone and therefore, this has been chosen. They never planned for expansion and not even power systematically ఇది తమతో సవినయంగా మనవి చేస్తున్నాను. Under the Crusher Conveyor Technology, the project would be implemented with the help of experienced German Consultants till it reached the rated production. Here, no such possibition exists under the Shovel Dumper Technology. Under the German Technology, the revised cost estimates - they may also make a note - in January, 1991 are worked out at Rs. 512.02 crores with break-up and firm shown below:

DM 141.20 millions on a firm basis plus Rs. 113 crores limited to over-all price variation of 20% plus 109.8 crores of SCCL portion plus Rs. 3.40 for the Consultants.

(Interruptions)

I am giving out the figures. I am not suppressing the facts. Under this Shovel Technology - I am sure - the cost estimated by CMPDI at Rs. 261.3 crores in January, 1991 are not firm and are based on past experience in similar project. The cost goes up by 70%. Then the completion cost would be roughly about Rs. 450 crores. The difference you may look at. Sir, This is Rs. 512 crores; whereas that is Rs. 450 crores. In between, if you choose to examine by adopting Rs. 450 crores project you will be loosing a national property worth about Rs. 600 crores of Coal and whereas, by spending Rs. 512 crores you will be gaining Coal worth about Rs. 600 crores. This is the advantae which we are going to derive by the German Technology. Throughout the life of the project there is a diesel saving under the German Technology as the transport of coal was undertaken by electrically operated belt conveyors. The diesel will be spared throughout the life of the project. On the other hand, for the operation of the Shovel Dumper Technology, a large fleet of dumpers involving considerable foreign exchange is indirectly involved.

Sir, if the Hon'ble Members look at the comparative table between both the technologies - I am sure that most of them are now thinking definitely about the German Technology. It has been opted. Still, no finality has been given because the matter - as I submitted in the beginning, itself - is under consideration of the Government of India. The Government of India have to still approve. The matter is before them for consideration. Not a single Pie has been spent by SCCL. I do not know from where they got the figures of sixty crores and hundred crores of rupees? What is all this ? It sounds very well probably, because all the time they have been thinking about crores only. So, they think about others also in terms of crores. అందుకొరకు తమతో మనవి చేస్తాను. Nothing has taken place on this. Not a single Pie has been spent.

The merits and demerits of both the technologies have been looked into. In the case of German Technology merits pre-ponder demerits. This is the reason why the German Technology has been selected. There is nothing wrong. అని గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను. This is a quasi-judicial proceedings and action has to be taken up. Law will take its own course. Action will be taken and he will be punished if he is found to be guilty. Suitable action will be taken అని గౌరవ సభ్యులతో

మనవి చేస్తాను· Next thing about the Board meeting. బోర్డ్ మీటింగ్ గురించి గౌరవసభ్యులతో మనవిచేశారు· 8 మంది సభ్యులు ఉంటే ఒక సభ్యుడు రెండు ఓట్లు ఎందుకు వేశారు? కంపెనీలు తెలిసిన వారు ఎవరూ కూడా ఈ విషయాలు మాట్లాడరు· When a matter comes up before the Board, Members discuss about it. డిస్కస్ చేసిన తరువాత - It is a fact that eight Members were present. They were equally divided on this issue. Keeping in view the best interests of the country and the State and the best interests of the A.P. State Electricity Board and so many other factors which weighed in favour of the scheme being taken up positively to implement the socio-economic programmes in the State, the casting vote was made by the Managing Director and it was approved by him. There is nothing wrong according to me and they need not look at it as they look with a suspicious outlook. This is my submission, Sir.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ 7 సం·లలో ఎటువంటి ఎక్స్పాన్షన్ గురించి ఆలోచించలేదన్నారు· ఇపుడు చేస్తున్నాము అన్నారు· తను యిచ్చిన సమాధానం తనకే గుర్తులేక చదివింది మర్చిపోయారు·Based on the above report the project was sanctioned in 1987 by Government of India. ఈ 7 సం·లలో జరిగింది ఆయన చెప్పారు· తరువాత వారు టెక్నికల్ రిపోర్ట్ గురించి షోవర్ టెక్నాలజీ గురించి మాట్లాడారు· తెలివితేటలు ప్రజలనొమ్ము ఉపయోగించుకోవడంలో చూపించుతున్నారు· Technically the tenders were opened up on 31st May, 1989. అని గౌరవసభ్యులతో సవినయంగా మనవి చేసుకొంటున్నాను·

Sri D.K. Samarasimha Reddy:- Sir, I take a serious objection to it. He may be an engineer but he is an expert in swallowing money. Probably, Sir,

(Interruptions)

I will charge from here. Probably, he is aggrieved that his timber was not purchased by the Singareni Colleries.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు, యితర ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలలో నిలబడి ఒకేసారి మాట్లాడసాగారు).

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ జానీ:- మా హక్కులను కూడా మీరు పరిరక్షించాల్సిన అవసరం ఉంది...

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- చీఫ్ మినిష్టరుగారు ఉన్నారు, వారు ఉన్నారు. మంత్రిగారికి విన్నవిస్తున్నాము. రాష్ట్రప్రయోజనాల దృష్ట్యా ఇందులో ఏదో గందరగోళం జరిగిందని, అది వాస్తవమని నమ్ముతున్నాము. మీరు నమ్మడం లేదు. అయినాసరే మంత్రిగారు రిప్లయి ఇచ్చే సందర్భంగా - అతను సేతురామన్ గురించి చెప్పారు. టెండర్ గురించి చెప్పారు. కన్‌సెషన్ ఇస్తూ వచ్చారు. హ్యూవ్ చేయడానికి అవకాశం ఇవ్వండి. మా దగ్గర రికార్డు ఉన్నది. మేము హ్యూవ్ చేస్తామని నేను చెప్పాను. మన రాష్ట్రాభివృద్ధి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, డబ్బు ఇట్టా పోతుంటే మంచిది కాదనే అభిప్రాయంతో మళ్ళీ మళ్ళీ విజ్ఞప్తి చేస్తున్నాము. జుడీషియల్ ఎంక్వయిరీ లేదా హౌస్ కమిటీ, ఏ ఎంక్వయిరీ అయినా వేయండి? మాకు ఏమీ సరదా లేదు. సింగరేణి కాలరీస్‌లో కావాలని దుర్వినియోగం జరుగుతోంది. We are ready to prove it beyond doubt. It has happened in the past and even today it is happening. People are eating our money. We will prove it. What sort of enquiry you want? చీఫ్ మినిష్టరుగారిని కన్‌సల్ట్ చేసి చెప్పండి?..

Mr. Deputy Speaker:- The stand of the Government has been reiterated time and again. The matter is still under examination by the Government of India.

శ్రీ పి. నాగేశ్వరరావు:- లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఇచ్చారండి....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్లానింగ్ కమీషన్‌లోనే ఒప్పుకున్నారు... ఇండిజినస్ టెక్నాలజీకి మంత్రిగారు ఒప్పుకున్నారు...

(అంతరాయం)

(ప్రతిపక్ష సభ్యులు, అధికారపక్ష సభ్యులు ఒకేసారి మాట్లాడసాగారు).

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again in the evening at 5.00 p.m.

(The House then adjourned at 1.55 P.M.)

(సభ తిరిగి సాయంత్రం గం· 5·00 లకు సమావేశమయినది·)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు·)

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు IIకై జర్మనీ క్రెడిట్ఫర్మ్‌కు టెండర్లు కేటాయింపులలోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 60 కోట్ల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ఉదయం 304 నిబంధన క్రింద ఇచ్చిన నోటీసుపై సింగరేణి కాలరీస్‌లో జరిగిన అవకతవకల గురించి·

(ఇంటరప్షన్)

ప్లానలైజేషన్ ఆఫ్ కాంట్రాక్ట్ వర్క్, ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ను జర్మనీ టెక్నాలజీతో చేసే దానిలో చర్చలో భాగంగా వాళ్ళని అడ్జర్న్ చేసి వెళ్లిపోవడంలో మేము అడిగిన విషయాలకు ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకపోవడమేకాక, ప్రైమాఫేసీ ఉంది, అవకతవకలు జరిగాయి అని టెక్నికల్ కరస్పాండెన్స్‌తో, ప్లానింగ్ కమిషన్‌లో గల ప్రాజెక్ట్ డిపార్ట్‌మెంట్ యొక్క ఎప్రైజల్ రిపోర్టు, సింగరేణి కాలరీస్ బోర్డు తీసుకున్న నిర్ణయాలలో అవకతవకలు జరిగాయని స్పష్టంగా చెప్పినా, ఎప్రైజల్ రిపోర్టు పాయింట్స్ మీముందుకు తెచ్చినా, అనుమానాస్పదంగా ఉంది అని అన్నా సరైన సమాధానం చెప్పకపోగా అవార్డ్ ఆఫ్ వర్క్‌విషయంలో, టింబర్ వాక్‌పీస్‌ల విషయంలో, మార్కెటింగ్ విషయంలో ఇన్ని అవకతవకలు జరిగితే, రాష్ట్రప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోంది? జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే మొత్తం వాస్తవాలు బయటకు వస్తాయి· రాష్ట్రానికి నష్టం జరగకుండా కాపాడే అవకాశం ఉంది· ప్రభుత్వం ఈ నష్టం జరుగుతుంటే చూస్తూ కూర్చుంటుందా? లేకపోతే దీనిలో పాలుపంచుకుంటున్నదా? లేకపోతే ముడుపులలో ఈ ప్రభుత్వానికి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందా? ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందని ఇంతసేపూ చర్చించిన తరువాత, అనేక విషయాలు చెప్పిన

తరువాత, వెలికితీసిన తరువాత, ఈ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు డైరెక్ట్‌గా ఇన్‌వాల్వ్‌అయి ఉన్నారు అనేదానికి తావు ఇస్తున్నారని అనిపిస్తుంది. ఈ ప్రభుత్వానికి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది. ముఖ్యమంత్రి రు. 22 కోట్లు తీసుకున్నారు. ఎం.డి. వలియప్పన్ రు. 4 కోట్లు తీసుకున్నారు అనే దానితో పూర్తిగా ఏకీభవిస్తున్నారా లేకపోతే Come out for an open enquiry. మిత్రులు నాగేశ్వరారావుగారు చెప్పారు. 'మేము రుజువు చెయ్యకపోతే రిజైన్ చేస్తాము' అని ఛాలెంజ్ చేశారు. We are prepared. We will prove beyond doubt the involvement of high officials in this scandal. Against the directions of the Appraisal Report..... దయచేసి మంత్రిగారిని ముందుకు వచ్చి, జ్యుడీషియల్ ఎంక్వయిరీకి అంగీకరించమనండి.

(ఇంటరప్షన్స్)

Sri D.K. Samarasimha Reddy:- Sir, I need not repeat what all I said even on the earlier days about the rule position. విద్యాధరరావుగారు మాట్లాడేటప్పుడు కొంచెం రూల్స్ చూసుకుని, దాని ప్రకారం మాట్లాడితే కాస్త బాగుంటుందని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

We should not allow every irrelevant thing to creep into record. I want you to come to our rescue. Atleast, it should not be a burden. It should not be allowed to be a burden to record. If they have got anything, let them come forward by means of a motion or a notice aainst a particular incident. There is nothing like that. They cannot level allegations against the Chief Minister or an invididual. Sir, if I start levelling allegations against Mr. Vidyadhara Rao or Chandrababu Naidu or Vidyasagara Rao, where is the end for it? Are we go to on allowing them to go on record making allegations? Shall I? I can level hundred and odd allegations. But I am not doing it. I am behaving in the most responsiblel manner.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఒక సజ్జెషన్.....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రూల్స్ ప్రకారం వేశారని, వారు రూల్స్ గురించి మాట్లాడుతున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విద్యాసాగరరావుగారూ, ఎలాబొరేటెడ్ డిస్కషన్ అయింది· కానీ అఫీషియస్ పార్టీస్ శాటిస్‌ఫై కాలేదు· The Government also abundantly made it clear that they are not prepared to give any further information. That is the Government stand. దీనికి 15 నిమిషాలు టైం ఇవ్వవలసింది· 3 గంటలు సమయం ఇచ్చాము· అన్ని యాంగిల్స్ నుంచీ ప్రాజెక్ట్ చేశారు· పాయింట్స్ అన్నీ చెప్పారు· గవర్నమెంట్ రిప్లయ్ ఇచ్చింది·

శ్రీ సిపాచ్· విద్యాసాగరరావు:– మంత్రిగారు కోపంగా మాట్లాడారు కాబట్టి ఆ వ్యూ ఉంది· వారు కూల్‌గా ఆలోచించాలి· ప్రక్కనగల రోశయ్యగారు సలహా ఇవ్వాలి· వారే సభకు చెబుతున్నారు· ఫైనలైజ్ కాలేదని అన్నారు· జర్మనీకి ఫైనల్ కాలేదన్నారు· ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ లేదన్నారు· ఒక్కరోజు ఆలోచిస్తే బాధేమిటి? ఒక దానిలో డవుట్స్ వస్తే ప్లానింగ్ కమిషన్ వారు ఇన్‌డీజినస్‌కు ఇవ్వాలా లేక ఫారిన్ కంపెనీకి ఇవ్వాలా అనే దానికి చెప్పారు· దానిని ఆపారు· ఎలిగేషన్ కాదు· వారే చెప్పారు· వర్క్ స్టార్ట్ కాలేదు· కాకపోతే ఒక్కరోజు ఆలోచించమనండి· ఎంక్వయిరీ చేయించమనండి· చేసి, పటిష్టంగా చెయ్యండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మెడికల్ అండ్ హెల్త్ డిమాండ్ మూడు రోజులనుంచీ వాయిదా పడుతోంది· ఇది బడ్జెట్ సమయం····

శ్రీ సిపాచ్· విద్యాసాగరరావు:– సమయం గురించి మీరు చెబుతున్నారు· కాదనను· మీ బాధ మీకు ఉంది· మా బాధ మాకుంది· మా బాధ తీర్చాలి కదా? వ్రెడ్ పబ్లిసిటీ వచ్చింది· పత్రికలలో వచ్చింది· ఢిల్లీలో ప్లానింగ్ కమిషన్ స్పష్టంగా చెప్పింది· ఫ్రంట్ పేజీలో వార్త వచ్చింది· ఇన్‌డీజినస్‌తో పోవాలన్నారు· మనదేశ సాంకేతిక పరిజ్ఞానంతో వర్క్ చేపట్టి, చెయ్యాలని స్పష్టంగా చెప్పారు· సమరసింహారెడ్డిగారో లేక వలియప్పన్‌గారో వేళ్ళినా సర్, టెక్నీషియన్సంటే? ప్లానింగ్ కమీషన్ లేదా? మిగతా అభిప్రాయం లేదా? టెక్నికల్ రిపోర్టు లేదా? Are they every thing? We are not going to accept.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇండిజినస్సా, లేక ఫారినా అన్న దానిమీద రోజుల తరబడి ఎవ్రీ సబ్జక్టు మీదా డిబేట్ చేయవచ్చు· కొన్నిట్లో ఇండిజినస్ యూజ్‌ఫుల్, కొన్నిట్లో ఫారిన్ యూజ్‌ఫుల్ కొన్నిట్లో ఇది ఎకానమీ, కొన్నిట్లో అది ఎకానమీ· ఈ యాస్పెక్ట్‌ని అన్నీ థరోగా డిస్కస్ చేయడం అయిపోయింది· డిపెన్డ్ గ్రౌండులో వెళ్ళిపోవాలంటే మొత్తం ఉన్నటువంటి కోలంతా ఎక్స్‌ట్రాక్ట్ చేయాలంటే ఫారినేది అయితే తప్ప వీలులేదని వారు ఒక కారణం చెప్పారు·

శ్రీ సిపాచ్· విద్యాసాగరరావు:– అది లేదన్ని విద్యాధరరావుగారు చెప్పారు· ఇంకొకటి ఉంది· It is indigenous technology.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గ్యారంటీ ఆఫ్ రికవరీ ఆఫ్ కోల్ ఉండాలి. ఈ తీ యాస్పెక్ట్స్ ను చూసి ఫారిన్‌ది ప్రిఫర్ చేసామని In view of the shortage of power - in view of the absolute power shortage.. గవర్నమెంటు చెప్పిందని చెప్పారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సేతురామన్ లయజాన్ ఆఫీసర్ కరప్ట్ ప్రాక్టీస్ చేశారు.

Mr. Deputy Speaker:- Action is initiated against him.

Sri Ch. Vidyasagar Rao:- He is accepting it.

Mr. Deputy Speaker:- It is not corrupt practice. The cheques were with him for sometime and for that action has been initiated against him.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మనీ తన అకౌంటులో వేసుకున్నప్పుడు టెంపరరీ మిస్ అప్రాప్రియేషన్ కాదా? మీరు నమ్ముతారా? మీరు చెప్పండి. మేము కూర్చుంటాము. యాష్ యాన్ అడ్వకేటు-

Mr. Deputy Speaker:- With a dishonest intention...

Sri Ch. Vidyasagar Rao:- When Sethuraman is acting as a Liason Officer between that Company and us...

Mr. Deputy Speaker:- That becomes misappropriation. Otherwise, it is wrongful to keep with him.

Sri Ch. Vidyasagar Rao:- They have depended on him. Everything depends on him only. There is prima facie. It is fishy అన్నది స్పష్టంగా కనపడుతోంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అందుకోసమే వారితో చెప్పండి. సమరసింహారెడ్డి గారితో చెప్పండి.

Mr. Deputy Speaker:- Let us go to the business please. Let us go to the demands. Let us not waster furthe time of the House on this.

రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకురావిన విషయము: ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు IIకి జర్మనీ కన్సల్టెన్సీకు బిండర్లు కేటాయించుటలోను, కలప కొనుగోలు, బొగ్గు మొదలగు వాటి పంపిణీలో రామగుండంలోని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 60కోట్ల రూపాయల మేరకు సిధులు దుర్వినియోగం చేయుటను గూర్చి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తమరు అన్నట్లు ప్రొద్దున చర్చ జరిగిన మాట వాస్తవం. నేను కాదనడం లేదు. ఇందులో వారు చెప్పినట్లు వారి పరిభాషలో ప్రైమాఫేసీ ఉందని స్పష్టంగా అర్థమవుతోంది. భారతీయ సాంకేతిక పరిజ్ఞానం సరిపోతుందని చెప్పినప్పటికే కూడా మీరు ఇక్కడున్నటువంటి ఓపెన్ క్యాస్ట్ మైన్స్ అన్నీకూడా భారతీయ సాంకేతిక పరిజ్ఞానంతో నడుస్తున్నాయా లేక పాశ్చాత్య సాంకేతిక పరిజ్ఞానంతో నడుస్తున్నాయా? మంత్రిగారు మా మాట వినడం లేదు. (సమరసింహారెడ్డి గారిని ఉద్దేశించి) ఏమండీ మామాట వినరా? చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లేనా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- బాగా వింటున్నాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మిమ్మలనూ, మమ్మలనూ అందర్నీ ప్రజలు పంపించారు. వారు గమనిస్తున్నారు. అందుకని ప్రైమాఫేసీ, ఫిష్షీ ఉన్న కేసని మీరు ఒప్పుకున్నారు. చాలా స్పష్టంగా సేతురామన్‌యొక్క పాత్ర దీనిలో ఉంది. నేను మనవి చేసేది మీ నిజాయితీని నిరూపించుకోవాలంటే మీరుకానీ, మేము కానీ ప్రజలు గమనిస్తున్నారు. మేము కోరేది జుడీషియల్ ఎంక్వయిరీ అడిగాము. మేము అంతకన్నా అదనంగా అడగలేదు. మొత్తం రద్దు చేయమనలేదు. దీనిని మొత్తం జుడీషియరీ చేయించండి. ఇంత సీరియస్ విషయం రు. 270 కోట్లు ఎక్కడా? రు. 612 కోట్లు ఎక్కడా? ఈ రకంగా ఎందుకు పెరిగింది? సేతురామన్ మధ్యవర్తిగా నిర్వహించిన పాత్ర ఏమిటి? మేము ఎన్నో ఉదాహరణలు ఇచ్చాము. వాటిలోకి పోవడం లేదు. అందుకని ప్రభుత్వం చిత్తశుద్ధితో జుడీషియరీ ఎంక్వయిరీ చేయించి దీనిని విచారణ చేయాలన్నది మా మనవి.

శ్రీ నిపాచ్. విద్యాసాగరరావు:- వోటింగ్ పెట్టమనండి.

Mr. Deputy Speaker:- It is not a subject for voting. You know that it is not a subject for voting Mr. Samarasimha Reddy, are you willing to add anything?

Sri D.K. Samarasimha Reddy:- Sir, I have replied to the discussion in a most elaborate way and I have nothing to add or delete to what I had already said.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, సబ్జెక్టు మీద మెంబర్ సమరసింహారెడ్డి, హానరబుల్ మినిస్టర్ - is not an expert. Decision in the Board has also been taken with a casting vote. Whereas, the Director (Technical), Department of Coal has clearly raised a doubt saying that this is all wrong. He explained the following points. He has also said that in this technology you can only work upto 110 meters.

Mr. Deputy Speaker:- You have got your points. The Government has also got its own points.

శ్రీ కె. విద్యాధరరావు:- లేదు సర్. సమరసింహారెడ్డిగారు అధారిటీ కాదు. It is for the public to decide.

Mr. Deputy Speaker:- If you are not satisfied you have got your own way of expressing your resentment.

Sri K. Vidyadhara Rao:- As a Director his decision was also on casting vote. It was not a majority vote. It was only a casting vote. In the Govt. of India's Planning Appriasal Report the technical authority questioned the decision of the Board.

Mr. Deputy Speaker:- If all these suggestiions are there in the matter the Government of India will turn out the whole issue. Still it is under consideration of the Government of India. If any defects are there, they can turn out the whole thing.

శ్రీ కె. విద్యాధరరావు:- కానీ మీరు చెప్పింది వాస్తవం. వివరకు జరిగేది.....

Mr. Deputy Speaker:- It is open to them.

Sri K. Vidyadhara Rao:- If Government of India can take a decision, as you said, it is correct. But the local officials who are at the helm of affairs in Singareni Company are taking the Government for a ride. They are taking the people of Andhra Pradesh for a ride. They are cheating the people of Andhra Pradesh, and the Government of Andhra Pradesh. They should be questioned. They should be shown their place. They cannot be continued in their position. They should be removed immediately.

Mr. Deputy Speaker:- For all these points Mr. Samarasimha Reddy has given reply. You cannot further go on.

Sri K. Vidyadhara Rao:- When the authority on coal has clearly stated the reasons why did they just keep quiet? How can this Government keep quiet, Sir, on such a massive scandal? రు. 176 కోట్లనుంచీ రు. 512 కోట్లవరకూ వెళ్లింది. ఇప్పుడు మళ్లీ డాలర్ పిలువ పెరిగింది. ఇది మళ్లీ రు. 800 కోట్లకు వెళుతుంది. రూపాయి పిలువ పడిపోయింది. రు. 512 కోట్లు దాటుతుంది. రు. 600 కోట్లు దాటుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దీనికి పరిష్కారం ఎట్లా? మీ పాయింటాఫ్ వ్యూ గవర్నమెంటు ఒప్పుకోవడం లేదు. గవర్నమెంటు రిప్లయితో మీరు అగ్రీ కావడం లేదు.

Sri K. Vidyadhara Rao:- You have to come to our rescue, Sir. Here is the Appraisal Report of the Planning Commission which says that in Northern India... Their intention is clear. The Government is being misled by the Department to support their case.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- తప్పు చేసారు. వారి తప్పు ఉంది.

శ్రీ కె. విద్యాధరరావు:- బోర్డు అఫిషియల్స్ బాక్స్‌లోకూర్చుని మంత్రిగారికి వివరాలూ, చీటీలు వ్రాసి పంపుతున్నారు. 110 మీటర్ల లోతుకంటే పని చేయడానికి వీలు లేదని అంటున్నారు. నేషనల్ టెక్నాలజీ రిపోర్టు ప్రకారం 200 మీటర్ల వరకూ చేయవచ్చని స్పష్టంగా రిపోర్టు ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కోల్ సప్లయి సర్టెన్‌గా ఉండాలని చెప్పినా సెసిసిటీ ఆఫ్ కోల్ సప్లయిని బట్టి మేము డెసిషన్ తీసుకున్నామని చెబుతున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అది కాదు సర్. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ముందు ప్లానింగ్ కమీషన్ రిపోర్టు ఉంది. కాబట్టి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్షన్ తీసుకుంటుంది కదా?

Mr. Deputy Speaker:- Not only that aspect. All other aspects are also there. They are expected to be considered.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇప్పుడు మరు అన్నదానికి మేము యాక్సెప్ట్ చేస్తాము. మీరు అన్నమాదిరి ప్లానింగ్ కమీషన్‌లో స్పష్టంగా ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్షన్ తీసుకుంటారంటే ఇవ్వాళ ఫారిన్‌కు పోయింది. జర్మనీకి వెళ్లి వచ్చింది

లక్షలు ఖర్చుపెట్టి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెప్పకుండా వెళ్లి వచ్చారు. మీరు అస్యూరెన్సు ఇస్తే సమరసింహారెడ్డిగారు మళ్లీ జర్మనీకి వెళ్లి వస్తారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నిన్నుకూడా తోలుకు పోతానులే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా,....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- పిత్ యువర్ పర్మిషన్ సర్. ఒక్క నిముషం ఇంటర్‌ఫియర్ అయ్యి చెబుతాను. వాళ్లు అంత బాధపడుతున్న దానికి ఒక విషయం చెబుతాను. Coal is a Central subject. There is a tripartite agreement between the State, Central and the SCCL. Ultimately, all this has to be approved by the Central Government. Now, nothing has happened. The matter - the ball is in the court of the Central Government and let them examine. No heavens are going to come down. After all, we definitely take the cognizance of what all expressed here and what is transpired here. Let us wait and see. Nothing is going to happen here. Nothing is going to come down.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంటుకు కెవలం పంపకం గురించి బాధ్యత ఉంది. ఈ త్రవ్వకం అంతా మనది. అసలు వీరు దానిని అటునుంచీ ఇటు తిప్పి, ఇటు నుంచి అటు తిప్పి వారి దగ్గర ఉందని చెప్పడం కరక్టు కాదు. మనకొంప అయినప్పుడు ఎట్లా ఉందీ అని చూసుకోవలసిన బాధ్యత కూడా మనదే కదా? ఒకప్రక్క బిడ్డ నెత్తికి చమురు లేదు ఎడ్ల కొట్టంలో 7 దివిటీలు అన్నట్లుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నో అప్లికబిలిటీస్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇప్పుడు వారు చెబుతున్నది అయ్యా బడ్జెట్టులో రు.240కోట్లు లోటు చూపిస్తున్నారు. ప్రతి దానికి డబ్బు లేదంటున్నారు. ఒకవైపు రు. 260 కోట్లను రు. 600 కోట్లకు తీసుకుపోయేది ఎందుకు? మీరు ఇక్కడ అనుమతించి తీర్మానం చేసి పంపించిన తరువాత సెంట్రల్ గవర్నమెంటుకు పోయి మీ ఇష్టానికి వైరవీ చేసి ఒప్పిస్తారు. ఏముంది దానిలో? అందుకొరకు జర్మనీపోయి రావడానికి ఎంత డబ్బు అవుతుంది? వీటిని తీసుకోవడంలో ఏమీ పొరపాటు లేనప్పుడు మీరు ఇంత వెనుకముందులాడవలసిన అవసరం ఏమి వచ్చింది? టెక్నీషియన్సు వద్దూ అన్నారు. మామూలు వాళ్లు కావాలన్నారు. ఇంతకన్నా సీరియస్ ఏమీలేదు కదా దీనిలో?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా,..

Mr. Deputy Speaker:- All right. I closed the subject. I do not allow any further discussion on this please. As a matter of fact, the subject was closed even before the House was adjourned in the morning. Even now, also you have tried to get information from the Government. - useful reply and categorial reply. He has made categorically clear that he is not going to add or detract from what he had already said in the morning. Therefore, there is no use of further discussion now, please. ఎవర్నైనా అంతే. I cannot force a decision on the Government or is it within my purview to take a decision. I have given ample time.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

Mr. Deputy Speaker:- I have already given ample time for you. No further discussion, please.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్, రెండు పాయింట్లు చెబుతాను. మీరు కమక సాటిస్ఫై అయితే నేనూ ఒప్పుకుంటాను.

Mr. Deputy Speaker:- It is not a question of my satisfaction. No. No.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ విధంగా గవర్నమెంటు మొండికెత్తుతూ ఉంటే కష్టం కదా? మీరు గవర్నమెంటును పులప్ చేయండి. రెండే రెండు పాయింట్లు చెబుతాను. మైక్ ఇప్పించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో, నో. Government is not satisfied with your points and you are not satisfied with Government reply. Division is there.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్, నేను మీకు చెబుతాను. మీ ఇన్ఫర్మేషన్ కొరకు మీరు దయచేసి వినండి. ఒక్కమాట వినండి మీరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లీవిట్ దేర్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కాదు సర్, వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంకా కాదండి. లేవిట్ దేర్. Let us not waste further time of the House.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు చెప్పిందేమంటే...వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో నో.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వినండి సర్.

Mr. Deputy Speaker:- Leave it there. Any further discussion on this subject does not go into record.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు సాటిస్ఫై అయితే సరే. కానీ రికార్డులోకివోకపోతే లాభం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్రభుత్వం మొండికి ఎత్తింది. ఎందుకంటే వారు 5.20 డబ్బులు తిన్నారు కాబట్టి ముందుకు రావడం లేదు. మొత్తం లొసుగులు బయట పడతాయనే భయం వున్నది.

(Interruptions)

Mr. Deputy Speaker:- Let us now go to the Demands.

(Interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్రపంచం అంతా చూస్తున్నారు. 28 కోట్ల రూపాయలకు సంబంధించిన విషయం. ప్రజా ధనాన్ని కాపాడతామని అందరం ఓట్ తీసుకున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి మన పెరోల్ ప్రకారం...

(అంతరాయం)

శ్రీ టి. సీతారాం:- ధర్మారావుగారు ధర్మాన్ని కాపాడతారని అనుకుంటున్నాము. ప్రజాస్వామ్యాన్ని కాపాడతానని ఓట్ కూడా తీసుకున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అనేకరకాలుగా డ్రిల్లింగ్ చేశారు. ఎన్ని డ్రిల్లింగ్స్ చేసినాకూడా గవర్నమెంట్ ఒకటే పాయింట్ మీద స్టికాన్ అయినారు తప్ప మీ పాయింట్ ఆఫ్ వ్యూ రావడం లేదు. హౌస్ సమయం వృధా చేయకుండా. If you want to show your resentment, the only way that is available is

there and you can avail it...I do not allow any further discussion.

(Interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది అన్యాయం సార్. ముఖ్యమైన విషయం ఇది.

Mr. Deputy Speaker:- I am going to the next item.

(Shouts of 'No' 'No' from the T.D.P. Members).

ప్రకటన

– కార్యక్రమ పట్టికలో మిగిలిన అంశముల గురించి.

Mr. Deputy Speaker:- The remaining matter under Rule 304 and the matters under Rule 74 are postponed.

All papers that are to be laid on the Table are deemed to have been laid on the Table.

సభా సమక్షములో ఉంచిన పత్రములు

re: copy of the notification containing the Andhra Pradesh Legislators' Motor Car Advance Rules, 1991.

Copy of the Notification containing the Andhra Pradesh Legislators' Motor Car Advance Rules, 1991 issued in G.O.Ms.No. 491, G.A. (Elecs.A) Dept., dated 9.8.1991, as required under sub-section (3) of Section 13 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1963.

re: Copy of the Ad-hoc Regulation relating to the Regulation of Direct Recruitment and Regularisation of services of persons appointed on Daily Wages.

Copy of the Ad-hoc Regulation relating to the Regulation of Direct Recruitment and Regularisation of services of persons appointed on Daily Wages issued in G.O.Ms.No. 193, G.A. (Ser.A) Dept., dt. 14.3.1990, as required under Clause 5 of article 320 of the Constitution of India.

ప్రభుత్వ బిల్లులు:

(1) 1991, ఆంధ్రప్రదేశ్ వినోదముల పన్ను (రెండవ సవరణ) బిల్లు.

Minister for Commercial Taxes (Sri K. Bapi Raju):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1991."

Mr. Deputy Speaker:- Motion moved.

The question is: "That leave be granted to introduce the Andhra Pradesh Entertainment Tax (Second Amendment) Bill, 1991."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

(2) 1991, హైదరాబాదు నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు.

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1991."

Mr. Deputy Speaker:- Motion moved.

The question is: "That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1991."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

సభా కార్యక్రమము

Mr. Deputy Speaker:- Now, the discussion on the Demand II-Medical and Health Services to be continued.

(Shouts of 'No' 'No' contd.)

(Interruptions contd.)

(ప్రతిపక్ష సభ్యులందరు ఒక్కసారిగా లేచి నిలబడి అన్యాయం నశించాలి, అధర్మం నశించాలి అనే కేకలు·····)

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రోశయ్యగారు ఏమయినా స్టేట్‌మెంట్ చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- తమరికి ఒక నమస్కారం. హౌస్‌కు ఒక నమస్కారం. స్టేట్‌మెంట్ చేయడం నావల్ల కాదు.

(Interruptions)

Mr. Deputy Speaker:- The House is adjourned for 10 minutes.

(The House, then adjourned at 5.25 P.M.)

సభ తిరిగి సాయంత్రం 6-20 గంటలకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

సభా కార్యక్రమము

Mr. Speaker:- I request Sri Samarasimha Reddy, Hon.Minister to make a statement.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఉదయం నుండి జరిగిన చర్చ సందర్భంగా గౌరవ ప్రతిపక్ష సభ్యులు కొన్ని అంశాలను లేవనెత్తడం, దానిపై కొన్ని వివరణలను, వాస్తవాలను సభముందు ఉంచడం జరిగింది. వాటితోపాటు మరికొన్ని సమస్యలను లేవనెత్తినపుడు వాటిని కొంతవరకు ఉన్న వాస్తవాలను అంగీకరించడం జరిగింది. తదనుగుణంగా చర్య తీసుకోవడం జరుగుతుందని సభలో చెప్పడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- అయనను పూర్తిగా చెప్పనివ్వండి. Let him tell.....

Sri K. Vidyadhara Rao:- He has already twisted the matter.

Mr. Speaker:- Let him complete.....

శ్రీ కె. విద్యాధరరావు:- వారికే కాదు తెలివితేటలు. మా అందరికీ వున్నాయి. ఒక డెంటిల్‌మ్యాన్ ఎగ్రిమెంట్‌కు తమ సమక్షంలో, నలుగురు మంత్రివర్యుల సమక్షంలో, అపోజిషన్ నాయకులతోపాటు జరిగిన వాస్తవాలమీద దర్యాప్తు చేయాలి. ఆ విధంగా ప్రస్తావించకుండా ప్రతిపక్ష నాయకులు అనేక ఆరోపణలు చేశారు. అందులో కొంత వాస్తవాన్ని గుర్తించి ఆ వాస్తవం మీద.....

+ (అంతరాయం)

చర్చ జరిగినప్పుడు తమరు లోపల లేరు. బాపిరాజుగారి దగ్గర రికార్డ్ స్టేట్‌మెంట్ ఉంది. చదవమనండి. మంత్రిగారు చెప్పినది ఎక్స్‌పంజ్ చేయండి. ఆయనను తిరిగి చదవమనండి.

Let him read out whatever has been agreed upon.

(Interruptions)

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– తమముందు జరిగిన దానిని నేను ఏదీ దాచిపెట్టకుండా పూసగుచ్చినట్లు తమకు మనవి చేయడం జరిగింది· నేను చెప్పినదాంట్లో ఎక్కడయినా పొరపాటు వుంటే, మిగిలిన ముగ్గురు ప్రతిపక్ష నాయకులు పొరపాటు వుందని అంటే అంగీకరించడానికి సిద్ధంగా వున్నాను· Whatever I said is 100% correct. I can assure the Hon. Members that this Government is also interested in protecting the interests of the State. We are not going to shield anybody, if any mistake is found, in this issue. We are going to take proper action against the responsible person before the end of this Session. No further discussion, Sir.

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- The clear understanding was that action will be taken against all the persons....

(Interruptions)

ఈ విధంగా మంత్రిగారు కప్పదాటు దాటితే మేము ఇక్కడ వుండి చేతులు ముడుచుకోవడానికి సిద్ధంగా లేము·

మిస్టర్ స్పీకర్:– మీరు వున్నారని అనలేదు·

(Interruption)

Sri K. Vidyadhara Rao:- 'It will be announced in the House.' అనే మాట చెప్పాలి· ఈ సమావేశాలు పూర్తయ్యేలోపల తెలియజేయవలసిన అవసరం ఉంది·

Mr. Speaker:- Before the Session, he will take action.

Sri K. Vidyadhara Rao:- Please, you give him direction, Sir. Before the end of the Session, announcement should be made in the House.

Mr. Speaker:- Mr. Samarasimha Reddy.... మీరు చెప్పినట్లుగా సెషన్ లోపల కంప్లీట్ చేస్తానని చెబుతారా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అదే చెప్పినాను కదా? ఇంకేమీ చెప్పాలి·

మిస్టర్ స్పీకర్:– దయచేసి వినండి·

(Interruptions)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్ష, ప్రత్యేకంగా అనుభవం లేక అడగడమే తప్ప సమావేశాలు ముగిసేలోపల అంటే హౌస్‌లోనే ఎనౌన్స్ చేస్తారు. దానికి అదే అర్థం వస్తుంది. ఇది కామన్‌సెన్సుకు సంబంధించినది. అమాత్యం తెలీయకపోతే ఎట్లా?

Sri P. Nageswara Rao:- Action against person or persons? Singular or Plural?

Mr. Speaker:- All involved persons.

వైద్య, ఆరోగ్యశాఖామంత్రి ప్రకటన: అలియా బేగంకు జరిగిన చికిత్స గురించి.

Sri K. Rosaiah:- Sir, the Hon. Member, Sri Virasat Rasool Khan mentioned about one patient Miss Alia Begum in the morning at Zero Hour. In that regard I have to make a statement. Otherwise, a wrong impression is likely to be created in the minds.

Patient: Miss Alia Begum. Aged: 18 years, is a case of Lung T.B. and was under treatment at Dabeer Pura Hospital for some time. She discontinued the treatment on her own and later she was admited in the Osmania General Hospital on 19.8.1991 with complaints of fever, head-ache and vomittings, which are the signs of the raised tensioins in the brain due to swelling of Brain. This was confirmed by Lung Doctor and ante-T.B. medicines were given. The patient was improving. Further, the loss of vision is due to increased intra-chronical tension and odema swelling of the brain. The vision will improve in due course as Odema of brain decreases. The medicines administered are of standard one and internationally accepted one. In this case, till now, all the care required is taken.

As I stated in the morning, after the adjournment of the House, I had been to the Osmania General Hospital and I met the girl and her mother and I also spoke to the Doctors. I told them to take necessary care.

Mr. Speaker:- Now, Sri Gopalakrishna Reddy will speak on the Medical Demand.

1991-92 సంవత్సరమునకు గ్రాంట్స్‌కొరకు అభ్యర్థన:

అభ్యర్థన నెం. XX	-	వైద్య మరియు ఆరోగ్య సర్వీసులు.
అభ్యర్థన నెం. XL	-	గ్రామీణ మరియు వెనుకబడిన పరిశ్రమలు.
అభ్యర్థన నెం. XXIII	-	కార్మిక మరియు ఉపాధి కల్పన.
అభ్యర్థన నెం. XLI	-	పరిశ్రమలు
అభ్యర్థన నెం. XLII	-	గనులు మరియు ఖనిజములు.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- అధ్యక్షా, ఏ భాగ్యము లేకపోయినా కనీసం ఆరోగ్య రక్షణవుంటే అదే మహాభాగ్యము అని తృప్తిపడే అల్ప సంతోషానికి అయినా గ్రామాల్లోని పేదలు నోచుకోలేదు. ముఖ్యంగా రోశయ్యగారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెటు "Operation success-patient died" అనే విధంగా ఉంది.

Mr. Speaker:- Some times, operation will not be success but patient will be alive.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- ఇంతకుముందు మా చిత్తూరు జిల్లాకు చెందిన డాక్టరు కుతూహలమ్మగారు యీ శాఖకు మంత్రిగా వున్నారు. కొత్త డాక్టరుకంటే పాత రోగి మేలు అన్నట్లుగా మన రోశయ్యగారు యీ రోజు ప్రజారోగ్య శాఖలో వున్నటువంటి అనారోగ్యాన్ని అంతా బయట పెట్టేట్లుగా తమ బడ్జెటును ప్రవేశపెట్టారు. అన్ని రాష్ట్రాలలో 8 నుండి 10 పర్సంటు వరకు ఆరోగ్యానికి బడ్జెటును కేటాయిస్తున్నారు. మన రాష్ట్రములో మూడు పర్సంటు మాత్రమే బడ్జెటు కేటాయించడము వల్ల ప్రజారోగ్య శాఖలో ఎక్కువ అనారోగ్యం వుంది. మహారాష్ట్రలో - మనకంటే డబుల్ యిన్కం వుండి కూడా - 11 పర్సంటు బడ్జెటును మెడికల్ అండ్ హెల్త్‌కు కేటాయిస్తున్నారు. వారి మునిసిపల్ హాస్పిటల్స్ మన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కంటే ఎంతో బాగున్నవని చెప్పక తప్పదు. కనీసం 1000 మందికి ఒక పడక వుండవలసివుంటే 3500 మందికి కూడ ఒక పడక లేని పరిస్థితి యిక్కడ వుంది. 5 వేల జనాభాకు ఒక సబ్ సెంటరు. 30 వేల జనాభాకు ఒక పి.హెచ్.సి. వుండవలసి వుంటే, ఆ విధంగా లేక నానా యిబ్బందులు వున్నవి. అలాంటి నిబంధనలు అన్నింటికి తిలోదకాలు యివ్వబడ్డాయి. "Health for all by 2000 A.D." అనే స్లోగన్‌కు, రోశయ్యగారి బడ్జెటు ప్రకారము నత్తనడక నడుస్తూ వుంటే, ఏ రోజు చేరగలుగుతాము? 2000, 3000 సంవత్సరానికి కూడ చేరే పరిస్థితి లేదని చెప్పక తప్పదు. ఇప్పుడు వుండే 12 వేల పడకలకు మరో 12 వేలు చేరుస్తాం. 237 కోట్ల ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తెస్తాము - ఒకవేళ మన బడ్జెటులో కేటాయించకపోయినా అన్నిటికి అప్పులు, అప్పులు అన్నట్లుగా, దీనికి కూడ అప్పు తెచ్చి - చేస్తాము అనే పద్ధతిలో చెబుతున్నారు తప్ప మరేమీ లేదు. ఇప్పటికి రెండు సంవత్సరాలు అయింది - దానిమీద సెంట్రల్ గవర్నమెంటు నిర్ణయం వచ్చిందని, మంత్రి పదవి చేపట్టిన తరువాత రోశయ్యగారు ఢిల్లీలో యిచ్చిన స్టేటుమెంటును చూశాము. సెంట్రల్ గవర్నమెంటు నుండి తీసుకురావడానికి రెండు సంవత్సరాలు పడితే వరల్డ్ బ్యాంకు నుండి ఏడ్ తీసుకురావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందోననే భయాందోళనలు ఉన్నవి. దాని గురించి తగు శ్రద్ధ తీసుకోవాలి. అది ఎప్పటిలోగా వస్తుంది. ఎప్పటిలోగా అమలు పరుస్తారు? తాలూకా

హాస్పిటల్ – 30 పడకల హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్ చేసే విధానము దానిలో వుంది· అది ఎంతో మంచి పద్ధతి గాబట్టి ఆ రోజు తెలుగుదేశము ప్రభుత్వములో దానిని యినిషియేటివ్ చేయడం జరిగింది· దానిని స్క్రాడౌన్ చేయకుండా స్కేడప్ చేయడానికి, దాని కొరకు స్పెషల్‌గా ఆఫీసర్సును నియమించి అతి త్వరలో తేసుకువచ్చి హాస్పిటల్స్‌ను మెరుగు పరిచే చర్యలు తీసుకుంటారా లేదా అని అడుగుతున్నాను· పోతే తాలూకా హాస్పిటల్స్‌లో వుండే ల్యాండు చాలదు· 30 పడకల హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్ చేయాలంటే ఆ హాస్పిటల్స్‌లో తావులేదు· వాటికొరకు ఎబాండెడ్ ట్యాంక్స్ కావచ్చు· ప్రభుత్వ ల్యాండు కావచ్చు· దానిని ఎలినేట్ చేయవలసిన అవసరం వుంది· ముఖ్యంగా రాయలసీమలో గాలేరు – నగరి కెనాల్‌లో బ్యాన్ ఆర్డరు యిచ్చారు, రెండు సంవత్సరాల నుండి లిఫ్ట్ చేస్తామని చెబుతున్నప్పటికీ యింతవరకు లిఫ్ట్ చేయలేదు· హాస్పిటల్స్ విషయం కూడ బ్యాన్‌లో వుంది గాబట్టి మేము పి·హెచ్·సి·లకు గాని తాలూకా హాస్పిటల్స్‌కు గాని ల్యాండు యివ్వడానికి వీలులేదని కలక్టర్లు చెబుతున్నారు· అది రెవిన్యూకు సంబంధించినది అయినా వాటికి సంబంధించిన ప్రతిపాదనలను మెడికల్ అండ్ హెల్త్ మినిస్టరుగారు తెప్పించుకొని ఆ సమస్యను పరిష్కారం చేయవలసినన అవసరం వుంది·

ఇకపోతే తమకు తెలుసు· ఈ మధ్యన అతిసార వ్యాధి సోకింది· ఆ వ్యాధి వేలమంది అమాయకులను, పేదలను, హరిజనులను పొట్టన పెట్టుకున్నది· ఈ రోజు ఎక్కడో ఏదో లాకప్‌లో ఒక డెత్ జరిగితే లేకపోతే ఎక్కడో అత్యాచారం జరిగితే, దానిమీద ఎంత గగ్గోలు పెడుతున్నాము· ప్రతిపక్ష పార్టీలు కావచ్చు, అధికారపక్ష పార్టీ సభ్యులు కావచ్చు· కాని వేలమంది అక్కడ చచ్చిపోతూవుంటే మాత్రము మీమ్మకు నీరెత్తిన పరిస్థితి వుంటున్నది· దాని గురించి ప్రభుత్వం స్పందించే పరిస్థితి లేదు· దున్నపోతు మీద వాన పడినట్లుగా ఉంది· ఎలక్షన్లు వచ్చినప్పుడు ప్రజారోగ్య శాఖకు సంబంధించిన వెహికల్స్‌ను ఎలక్షన్ల కొరకు రిక్విజిషన్ చేశారు· ఇవి మాకు చాలా ముఖ్యం, అవి లేకపోతే మాకు ఎక్కడ పోవడానికి వీలుండదు· క్లోరినేషన్ చేసేదానికి గ్రామాలు తిరిగేదానికి, వ్యాధిని కంట్రోలు చేసే దానికి అవి ఎంతో అవసరమని వారు మొత్తుకుంటే కూడ ప్రభుత్వానికి సంబంధం లేదు· కలక్టరుకు సంబంధం లేదు అని వాటిని విత్‌డ్రా చేయలేదు· ఆ పీరియడ్‌లోపే, వర్షాకాలము గాబట్టి యీవిధమైన చావులకు ప్రజలు గురి అయినారు· 1000 మంది చనిపోయారని యిక్కడ చెప్పారు· సుమారు 2,181 గ్రామాల్లో ఆ వ్యాధి సోకింది· ఇది అసాధారణమైన పరిస్థితి· పోయిన సంవత్సరము 455 మంది యీ వ్యాధికి గురి అయి చనిపోతే యీ సంవత్సరము 1000 మంది చనిపోయారు· మొత్తం 24,600 మందికి యీ అతిసార వ్యాధి సోకిందని మీ లెక్కలే చెబుతున్నాయి· మీ ఆరోగ్య శాఖ చెప్పేది – 2,065 బావుల్లో క్లోరిన్ కలిపినామని, 12 లక్షల 78 వేల మందికి యాంటి–కలరా టీకాలు వేశామనే, 668 వైద్య బృందాలు, 899 మంది పారా మెడికల్ సిబ్బంది, 232 వాహనాలను, యీ వ్యాధి నిరోధక చర్యలకు గాని వుపయోగించామని కాకుల లెక్కలు చెబుతున్నారు· తప్ప అక్కడ ప్రాక్టికల్‌గా చేసింది మాత్రము ఏమీ లేదు· హాస్పిటల్స్‌కు వారిని తీసుకుపోతే అక్కడ పరిస్థితి అధ్వాన్నంగా ఉంది· సానిటరీ కండిషన్సు కూడ సరిగా లేవు· వారికి మోషన్స్ అవుతూ వుంటే సరైన చర్య తీసుకోవడానికి అవకాశం లేదు· పేషెంటుగా హాస్పిటల్‌కు పోతే వేరే రోగం వచ్చే పరిస్థితి వుంది· డయోరియాతో బాధపడుతున్న వారికి సెపరేట్ వార్డ్ వుండడం గాని వారికి కావలసిన మెడికల్ ఏడ్ వుండడం గాని లేనందున – సెల్మెన్ బాటిల్స్ కావచ్చు,

మరొకటి కావచ్చు – అలాంటి లోపంవల్ల – యింతమంది చనిపోవడానికి కారణం అయిందని తమద్వారా తెలియజేస్తున్నాను॥. ముఖ్యంగా ఘంచినీటి పనరులలోకి వాన నీళ్ళు జారి ఉల కాలుష్యం అయినందువల్ల యీ వ్యాధి బెడద ఎక్కువ అయింది॥ పి॥డబ్ల్యు॥ఎస్॥ స్కీమ్సు అనేవి పంచాయతీరాజ్‌కు సంబంధించినవి, మాకు సంబంధం లేదని హెల్త్ మినిస్టరుగారు అంటారు॥ అదేవిధంగా సానిటరీ కండిషన్సు విషయం మునిసిపల్ మంత్రిగారికి సంబంధించిన విషయం అంటారు॥ ఏ మునిసిపల్ ఏరియాలో చూచినా సగము రోగాలు ప్రజలకు దోమల వల్లనే వస్తున్నాయి తప్ప మరొకటి కాదు॥ ఏ మునిసిపాలిటీకి పోయి చూచినా దోమల బెడద ఎక్కువగా వుంది॥ అదేమి అంటే ఆరోగ్య శాఖకు సంబంధం లేదు॥ అది మునిసిపల్ శాఖ వారు చూస్తారు అంటారు॥ వీరేమో రోగాలు ఉత్పత్తి చేస్తున్నారు, వారేమో వైద్యం చేస్తారు – లో-కాస్ట్ Low-cost Sanitations - convertion of dry type latrines to wet type - flush type... ఫ్లష్‌టైప్ ల్యాట్రిన్స్ కొరకు కేంద్ర ప్రభుత్వంనుండి అనేక నిధులు వస్తున్నాయి॥ కాని మునిసిపాలిటీలలో శానిటరీ కండిషన్సు 6॥40 ఇంప్రూవ్ చేసే ప్రతిపాదనను అమలు చేయుటకు ఈ ప్రభుత్వం ముందుకు రావడం లేదు॥ సా॥ అదేవిధంగా సంచారవైద్యశాలలకు కాని ఆపద్బంధువులకు కాని డ్రాయివర్సు, ఆపరేటర్సు లేక అవి సక్రమంగా పని చేయడం లేదు॥ కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే నిధులను మనం పూర్తిగా వినియోగించుకోవడం లేదు॥ 50% కాంట్రిబ్యూషన్‌తో మలేరియా, బోదకాలు, క్షయ మొదలైన వాటిని చేసుకోవచ్చును॥ వీటిలో మన ప్రభుత్వం పూర్తిగా వినియోగించు కోకుండా అతి తక్కువ అమౌంటు వినియోగించుకుంటున్నది॥ ఇది నామ మాత్రంగా ఉపయోగించుకొని పూర్తిగా ఈ ప్రభుత్వం విఫలం అయిందని చెప్పక తప్పదు॥ అదే విధంగా కుష్ఠు వ్యాధి, అంధత్వం, నారకురుపు వ్యాధులకు 100% కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిపాదనలు ఉన్నాయి॥ కుష్ఠురోగం వచ్చినప్పుడు వారికి తమ ఇంటిలో అన్నం పెట్టరు॥ వారిని బంధువులు తీసుకొని పెళ్ళి అన్నం పెట్టలేరు॥ వారు హాస్పిటలుకు వచ్చినప్పుడు భోజనం పెట్టడం లేదు॥ ఇవి కేంద్రప్రభుత్వంనుంచి వచ్చే నిధులు, మీరు పెట్టవలసిన అవసరం లేదు॥ కుష్ఠురోగులకు మీరు హాస్పిటలులో అన్నం పెట్టవలసిన అవసరం ఉంది॥ కాని మీరు పెట్టడంలేదు॥ ఈ కుష్ఠురోగులకు రిహాబిలిటేషను ప్రోగ్రామ్సును కూడా అమలు జరుపవలసిన అవసరం ఉంది॥ వారికి వ్యాధి తగ్గిన తరువాత వారిని బెగ్గర్సుగా వీధులలో వదలకుండా రిహాబిలిటేషను ప్రోగ్రామ్సును ఏర్పాటుచేయాలి॥ దానికి కేంద్రప్రభుత్వం నిధులు ఇస్తారు॥ వాటినికూడా మనం ఉపయోగించుకోవడం లేదని మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను॥ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటులో తీసుకొని వచ్చారు॥ వైద్య విధాన పరిషత్‌ను ఏర్పాటుచేయడం జరిగింది॥ మూడు రీజియన్స్‌లో మూడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్సును తీసుకొని రావాలనే ఉద్దేశంతో హైదరాబాద్‌లో నిమ్సుకు ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వడం జరిగింది॥ అదేవిధంగా తిరుపతిలో టి॥టి॥డి॥ సహాయంతో ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటలు పెట్టాలని తిరుపతిలో బిల్డింగును కట్టించడం జరిగింది॥ అక్కడికి మెషీన్సు, ఎక్విప్‌మెంటు తీసుకొని రావాలి, డాక్టర్సును పోస్టు చేయాలి॥ ఈ ప్రభుత్వం ఇటువంటి వాటి విషయంలో పూర్తిగా విఫలం అయింది॥ ఇక్కడ నిమ్సు పెట్టి స్వయం ప్రతిపత్తి ఇచ్చి మంచి పేరు తెస్తున్నారనే ఉద్దేశంతో నిమ్సులో ఉన్నటువంటి కాకర్ల సుబ్బారావుగారిని రాజకీయం అంతా ఉపయోగించి అక్కడినుంచి వెళ్ళిపోయేటట్లు చేశారు॥ ఆయనకు అమెరికాలో మంచి భవిష్యత్తు ఉంటే వదులుకొని శాలరీలేకుండా ఇక్కడకు వచ్చి పనిచేస్తూ ఉంటే ఆయనను

పికివేసి కన్ఫ్యూజను క్రియేట్ చేసారని చెప్పకతప్పదు· చిత్తూరులో షుగర్ ఫ్యాక్టరీ తరఫున నిధులు ఉన్నాయి· మేము అపోలో హాస్పిటలుతో టై అప్ చేసుకొని అక్కడ పెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటలు పెడతామని వారు ముందుకు వస్తున్నారు· దానిపైన మంత్రిగారు చర్య తీసుకొని అది అక్కడ ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను· గత ప్రభుత్వ హయాములో దేశంలోనే ప్రప్రథంగా విజయవాడలో యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌ను స్థాపు చేయడం జరిగింది· దానికి మెడికల్ కాలేజీల ఎఫిలియేషను తీసుకొని రావడం జరిగింది· అది ఇప్పుడు ఎఫెక్టివ్ పంక్షనింగు లేకుండా ఉంది· యూనివర్శిటీ గ్రాంట్సు కమిషనునుంచి సెక్షను 12-ఎ క్రింద రికగ్నిషను తీసుకొని రావడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోడంలో విఫలం అయిందని చెప్పక తప్పదు· ఎమ్‌సెట్ ఎన్‌ట్రెన్సు టెస్టు కండక్టు చేయడంలో కూడా పూర్తిగా విఫలం అయింది· ఎన్ని గోల్‌మాళ్లు ఉన్నాయో ఆ గోల్‌మాల్సు అన్నింటికీ తావిస్తూ అక్కడ విద్యార్థులు ఇన్‌స్ట్రెంలో అడ్మిట్ కావడానికి అవకాశం లేకుండా చేశారు· 50% కన్నా ఎక్కువ రిజర్వేషన్సు పెట్టకూడదని సుప్రీంకోర్టు జడ్జిమెంటు ఉన్నా 51% చేసి విద్యార్థులను కోర్టుకు పంపించేటటువంటి పరిస్థితి తీసుకొని వచ్చారు· వాటిగురించి మంత్రిగారు ఆలోచించవలసిన అవసరం ఉంది· ఇప్పుడు కొత్తగా మూడు మెడికల్ కాలేజీలు తీసుకొని వస్తున్నామని చెబుతున్నారు· వీటిని కూడా బెర్నెట్స్, గ్రాన్నెట్ మొన్ను లేజుకు ఇచ్చినట్లుగా చేయకుండా ఇండియన్ మెడికల్ ఎసోసియేషను రూల్సు ప్రకారం ఇవ్వాలని మనవి చేస్తున్నాను· గవర్నమెంటుపరంగా వాటిని పెట్టడం మంచిది· లేకపోతే కోఆపరేటివ్ సెక్టారులో పెట్టడం మంచిది· అంతేగాని పందుకోనడం మాత్రం మంచిదికాదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను· ప్రసూతి శిశు ఆరోగ్య కార్యక్రమాలలో మన ప్రభుత్వం విఫలం అయిందని చెప్పకతప్పదు· యునిసెఫ్ డైరెక్టరుగారు మాట్లాడుతూ ప్రతి వెయ్యిమంది పుట్టిన పిల్లలలో 90 మంది చనిపోతున్నారని, అదేవిధంగా ఒక సంవత్సరంనుంచి 4 సంవత్సరాల వయసుగల పిల్లలలో ప్రతి వెయ్యి మందికి 42మంది చనిపోతున్నారని, ప్రసూతి సమయంలో లక్షమందికి 400 మంది చనిపోతున్నారని చెప్పడం జరిగింది· గ్రామాలలో నివశించే ప్రజలు నూటికి 70 మంది ఉన్నారని చెబుతున్నాము· అర్బన్ ఏరియాలలో నూటికి 30 మంది మాత్రమే ఉంటున్నారు· మనమంతా గ్రామాలనుంచి వచ్చిన వారమే· అక్కడినుంచి ఇక్కడకు వచ్చి ఎయిరు కండిషను రూమ్‌లో కూర్చొని మనం ఆ గ్రామాలను విస్మరిస్తున్నాము· గ్రామాల గురించి మాట్లాడుతున్నారు కాని వారికి చేసేది శూన్యం· రివర్సు అవుతున్నది· అర్బన్ ఏరియాలకు 70%, రూరల్ ఏరియాలకు 30% బడ్జెటు నిధులు ఇస్తున్నారు· ఈ మధ్య మంత్రిగారు ఉస్మానియా హాస్పిటలుకు పోయారు· వారం, పది రోజులముందు పోయారు· ఆయన ఉదయం 10 గంటలకు పోతే వెయ్యి మందికి స్థాఫ్‌కు 220 మంది మాత్రమే అటెన్‌డెన్సు ఉంది· సిటీలోని పరిస్థితి ఇది· గ్రామాలలోని ప్రాయిమరీ హెల్త్ సెంటర్సుకు వెళ్ళి చూస్తే మంత్రిగారు దిగ్భ్రాంతి చెందుతారు· అక్కడ డాక్టర్సు వచ్చే పనిలేదు· పేరా మెడికల్ స్థాఫ్ వచ్చే పరిస్థితి లేదు· ఒక ఆపరేషను చేసే పని లేదు· సబ్‌సెంటర్సుకు బిల్డింగ్సు కట్టాము కాని అవి అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయి· మా గ్రామంలో ఒక బిల్డింగు ఉంది· నేను తెలుసుకున్నాను· ఏరోజూ ఏ ఎ·ఎన్·ఎమ్· వచ్చిన పాపాన పోలేదు· ఊరికే నామకేవాస్తే జీతాలు ఇచ్చి పెట్టుకొని వేసుకొనడం తప్ప వాళ్ళు ఏమీ చేయడం లేదు· మంత్రిగారు ఉస్మానియా హాస్పిటలుకు పోయినట్లే ప్రాయిమరీ హెల్త్ సెంటర్సుకు, సబ్‌సెంటర్సుకు పోయి తనిఖీ

చేస్తే అక్కడి వాస్తవాలు తెలుస్తాయి॥ ఒక గర్భిణీ స్త్రీ డెలివరీ కావలసిన పరిస్థితిలో ఉంటే వారు ఇచ్చే సహాయం సున్న అని చెప్పకతప్పదు॥ అదేవిధంగా తాలూకా హాస్పిటల్సులో కుక్క కాటుకు మందు ఉండదు॥ పాము కాటుకు 10 నిముషములలో వైద్యం చేయాలి॥ పాము కాటుకు గుర్తైనవారిని అక్కడికి తీసుకొని వచ్చినా అక్కడ వైల్సు ఉండవు॥ మా తాలూకా హాస్పిటలుకు మొన్న పాము కరచిన వ్యక్తి వస్తే ఆ మందు లేక చనిపోవడం జరిగింది॥ ఎక్కడ తిరిగినా ఆ మందు లేదు॥ ఈ మందు బైట షాపులలో ఉండదు॥ ప్రభుత్వ హాస్పిటలులో ఉండాలి॥ కాని అక్కడ నిలువ చేసే పరిస్థితి లేదు॥ అందుచేత అక్కడి పరిస్థితులను మెరుగు పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను॥ డాక్టర్ల పరిస్థితి ఇక చెప్పవలసిన పనే లేదు॥ స్వంత నర్సింగు హోముల మాదిరిగా ఉన్నాయి॥ పేషంట్సు వస్తే ఈ ఆపరేషనుకు 500 రూపాయలు అని మాట్లాడుకొనడం, ఆపరేషను థియేటరులోకి పోయి ఆపరేషను చేసి బైటకు వచ్చి నేను చిన్న ఆపరేషను అనుకున్నాను, ఇది పెద్ద ఆపరేషను వెయ్యి రూపాయల కన్నా తక్కువ కాదు అంటే పాపం వారు కూలీనాలీ చేసుకునే జనం అయితే వారి మెడలో ఉండే పుస్తెలు తాకట్టు పెట్టో ఇమ్ముకొన్నటువంటి సందర్భాలు ఉన్నాయి॥ లేకపోతే మీ దగ్గర సంవత్సరం కూలీ పనికి ఉంటాను అని చెప్పి ఎవరినుంచో వెయ్యి రూపాయలు తీసుకొని వచ్చి ఆయనకు ఇమ్ముకొంటున్నారు॥ ఇటువంటి నీచపు పరిస్థితులు ఉన్నాయి॥ దానిని కొంతవరకు మార్పు చేయాలంటే ఒకరిద్దరిని ట్రాన్స్ఫర్ చేస్తే బాగుపడదు॥ ఇంకొకరు వచ్చినా అదే పరిస్థితి॥ కనుక డాక్టర్లయొక్క జీతాలు పెంచవలసి వలసిన అవసరం ఉంది॥ వారి ఎనామలీస్ గురించి నటరాజన్ కమిటీ ఒకటి వేసారు॥ నటరాజన్‌గారు ఛైర్మన్‌గా, శ్రీ సందరేశన్, శ్రీ కృష్ణదాసుగారు మెంబర్సుగా ఉన్నారు ఆ కమిటీలో॥ వారు రిపోర్టు ఇచ్చారు॥ దానిలో ఇచ్చిన రికమెండేషన్సు ప్రకారం మీగిలిన వారికి ఇంప్లిమెంటు చేసారు॥ కాని డాక్టర్సుకు మాత్రం ఇంప్లిమెంటు చేయలేదు॥ ఇంటర్ మీడియట్ వదిపి డైటీషియన్ ట్రెయినింగు అయి వచ్చిన డైటీషియన్‌కు డాక్టరుకన్నా, సివిల్ అసిస్టెంటు సర్జను కన్నా ఎక్కువ జీతం వస్తున్నది॥ కనీసం వారి హోదాకు తగినట్లుగా ఇవ్వాలి॥ నాన్‌ప్రాక్టీసింగు ఎలవెన్సు అనేది సెపరేటు ఇస్యూ॥ వీరిలో కొంతమంది అసలు ప్రాక్టీసు చేయడానికి వీలులేదు॥ అటువంటి వారికి ఎనామలీస్‌ను రెక్టిఫైచేసి ఆ కమిటీ రిపోర్టు ప్రకారం ఎప్పటిలోగా ఇంప్లిమెంటు చేస్తారని నేను అడుగుతున్నాను॥ వారికి కరప్టు ప్రాక్టీసుకు కూడా అవకాశం లేదు కనుక ఆ రిపోర్టును తొందరగా ఇంప్లిమెంటు చేయాలని కోరుతున్నాను॥ కొంతమంది డాక్టర్సు ఎబ్రాడ్ పోతున్నారు॥ కేరళలో ఒక నిబంధన పెట్టారు॥ మినిమం 5 సంవత్సరాలు నేను ఎబ్రాడ్ పోతాను, నేను తిరిగి డ్యూటీకి రాను, వచ్చినా కానీ మీరు డ్యూటీ ఇవ్వవలసిన అవసరం లేదు అని ఒక బైండింగు తీసుకొని పంపిస్తున్నారు॥ వారిని విదేశాలకు పోనివ్వండి॥ కొంతవరకు అన్‌ఎంప్లాయిమెంటు 6-50 తగ్గుతుంది॥ వాళ్లు అక్కడ సంపాదించుకుంటారు॥ ఫారిన్ ఎక్స్‌చేంజ్ వస్తుంది॥ సా॥ కొంతవరకు లంచగొండితనం పోతుంది॥ నిరుద్యోగ సమస్య తీరడానికి వీలు అవుతుంది, యిక్కడ ఎట్లాగు ఉద్యోగాలు యివ్వడం లేదు, వారికి ఉద్యోగాలు దొరికాయనే సంతృప్తి మిగులుతుంది॥ వారిని ఫారిన్ వెళ్లడానికి ఎంకరేజ్ చేయండి॥ యూనిఫారమ్ పాలసీ పెట్టుకుని చేయండి॥ ముఖ్యమంత్రిగారు కొంతమందికే ఎలో చేస్తూ ఉంటారు, ఎవరైనా ఒత్తిడులు యిస్తేనో, ఏ యం॥యల్॥ఏ॥ గారు పోయి మోహమాటపెడితేనో స్పెషల్‌గా వారికి పర్మిషను యిస్తూ జి॥ఓ॥లు ఇష్యూ చేయడం జరుగుతున్నది॥ అట్లాగ చేయవద్దు॥

ఒక పద్ధతి ప్రకారం ఉంటూ కొన్ని గైడులైన్సు పెట్టుకుని చేయడం చాలా మంచిది. ఒక యూనిఫారమ్ పాలసీ పెట్టుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. పర్ బెడ్ 6000 రూపాయలు కేటాయిస్తున్నారు. పేషెంట్ డైట్ సిమిత్తం మూడు పూటలకు అంటే ఒక రోజుకు అయిదు రూపాయలు కేటాయిస్తున్నారు. ఈ అయిదు రూపాయలు రేటు 1976లో ప్రవేశపెట్టినది. 16 సంవత్సరాలైనా అదే రేటు పెడితే పేషెంట్‌కు డైట్ ఎట్లాగు సరిపోతుంది. జైళ్ళలో ఖైదీకి పెట్టే ఫుడ్ కూడా వీరికి పెట్టడం లేదు. పేషెంట్‌కు మంచి డైట్ యివ్వాలి. వారి మీద కర్ణసీతో వారి డైట్ చార్జెస్ పెంచాలని కోరుతున్నాను. ఆధునికమైన యంత్రాలు వస్తున్నాయి. ఇప్పుడున్న హాస్పిటల్ బిల్డింగ్సుకు షాపింగు కాంప్లెక్సెస్ ఏర్పాటు చేసినట్లయితే వాటి ద్వారా వచ్చినటువంటి ఆదాయంతో హాస్పిటల్స్ అరనంగా ఆధునిక పరికరాలు ఏర్పాటు చేసుకోవచ్చును. అటువంటి అవకాశాలు కల్పించాలి. తరువాత ఒ.పి.లో యిచ్చే కార్డుకు ఒక రూపాయి చొప్పున వసూలు చేసి ఆ వచ్చే ఆదాయాన్ని హాస్పిటల్స్‌కు ఖర్చుపెడితే బాగుంటుంది. ఒ.పి. కార్డులు ఒక పదిసార్లు పోగొట్టుకుంటూ ఉంటారు. ఈ విధముగా రూపాయి వసూలు చేసినట్లయితే కొంచెము జాగ్రత్త పడతారు పేషెంట్లు. కార్డుకు గవర్నమెంటు ప్రింటింగు ప్రెస్‌లో ముద్రించడం వలన మూడు రూపాయలు అవుతున్నది. ఏ ప్రయివేటు ప్రెస్‌లోను కార్డు ముద్రించినట్లయితే మూడు రూపాయలు బదులు ఏ యాభై పైసలతో సరిపోతుంది. లేకపోతే గవర్నమెంటు ప్రెస్‌లో కార్డుకు మూడు రూపాయలు చెవులు పిండి వసూలు చేస్తున్నారు. మన రాష్ట్రములో కేన్సరు వ్యాధితో చాలామంది రోగులు బాధపడుతున్నారు. కొంతమంది కాన్సరు రోగులు కాన్సరు హాస్పిటల్‌లో ట్రీట్‌మెంటు సరిగా లేదని తిరిగి వెళ్ళిపోతున్నారు. కేన్సరుకు సంబంధించినటువంటి హాస్పిటల్ సిటీలో ఉన్నది చాలా పాత హాస్పిటల్. ఆధునికమైన పరికరాలు లేవు. ఈ రోగము నయము చేయించుకోవడానికి ప్రక్క రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రముల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ హాస్పిటల్‌కు జపాను నుంచి ఒక కోటి యాభై లక్షల రూపాయలతో ఆధునికమైన స్కానింగు మెషిన్ యివ్వడం జరిగింది. దాని వలన రోగ నిర్ధారణ జరుగుతుంది. ఒక ఇంజెక్షను ఖరీదు 200 రూపాయలు. కాని దాని మెయిన్‌టెనెన్సుకు నిధులు యివ్వలేదు. నిధులు లేక ఆ మెషిన్‌ను ఆ హాస్పిటల్‌లో మూల పెట్టేశారు. ఉచితంగా ఆ మెషిన్ యిచ్చినా మనం దానిని సక్రమంగా వాడుకోలేని పరిస్థితులలో ఉన్నాము. టాటా మెమోరియల్ హాస్పిటల్ అని ఒకటి ఉంది. మద్రాసు అడయారులో ఉంది. అక్కడ డాక్టర్లు మనవారే. చాలామంది యిప్పటికి డెడికేటెడ్ పీపుల్ ఉన్నారు. లేరని కాదు. మన రాష్ట్రములో కేన్సరు వ్యాధి చాలా ప్రబలంగా ఉన్న కారణంగా ఉన్నటువంటి హాస్పిటల్ డెవలప్ చేసే దానికి రాష్ట్ర ప్రభుత్వము గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధముగా ఫామిలీ ప్లానింగు విషయంలో కూడా పూర్తిగా విఫలమైంది. 1988 సంవత్సరములో మన స్పీకరుగారు మెంబరుగా ఒక కమిటీలో ఉన్నారు. ఆ కమిటీకి శ్రీ కోటేశ్వరరావు గారు అధ్యక్షులుగా ఉన్నారు. ఆ కమిటీ రాష్ట్రము అంతటా విస్తృతంగా పర్యటించి ఒక రిపోర్టు యిచ్చింది. ఆ రిపోర్టులోని రికమెండేషన్సు అమలు చేయలేదు. చెన్నారెడ్డి గారు, హెల్త్ మినిష్టరుగా ఉన్నప్పుడు, వారు చీఫ్ మినిష్టరుగా ఉన్నప్పుడు ఐ యం ఏ ఒక రిపోర్టు యిచ్చింది. అది ఎంతవరకు ఇంప్లిమెంటు చేస్తున్నారో మంత్రిగారు చెప్పాలి. ఈ హెల్త్ అండ్ మెడికల్ డిపార్టుమెంటుకు ప్రణాళిక లేదు. అయిదు సంవత్సరాలు అని, పది సంవత్సరాలు అని ఫిక్స్

చేసుకుని ఏమీ ప్రణాళికలు చేపట్టడం లేదు॥ ప్రస్తుతం ఉన్న హాస్పటల్స్‌కు రాష్ట్రములోని జనాభాలో 25 పర్సంటు పీపులే వస్తున్నారు॥ మిగతా 75 పర్సంటు ప్రయివేటు హాస్పిటల్స్‌కు వెళ్తుతున్నారు॥ ఒన్ వే ట్రాఫిక్‌లాగ తయారు అయింది॥ ప్రయివేటు హాస్పిటల్స్ కుక్క గొడుగుల్లాగ పుడుతున్నాయి॥ ఫ్లెవ్ స్టారు హాస్పిటల్స్ బాగా పెరుగుతున్నాయి॥ ఎంతమంది చనిపోతున్నారు అనేది లెక్క పత్రము ఉండడము లేదు॥ ప్రయివేటు హాస్పిటల్స్‌లో కూడా మరణాలు సంభవిస్తున్నాయి॥ కానీ ఏక్సుయల్‌గా అక్కడ ఎంతమంది చనిపోతున్నారో లెక్కలు తెలియడం లేదు॥ ఎంతమంది చనిపోతున్నారు అనే విషయాలు డాక్టర్సుతోనే రికార్డు మెయిన్‌టెయిన్ చేయించాలి॥ డాక్టర్సుతో సూపర్విజను చేయించాలి॥ ప్రయివేటు ఇనిస్టిట్యూషన్సు స్క్రీమ్‌లెను చేయాలి॥ సిజేరియన్ అవసరం లేకపోయినా 1000 రూపాయలు గురించి సిజేరియన్ చేస్తున్నారు॥ చిన్న పిల్లల విషయంలో 70 లక్షల రూపాయలు ఆన్ గోయింగ్ చిల్డ్రన్స్ విషయంలో కేటాయించారు॥ వారికి ఎగ్స్, మిల్క్ యివ్వాలి॥ నెక్ అనే సంస్థ కోడిగుడ్లు తక్కువ రేటుకు సప్లయి చేస్తామన్నారు॥ అందుకు తగు ఏర్పాట్లు ప్రభుత్వము చేయాలి॥ హాస్పిటల్స్‌కు మునిసిపాలిటీల ద్వారా ఫ్రీ వాటరు సప్లయి చేయించండి॥ అదే విధముగా ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారా కరెంటు ఫ్రీ సప్లయి చేయించాలి॥ 24 గంటలు సపరేట్ లెను ఏర్పాటు చేసి కరెంటు సప్లయి చేయించండి॥ హాస్పిటల్స్‌కు జనరేటరు లేవు॥ అవి సప్లయి చేయాలి॥ డ్రగ్స్ ఎడల్టేషను విషయంలో ఫ్యాక్టరీ నుంచి కాకపోయినా మధ్య దారిలో ఎడల్టేషనుకు అవకాశం ఉంటుంది॥ డయారియా పేషెంట్‌కు రెండు సీసాలు సెల్లెను ఎక్కిస్తే చాలు॥ అటువంటిది 10 సీసాలు సెల్లెను ఎక్కించినా స్టూరియస్ వలన ఎఫెక్ట్ లేకుండా పోతున్నది॥ దీని మీద వర్యలు తీసుకోవాలి॥ 3000 శాంపిల్స్‌కు ఒకరు ఉండాలి అటువంటిది 5000 శాంపిల్స్‌కు ఒకరు ఉంటున్నారు॥ 100 షాప్స్‌కు ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టరు ఉండాలి॥ అటువంటిది 205 షాప్సుకు ఒకరు ఉన్నారు॥ 150 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్సు ఉండవలసింది 55 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్సు ఉన్నారు॥ చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉంది॥ మెడికల్ షాప్సులో స్టూరియస్ డ్రగ్స్ విషయంలో అదుపు చేయవలసిన అవసరం ఎంతైనా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది॥ నేవర్ క్యూర్ హాస్పిటల్, వేమన యోగాధ్యయన పరిషత్తు ఈ మూడు కలిపి ఒక చోట ఉండాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వము 8 ఎకరాలు స్థలము ఏర్పాటు చేసినది॥ రెండు సంవత్సరాలైనా యిప్పటికి వర్యలు తీసుకోకపోవడంవట్ల చాలా విచారంగా ఉన్నది॥ హాస్పిటల్స్ విషయంలో చాలా అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయి॥ గవర్నర్ పాడుతూ ఉంటాడు, ప్రభుత్వ దవాఖానాలకు వెళ్లవద్దు అని పాడుతూ ఉంటారు॥ హాస్పిటల్స్ చాలా దీనస్థితిలో ఉన్నాయి॥ వీటన్నింటినే రెక్టిఫై చేసేందుకు ఎక్కువ బడ్జెట్ కేటాయించి మెరుగుపరిచే దానికి తగు వర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఈ అవకాశం యిచ్చినందులకు తమరికి ధన్యవాదాలర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను॥

శ్రీ యం॥బి॥ చౌహాన్:- అధ్యక్షా, 1991-92 బడ్జెట్ కేటాయింపులు విషయంలో గౌరవనీయులైన ఆరోగ్యవంతులైన రోశయ్యగారు ప్రవేశపెట్టిన అనారోగ్య శాఖయొక్క పద్దుకు సరియైన కేటాయింపు ఎట్లాగు ఉండదు॥ రాష్ట్రములో పెరిగిన జనాభా పెరిగిన రోగాలు, పెరిగిన రోగుల సంఖ్య కూడా తగ్గినట్లుగా లేదు॥ అందుకు ఏ కేటాయింపులు లేవు॥ ఈ కేటాయింపుల విషయంలో వారు మాట్లాడుతూ చాలా సంతోషపడుతున్నాను అని చెప్పారు॥ సామాజిక సేవలకు చెందిన ఈ ప్రధాన రంగంలో మన ప్రభుత్వం సంకల్పించిన

విధానాలు, ప్రణాళికలు; కార్యక్రమాలలో కొన్నింటిని గురించి సభ వారికి వివరించదలచుకున్నాను అని మంత్రిగారు చెప్పారు. ఈ విషయంలో – నేను వినగలను, చూడగలను. కేటాయింపుల విషయంలో మంత్రిగారు మన అందరిని నమ్మించలేరు కాని, ఏ ప్రభుత్వ దవాఖానాలోను, వెజాగులో ఉన్న మెంటల్ హాస్పిటల్‌లో రోగో, హైదరాబాదులో ఉన్న మెంటల్ హాస్పిటల్‌లోఉన్న రోగో, నమ్మాలిగాని నేనునమ్మడానికి రెడీగాలేను. నేను దుఃఖిస్తూ ఈవాళ ఆసుపత్రుల యొక పరిస్థితి గురించి వివరిస్తున్నాను. ఈవాళ ఆసుపత్రులలో వున్న రోగులు ఆకలికి అలమటించి చచ్చిపోయారు. పోయిన నెలలో ఒక ఆసుపత్రిలో ముగ్గురు ఆకలితో చచ్చారు. ఇది ఆసుపత్రుల యొక్క పరిస్థితి. రోడ్ల ప్రక్కన చింపిరి గుడ్డలతో అర్ధనగ్నంగా, నగ్నంగా, రోగాలతో బాధపడుతూ వుండటం మనము అనేక చోట్ల చూస్తున్నాము. అనేక మంది మెంటల్ పేషెంట్స్‌గా వున్నవాళ్ళు చింపిరి గుడ్డలతో అనేక మెంటల్ ఆసుపత్రులలో వుంటున్న తరుణములో రాష్ట్రపరిస్థితి ఈ రకంగా వుందని చెప్పడానికి నేను బాధపడుతున్నాను.

ఆపరేషనన్ స్టార్ట్ చేసిన తరువాత పవర్ కట్ అయితే మధ్యలో డాక్టరుకు వణి చెమటలు పడతాయి. చాలా ఆసుపత్రులలో జనరేటర్స్ లేవు. అంటు రోగులను జనరల్ వార్డులో వేసి, ఆ అంటు రోగాలను మిగతా రోగులకు అంటించే పరిస్థితి మన ఆసుపత్రులలో వుంటే, ఏ రోగులన్నైనా పెద్ద ఆసుపత్రులకు తరలిస్తామంటే అంబులెన్స్ లేని పరిస్థితి వుంటే, ఐదుపైసలు ఖరీదుచేసే ఏ.పి.సి.ట్యాబ్‌లెట్స్ కొన్నిచోట్ల ఇవ్వని దౌర్భాగ్య పరిస్థితి ప్రభుత్వ ఆసుపత్రులలో వుంటే, కొన్ని చోట్ల పి.పి. ఇంజెక్షన్స్ దొరకని పరిస్థితి వుంటే, ఆపరేషన్‌కు కావలసిన కాటన్, గాజు, ఆపరేషన్ ఎక్విప్‌మెంట్ లేకపోగా, డాక్టరుపై ఆసుపత్రులకు పంపగా అక్కడ వారిదగ్గర ఏమీ లేవని చెప్పే పరిస్థితి వుండగా, చివరకు 30 పడకల ఆసుపత్రి అని పెద్దబోర్డు వుంచి, లోన ఆసుపత్రుల పరిస్థితి ఇంత దారుణంగా వుంటే, రోగులకు సరిగ్గా బెడ్ ఇవ్వలేని పరిస్థితి వుంటే, ఈ కేటాయింపులను చూచి ఎట్లా సంతోషించాలి అధ్యక్షా. ఇదంతా చూస్తే, పైసలులేక గుడిసెలో వున్న ముసలమ్మ రోగముతో బాధపడుతున్న ఆ ముసలమ్మను 'అమ్మా సర్కారు దవాఖానాకు పోదామా/ అని అంటే, నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు, ఆ లంచాల దవాఖానాకు అని మూలిగే ముసలమ్మ అనే పరిస్థితి వుంటే, అసలు తల్లి కడుపులో వున్న శిశువే గనుక బాహ్య ప్రపంచాన్ని ఆసుపత్రుల యొక్క దుర్భరపరిస్థితిని చూడగలిగే శక్తివుంటే, 'అమ్మా వద్దమ్మా ఈ సర్కారు దవాఖానాకు అని పలికే వుండేవాడు. ఆసుపత్రుల పరిస్థితి ఈ విధంగా వున్న తరుణములో ఇది బ్రహ్మాండంగా వుందని నేను ఎట్లా అనాలి అధ్యక్షా?

ఉచితంగా వైద్య సౌకర్యాన్ని సరిగ్గా కలిగించని ఈ ప్రభుత్వాన్ని ఏవిధంగా ప్రజా ప్రభుత్వమని అనమంటారు? ఇరి రాక్షస ప్రభుత్వమా? రాబందుల ప్రభుత్వమా? దానికి ఈవాళ రోశయ్యగారు బాధ్యులని నేను ఆరోపణ చేయడానికి సిద్ధంగా లేను. ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన గత 33 సంవత్సరాలుగా పాలించిన మీరు, 7 సంవత్సరాలు పరిపాలించిన వారు, ఈవాళ మీరందరూ బాధ్యులేనని చెప్పవలచాను. ఇంకా అనేక ఆసుపత్రులలో డాక్టర్లు వుండరు. చాలా చోట్ల లేడీ డాక్టర్లు లేరు. స్త్రీ రోగులు వాళ్ల బాధలను మగ డాక్టర్లకు చెప్పుకోలేని దౌర్భాగ్యపరిస్థితి వుంది.

అతిసార వ్యాధితో ఈ మధ్య చావులు బ్రహ్మాండంగా జరిగాయి॥ పేపర్లో మాచాము॥ అందరికి తెలుసు॥

హోమియోపతి, యునాని, ఆయుర్వేద చికిత్సలకు కేటాయించిన కేటాయింపులు ఈ డిమాండులో చూపించిన దానికి, అక్కడ జరుగుచున్న దానికి, ఆచరణలో జరుగుచున్నదానికి సంబంధము లేదు॥ యోగాధ్యయన కమీషనరేట్‌ను రద్దు చేశారు॥ దానిలో ఎవరో ఒక గడ్డపాయన, ఒక సన్యాసికి పోయిన ముఖ్యమంత్రిగారు ఏ ప్రేమతోనో, కాలేజీలన్నీ ఆయనకే అప్పజెప్పి, అక్కడ సూపరిన్‌టెండెంట్ పోస్టు ఇవ్వకుండా కమీషనరేట్ అట్లాగే వుంది॥ హోమియో, మరియు యోగా సంబంధించినది అది॥

ఈ మందులిచ్చే ఆసుపత్రులు ఏవయితే వున్నాయో, మాకిచ్చిన బుక్‌లెట్‌లో ఆ విభాగము ఖాతా పద్దు క్రింద 420॥77 లక్షల రూపాయలు కేటాయించామని అన్నారు॥ దానిలో 'బి' పట్టికలో క్రియాశీలక వర్గీకరణ క్రింద 420॥77 లక్షలు కేటాయించామని అన్నారు॥ దీనిక్రింద రక్త నిధి, ఆహార కల్తీ, టెటనస్ అనేకం చూపించి, రు॥ 420॥77 కేటాయించినట్లు చూపించి, అవన్నీ జరిగాయని మీరు చెబుతూవుంటే, ఎట్లా నమ్మమంటారు? ఆసుపత్రుల దౌర్భాగ్యపు పరిస్థితిని గురించి చెప్పాను॥ 15 రోజులనుండి, నల్లదగ్గర పంచాయతీలలాగా, – రోశయ్యగారితో పంచాయితీ పెట్టుకోవడం లేదు॥ రోశయ్యగారి భుజస్కంధాలమీద ఒక భారాన్ని పెట్టదలచింది ఏమిటంటే, ఈవాళ యోగాధ్యయన పరిషత్తును రద్దు చేశారు॥ వైద్య విధాన పరిషత్తును ఎందుకు చేయరు? వైద్య విధాన పరిషత్తు ఈ రాష్ట్రములో, వారియొక్క దయా దాక్షిణ్యాలతో దానిలో పనిచేసే వారంతా కన్‌సాలిడేటెడ్ పే మీద పనిచేస్తూ వుంటే, అందులో పనిచేసే గెజిటెడ్ సిబ్బందికే ఎక్కువ జీతాల క్రింద ఖర్చు పెట్టడం జరుగుచున్నది॥ మిగతా ఉద్యోగస్థులకు కన్‌సాలిడేటెడ్ పే ఇస్తున్నారు॥ వీరికి రెగ్యులర్ శాలరీస్ ఇవ్వరు॥ అడిగితే ఇవ్వమని అంటారు॥ పే చేయమని డైరెక్టరేట్ నుండి ఆర్డరు వచ్చాయట॥ అది ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదో తెలియదు॥

ప్రకృతి యోగాధ్యయనలో స్వీపర్స్, అటెండర్స్, మసాజ్ చేసే వర్కర్స్ వీళ్లకు ప్రభుత్వ రివైజ్డ్ స్కేళ్లు వర్తింపజేయాలని సెక్రటరీగారి పేషీకి ఆర్డరు వచ్చాయట॥ అది అక్కడే మూలుగుతున్నది॥ జిల్లా కేంద్రాలలో కలెక్టరు అనుమతి లేకుండా జిల్లా హెడ్ మెడికల్ ఆఫీసరు నియామకాలు చేయడానికి వీలులేదు॥ దానిమూలాన 100 ఖాళీలున్నాయి॥ వాటిని భర్తీ చేయమని డైరెక్టరేట్ నుంచి సెక్రటరీ దగ్గరకు ఫైల్ వస్తే అది అక్కడే పడి 7-10 వుంది॥ నాట్ అప్రూవ్డ్ అట॥ ఆ నాట్ ప్రక్కన 'ఇ' జతచేర్చకనా మరి ఏమో కారణంరా॥ తెలియదు॥ అధ్యక్షా, యీరోజు యీ 30 పడకల హాస్పిటల్‌లో కూడా రోగుల ఆహారాన్ని పరిశీలిస్తే యీ రోగులకు గలీజు కూడ పెడుతున్నపుడు హాస్పిటల్స్‌లో రోగుల నోళ్లు కొట్టినపుడు, మన ప్రభుత్వంవారు అందులో పనియేటు వారు వండిపెట్టే విధానం ఏమిటి? మనం అక్కడ వాటర్ బిల్లు, కరెంటు బిల్లులు చెల్లిస్తున్నాము॥ కాబట్టి యీ విధానాన్ని రద్దు చేయాలని కోరుతున్నాను॥ దీనిగురించి మంత్రి రోశయ్యగారు సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను॥ ఈ వాయువు, నీరు, కలుషితము కాకుండా చూసేందుకు హాస్పిటల్స్‌లో తగు పరికరాలు అమర్చడానికిగాను కేటాయింపులు కూడా చేయాలని కోరుతున్నాను॥ దీని విషయంలో మంత్రిగారు సరిగా సమాధానాలు చెప్పకుండా ఏవో

అడ్డంకోలుగా చెబుతూ ఉంటే యిక్కడ పినేందుకు చెపిటీవారు, మూసేందుకు గుడ్డివారు ఎవరూ లేరని కూడా మనషి చేస్తున్నాను· గ్రుడ్డివారు, చెపిటీవారు అయితే వారు చెప్పే మాటలు నమ్ముతారు· కాని నేను నమ్మలేను· అంతేకాకుండా ఇపుడు ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్ అన్నింటినీ కూడా డైరెక్టర్,. కమిషనర్ వేస్తున్నపుడు అక్కడ ఐ·ఎ·ఎస్· ఆఫీసర్సును పెట్టండి ఎం·బి·బి·ఎస్· ఎం·డి· సర్జన్స్‌ను పెట్టండి· ఏమి చేసినా కాని హాస్పిటల్స్‌లో క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ కావాలని కోరుతున్నాను· హాస్పిటల్స్ పరిశుభ్రంగా ఉండాలని కూడా కోరుతున్నాను· తరువాత నా ఏరియాలో ఉన్న 30 పడకల హాస్పిటల్స్‌లో కూడా అంబులెన్స్ లేదు· రోగులకు ఏమైన తీవ్రవ్యాధులు వచ్చినపుడు చికిత్సకొరకు ఉస్మానియా హాస్పిటల్‌కు తీసుకురావడానికి అంబులెన్సులు ఉండడం లేదు· అంతే కాకుండా హాస్పిటల్స్‌లో ఎమర్జెన్సీ ఆపరేషన్స్ చేయడానికి గాను జనరేటర్స్ లేవు· కరెంటు పోయినపుడు రోగులు దీపాలు లేని హాస్పిటల్స్‌లో గంటల తరబడి ఉంటున్నారు· అంతే కాకుండా 30 గదులలోనూ కూడా హాస్పిటల్స్‌లో మంచాలు ఉండడం లేదు· అందువల్ల మంచాల సంఖ్యను పెంచాలని కూడా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను·

Dr. J. Geethareddy (Gajwel):- Mr. Speaker, Sir, I support the budgetary demands introduced by the Minister for Health and Medical and Family Welfare. At the outset, I would like to compliment the Department for trying to provide adequate services with an inadequate budget. The growth rae of out-patients in various hospital is almost 6 to 8 per cent, but if you take a close look of the budget allocation of this Department, it is 3.3 per cent, i.e., not even 4 per cent. How can a budgetary allocation of 4.4 per cent cope with the increased demand of patients? We all know that the prices of drugs have gone up. This is why the drugs are inadequately available and the hospital maintenance is also suffering. If we take into account the budgetary allocation provided for by our neighbouring states, whether it is Maharashtra, Karnataka, Tamilnadu or Kerala, we know our budgetary allocation is a pittance. I cite the example of Kerala where the budgetary allocation is 11 per cent. Kerala is rising towards achieving the goal of health for all by 2,000 A.D. I am very sorry to say that we cannot do so. We are lagging behind.

Having said some of the bitter truths, I would also like to compliment this Department. It has done well in certain respects. It has nearly come to the eradication of leprosy. I am sure, by 2,000 A.D. we will achieve zero leprosy incidence. The incidence of blindness due to nutritional deficiencies has been well-controlled. Here, I would like to compliment the SD Hospital and its Superintendent, who was my teacher once, for doing commendable service in controlling and eradicating blindness in our State. We have brought down the incidence of tuberculosis and guinea worm. These are the positive aspects of our Department which I would like to keep on record.

Right at the beginning, I would like to plead the Government to increase the budgetary allocation for this Department because it is the Department required for the survival of

mankind, not just mere survival but a qualitative survival of the human being. I know that we have budgetary constraints. I woud like to make a suggestion to the Minister through you. There are lots of five star hospitals which have sprang up in our State, especially the Capital City. These five star hospitals have taken lot of concessions for importing equipment. This is done on the basis that they will provide 30 per cent free treatment to the poor. Are they really providing such free treatment. Perhaps, the Government can check into this. The green card holder, the poor man, who cannot afford good treatment, can be directed directly from the peripheral Government Hospital to the so-called five star hospital. Perhaps, in this way the backlog of patients waiting for treatment can be avoided.

We also have to see the fact that when the recent census was done, Andhra Pradesh unfortunately has increased its population. Somewhere along the line, the family planning programme seem to be failing or they have not been properly conducting. I feel that we should put more effort and strengthen the activities of this Department. I am sure that encouraging voluntary organisations to actively participate and also encouraging private hospitals and nursing homes would help the matters.

It is really gratifying to note that the Government is doing its best to fill up the vacancies of medical and paramedical staff, but in reality it is not so because though these posts are filled up, there is hardly anybody who wants to go to the rural areas. The rural hospitals are still minus doctors. Postings are done, but nobody goes to these hospitals This is where the Government needs to look at it in a very minute manner. I would like to make a few suggestions. Perhaps, it should become a part of the curriculum of MBBS. Secondly, it should also be taken into account when the promotion of a doctor comes in. Further, some residential quarters may be provided. Another suggestion is, when a doctor goes for entrance examination, a couple of marks may be given as an incentive for having worked in the rural areas. The other thing is, there are husband and wife working. Instead of they being posted separately, Government should look into such cases and post the husband and wife to the same hospital as that would help them to work with enthusiasm.

Our rural hospitals are appaling. It is shameful to say that not only the staff is lacking, but also some times the medicines are not available. Sometimes, when some serious cases come to the PHCs, transporting these serious cases to the rural hospitals becomes very difficult because of non-availability of ambulance. Perhaps, maintenance of ambulance would be an extra burden on the Government. I would like to suggest that the Government should have a rule that any Government vehicle that is available, to which every, Department may belong, even if it belongs to Forest Department, should be pressed into service to help serious patients. So that, at least we can help save a life.

I also would like to talk about daily wage doctors. I am a doctor. I have spent 12 years of my life to earn a degree. It would really be demeaning to call a doctor a daily wage worker. Unfortunately, this situation has come. I think we should rectify. Government is definitelly trying its best to absorb them in any fashion. It is really shattering to know that a daily wage doctor earns less than today's mason. Government has spent lakhs of rupees educating them and making them doctors. It is a noble profession and people of this profession have to be respected. It is not fair. I call upon the Government to do something and see that this situation is not repeated.

Coming to the drugs, I was a Member of the House Committee on Spurious Drugs. We all know that the evil is rampant everywhere. The Committee recommended that the number of drug inspectors and the task force should be increased and we should also have mroe testing laboratories. There is a display of certificates in medical stores, but lot of people operating these stores are not trained. The person who indulges in sale of spurious drugs is given only a minor and minimal punishment. I feel the punishment for such individual who is playing with the life of a human being should be much severe. I request the Government to go into this aspect.

Talking about the Vaidya Vidhana Parishad, I feel it is an excellent thing where intermediate level hospitals are looked into. I am happy to note that Rs. 236 crores is forthcoming from the World Bank. This would enable the Government to create 12,000 beds over the existing 9,000 beds in the year 1991-92. Besides this, there will be more facilities. I have one suggestion. Most of the Vaidya Vidhana Parishad Hospitals have commercialised assets around the hospitals. These commercial complexes generate funds which are put into the general pool. I feel that the money earned from these commercial complexes should go into the individual hospitals but not the general pool.

I would like to stress upon something very important. That is about the diagnostic services in the blood banks. We have in adequate number of blood banks and also these blood banks are run by people who are not trained. They are run not only with untrained personnel, but we are not testing the blood for several things, specially for a condition like aids. Blood is transfused to save a person's life, but at the same time we also introduce a killer disease like aids. Test for aids should be provided and the persons who require the blood should be made to pay for that if the Government cannot afford it.

Now I come to monitoring. We are now in the world of advanced medicine. Today, the medicine is so advanced that, not in our country but abroad, operations are being done on the foetus in utera. When such an advancement is there in the rest of the world, our country and our State should keep up with it. In order to get statistics and data very quickly and

instanteously, we should have a link up between the head-quarters and district with some personal computers. Personal computers can give us all the data and statistics required, because some times such statistics like birth rate, infant mortality, etc. are required by all of us.

Cancer detection in the women is something which I woulld ike to stress. Earlier there was mobile vans doing this detection. I would like to stress, if this is not possible, if this cannot be re-introduced, the district personnel should be advised to organise cancer detection clinics and if that is also not possible, they should encourage and enthuse the local voluntary organisations like the Rotary and Lions to help them conduct these so-called cancer detection camps. Because of ignorance and lack of awareness, cancer is detected in very late stages in rural population.

I have put all the facts before you. I really wish that this Department will take some of my suggestions as concrete and constructive. I also repeat my plea to the Government that if we have to achieve health for all by 2000 A.D., our budgetary allocation should definitely be increased. Thank you.

శ్రీ సి॰ నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ డిమాండ్స్ - ఆరోగ్యం, వైద్యం, కుటుంబ 7.20 సంక్షేమం గురించి ఏదయితే ప్రవేశపెట్టారో గౌరవనీయ వైద్యశాఖామాత్యులు రోశయ్యగారు రా॰ అది సమంజసంగా లేదని మనవి చేస్తున్నాను॰ ఎందుకంటే మన బడ్జెట్ మొత్తం రు॰ 7,064 కోట్లు ఉంటే దానిలో ఈ శాఖకు కేవలం రు॰ 403 కోట్లు కేటాయించ బడింది॰ అంటే ఇది చాలా, అతి తక్కువగా ఉంది॰ ఇది ఏ ప్రాముఖ్యతను సంపాదించుకోవాలో, ఎక్కడయితే చోటు చేసుకోవాలో మరి నిజంగా చెప్పాలంటే ఈ ఆరోగ్య, వైద్య శాఖను పూర్తిగా ప్రభుత్వం విస్మరించింది, ప్రాముఖ్యతను తగ్గించింది॰ ఇంకా చెప్పాలంటే వైద్యం అనేది బీదలకు దూరమై దినదినానికి ఈ శాఖ వారికి ఉపయోగపడడం లేదని చెపుతూ ఇది ఏ మాత్రం అతిశయోక్తి కాదని తమద్వారా మనవి చేస్తున్నాను॰ మరి మందుల ఖరీదు దిన దినానికి పెరుగుతూ ఉంది॰ డాక్టర్స్ కరువై పోతున్నారు॰ డాక్టర్స్ డిగ్రీలతో రెడీగా ఉన్నప్పటికి హాస్పిటల్స్‌లో మాత్రం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మాత్రం అక్కడ డాక్టర్స్ కనపడడం లేదు॰ ఆ విషయం ప్రభుత్వానికి తెలిసిందే॰ మరి ఈ పరిస్థితులలో మనం ఈ రాష్ట్రంయొక్క జనానికి ఆరోగ్యాన్ని అందుబాటులో ఉంచుతున్నామా, అందిస్తున్నామా, వారికి సహాయపడుతున్నామా అనేటటువంటి సమస్య జటిలంగా తయార్నెంది దినదినానికి అనేటటువంటి విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను॰ ముఖ్యంగా మన ప్రక్క రాష్ట్రాలయిన తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలతో పోల్చుకున్నట్లయితే అన్ని రాష్ట్రాలలో దాదాపు 10 శాతం మించి ఈ శాఖకు కేటాయిస్తున్న విషయం ఈ ప్రభుత్వం గమనించవలసిన అవసరం ఉంది॰ మన రాష్ట్రం 5 లేక 6 శాతం మొత్తం కేటాయింపులలో ఈ ఆరోగ్యానికి కేటాయించడం అనేటటువంటిది నిజముగా, సరిగ్గా చూస్తే జనం యొక్క ఆరోగ్యాన్ని వీరు విస్మరిస్తున్నారన్న విషయాన్ని గమనించవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవి చేస్తున్నాను॰ ముఖ్యంగా చెప్పాలంటే గ్రామీణ ప్రాంతాలలో పి॰హెచ్॰నీలు, తాలూకా హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్, ఇంకా డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్ - వీటిని అన్నిటిని మనము చూసినట్లయితే గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్స్ ఎవరూ ఉండడం లేదు॰

అసలు వారి గ్రామాలకు పంపేటందుకు ఉద్యోగం ఇచ్చారు· వారి రూల్స్‌లో ఉన్నప్పటికి, పడవీరేత్యా హాస్పిటల్స్‌లో ఉండాలి అన్నప్పుడు కూడా చాలా కొరత హాస్పిటల్స్‌లో ఉండడం జరుగుతూ ఉంది·

30 అది అట్లావుంటే 50 శాతంకంటే ఎక్కువ పోస్టులు ఖాళీగా ఉన్నాయి· ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాలి· డాక్టర్స్ లేక కాదు, చదువుకొన్నవారు లేక కాదు అనేకమంది చదువుకొన్నవారు ఉన్నారు· పోస్టులను భర్తీ చేయకపోవడం మూలంగా గ్రామీణప్రాంతాలలో ప్రజలకు అందజేయవలసిన సదుపాయాలు అందజేయడంలేదు· నిన్నకాక మొన్న జరిగిన సంఘటన మనం ప్రత్యేకంగా చూశాం· మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షాలు ఎక్కువైన సందర్భంలో అతిసార వ్యాధి వ్యాపించి గ్రామాలలోని ప్రజలను ఆదుకొనే నాధుడు లేకుండా పోయారు· వ్యాధిని అరికట్టడానికి మందులు సరఫరా చేయడం వంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది· వ్యాధి నోకి విపరీతమైన జననష్టం జరిగింది· ఈ విషయాన్ని ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది· ఈ విషయాన్ని ఆరోగ్య శాఖామాత్యుల దృష్టికితెస్తే పోస్టులన్నీ భర్తీచేయడం జరుగుతుంది· వ్యాధి ప్రబలకుండా అరికట్టడం జరుగుతుందని వారు చెప్పారు· కాని ఈ రోజువరకూ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు· పోస్టులను భర్తీచేయలేదు· పోస్టులను భర్తీచేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తున్నట్లు కనిపించడంలేదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను· అంతేకాదు, కేంద్ర ప్రభుత్వంవారు కూడా మనకు ఎన్నో సదుపాయాలు కల్పించారు· ఆర్థిక సహాయం చేయడానికి ముందుకువచ్చి డబ్బుకూడా కేటాయించారు· కాని ఈ డబ్బులను సక్రమంగా ఖర్చు పెట్టి గ్రామాలలో లెప్రసీ, మలేరియా వ్యాధులను అరికట్టలేకపోతున్నారు· మెడికల్ డిపార్ట్‌మెంటులో నాన్-మెడికల్ అసిస్టెంట్స్ అని వున్నారు· కాని కేవలం హైదరాబాద్ రేంజ్‌లోనే మూడు, నాలుగు వందల నాన్-మెడికల్ అసిస్టెంట్స్ పోస్టులు గత మూడు సంవత్సరాలుగా ఖాళీగా వున్నాయి· ప్రతి శాసనసభ సమావేశంలో ఈ విషయం గురించి చెపితే నోట్ చేసుకొంటున్నారు, పోస్టులను త్వరలో భర్తీచేస్తామని చెపుతున్నారు, కాని ఆ పోస్టులను భర్తీచేయడం లేదు· డబ్బు ఖర్చుచేయడం లేదు· మన రాష్ట్రంలో పోస్టులకు అర్హులైన అనేకమంది నిరుద్యోగులుగా వున్నారు, మరోవైపు డబ్బుకూడా ఉంది· కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇచ్చినా ఖర్చుపెట్టికుండా, పోస్టులను భర్తీచేయకుండా వున్నారంటే పరిపాలనను ఎంత సక్రమంగా నిర్వహిస్తున్నారో ఆలోచించవలసినన అవసరం ఉందని మనవి చేస్తున్నాను· అంతేకాదు, ఆసుపత్రుల పరిస్థితి చూస్తే ఆసుపత్రులలో అత్యవసరంగా అవసరమయ్యే కనీస మందులు కూడా వుండడంలేదు· ఒకవేళ మందులు కొన్నప్పటికీ అవి కల్తీమందులే తప్ప రోగులకు పనికివచ్చేవి మాత్రం కావు· ఫలానా మందులు కొనుగోలు చేయాలని నిర్ణయించడానికి హైదరాబాద్‌లో ఉన్నతస్థాయిలో ఒక కమిటీ వుంటుంది· వారు ఫలానా మందులు, క్వాలిటీగల మందులు కొనాలని, టెండర్స్ కాల్‌ఫర్‌చేసి కొనాలని చెపితే క్రిందిస్థాయిలో వున్నవారు నార్మ్స్‌ను పాటించకుండా పనికిరాని కల్తీమందులు సామకార్థం కొనుగోలుచేసి బోగస్ బిల్లులు తయారుచేసి డబ్బు కాజేయడం జరుగుతోంది· ఈ విషయాన్ని ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికీ పరిస్థితి అదేవిధంగా కొనసాగుతున్నది· ఇక ఆసుపత్రులలో రోగులకొరకు డైట్ కేటాయించే డబ్బే చాలా తక్కువగా ఉంటున్నది, అయితే ఆ డబ్బును కూడా సక్రమంగా వినియోగించడంలేదు· ఆసుపత్రులలో

రోగులకు గుడ్డగానీ, పండుగానీ, బెడ్‌గానీ ఇవ్వాలని నిర్ణయించారే కాని ఎక్కడా అది అందించడంలేదు॥ ఆసుపత్రులలో ఈనాడు పేషెంట్ల సంఖ్య తక్కువగా వుంటున్నది, పేషెంట్లు లేకున్నా బోగస్ పేరున్ వ్రాసి పేషెంట్లు వున్నట్లు చూపించి ఈ డబ్బు కాజేయడం జరుగుతోంది॥ తాలూకా హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలో 20, 30 బెడ్స్ ఉంటాయి, అక్కడ పేషెంట్లు లేకపోయినా వున్నట్లుగా రిజిష్టర్‌లో వ్రాసి డైట్‌కొరకు కేటాయించిన డబ్బులు కాజేయడం జరుగుతోందని ఎన్నోమార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చినా అర్థంచేసుకోవడంలేదు, పరిపాలనలో వున్న లోపాలను సరిదిద్దడంలేదని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను॥ ఆసుపత్రులలో మందులుగాని, అలాగే అవసరమైన పరుపులు, బెడ్‌షీట్స్ కొనుగోలులో ఎన్నో లోపాలు జరుగుతున్నాయి, ఖర్చయ్యే డబ్బు ఖర్చు అవుతూనే వుంది, కానీ జనానికి మాత్రం ఏవిధంగానూ ఉపయోగపడడంలేదని మనవిచేస్తున్నాను॥ ఈ విషయాన్ని ఎన్నోసార్లు చర్చించాం, కానీ లోపాలను సరిదిద్దే ప్రయత్నం జరగడంలేదని మీద్వారా మనవి చేస్తున్నాను॥ డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్‌లోగాని, తాలూకా హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్‌లోగాని అడ్వయిజరీకమిటీలను ఏర్పాటుచేయవలసివుంటే ఏర్పాటు చేయడంలేదు॥ ఎక్కడైనా పొరపాటున కమిటీలను నియమించినా ఆ కమిటీలు మీట్ కావడంలేదు, సక్రమంగా హాస్పిటల్స్ నిర్వహణకు తోడ్పడడంలేదు, ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను॥ అందువల్ల హాస్పిటల్స్‌లో అడ్వయిజరీ కమిటీలను నియమించాలి, డాక్టర్లు కమిటీ సమావేశాలను సక్రమంగా ఏర్పాటుచేసేట్లు చూడాలి, కమిటీలు సక్రమంగా పనిచేసేట్లు చూసి ఆసుపత్రుల నిర్వహణను మెరుగుపరిచేట్లు చూడాలని కోరుతున్నాను॥ అదే విధంగా ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రోగ్రాం విషయానికి వస్తే అందుకు కేంద్రప్రభుత్వం కావలసినంత డబ్బు ఇస్తున్నప్పటికీ ఆ డబ్బును సక్రమంగా ఖర్చుపెట్టడంలేదు॥ ఈరోజు గర్భిణీ స్త్రీలకుకాని, శిశువులకుగాని కలుగజేయవలసిన సదుపాయాలు సక్రమంగా కల్పించడంలేదు॥ అలాగే గర్భనిరోధక కార్యక్రమాలకు కేంద్రప్రభుత్వం కావలసిన డబ్బు ఇచ్చినా, అందుకు కావలసిన సామాగ్రి వున్నప్పటికీ సక్రమంగా కార్యక్రమాలు జరగడంలేదు॥ ఎవరూ 7.40 కూడా సక్రమంగా పని చెయ్యడం లేదు॥ ఈ పనులు సరిగ్గా జరుగుతున్నాయా లేదా అని రివ్యూ చెయ్యడం లేదు॥ గ్రామ స్థాయిలో కానీ, పి॥హెచ్॥సి॥ స్థాయిలో కానీ, తాలూకా స్థాయిలో కానీ, ఎక్కడా కూడా రివ్యూ జరగడంలేదు, మండలాలకు డాక్టర్లు వస్తున్నారు॥ వారు చదివినదే వినడం జరుగుతోంది కానీ వారిపై అదుపులేదు॥ మండల స్థాయిలో, తాలూకా స్థాయిలో, జిల్లా స్థాయిలో ఎక్కడా వీరిపై అదుపులేదు॥ ఒకప్పుడు తాలూకా స్థాయిలో ఒక హాస్పటల్ ఉంటే, జిల్లాలో 10, 12 హాస్పటల్స్ ఉంటే, డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ వచ్చి, ఇన్స్‌పెక్ట్ చేసి, సక్రమంగా పనులు జరుగుతున్నాయా లేదా అని చూసే పద్ధతి ఉండేది॥ కానీ ఈరోజున ఎన్ని హాస్పటల్స్ వచ్చాయి? ఎన్ని పి॥హెచ్॥సి॥లు వచ్చాయి? ఎంతమంది సిబ్బంది పెరిగింది? ఒక్క డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్‌కు ఇన్నిటిని పర్యవేక్షణ చేయాలంటే, కంట్రోల్ ఉండాలంటే, అజమాయిషీ చేయాలంటే సాధ్యం కాకుండా పోయింది॥ అప్పుడు ఉండే ఇన్సిస్ట్యూషన్స్ చాలా తక్కువ, ఇప్పుడు వందల సంఖ్యలో వెలిసాయి॥ 50 సంవత్సరాలకు పూర్వం ఉండే ఒకేఒక డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసరే వీటిని చూడాలంటే సాధ్యం కాదు॥ సక్రమంగా పని ఎక్కడా జరగడం లేదు॥ ఈ పరిధిని పెంచవలసిన అవసరం ఉంది॥ గమనించాలి॥ పర్యవేక్షణ చేసేవారిని పెంచాలి॥ మనం ఇచ్చే డబ్బు, ఉండే సిబ్బంది సరిగ్గా ఖర్చవుతోందా, సరిగ్గా పనిచేస్తున్నారా అన్నది చూసే అధికారులను పెంచాలి॥ ఇవన్నీ

సక్రమంగా పనిచేసే అవసరం ఉందనే విషయాన్ని తమరి ద్వారా మనవిచేస్తున్నాను· రోశయ్యగారు చాలా ఎఫిషియెంట్ మినిష్టర్· నేను చెప్పినవి వారు దృష్టిలో ఉంచుకుని, ఇందులో కొన్ని మాటలయినా పనికి వచ్చేవి ఉంటే తీసుకుని, తప్పకుండా చక్కదిద్దడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ, నాకే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలతో సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ పి· రామయ్య:- అధ్యక్షా, సమాజంలో ప్రజలకు ఆరోగ్య ప్రాముఖ్యతని గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు· ఈ ఆరోగ్య శాఖకు ప్రభుత్వం కేటాయించిన డబ్బు 403 కోట్ల 56 లక్షల 75 వేల రూపాయలు· ఇందులో ప్లాన్ క్రింద వచ్చేది 126 కోట్ల 81 లక్షల 89 వేలు· మిగతావి నాన్ ప్లాన్· మొత్తం కేటాయింపు బడ్జెట్‌లో ఒకటిన్నర శాతం ఉంటుంది· అంతకంటే మించి ఉండదు· ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించబడిన తరువాత, అభివృద్ధిని ఎట్లా సాధిస్తారో అర్థం కాకుండా ఉంది· ప్రభుత్వ ఆరోగ్య సేవలను పేదలు ఎక్కువ వినియోగించుకుంటారు· అటువంటప్పుడు ఈ సదుపాయాలు ఎక్కువ చేయడానికి మూడవలసిన అవసరం ఉంది· ఈ సంవత్సరం మే నెల నుంచి ఆగష్టు వరకూ అతిసార వ్యాధి ప్రబలి వెయ్యిమంది చనిపోతే, 24 మందికి వ్యాధి నోకితే ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లు అయినా లేదు· ఏ మాత్రం స్పందన లేకుండా ప్రభుత్వం ఈ కేటాయింపులే ఉంచిందంటే హాస్యాస్పదంగా ఉంది· ఇది ప్రమాదకరమైనది· ఇటువంటివి చూసయినా, ప్రభుత్వం స్పందిస్తుందేమో అని అనుకున్నాము, కానీ అటువంటిది లేదు·

హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్‌ఫేర్ క్రింద ఉన్న రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ 1989-90లో 6·7 శాతం· 1990-91లో 5·7 శాతం· 1991-92లో 5·8 శాతం అంటే 1989-90 కంటే కూడా తగ్గింది అని చెప్పాడానికి నేను ఇవి చెప్పాను· అందువల్ల ఎట్లా మెయిన్‌టెయిన్ అవుతామో చెప్పలేము· క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద 1988-89 6·9 శాతం, 1989-90లో 4·4 శాతం, 1990-91లో 2·0 శాతం ఖర్చుచేశారు· 1991-92లో 0·5 శాతం ఖర్చుచేస్తామని అంటున్నారు· క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ప్రాధాన్యత క్రమంగా తగ్గుతోంది అని మంత్రిగారు దృష్టిలో ఉంచుకోవాలి· మెయిన్‌టెనెన్స్ అండ్ సప్లయీ విషయంలో చూస్తే, ముఖ్యంగా రూ· 39,80,00,000 పెట్టారు· మందుబిళ్లలు, ద్రావకాలు, దూది, బ్యాండేజీ గుడ్డ మొదలైన వాటికి ఖర్చు చేసేది అంత అయితే, తలకి 18 పైసలు కూడారాదు· 18 పైసలు కూడా ఖర్చు చెయ్యలేకపోతే, ప్రజల ఆరోగ్యాన్ని ఎట్లా కాపాడుతారు? ఆలోచించాలి· పి·హెచ్·సీలు 1242 ఉన్నాయి అన్నారు· కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు 116 ఉన్నాయన్నారు· అప్‌గ్రేడెడ్ ప్రాథమిక కేంద్రాలు 44 ఉన్నాయన్నారు· ఇవి ప్రభుత్వం చెప్పిన లెక్కలు· ఇవికాక మరొక 60 పి·హెచ్·సి·లను, 20 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలను కొత్తవి కడతామనే ప్రతిపాదన ఇందులో ఉంది· ఇటీవల ముఖ్యమంత్రిగారు ఒకచోట మాట్లాడుతూ 12 వేల పడకలతో మధ్యతరహా హాస్పటల్స్‌ను పెడతాము అన్నారు· ఇవి చూస్తే, "మింగమెతుకు లేదు, మీసాలకు సంపెంగ నూనె" అన్నట్లుంది· ఏమయినా పెట్టే మాటలేనా? 1990-91లో 20 పాయింట్ ప్రోగ్రాం ప్రకారం 60 పి·హెచ్·సి·లను పెడతామని అప్పుడు ఆర్భాటంగా చెప్పారు· రోశయ్యగారు అప్పుడు లేరు· వారికి ఆపాదించే వీలులేదు· అప్పుడు చెప్పింది వాస్తవం· కానీ వాటిలో ఒక్క

కేంద్రమయినా ప్రారంభించినట్లు ఇప్పుడు చెప్పగలరా? సెకండరీ హాస్పటల్స్ అభివృద్ధి చూస్తే, ప్రపంచ బ్యాంకు ప్రతిపాదనకు పంపాము, 8వ ప్రణాళికలో చేస్తామంటున్నారు॥ 1990-91, 1991-92 అనేవి 8వ ప్రణాళికలో లేవు॥ వదిలివేయబడినాయి॥ అటువంటప్పుడు ఆ ప్లాన్‌లో ఎట్లా పెడతారు? అసంబద్ధంగా ఉంది॥ పి॥హెచ్॥సి॥లు, సి॥హెచ్॥సి॥లు చాలా బేషుగ్గా పనిచేస్తున్నాయని అనుకోవచ్చు॥ కానీ 1000 మంది డాక్టర్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయి॥ డాక్టర్లు లేరు॥ ఏమున్నాయి? భవనాలా? మందులు లేవు॥ మాకులు లేవు॥ డాక్టర్లు లేరు॥ భవనాలకు గోడలు లేవు॥ కొన్నిటికి ఉన్నాయి॥ కొన్నిటికి అవిలేవు॥ ఉన్నవాటి గురించి చెప్పకుండా, వేరేవి పెడతాము అంటే బాగాలేదు॥ ఆయుర్వేదం, యునానీ, హోమియో అని ఇండియన్ మెడిసిన్స్‌ను అభివృద్ధి చేయాలి॥ ఎక్కువగా ప్రచారం చెయ్యాలి॥ ఆ ప్రయత్నం జరగడంలేదు॥ ఆయుర్వేద హాస్పటల్స్‌లో పనిచేసే డాక్టర్లున్నారు॥ 5 సంవత్సరాల నుంచే సర్వీసులో ఉన్నారు॥ వారి కోసం ఏం చేశారు? వెయ్యి మంది ఎం॥బి॥బి॥యస్॥ డాక్టర్లున్నారు॥ అందరినీ కలిపి క్యాజువల్ లేబర్ క్రింద ప్రభుత్వం చూస్తుంటే ఎట్లా? 5 సంవత్సరాలు వైద్యశాస్త్రం చదివి, ఇక్కడకు వస్తే రూ॥ 50 కి కూలీకి నిలబడితే, కనీసం టి॥ఎ॥ అయినా ఇవ్వరా? నాలుగయిదు ఊర్లకు కలిపి ఒక డాక్టరును వేస్తే, ఆ డాక్టరు ఆయా గ్రామాలకు వెళ్లడానికి కనీసం బస్ ఛార్జీలయినా ఇవ్వరా? పెట్రోలు ఛార్జీ ఇవ్వరా? వారిని మనోవేదనకు గురిచేస్తారా? మఫ్‌సిల్స్‌లో తిరగడానికి, డొంక రూట్స్‌లో బస్సులలో తిరగడానికి వెడితే, టిక్కెట్టు కొని, దానిని ప్రొడ్యూస్ చేస్తే, టిక్కెట్టు ధర ఇస్తారట? ఇదేం పద్ధతండీ? మెడిసిన్ చదువుకుని, ప్రజల ఆరోగ్యాలను కాపాడడానికి వచ్చే డాక్టర్లను మెంటల్‌గా హారాస్ చేస్తారా? ఆయుర్వేదం డాక్టర్లు 500 మంది ఉన్నారు॥ 5 సంవత్సరాల నుంచీ పని వేస్తున్నారు॥ వారిని రెగ్యులరైజ్ చేసే బాధ్యత లేదా? ఒకవైపు వారిని ఏమీ పట్టించుకోకుండా హారాస్ చెయ్యడమా? ఉన్నవారిని రెగ్యులరైజ్ చెయ్యరా? అడిగితే పరీక్షకు రండి, ఇంటర్వ్యూకు రండి అంటారా? ఏమిటిది? 5 సంవత్సరాలు చదువుకుని, సర్వీసులో ఉన్నారు॥ ఇంకా పరీక్షలేమిటి? పరీక్షకు వస్తే సర్వీసుని బట్టి రెండుమార్కులు వేస్తామంటారు॥ ఇది పద్ధతా? ఆయుర్వేదీ, హోమియో, ఆలోపతి డాక్టర్లనందరినీ ఖాళీగా ఉన్న పోస్టులలో నియమించవలసిన అవసరం ఉంది॥ పెద్ద హాస్పిటల్స్ ఉన్నాయి॥ కానీ కరెంటు ఉండదు॥ పని చెయ్యాలి॥ జనరేటర్ పోతుంది॥ ఆపరేషన్ చెయ్యవలసి ఉంటుంది॥ ఎలక్ట్రికల్ పనులు చెయ్యవలసి ఉంటుంది॥ సిబ్బంది ఎక్కడుంది? ఇంతకుముందు ఆర్॥అండ్॥బి॥ వారు చేసే వారు॥ వారిని తీసేసి ఇంజనీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేశారు॥ అయినా కూడా ఒక ఫోర్‌మెన్ ఉండడు॥ లైన్‌మెన్ ఉండడు॥ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో అయినా ఫోర్‌మెన్, సియమ్‌ంచే పరిస్థితి పెట్టాలి॥ మెడికల్ బోర్డు ఉంది॥ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉమ్మడి మెడికల్ కోడ్ ఉండేది॥ ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత అటువంటిది లేదు॥ మెడికల్ కోడ్ లేకుండా ఏం విధానాలు పెట్టుకుంటాము? ఎట్లా వాటిని అమలు చేస్తాము? ఈ విషయం ప్రభుత్వం ఆలోచించాలి॥ సోఫిస్టికేటెడ్ ఎక్విప్‌మెంట్ ఉంది॥ కనుకనే ఫోర్‌మెన్, లైన్‌మెన్, ఎలక్ట్రిషియన్స్ ఉండాలని అంటున్నాను॥ నగరంలో కింగ్ కోఠీ హాస్పటల్ ఉంది॥ 1980లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా అనుకుంటాను॥ నిజాం ఇన్‌కంటాక్స్ కట్టలేకపోతే ఆయన తరఫున రు॥ 20 లక్షలు కట్టి, 13 ఎకరాల భూమి ప్రభుత్వం తీసుకుంది॥ ఇప్పుడు ఆ

13 ఎకరాల భూమి మన చేతిలో ఉందా? 1980లో తీసుకున్నారు· ప్రారంభంలో 100 పడకలు పెట్టారు· 10 సంవత్సరాలయింది· ఇప్పటికీ అభివృద్ధి లేదు· లేకపోగా 13 ఎకరాల్లో 6 ఎకరాలు మాత్రమే హాస్పిటల్ పరిధిలో ఉంది· మిగతాది నిజాం కుటుంబీకులు, స్వార్థపరులు ఎంక్రోచ్ చేసి, స్వాధీనం చేసుకునే స్థితిలో ఉన్నారు· ఈ ప్రభుత్వం కళ్ళప్పగించి కూర్చుని చూస్తోంది· ప్రభుత్వం తన ఆస్థిని తాను కాపాడుకోలేక పోతోంది· ఇంక ఎట్లా హాస్పటల్‌ని అభివృద్ధి చేస్తారు? ఇప్పటికయినే చర్యలు తీసుకుంటారా లేదా? 750 పడకలతో, అన్ని రకాల స్పెషాలిటీస్‌ను పెట్టుకుని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది· ఎర్రగడ్డ చెస్ట్ హాస్పటల్ ఉంది· మట్టుపక్కల పారిశ్రామిక ప్రాంతాలున్నాయి· ఎప్పుడో కట్టారు· అక్కడితో అట్లాగే ఉండాలా? అభివృద్ధి అవసరం లేదా? మట్టుపక్కల కార్మికులూ, పేద ప్రజలూ ఉన్నారు· చెస్ట్ హాస్పటల్‌గానే ఉంచకుండా, జనరల్ హాస్పటల్‌గా చేస్తే ఉపయోగం ఉంటుంది· యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్‌లో చూడండి· యూనివర్సిటీ ఉంది· 10 కాలేజీలున్నాయి· యు·జి·సి· గుర్తింపు కావాలి· 1986లో చట్టం చేశాము· ఇప్పటివరకూ గుర్తింపు లేదు· యు·జి·సి·కి లేఖలు న్యాయడానికి అడ్రెస్ మాత్రం ఇప్పటికి కనుక్కున్నారట· ఇదేమి అన్యాయం? ఇప్పటికి అడ్రెస్ కనుక్కున్నారా? కాలేజీలకు గుర్తింపు ఇవ్వడం త్వరగా జరగాలి· యు·జి·సి· గుర్తింపువల్ల కొన్ని ఫలితాలున్నాయి· దీనికి చర్యలు తీసుకోవాలి·

నిమ్స్‌లో స్పెషాలిటీస్ ఉన్నాయి· యూనివర్సిటీకి ఇచ్చిన నిధులున్నాయి· రు·492 లక్షలు నిమ్స్‌కు ఇచ్చారు· రు· 500 లక్షలకు పైగా ఇతర యూనివర్సిటీ కాలేజీలకిచ్చారు· 10 కాలేజీలను ఆర్గనైజ్ చేసేదానికి రు· 500 లక్షలు, ఒక్క కేంద్రీకృతం అయివున్న దానికి రు· 492 లక్షలా? నిమ్స్‌కు ఇవ్వండి· నాకు అభ్యంతరం లేదు· కానీ ఆ రేషియో ప్రకారం కాలేజీలకు కూడా నిధులివ్వాలి·

గ్రీన్ కార్డ్ హోల్డర్స్ గురించి గతంలో కూడా చెప్పాము· మొత్తంలో 30 శాతం, 40 శాతం ఏర్పాటు చెయ్యాలని, పేదలకు ఉపయోగించేట్లు చేయాలని అంటే అంగీకరించ లేదు· ఇప్పుడు గ్రీన్‌కార్డ్ ఉన్న పేషెంట్స్‌కు ఉచితంగా వైద్యం చేసే సదుపాయం ఉంది కానీ వత్తిడి మాత్రం ఎక్కువయింది· నిమ్స్, ఇంకా 4 ఇతర హాస్పటల్స్‌లో ఈ సదుపాయం చేశారు· కానీ కేటాయింపు రు· 50 లక్షలు· ఉన్న వత్తిడికి ఇది ఏ మాత్రం చాలదు· కనీసం మరొక రు· 50 లక్షలు అదనంగా కేటాయించాలి· స్పెషలిస్టులున్నారు· అన్ని రంగాలలో కూడా వీరు అవసరమే· సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ చెయ్యాలి· 30 శాతం సీట్లు కాలేజీలో అటువంటివారికి రిజర్వ్ చేసి పెట్టారు· పే క్లినికల్ సబ్జెక్ట్స్ ఉన్నాయి· అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ సబ్జెక్ట్స్‌లో 15 శాతం, మెడిసిన్, సర్జరీవంటి వాటిలో 15 శాతం కేటాయించారు· డెంటల్ సర్జన్స్ ఏం పాపం చేశారు? పంటినొప్పి ఎంతో బాధాకరమే· వారు స్పెషలైజ్ చేయడానికి అవకాశం లేకుండా పోయింది· డెంటల్ సర్జన్స్‌కు కూడా 15 శాతం పి·జి· చెయ్యడానికి ఇన్‌సర్వీస్ వారికి కేటాయించాలి·

స్నేక్ వీనమ్ డ్రగ్స్ విషయం ఏమిటి? ఇది మహమ్మారిగా వ్యాపిస్తోంది· వచ్చే వ్యాధులకు 200 రకాల మందులు సరిపోతాయని వైద్యనిపుణులు గోలపెడుతుంటే, ఈ రోజు

కోకొల్లలుగా మందులు వస్తున్నాయి॥ లెక్కలేని రకాలు వస్తున్నాయి॥ ఇందులో స్పూరియస్ డ్రగ్స్ చాలా ఉన్నాయి అన్నది గమనంలోకి తీసుకోవాలి॥ వీటిని మనం ఎట్లా నిరోధించాలి? నిరోధించలేకపోతున్నాము॥ తగిన సిబ్బంది లేదు॥ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నార్మ్స్ ప్రకారం నకిలీ మందులు అరికట్టడానికి 100 మంది డ్రగ్స్ ఇన్స్పెక్టర్స్ ఉండాలి మన రాష్ట్రంలో॥ ఎంతమంది ఉన్నారు? 55 పోస్టులున్నాయి॥ అందులోఎంతమంది ఉన్నారో తెలీదు॥ ఆ పోస్టులను భర్తీ చేయకుండా, ఎట్లా స్పూరియస్ డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తారు? దాని సంగతి పట్టించుకోవాలి॥ నార్మ్స్ ప్రకారం పోస్టులను నింపే అవసరం ఉంది॥ దానిని పరిగణనలోకి తీసుకోవాలి॥ పెర్‌ఫామెన్స్ బడ్జెట్ 57వ పేజీలో చెప్పారు॥ చెయ్యాలి॥ నిజమే, కానీ ప్రభుత్వం ప్రమోషన్స్ ఇస్తే చేస్తామని అన్నారు॥ గవర్నమెంటు లోనే ఉన్నారు గౌరవ మంత్రిగారు॥ షాడో గవర్నమెంటులో ఉన్నారా? అర్థం కాలేదు॥ క్యాబినేట్ చర్చించి, వాటిని పూర్తి చేస్తామని చెప్పాలి కానీ, గవర్నమెంట్ ప్రమోషన్స్ ఇచ్చిన తరువాత చేస్తామనడం ఏమిటి? ఎవరు ఇస్తారు ప్రమోషన్స్॥ దీనిని దృష్టిలో పెట్టుకోవాలి॥

ప్రివెన్టివ్ డిసీజెస్ సంగతి చూడాలి॥ కుక్క కరిస్తే మందు ఇచ్చే శక్తి ఉందా? రాబీస్‌కి వెంటనే మందు ఇచ్చే శక్తి ఉందా? హెడ్‌క్వార్టర్స్‌లో లేదు అని అంటున్నారు॥ పి॥హెచ్॥సి॥లలో లేదంటున్నారు॥ అట్లాగే మందు లేక చనిపోయే పరిస్థితి ఉంది॥ పాము కరిస్తే మందు లేదు॥ ఎందుకు ఈ హాస్పటల్స్॥ కుక్క కాటుకు మందు లేదు॥ అతిసార వ్యాధికి మందు లేదు॥ ఈ శాఖ ఎందుకు? ఏం చెయ్యడానికి?

ప్రివెన్షన్ ఆఫ్ డిసీజెస్‌కు ఖర్చు పెట్టింది 1988-89లో రు॥ 40 కోట్లు॥ 1990-91లో 8॥00 రు॥ 38॥8, 1991-92లో ఇప్పుడు రు॥ 46 కోట్లు ఖర్చు పెడతాము అంటున్నారు॥ రా॥ ఇందులో ఎంత ఖర్చు పెడతారు? ఎంత ఖర్చు పెట్టరు అన్నది గత పరిస్థితిని బట్టి చూస్తే నమ్మశక్యంగా లేదు॥ మందులను ఎక్కువగా క్రిందికి సరఫరా చేయవలసిన అవసరం ఉంది॥ వాటిని దాచుకోవడానికి రిఫ్రిజరేటర్స్ అవసరం ఉంది॥ వాటినన్నిటినీ గవర్నమెంటు సప్లయి చేసి ముఖ్యమయిన మందులను సరఫరా చేయాలి॥ ఎస్॥సి॥లకు స్పెషల్ కాంపొనెంట్ ప్లాను ఉంది॥ ఏమి ప్రయోజనంగా అమలు జరుగుతున్నది? 1988-89లో రు॥ 116 లక్షలు ఉంటే 1990-91లో రు॥ 72 లక్షలకు తగ్గించారు॥ 1991-92లో రు॥ 82 లక్షలు ఖర్చు పెడతామంటే ఇంకా ఎక్కడి హరిజనోద్ధరణ? మొత్తం చూస్తే మాటలు కోటలు దాటే - గోదీపాత అట్లాగే ఉండె॥ దీనిలో మెరుగు లేదు॥ ఇప్పుడు కూడా మందులూ, మాకులూ ఇచ్చేదానికి తగ్గిస్తూ కూర్చుంటే ఇంకా ఎక్కడ వారికోసం ఖర్చు పెట్టేది? ట్రైబల్ వెల్ఫేర్ మూసినా అంతే॥ 1989-90లో రు॥ 68 లక్షలు, 1990-91లో రు॥ 21 లక్షలు, 1991-92లో రు॥ 25 లక్షలు పెడతాము అంటున్నారు॥ అది కూడా దిగజారిపోతోంది సంవత్సర సంవత్సరానికి॥ కనుక వాటిని పెంచవలసిన అవసరం ఉంది॥

పి॥హెచ్॥సి॥లలో డాక్టర్ల విషయం చూసినట్లయితే ముఖ్యంగా కొన్ని ఉదాహరణలు చెప్పాలి॥ ఖమ్మంజిల్లా ఎర్రిపాలె మండలం, గనిగండ్లపాడు దగ్గర పి॥హెచ్॥సి॥ పెట్టి నాలుగు సంవత్సరాలయింది॥ 30 పడకల ఆసుపత్రి॥ కానీ అక్కడ డాక్టరు లేకుండా ఏమి చేయడానికి? మీరు పెట్టిన ఖర్చు ఎందుకు? గోడలు ఎందుకు? భవనం ఎందుకు? డాక్టరు కూడా లేకుండాపోతే ఎందుకు? ఇటువంటివి అనేక కేసులున్నాయి॥ కృష్ణాజిల్లా మొవ్వలో

శ్రీకాకుళంలో డాక్టరు లేడు· అనేకచోట్ల ఇదే పరిస్థితి· డాక్టర్లు కరువయ్యారా? ఎం·బి·బి·ఎస్· చదువుకున్న వాళ్లు లేరా? క్యాజువల్‌గా లేబర్‌గా దిన కూలీలుగా పొరాస్ చేస్తూ ఇబ్బంది పడుతున్నారు మన దగ్గర డాక్టర్లు· ఇంకో దేశంలో అయితే డాక్టర్లను ఎంతో గౌరవంగా చూస్తారు? ఆ విధంగా గౌరవంగా చూసే సంస్కారంకూడా మనం అలవరచుకోవలసి ఉంది· ఖాళీగా ఉన్న పోస్టులను సింపేదానికే, డాక్టర్లను గౌరవంగా చూసేదానికి వారిని రెగ్యులర్నైజ్ చేసేదానికే, వారికి ప్రోత్సాహం ఇచ్చి నడిపేదానికి ప్రయత్నం చేస్తే ఉపయోగం, డాక్టర్ల పరిస్థితి ఆలోచించట్లయితే బుక్కాపకేర్లకూ, పేదవారికి ఉపయోగపడే వ్యవహారం అనుకున్నారా? పెద్ద పెద్ద వారికి స్పెషలిస్టులున్నారు· మెడినోవా, ఆపోలో లాంటివి ఉన్నాయి· వాళ్లకు ఇబ్బందిలేకుండా అక్కడికి పోయి చూపించుకుంటారు· కానీ 100లో 70, 80 మందికి ఇంత చేయవలసిన, శ్రద్ధచూపవలసిన అవసరం ఏముండీ అనుకుంటే ఇబ్బంది పడతారు· 8 పైసలతో ఏమి మందు ఇస్తారు? ఏమి బ్యాండేజీ గుడ్డ ఇస్తున్నారు? ఏమి ఇంజక్షన్ ఇస్తున్నారు? ఇంజక్షన్ ఇవ్వడానికి డాక్టరున్నారా? ఆరోగ్యాన్ని ప్రజలకు ఎట్లా అందిస్తారు? ముఖ్యంగా రోశయ్యగారిని కోరేది ప్రభుత్వంతో పోట్లాడియినా – మీగతా వారితో ఏవిధంగా పోట్లాడుతారో ఆ విధంగా – ప్రజల ఆర్తనాదాలు ఇట్లా ఉన్నాయని కాబట్టి కేటాయింపులు పెంచాలని అడగండి· మేము అడుగుతున్నాం· మీరూ అడగండి· కేటాయింపులు పెంచకపోతే ప్రజల ఆరోగ్య పరిస్థితులు బాగుపడవు· నాకో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

డాక్టర్ టి· వెంకయ్య (తాడికొండ):– అధ్యక్షా, ఆరోగ్య మరియు వైద్యశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను· కొన్ని సూచనలు చేయదలచుకున్నాను· ముఖ్యంగా సమాజంలో అట్టడుగున ఉన్నవారికి ఈ వైద్య సహాయం చాలా అవసరమయిన విషయం· ప్రభుత్వం గుర్తించాలని మనవి చేస్తున్నాను· మనదేశంలో దాదాపుగా 80 శాతం గ్రామసీమలలో జీవిస్తున్నారు· ఆ గ్రామసీమలలో నివసిస్తున్న పేద ప్రజానీకానికి తరచుగా వైద్య సౌకర్యాలు కల్పించవలసి బాధ్యత, అవసరం ప్రభుత్వంమీద ఉంది· దానికిగాను మన బడ్జెటు ఎలోకేషన్ చూసుకున్నట్లయితే అందరూ చెప్పారు· అయితే ఈ ఎలోకేషన్‌లో 403 కోట్ల 56 లక్షల 75 వేల రూపాయలు చేసుకుంటే టోటల్ బడ్జెట్‌లో సుమారుగా 3 1/2, 4 శాతం హెల్త్‌కు వినియోగించడం జరిగింది· దీనిలో ఎక్కువశాతం ఉద్యోగుల జీతభత్యాలలోకే, మెయిన్‌టినెన్సు ఆఫ్ హాస్పిటల్స్‌కూ, మిగిలివి ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జీస్‌కు పోను మిగిలింది చాలా తక్కువగా రోగుల మందులకూ, ఆహార పదార్థాలకూ, సౌకర్యాలు ఏర్పాటు చేయడానికే జరుగుతోంది· అటువంటి పరిస్థితులలో ఇతర రాష్ట్రాలను పోల్చుకున్నప్పుడు అక్కడ ప్రధానంగా దీనికి ఎంతో ఇంపార్టెన్సు ఇవ్వడం జరిగింది· సదరన్ స్టేట్స్ మద్రాసు, కేరళలో దాదాపు 11 శాతం ఇది మేము ఎప్పుడో వున్నాము – ఇప్పటికి ఇంకా పెరిగి ఉంటుంది· వాటితో పోల్చి చూసినట్లయితే ఈ మెడికల్ బడ్జెట్ చాలా తక్కువ· ఎంతోమంది గౌరవసభ్యులు మాట్లాడి సలహాలు ఇచ్చారు కానీ డబ్బులేకుండా సౌకర్యాలు కానీ, మందులు కానీ ఏ విధంగా సప్లయి చేస్తారని అడుగుతున్నాను· అన్ని సదుపాయాలూ ఏర్పాటు చేయాలంటే బడ్జెటు ఎలోకేషన్ పెంచకపోతే ఎలా? ఇతఃపత్రా వాటికి ఎంతో పెంచుతూ వచ్చారు· సంక్షేమ కార్యక్రమాలకూ, ఇంకా అనేకమయిన కార్యక్రమాలు నిర్వహించేదానికే మీరు బడ్జెటు ఎలోకేషన్ చేస్తుంటే దీనికి 3 1/2, 4 శాతం అంటే చాలా హాస్యాస్పదంగా ఉంది· అందువల్ల

ప్రజలయొక్క అవసరాలనూ, వేదవారియొక్క అవసరాలనూ తీర్చేదానికి వాళ్ల సౌకర్యాలను పెంచడానికి సోఫిస్టికేటెడ్ సహాయం చేయాలంటే బడ్జెట్ ఎలోకేషన్ చాలా అవసరం అన్నమాట, ఏది డెవలప్ కావాలన్నా డబ్బు కావాలి॥ ఇక్కడ కానీ, బయట కానీ చెప్పినా డబ్బు లేకుండా ఏదీ జరగదు॥ 'ధనం ఇదం మూలమ్ జగత్' డబ్బు లేకపోతే ఎన్ని సలహాలు ఇచ్చినా, సంప్రదింపులు చేసినా ప్రయోజనం లేదు॥ కాబట్టి ప్రభుత్వంవారు దీనిలో ఉన్న అవసరాన్ని గుర్తించి బడ్జెటు ఎలోకేషన్ పెట్టుకోవలసిన అవసరం ఉంది॥ కేవలం బడ్జెట్‌లో చూపించిన వెంటనే అవసరం వచ్చిన దానిని ఎన్‌హాన్స్ చేసుకోవడానికి మంత్రిగారికీ, గవర్నమెంటుకూ అవకాశాలున్నాయి॥ బడ్జెటు ఎలోకేషన్ చేసేటప్పుడే ఇదంతా చేసుకుంటే బాగుంటుంది॥ ప్లాన్, నాన్ ప్లాన్ ఎప్పుడూ కూడా పెచ్చుశాతం సుమారు 15 శాతం పెంచుకోగలిగితే మన అవసరాలకు ఏదయినా చేయగలుగుతాము॥ కేవలం 3 1/2, 4 శాతంతో ఏదో చేయాలి ఇక్కడ సలహాలు ఇవ్వడం కూడా అవసరం లేదని మనవి చేస్తున్నాను॥ పట్టణాలలో ఈనాడు గణనీయంగా వైద్య సౌకర్యాలు పెరిగాయి॥ గౌరవ శాసన సభ్యురాలు గీతారెడ్డిగారు చెప్పినట్లు స్టార్ హోటల్స్‌లా వాటిని పెంచి సౌకర్యాలు ఏర్పాటు చేసి అధునాతనమయిన పరికరాలను ఏర్పాటుచేసి ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నారు॥ ప్రభుత్వ హాస్పిటల్ కంపేర్ చేసుకున్నప్పుడు ఏవిధంగానూ వాటితో పోల్చి చూసే పరిస్థితులు లేవు॥ ప్రైవేటు హాస్పిటల్స్‌తో సరితూగలేని పరిస్థితులు ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్నాయి॥ ఎంతవరకూ సమంజసం అన్నది ఆలోచించవలసిన అవసరం ఉంది॥ సరోజినీదేవి ఐ హాస్పిటల్ కానీ, ప్రసాద్ డయాగ్నస్టిక్ ఐ హాస్పిటల్‌కానీ అక్కడున్నటువంటి సోఫిస్టికేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్ 8॥10 పోల్చి చూసుకున్నప్పుడు సరోజినీదేవి ఐ హాస్పిటల్‌లో ఆ పరికరాలు లేవు॥ ఎఫిసియంట్ రా॥ డాక్టర్స్ వున్నారు॥ అందులో అనుమానం లేదు॥ కానీ హాస్పటల్స్‌కు లేటెస్ట్ ఎక్విప్‌మెంట్ లేనందువలన వారికి వున ఎఫిషియెన్సీ కానీ, ప్రజ్ఞ కానీ ఇంప్రూవ్ చేసుకోడానికి వీలు లేక, రాష్ట్రానికి ఉపయోగపడక అనవసరముగా జీతాలు తీసుకుంటూ కూర్చునే పరిస్థితి ఉన్నది॥ కాబట్టి అవసరమైన ఇన్‌స్ట్రుమెంట్స్‌ను ఇతరత్రా సోఫిస్టికేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌ను ఏర్పాటు చేసుకోవాలి॥ మనం 20 శతాబ్దంలోకి అడుగిడినప్పటికీ ఇతర దేశాలతో పోల్చుకుంటే అక్కడ 5 సంవత్సరాలనాడు ఉన్నది॥ మనదేశానికి 10 సంవత్సరాలతో, దిగుమతి చేసుకునే పరిస్థితి ఉన్నది॥ కాబట్టి వాటిని దృష్టిలో పెట్టుకుని మంచి సౌకర్యాలు కల్పించేదానికిగాను కావలసిన ధనాన్ని సేకరించాలి॥ అది ఏవిధంగా చేకూర్చుకుంటారో, పేషెంట్స్ దగ్గర ఏ విధంగా వసూలు చేస్తారో అనే విషయాన్ని తర్జుమా చేసుకొని వున్న వారి దగ్గర నుంచి డబ్బు వసూలు చేయడం, లేని వారికి ఉచితంగా ట్రీట్‌మెంట్ చేయడం అనే పద్ధతి ఏర్పాటు చేసుకుంటే మంచిది॥ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు పోయినప్పుడు డైట్ షీట్ అని వెంటనే ఆ షీట్‌లో పేషెంట్ పేరు వ్రాసి వారి ఇన్‌కం వ్రాయవంటే ఎప్పుడు 20 సంవత్సరాలనాడో, 30 సంవత్సరాలనాడో నిర్ణయించినవి రు॥ 60 లు మంత్లీ ఇన్‌కం దానిలో వేస్తారు॥ మరి ఈనాడు ఏమయినా పెంచారేమో నాకు తెలియదు కానీ నేను చదువుకునే రోజులలో రూ॥60లు డైట్ షీట్‌లో ఏర్పాటు చేస్తే, ప్రతివారు బీదవారే, అందులో రు॥ 60 లే వుంటుంది॥ నేను అనకూడదు కానీ, they are diverting the patients to the private Nursing Homes. ఉన్న డాక్టర్స్ అందరు ఇవన్నీ పట్టించుకోకుండా కేవలం రు॥ 60లతో ఈ విధంగా అందరికి ట్రీట్ చేస్తే గవర్నమెంట్ ఏ మాదిరిగా ఆ ఎక్స్‌పెండిచర్‌ను తట్టుకోగలదు॥ కాబట్టి వున్న వారి దగ్గర అవసరం అయినప్పుడు వసూలుచేసి, లేనివారికి ప్రభుత్వం నుంచి కొంత డబ్బు తీసుకుని చేయాలి తప్ప

కేవలం ఒక ప్రభుత్వమే దీనిని మన బడ్జెట్ ఎలోకేషన్‌లో చేస్తే సరిపోతుందనే విషయాలు సరైనవి కావు· కాబట్టి మన ఎకానమీ పెంచుకోడానికి హాస్పటల్స్‌లో ఇన్‌కం సోర్స్ కూడా మనం పెంచవలసిన అవసరం వున్నది· గవర్నమెంట్ జనరల్ హాస్పటల్‌కు వెళ్ళి పేషెంట్ రూముకు రు· 40 లు, 30 లు పే చేసినా సరైన వసతులు లేకుండా వున్నందున పేషెంట్ ఎక్కడో మెడినోవాకో లేకపోతే అపోలోకో పోయి అక్కడ రూముకు రు· 400లు అయినా పే చేయడానికి సిద్ధపడుతున్నాడు· గవర్నమెంట్ హాస్పటల్‌లో ఎక్విప్‌మెంట్స్ వుండి, ఎఫిషియెంట్ డాక్టర్స్ వుండి కూడా డబ్బులు వసూలు చేయలేకపోతున్నాము· కారణం ఏమిటనేది ఆలోచన చేయాలి· నేను ఎందుకు మాట్లాడుతున్నానంటే 11 గంటలకు ఒక ఇంజక్షన్ యివ్వాలని వ్రాస్తే అది మధ్యాహ్నానికో, లేక ఏ 3 గంటలకో, 4 గంటలకో ఇచ్చే పరిస్థితి ఈనాడు గవర్నమెంట్ హాస్పటల్స్‌లో ఉన్నది· అందుచేత 10 మంది పేషెంట్స్‌కో, 20 మంది పేషంట్స్‌కో ఆ విధంగా ఒక నర్స్‌ను ఏర్పాటుచేసి వారికి ఆ వసతులు కలిగించి వున్న పేషెంట్స్ దగ్గర డబ్బు రాబట్టవలసిన అవసరం వున్నది· ఆ విధంగా ఎకానమీ పెంచుకుంటూ పోతే హాస్పటల్స్‌ను కూడా పెంచుకునే అవకాశం ఉన్నది· అందువలన అది కూడా ఆలోచన చేయాలి· గ్రామాలలో 10 సంవత్సరాల నాడో, 20 సంవత్సరాల నాడో ఏర్పాటు చేసిన ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎంతో బాగా నడుస్తూ వుండినవి· నంబరు పెరగడం వలన, మండలాల్లో పి·హెచ్·సి·లు ఏర్పాటు చేయడం వలన తగినంత డాక్టర్స్ సంఖ్య పెంచుకోకపోవడం వలన ప్రతి హాస్పటల్‌లో దాదాపు ఇద్దరు డాక్టర్స్ వుండవలసినన చోట ఒక్కరు కూడా లేకుండా వుంటే పరిస్థితి ఈనాడు మన రాష్ట్రంలో ఉన్నది· ఏ·పి·హెచ్·సి· సెంటర్‌ను తనిఖీ చేసినా అక్కడ డాక్టరు వుండరు· అక్కడ 50 రూపాయల ఆనరోరియంతో ఒక డాక్టర్‌ను అప్పాయింట్ చేశారు· గత ప్రభుత్వంలో వారిని కేవలం ఎన్·ఎం·ఆర్·లుగా తీర్చిదిద్ది ఏర్పాటు చేస్తే రోజుకు 50 రూపాయలు తీసుకుంటూ హాస్పటల్స్‌కు అటెండ్ గాకుండా వున్న పరిస్థితి నెలకొంది· ఈనాడు గవర్నమెంట్ ముందు వున్న ముఖ్యమైన కార్యక్రమం ఏమిటంటే ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లు వున్న 700లో 800 ల ఖాళీలను ఈ ఆనరోరియం తీసుకుంటున్న డాక్టర్స్‌తో భర్తీ చేసినట్లయితే ఈ పి·హెచ్·సి· సెంటర్స్ నడుస్తాయి· రెండవది ఆ పి·హెచ్·సి· సెంటర్స్‌ను కేవలం కట్టించి పారేశారు తప్ప దాని మెయిన్‌టినెన్స్ ఈనాడు సక్రమంగా లేదు· అవి రేపో, ఎల్లుండో పడిపోయే పరిస్థితిలో వున్నవి· కొన్నిచోట్ల స్థానికేషన్ చేసిన పేషెంట్స్ మీద కూడా పైనుంచి ఫోర్స్ విరిగి పడిన సందర్భాలు కూడా వున్నాయి· దాదాపు 80 మంది నివశించే గ్రామాలలో పి·హెచ్·సి· సెంటర్స్‌ను బాగుచేసి వాటికి తగిన డాక్టర్స్, నర్సులను వేయకపోతే వాటిని నిర్వహించడం చాలా కష్టం· అందుచేత రూరల్ ప్రాంతాలలో ముఖ్యంగా ఆలోచించాల్సిన అవసరం ఎంతయినా ఉన్నది· పోతే గవర్నమెంట్ హాస్పటల్స్‌లో డాక్టర్స్ చాలామంది ఉన్నారు తప్ప వారు పేషెంట్స్‌ను సరిగా మాడకుండా ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌లలో కన్‌సల్టేషన్ ఏర్పాటు వేసుకొని ఆ ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌ల చుట్టూ తిరుగుతూ వుంటారే తప్ప గవర్నమెంట్ హాస్పటల్స్‌లోని పేషెంట్స్‌ను సరిగా మాడడం లేదు· అందుచేత అన్ని హాస్పటల్స్‌లో కూడా కొన్ని బెడ్స్ ఖాళీగా కనపడుతున్నాయి· ఇది నిజము· దీనివలన రాష్ట్రానికి నష్టం జరుగుతుంది· గవర్నమెంట్ పెట్టే డబ్బుకూడా వేస్ట్ అవుతుంది· కాబట్టి ప్రభుత్వం ఈనాడు మన ముందు వున్నది ఏదో ఒక ఆలోచన చేసి ఈ ప్రయివేట్ ప్రాక్టీస్‌ను అణచి వేయాలి· ఇది మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి· ఇక ఫ్యామిలీ ప్లానింగ్ విషయానికి వచ్చినప్పుడు

పి.హెచ్.సి.లో ఫ్యామిలీ ప్లానింగ్ చక్కగా జరుగుతున్నది. దానిని ఇంకా ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేయాలి. లేకపోతే ఇంకో సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో జనాభా వంద కోట్లకు పెరుగుతుంది. ఈ జనాభాను మనం ఏదో ఒక విధంగా తగ్గిస్తే రాష్ట్రం కానీ, దేశం కానీ బాగుపడే ఎకానమీ కంట్రోల్ చేయవలసి అవసరం ఉన్నది. అందుకని కేవలం మనం ప్రభుత్వం మీద ఆధారపడకుండా ఈ ఫ్యామిలీ ప్లానింగ్ క్యాంపులను ఎఫెక్టివ్‌గా రన్ చేయాలంటే కొంచెము ప్రచారం చేయడం, తరువాత ఇన్‌సెంటివ్ పెంచాలనేది నా ఉద్దేశ్యం. ఇప్పుడు ప్రభుత్వం 150 రూపాయలు పెడితే ఈనాడు రేట్లు పెరిగినమీదట కొంతమంది ఆశపడి ఆ ఇన్‌సెంటివ్ కోసమయినా ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ చేయించుకుంటారు. ప్రయివేట్ ఆర్గనైజేషన్స్, పోస్టల్ ఆర్గనైజేషన్స్‌తోటి సంబంధం పెట్టుకొని దానిని ఇంప్రూవ్ చేయవలసిన అవసరం వున్నది. క్యాంపులుకూడా ఎఫెక్టివ్‌గా జరపాలి. దీనిమీద చక్కగా సూపర్‌విజన్ వుండవలసిన అవసరం వున్నది. కాబట్టి ఈ పి.హెచ్.సి.లను కానీ, ఫ్యామిలీ ప్లానింగ్ క్యాంపులను కానీ చక్కగా ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది. ఇకపోతే స్పెషాలిటీస్ విషయానికి వచ్చినప్పుడు మనరాష్ట్రంలో నిమ్స్ చక్కగా సర్వీసు చేస్తూ వున్నది. అయితే ఈ రాష్ట్రం మొత్తాన్ని ఫీడ్‌చేసే శక్తి నిజాం ఇన్స్‌టిట్యూట్‌కు చాలదు. కాబట్టి ముఖ్యంగా నిమ్స్‌మీద భారం తగ్గాలంటే తాలూకా హెడ్ క్వార్టర్స్ హాస్పటల్స్, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ హాస్పటల్స్, మరి జనరల్ హాస్పటల్స్‌ను తగినంత ఇంప్రూవ్ చేయవలసిన అవసరం ఉన్నది. ఈ హాస్పటల్స్‌లో ఎక్స్‌రే దగ్గరనుంచి ఇంప్రూవ్ చేయాలి. ఎక్కడో తాలూకాల నుంచి పేషెంట్స్ నిజాం హాస్పటల్‌కు కానీ, ఉస్మానియా హాస్పటల్‌కు కానీ, గాంధీ హాస్పటల్‌కు కానీ వ్యయ ప్రయాసల కోర్చి ఇంత దూరం రావాలంటే చాలా కష్టం. కాబట్టి తాలూకా హాస్పటల్స్‌ను అలాగే పి.హెచ్.సి. లను ఇంప్రూవ్ చేసి వాటి విషయంలో, తగినంత శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వున్నది. పి.హెచ్.సి.లో ఏదయినా చిన్న ఆపరేషన్ చేస్తే, పొరపాటున ఏదయినా ఇంజక్షన్ చేస్తే, ఏదయినా ఇన్‌హెలాటిక్ షాక్ వస్తే తిరిగి దానికి విరుగుడు లేకపోతే ఎమర్జెన్సీగా ఏమి చేయాలనేది ఆ పి.హెచ్.సి.లలో లేవు. నేను అప్పటికప్పుడు తనిఖీ చేసినప్పుడు ఆక్సిజన్ సిలెండర్స్ కూడా లేవు. అదే ప్రిధంగా నిమ్మొనెటాల్ డిలేడ్ లేబర్‌లో బేబీని డిలేగా ప్రసవిస్తే దానిని రివైవ్ చేయడానికి అవసరమైన సదుపాయాలు ఏమయినా వున్నాయా అంటే ఆక్సిజన్ కూడా పెట్టడానికి ఆక్సిజన్ సిలెండర్స్ లేవు. అందువలన వాటిని కూడా కొంచెము దృష్టిలో పెట్టుకొని ఇంప్రూవ్ చేయవలసిన అవసరం ఉన్నది. నేను లోపాలు ఎన్నటం లేదు. ఇది అవసరమనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను. అటు జస్‌లోక్ హాస్పటల్ ఢిల్లీలో రామనోహర్ లోహియా హాస్పటల్స్‌లో వున్న సదుపాయాలతో కంపేర్ చేసుకుంటే ఇవి చాలా చిన్నవి. శిశు ప్రాయంలో వున్న నిజాం ఆసుపత్రిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది. ఇంకా ఈ నిమ్స్ శిశుప్రాయంలోనే ఉంది. దీనిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. ఇతర దేశాలకు వెళ్ళి ఆపరేషన్లు చేయించుకునే స్థోమత ప్రతి ఒక్కరికీ ఉండదు. ఈ నిమ్స్‌ను రా. ఇంప్రూవ్ చేయాలి. ముఖ్యమంత్రిగారు ఇటీవల కార్డియాలజీ స్పెషల్ కార్డ్ ఇంజూరీకి ప్రైవేట్ ఆర్గనైజేషన్స్ దగ్గర చందాలు తీసుకొని ఫౌండేషన్‌స్టోన్ వేయడం జరిగింది. ఈ కార్డియాలజీ, న్యూరాలజీ ఇంప్రూవ్ చేయకపోతే, ఇతర దేశాలకు పోయి రిప్లాంటేషన్ చేయించుకోవడానికి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టుకునే పరిస్థితిలో మనదేశం లేదు. కాబట్టి మన ప్రభుత్వం ముందుకువచ్చి వాటిని ఇంప్రూవ్ చేయాలి.

ప్రివెంటివ్ ఆఫ్ మెడిసిన్ చూసుకుంటే, నాకు తెలిసినంతవరకు మాత్రం మీరు చెప్పినదానికి భిన్నంగా పోలియో, డిఫ్తీరియా, ఫీవర్ తగ్గాయి· చాలా యింప్రూవ్ అయింది· ఆ రేటును ఇంకా తగ్గించే దానికి ప్రివెంటివ్ మెడిసిన్ బాగా ఇంప్రూవ్ చేసి బాగా ప్రచారం చేస్తే పోలియో ఇంకా ఇటువంటి ఇతర వ్యాధులు రాకుండా వుంటాయి· ప్రివెన్షన్ స్టెడు బాగుంది· ఫ్యామిలీ ప్లానింగ్‌లో రామయ్యగారు చెప్పినట్లు ఎఫెక్టివ్ సూపరియస్ డ్రగ్స్ కంట్రోల్ చేయడానికి డీసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్ ఉండాలి· ఇక్కడ డైరెక్టరేను, కమీషనర్‌ను పెట్టుకొని దేశం మొత్తాన్ని, రాష్ట్రం మొత్తాని కంట్రోలు చేసే పద్ధతి కాకుండా డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్, జోనల్ కంట్రోల్‌లో డిప్యూటీ కమీసనర్ సూపర్‌విజన్ చేస్తే బాగుంటుంది· సూపరియస్ డ్రగ్స్ కంట్రోల్ చేయడానికి స్టాఫ్‌ను ఇంప్రూవ్ చేయాలి· దాదాపు 10, 12 వందల మంది ఉంటే, 14 వందల సేల్స్ డివోస్ ఉంటే కంట్రోల్ చేయడానికి 150 మంది ఇన్‌స్పెక్టర్స్‌నో, 44 మంది ఇన్‌స్పెక్టర్స్‌ను పెట్టుకుంటే సరిపోదు· కాబట్టి స్టాఫ్ ప్యాట్రన్ పెంచి, అవసరం వస్తే డిప్లమోహోల్డర్స్‌ను పెట్టుకొని మిగిలిన స్టాఫ్‌ను పెంచుకొని సూపర్‌విజన్ ఎఫెక్టివ్‌గా చేస్తే బాగుంటుంది·

దేశీయ వైద్యం గురించి చెప్పాలంటే, ఆయుర్వేదం, యునానీ, హోమియోపతీ, యోగ ఇవన్నీకూడా వున్నాయి· మనరాష్ట్రంలో వీటిమీద శ్రద్ధ తగ్గింది· మనకు వున్న ఇండియన్ మెడిసన్ డైరెక్టరుగారు దీనిమీద ఎక్కువ శ్రద్ధ చూపడంలేదు· నేను అందుకు మనవి చేస్తున్నాను· డి·ఎమ్·ఎస్·గానీ, వైద్య విధాన పరిషత్తు కానీ, ఎడ్యుకేషన్ గానీ వారు అందరూ క్వాలిఫైడ్ పీపుల్ ఉన్నారు· కాబట్టి ఇండియన్ మెడిసిన్ డైరెక్టర్‌ను కూడా క్వాలిఫైడ్‌ను నియమించితే ఎఫెక్టివ్‌గా నడపడానికి బాగుంటుంది· మెడిసన్ ఇంప్రూవ్ చేయడానికి చిత్తశుద్ధి లేకుండా మెడిసన్ యిచ్చాము· కూర్చున్నాము, చేస్తున్నాము అనే పద్ధతి ఉంటే ఇండియన్ మెడిసన్ సర్వనాశనం ఐపోతుంది· ఈ సమావేశం ద్వారా మీకు తెలియజేస్తూ, ఈ అవకాశాన్నిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ శాసనసభ సమావేశము తిరిగి మంగళవారం ఉదయం 8·30 సమావేశం అగుటకుగాను వాయిదా పడినది·

(The House then adjourned at 8.25 P.M. to meet again on Tuesday, the 10th September, 1991).

పేజీ నెం.

5. ప్రకటన:

– కార్యక్రమ పట్టికలో మిగిలిన అంశముల గురించి. .. 254

6. సభా సమక్షములో వుంచిన పత్రములు. .. 254

7. ప్రభుత్వ బిల్లులు:

– (1) 1991, ఆంధ్రప్రదేశ్ వినోదముల పన్ను (రెండవ సవరణ) బిల్లు. (ప్రవేశపెట్టబడినది) .. 255

(2) 1991, హైదరాబాదు నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు. (ప్రవేశపెట్టబడినది) .. 255

8. సభా కార్యక్రమము. .. 255

10. వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి ప్రకటన:

– ఆలియా బేగంకు జరిగిన చికిత్స గురించి. .. 258

11. 1991–92 సం.నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన: .. 259

(1) అభ్యర్థన నెం. XX – వైద్య మరియు ఆరోగ్య సర్వీసులు.

(2) అభ్యర్థన నెం. XL – గ్రామీణ మరియు చిన్న తరహా పరిశ్రమలు.

(తరువాయి 4వ కవరులో

(3) అభ్యర్థన నెం. XXII – కార్మిక
మరియు ఉపాధి కల్పన.
(4) అభ్యర్థన నెం. XLI – పరిశ్రమలు.
(5) అభ్యర్థన నెం. XLII – గనులు
మరియు ఖనిజములు.

(కొనసాగుతున్నది)